
'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+20 వెల : ₹ 5.00

సంపుటి: 11
సంచిక: 315

మంగళవారం 5-2-2019



నయా నాయకుడు

విండీస్ విజయసారథిగా మారిన జాసన్ హోల్డర్. - స్పోర్ట్స్‌లో



అనిల్ పని అయిపోయిందా?

అడాగ్ గ్రూప్ షేర్ల కకావికలం. లక్షల కోట్ల వేల్యుయేషన్స్ ఆవిరి - బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ప్రజాస్వామ్యం ఖూనీ!

రాష్ట్రంలో అధికార పక్షం అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి వైఎస్ జగన్ ఫిర్యాదు

- ఏపీలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, న్యాయబద్ధంగా నిర్వహించండి
- సీఎం చంద్రబాబు మొత్తం పోలీస్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని తన సామాజికవర్గం వారితో నింపేస్తున్నారు
- తన సామాజిక వర్గానికి చెందిన 35 మంది సీఐలకు డీఎస్పీలుగా ప్రమోషన్లు ఇచ్చుకున్నారు
- శాంతి భద్రతల కో ఆర్డినేషన్ డీఐజీ పోస్టును సృష్టించి సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టారు
- ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు నిఘా వ్యవస్థను ఇప్పటికే టీడీపీ జేబు సంస్థగా మార్చేశారు
- డీజీపీ ఠాకూర్‌ది అదే తీరు.. నాపై హత్యాయత్నం జరిగిన గంటలోనే కేసును తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేశారు
- రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి ఎన్నికలను మానిప్యులేట్ చేయాలని చూస్తున్నారు
- ఈ అధికారులను ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించాలి
- అవినీతి ద్వారా సంపాదించిన సొమ్ములో రూ.4 వేల కోట్లను ఇప్పటికే నియోజకవర్గాలకు చేరవేశారు
- పోలీసులతో వీటిని పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు
- ఓటరు జాబితాలో అవకతవకలను సరిదిద్దండి
- రాష్ట్రంలో 59 లక్షలకుపైగా నకిలీ ఓట్లున్నాయి.. సుమారు 40 లక్షల మందికి ఏపీలో రెండు చోట్ల ఓట్లున్నాయి
- వైఎస్సార్ సీపీ సానుభూతిపరులైన 4 లక్షల మంది ఓట్లను అక్రమంగా తొలగించారు
- ఈ పరిస్థితుల్లో తక్షణమే జోక్యం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి వైఎస్సార్ సీపీ వినతి



ఢిల్లీలో సీఈసీని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ జగన్. చిత్రంలో మాజీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాదరావు, బాలశౌరి, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి, ఎమ్మెల్యే బుగ్గన, పార్టీ నేత సజ్జల తదితరులు

> రాష్ట్రంలో అధికార యంత్రాంగాన్ని, పోలీసు వ్యవస్థను చంద్రబాబు ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారో ఈసీకి వివరించాం. పోలీస్ వ్యవస్థను చంద్రబాబు ఎంత దుర్వినియోగం చేస్తున్నారంటే.. తన సామాజిక వర్గానికి చెందిన 35 మందికి సీఐల నుంచి డీఎస్పీలుగా నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్లు ఇచ్చారు.
>
> *- మీడియాతో వైఎస్ జగన్*

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పలు అక్రమాలకు పాల్పడుతోందని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు పాల్పడడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం, పక్షపాతంగా వ్యవహరించే పోలీసు అధికారులను నియమించి ప్రతిపక్షాన్ని బెదిరించడం లాంటి దుశ్చర్యలకు అధికార పార్టీ పాల్పడుతోందని ఆధారాలతో సహా ఈసీ దృష్టికి తెచ్చారు. పార్టీ ఎంపీలు, సీనియర్ నేతలతో కలసి సోమవారం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోరాకు ఆయన ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ వ్యవహారంలో జోక్యం

మిగతా 2వ పేజీలో ▶

అవినీతి, అక్రమం, మోసం..
ఇదే చంద్రబాబు రూపం

బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా ధ్వజం

- అమరావతి, పోలవరం నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు
- అవినీతి పాలనను కప్పిపుచ్చడానికే కేంద్రంపై దుష్ప్రచారం
- ఉపరాష్ట్రపతి వెంకయ్య సమక్షంలోనే బాబు ప్యాకేజీకి మొగ్గు..
- ఇప్పటివరకు రాష్ట్రానికి రూ. 5.56 లక్షల కోట్ల నిధులిచ్చాం
- ప్రణాళికలు పంపకుండా రాష్ట్రానికి మరిన్ని నిధులు దూరం చేశారు
- విజయనగరం, శ్రీకాకుళం సభల్లో అమిత్‌షా మండిపాటు
- చంద్రబాబు పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం: కన్నా



శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన సభలో మాట్లాడుతున్న అమిత్‌షా. చిత్రంలో కన్నా తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం/శ్రీకాకుళం న్యూకాలనీ: అవినీతి, అక్రమాలు, మోసాలు తప్ప చంద్రబాబు రాష్ట్రంలో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, అవకాశవాద రాజకీయాలకు ఆయన నిలువెత్తు రూపమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తన అవినీతి పాలనపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుంచి తప్పించుకోవడానికే కేంద్ర ప్రభుత్వంపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణ పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరగాయని ఆరోపించారు. 'జనచైతన్య', 'సత్యమేవ జయతే' పేర్లతో రాష్ట్రంలో బీజేపీ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం మెసానిక్ టెంపుల్‌లో సోమవారం నిర్వహించిన ఉత్తరాంధ్ర పార్లమెంటరీ నియోజకవర్గాల శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలోని పలాస పట్టణంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేపట్టనున్న ప్రజాచైతన్య బస్సు యాత్ర ప్రారంభోత్సవానికి హాజరయి ప్రసంగించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేమని తాము సూచనప్రాయంగా చెప్పినప్పుడు చంద్రబాబు ప్యాకేజీకే మొగ్గు

మిగతా 2వ పేజీలో ▶



అంకెల గారడీకి అంతా సిద్ధం

- రూ.2,26,177.53 కోట్లతో నేడు రాష్ట్ర బడ్జెట్!
- ఆర్థిక వనరులు లేకున్నా భారీగా కేటాయింపులు చూపించే ఎత్తుగడ
- ఆరోసారి బడ్జెట్‌లోనూ దగాకు చంద్రబాబు సర్కార్ సిద్ధం
- అసెంబ్లీలో ఆర్థికమంత్రి యనమల.. మండలిలో మంత్రి నారాయణ బడ్జెట్ సమర్పణ

వివరాలు 5లో

రెండో రోజుకు
మమత ధర్నా

- ఇది 'సేవ్ కంట్రీ, సేవ్ డెమోక్రసీ' లక్ష్యంగా చేస్తున్న నిరసన
- లక్ష్యం నెరవేరే వరకు కొనసాగుతుంది
- తేల్చి చెప్పిన బెంగాల్ సీఎం మమత
- ఆమెకు పలు విపక్షాల మద్దతు
- కేసుల నుంచి తప్పించుకునేందుకే మమత ధర్నా: జవడేకర్



13 లో

పార్లమెంట్‌పైనా ప్రభావం

- పశ్చిమబెంగాల్‌లో సీబీఐ, పోలీసు శాఖల మధ్య తలెత్తిన వివాదం ప్రభావం సోమవారం పార్లమెంట్ కార్యకలాపాలపై పడింది. సీబీఐ అధికారులు దాడి, మమత నిరసనకు దిగడం వంటి పరిణామాలపై ఉభయ సభలు దద్దరిల్లాయి. - 13లో

నిజమైతే తీవ్ర చర్యలు

- శారదా చిట్ ఫండ్ స్కాంకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కోల్‌కతా పోలీస్ కమిషనర్ నాశనం చేశారంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం అత్యవసరంగా విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. - 13లో



సోమవారం సీబీఐ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రిషి కుమార్ శుక్లా

సీబీఐ చీఫ్‌గా శుక్లా బాధ్యతల స్వీకరణ..

నియమితులైన రెండో రోజునే బాధ్యతలు స్వీకరించిన రిషికుమార్

- వివరాలు 13లో

పిడిగుద్దులు గుద్దాను.. చనిపోయాడు..!

జయరాంను హత్య చేసినట్టు అంగీకరించిన శిఖా చౌదరి ప్రియుడు

- అప్పు చెల్లించలేదు.. అందుకే బెదిరించా.. ఇంట్లో గొడవ జరిగింది.. కోపంతో చేయి చేసుకున్నా.. హార్ట్ పేషెంట్ కావడంతో మృతి చెందాడు
- శిఖాచౌదరిని పెళ్లి చేసుకోవాలనుకున్నా.. ఆమె కోసం చాలా ఖర్చు చేశా
- అప్పు మొత్తం తీరుస్తానన్నాడు.. రెండేళ్లుగా ఇబ్బంది పెట్టాడు

2 లో





• పుణ్య 'మహోదయం'

విశాఖ భీమిలి సాగరతీరంలో గోస్తని నది సముద్రంలో కలిసే చోట, విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో చంపావతి నదీ సంగమం వద్ద సోమవారం మహోదయ పుణ్య స్నానాలను లక్షలాది మంది ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి లక్షల మంది భక్తులు స్నానాలు చేశారు.


-భీమునిపట్నం, పూసపాటిరేగ

అగ్రిగోల్డ్ ఆస్తులు కొట్టేసేందుకు బాబు, లోకేశ్ కుట్ర

5 లో

- వైఎస్సార్‌సీపీ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ధర్నాలో నేతలు
- బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ సీపీ పోరాటం

త్వరలో భారత్‌కు మాల్యా!



- బ్యాంకుల వద్ద వేల కోట్ల అప్పులు తీసుకుని వాటిని ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన మద్యం వ్యాపారి విజయ్ మాల్యా త్వరలోనే భారత్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మాల్యా బ్రిటన్‌లో ఉంటుండగా, ఆయనను భారత్‌కు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ బ్రిటన్ హోం మంత్రి సాజిద్ జావిద్ ఆదివారమే సంబంధిత పత్రాలపై సంతకం చేశారని అధికారులు సోమవారం వెల్లడించారు. - 13లో

ప్రజాస్వామ్యం ఖూనీ!

▶ మొదటి పేజీ తరువాయి
చేసుకుని రాష్ట్రంలో ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా జరిగేలా చూడాలని విన్నవించారు. వైఎస్సార్ సీపీ సానుభూతిపరులను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తూ టీడీపీ వక్ర మార్గాలను అనుసరిస్తోందని తెలిపారు. అర్హుడైన ఒక్క ఓటరును జాబితా నుంచి తొలగించినా అది అతడి హక్కును కాలరాసినట్లేనని, ప్రజాస్వామ్య ప్రక్రియను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు.

ఈసీకి ఆధారాలతో సహా వివరించాం

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌తో సమావేశం అనంతరం ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంత దారుణంగా ధిక్కరిస్తోందో కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాం. అధికార తెలుగుదేశం ప్రభుత్వం ఓటర్ల జాబితాలో ఎలా అవకతవకలకు పాల్పడుతోందో ఈసీకి వివరించాం. ఆంధ్రప్రదేశ్‌లో 2018 సెప్టెంబర్ నాటికి 52.67 లక్షల నకిలీ ఓట్లు ఉంటే ప్రస్తుతం వాటి సంఖ్య 59.18 లక్షలకు చేరింది. రాష్ట్రంలోని మొత్తం 3.69 కోట్ల మంది ఓటర్లలో 59.18 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. దాదాపు 60 లక్షల నకిలీ ఓట్లలో ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ నమోదు చేసుకున్న ఓట్లు 20 లక్షల దాకా ఉన్నాయి. దాదాపు మరో 40 లక్షల ఓట్లు ఏపీలోనే రెండు చోట్లా నమోదయ్యాయి. ఇలా నకిలీ ఓట్లను ఎక్కడెక్కడ నమోదు చేశారన్న విషయాలను ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి సమర్పించాం. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు నకిలీ ఓట్లను సృష్టిస్తూనే మరోవైపు వైఎస్సార్ సీపీ సానుభూతిపరుల ఓట్లను సర్వేల పేరుతో జాబితా నుంచి అక్రమంగా తొలగిస్తోంది. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ మద్దతుదారులైన 4 లక్షల మంది ఓట్లను తొలగించారు. ప్రజా సాధికార సర్వే, పరిష్కార వేదిక, రియల్ టైమ్ గవర్నెన్స్, పిరియాడిక్ సర్వేల పేరుతో విపక్ష మద్దతుదారుల వివరాలు తెలుసుకుని వారి ఓట్లను తొలగిస్తున్నారు. ఈ తొలగింపు ప్రక్రియకు ఒక యాప్‌ను కూడా క్రియేట్ చేశారు. ఆధార్‌కార్డు, ఓటరు కార్డులను లింక్ చేస్తూ ఓట్లను తొలగిస్తున్నారు. ఈ విషయాలన్నిటినీ ఆధారాలతో సహా ఈసీ దృష్టికి తెచ్చాం.

బాబు ఈవీఎంలను ట్యాంపర్ చేసి గెలిచారా?

ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొంటున్నారని ఈ సందర్భంగా కొందరు మీడియా ప్రతినిధులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందిస్తూ... 'ఇదే చంద్రబాబు 2014 ఎన్నికల్లో మా మీద కేవలం 5 లక్షల ఓట్ల తేడాతో గెలిచారు. అప్పుడు ఈవీఎంల ద్వారానే ఆయన గెలిచాడు కదా. మరి చంద్రబాబు అప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి గెలిచాడని మేం అనుకోవచ్చా? ఇటీవల నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఓడిపోయింది. మరి నిజంగానే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉంటే ఆ మూడు రాష్ట్రాల్లో కూడా ట్యాంపరింగ్ జరిగి ఉండేది. అప్పుడు అక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉండేది కాదు. బీజేపీనే మళ్లీ అధికారంలోకి వచ్చేది. ఏదైనా మాట్లాడితే లాజిక్ ఉండాలి. లాజిక్ అనేది లేకుండా ఎలాగూ ఓడిపోతున్నాం కాబట్టి ఆ ఓటమికి ప్రత్యర్థి పార్టీల మీద నెపం నెట్టాలని ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తే చంద్రబాబుకు బుద్ధి లేదన్న విషయాన్ని ప్రజలు గమనిస్తారు, అర్థం చేసుకోగలుగుతారు..' అని జగన్ పేర్కొన్నారు. సీఈసీని కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వెలగపల్లి వరప్రసాదరావు, పీవీ మిథున్‌రెడ్డి, శాసన మండలిలో ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీ బాలశౌరి, రవిచంద్రారెడ్డి తదితరులున్నారు.

అది గోప్యతకు భంగం కలిగించడమే..

టీడీపీ మొత్తం ఓటర్ల జాబితాను వెబ్‌సైట్‌లో ఓటర్ల ఫోటోలతో సహా పొందుపరిచిందని, అయితే ఎన్నికల సంఘం పార్టీలకు ఇచ్చిన జాబితాలో ఓటర్ల ఫోటోలు ఉండవని వైఎస్సార్ సీపీ నేతల బృందం ఈసీ దృష్టికి తెచ్చింది. టీడీపీ చర్యలు ఓటర్ల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని, ఇది తీవ్రమైన అనైతిక చర్యని వివరించారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అవినీతికి పాల్పడి దోచుకున్న నాలుగైదు వేల కోట్ల రూపాయలను ఈ ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు వీలుగా, వాటిని పంపిణీ చేసేందుకు టీడీపీ సర్కారు కొందరు పోలీసు అధికారులను కూడా ఎంపిక చేసుకుందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోలీసు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ వారి ద్వారా ముఖ్యమైన రాజకీయ నేతల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేయించడం, ప్రతిపక్షాలను వేధించడం, విపక్ష నేతలపై నిఘా, అవినీతి డబ్బుల తరలింపు లాంటి చర్యలకు దిగుతోందని ఎన్నికల సంఘానికి తెలిపారు.



ఢిల్లీలో సీఈసీని కలిసి బయటకు వస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్. చిత్రంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి, పార్టీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్‌రెడ్డి, వరప్రసాద్, బాలశౌరి, ఉమ్మారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి

సొంత సామాజిక వర్గానికి చెందిన 35 మందికి డీఎస్పీలుగా పోస్టింగులు

రాష్ట్రంలో అధికార యంత్రాంగాన్ని, పోలీసు వ్యవస్థను సీఎం చంద్రబాబు ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారో ఈసీకి వివరించాం. నిబంధనలకు విరుద్ధంగా ఎడపెడా ప్రమోషన్లు ఇచ్చారు. తన సామాజిక వర్గానికి చెందిన 37 మందిలో 35 మందికి సీఐల నుంచి డీఎస్పీలుగా ప్రమోషన్లు ఇచ్చారు. మిగిలిన ఇద్దరిలో ఒకరు చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన మహిళను వివాహం చేసుకున్న వ్యక్తి ఉన్నారు. ఇంత దారుణంగా డీఎస్పీలను ఎంపిక చేసుకుని పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. అంతేకాకుండా ఎన్నడూ లేనివిధంగా 'డీఐజీ లా అండ్ ఆర్డర్ కో ఆర్డినేషన్' పోస్టు క్రియేట్ చేసి చంద్రబాబు తన సామాజిక వర్గానికి చెందిన ఘట్టమనేని శ్రీనివాస్‌రావును ఆ పదవిలో నియమించారు. ఇలా తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కీలక పోస్టుల్లో నియమించి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ విషయాలన్నిటిని ఎన్నికల కమిషన్‌కు వివరించాం.

ఆ ముగ్గురిని ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించండి..

'చంద్రబాబు ఆధ్వర్యంలో డీజీపీ ఠాకూర్ పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వైనాన్ని ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు నివేదించాం. సీనియర్లు ఉన్నా చంద్రబాబు వారిని పక్కన పెట్టి ఠాకూర్‌ను డీజీపీగా నియమించారు. చంద్రబాబు వారిని ఎందుకు పక్కన పెట్టాడన్న విషయాలను సీఈసీకి వివరించాం. డీజీపీ చంద్రబాబుకు కొమ్ముకాశారు. నాపై విశాఖ ఎయిర్‌పోర్టులో హత్యాయత్నం జరిగితే ఎలాంటి విచారణ జరగక ముందే గంట లోపే చంద్రబాబుకు అనుకూలంగా వకాల్తా పుచ్చుకొని కేసును ఎలా పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారో కూడా ఈసీకి వివరించాం. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, న్యాయబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా జరగాలంటే డీజీపీ, చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు, లా అండ్ ఆర్డర్ కో ఆర్డినేషన్ డీఐజీ శ్రీనివాస్.. ఈ ముగ్గురిని ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించాలని కోరాం. వీరిని తప్పిస్తే కానీ ఎన్నికలు స్వేచ్ఛగా జరగవు అని ఈసీకి వివరించాం.

డబ్బుల పంపిణీకి పోలీసులను వాడుకునే యత్నం..

సీఎం చంద్రబాబు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ ఎన్నికలను భ్రష్టుపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగున్నరేళ్లలో చంద్రబాబు చేసిన అవినీతిని కూడా సీఈసీ దృష్టికి తీసుకెళ్లాం. బాబు అవినీతిపై ముద్రించిన 'ఎంపరర్ ఆఫ్ కరప్షన్' పుస్తకాన్ని సీఈసీకి అందజేశాం. అవినీతి డబ్బులో దాదాపుగా రూ. 4 వేల కోట్లపైగా ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు చేర్చడం, దాన్ని పంచేందుకు పోలీసులను ఎలా వాడుకోనున్నారో వివరించాం. మేం చెప్పిన అన్ని విషయాలను సీఈసీ విన్నారు. ఆధారాలతో సహా ఇచ్చాం. మంచి జరుగుతుందని ఆశిస్తున్నాం. ఈ ముగ్గురు అధికారులను తప్పించకపోతే చంద్రబాబుకు నేరుగా కొమ్ముకాసినట్టే అవుతుందని చెప్పాం. రాష్ట్రంలో పోలీసు, అధికార యంత్రాంగం దుర్వినియోగంపై కేంద్ర హోం శాఖకు కూడా ఫిర్యాదు చేస్తాం. నిబంధనలకు విరుద్ధంగా పోలీసులకు ఏ రకంగా పదోన్నతులు ఇచ్చారు అన్న విషయాలను హోంశాఖ దృష్టికి, గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం.

పిడిగుద్దులు గుద్దాను.. చనిపోయాడు!

విచారణలో హత్యానేరాన్ని అంగీకరించిన శిఖాచౌదరి ప్రియుడు?

సాక్షి, అమరావతి బ్యూరో : సంచలనం సృష్టించిన ప్రముఖ వ్యాపారవేత్త, ఎన్నారై చిగురుపాటి జయరాం హత్య కేసు ఊహించని మలుపులు తిరుగుతోంది. అతడిని శిఖాచౌదరి ప్రియుడే చంపాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ కేసులో నిందితుడిగా భావిస్తున్న శిఖాచౌదరి ప్రియుడు రాకేష్ నేరచరిత్రపై పోలీసులు కూపీ లాగుతున్నారు. ఇతడిపై కూకట్‌పల్లి, మాదాపూర్, జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్లలో కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా హత్యకు గురయిన జయరాం భార్య పద్మశ్రీ.. మేనకోడలు శిఖాచౌదరిపై సంచలన ఆరోపణలు చేశారు. శిఖా చౌదరిది క్రిమినల్ మైండ్ అంటూ దుయ్యబట్టారు. తన అక్క నుంచే ప్రాణహాని ఉందని గతంలో తనకు జయరాం చెప్పారన్నారు. ఆయన భారత్‌కు వచ్చాక ఇంత ఘోరం జరుగుతుందని అనుకోలేదని ఆమె వాపోయారు. వ్యాపార లావాదేవీల సమావేశం నిమిత్తమే అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని పద్మశ్రీ తెలిపారు.

రెండేళ్లుగా తప్పించుకుని తిరుగుతున్నాడు..

ఎన్నారై జయరాంను శిఖాచౌదరి ప్రియుడే హత్య చేశాడని నిర్ధారణకు వచ్చిన కృష్ణాజిల్లా పోలీసులు.. అసలు హత్యకు దారితీసిన కారణాలేంటి? ఎలా చేశాడు? ఎవరు సహకరించారు? అనే విషయాలు అతడి నుంచి రాబట్టే పనిలో నిమగ్నమయ్యారు. విచారణలో పోలీసులకు పలు ఆసక్తికర విషయాలు వెల్లడించినట్లు తెలిసింది. 'జయరాంకు మెదక్‌లో టెక్ట్రాన్ పాలీలెన్స్ కంపెనీ ఉంది. ఆ కంపెనీ ఉద్యోగులు జీతం అందక గొడవ చేస్తున్న సమయంలో రెండేళ్ల కిందట నా వద్ద రూ. 4.50 కోట్ల అప్పు తీసుకున్నాడు. ఆ సమయంలోనే జయరాం మేనకోడలు శిఖాచౌదరి పరిచయం అయింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ బంధం బలపడడంతో ఇద్దరం పెళ్లి చేసుకోవాలనుకున్నాం. ఆమె కోసం నేను చాలా డబ్బు ఖర్చు పెట్టా. శిఖా చౌదరిని వదిలేయాలని జయరాం నన్ను కోరాడు. నాకు ఇవ్వాల్సిన 4.50 కోట్లతో పాటు శిఖాకి ఖర్చు పెట్టిన కోటి రూపాయలు ఇస్తే వదిలేస్తానని చెప్పాను. అందుకు సరే అన్న జయరాం ఇప్పటి వరకూ పైసా ఇవ్వలేదు. జనవరి 29న జయరాం అమెరికా నుంచి వచ్చినట్లు తెలిసి డబ్బులు అడగడానికి వెళ్లా. నాపైనా ఒత్తిడి ఉంది. ఎంత అడిగినా జయరాం డబ్బులు ఇవ్వకపోయే సరికి తీవ్రస్థాయిలో బెదిరించాను. దీంతో 31వ తేదీన ఉదయం అతడు ఒంటరిగా మా ఇంటికి వచ్చాడు. నా ఇంట్లో నుంచే పలువురికి జయరాం ఫోన్ చేసి డబ్బు సర్దుబాటు చేయమని కోరాడు. చివరకు కోస్టల్ బ్యాంక్‌లో పనిచేసిన ఓ మాజీ ఉద్యోగి ద్వారా రూ. 6 లక్షలు నా స్నేహితులకు అందజేశాడు. రూ.5.5 కోట్లకు గానూ కేవలం 6 లక్షలు ఇవ్వడమేంటని జయరాంతో వాదనకు దిగాను. అది తీవ్రస్థాయికి చేరింది. దాంతో జయరాంపై పిడిగుద్దులు గుద్దాను. జయరాం హార్ట్ పేషెంట్ కావడంతో ఆ దెబ్బలకే చనిపోయాడు. అప్పుడు ఏం చేయాలో తెలియక మృతదేహాన్ని సాయంత్రం వరకు ఇంట్లో ఉంచుకుని అనంతరం కారులో తీసుకెళ్లి నందిగామ సమీపంలోని ఐతవరం వద్ద కారు వెనుక సీటులో ఉన్న అతడిని బయటకు తీసి స్టీరింగ్ సీటులో కూర్చోపెట్టే ప్రయత్నం చేశా. అది కుదరకపోవడంతో అతడి చేతిలో బీరు సీసా ఉంచి.. మరో బీర్‌ను రోడ్డుపై పడేశా.. అక్కడి నుంచి నేను బస్సు ఎక్కి హైదరాబాద్ వచ్చేశా.' అని పోలీసుల విచారణలో చెప్పినట్లు తెలిసింది.



నందిగామలో బారు నుంచి బీర్లు తీసుకెళ్లుతున్న రాకేష్



నిందితుడు రాకేష్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు (ఫైల్)

శిఖాచౌదరి ప్రియుడి నేర చరిత్రపై ఆరా..

చిగురుపాటి జయరాం హత్యకేసులో నిందితుడు రాకేష్ నేరచరిత్రపై పోలీసులు కూపీ లాగుతున్నారు. ఈ కేసును విచారిస్తున్న పోలీసులకు నమ్మలేని నిజాలు వెల్లడవుతున్నాయి. గతంలో ఓ హీరోయిన్ వ్యభిచారం కేసులో అతడు పట్టుబడినట్లు గుర్తించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే పేరు చెప్పి రూ.80 లక్షలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో కూకట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో అతడిపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లో అనేక మోసాలు, దందాల్లో అతడి పాత్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తెలంగాణ టీడీపీ నేతలతోనూ సత్సంబంధాలున్నాయని తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్లు ఇప్పించే విషయంలోనూ భారీ లాబీయింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే కుమారుడినంటూ సినిమా ఆర్టిస్టులతో పరిచయాలు.. హీరోయిన్లతో పార్టీలు పెట్టి పనులు చక్కదిద్దడంలో అతడు దిట్టని తెలుస్తోంది. ఇదిలా ఉండగా..శిఖాచౌదరి స్నేహంతో తమ కుమారుడు ఇంటికి రావడమే మానేశాడని, ఆమె పరిచయంతోనే అతడిలో మార్పు వచ్చిందని రాకేష్ తండ్రి చెబుతున్నారు. గతంలో అతడికి ఎలాంటి చెడు అలవాట్లు లేవని, జయరాం కేసులో తన కుమారుడిని అనవసరంగా ఇరికిస్తున్నారని ఆయన మీడియా వద్ద వాపోయారు.

ఇంత దూరం ఎందుకురావాల్సి వచ్చింది?

కోపంతో జయరాంను చంపేసిన చాలా గంటలపాటు మృతదేహాన్ని తన ఇంట్లోనే ఉంచుకున్నానని, ఆ తర్వాత మృతదేహాన్ని నందిగామ తీసుకొచ్చి.. ప్రమాదంగా చిత్రీకరించి బస్ ఎక్కి వెళ్లిపోయానని రాకేష్ విచారణలో పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అప్పటికే నేరాలు చేయడంలో ఆరితేరిన అతడు ఇంతదూరం ప్రయాణించి సీసీ టీవీ నిఘా ఉండే టోల్‌గేట్లు దాటుకుంటూ నందిగామ సమీపంలోని ఐతవరం వరకు ఎందుకు రావాల్సి వచ్చిందన్నదే ఇప్పుడు మిస్టరీగా మారింది. ఒకవేళ జయరాం మృతి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించదలచుకుంటే హైదరాబాద్ శివారు దాటగానే ఆ పనిచేసి ఉండవచ్చు. కానీ నింపాదిగా కారులో ప్రయాణం చేసి నందిగామ వచ్చాక రాత్రి 10.20–10.41 నిమిషాల మధ్య పాతబస్టాండు సమీపంలోని విజయా బార్‌లో రెండు బీర్లు కొనుగోలు చేసినట్లు సీసీ టీవీ ఫుటేజీల్లో రికార్డు అయ్యింది.

ఇంత ఘోరంగా చంపుతారనుకోలేదు

తన భర్త హత్య కేసులో అతని తరపు బంధువులపైనే అనుమానాలున్నాయని జయరాం భార్య పద్మశ్రీ ఆరోపించారు. కేసు విచారణలో భాగంగా ఆమె వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేసినట్లు సమాచారం. 2016 నుంచి ప్రాణాపాయం ఉందని జయరాం తనతో చెప్పేవారని తెలిపారు. సొంత అక్కతోనే ప్రాణహాని ఉందని జయరాం చెప్పేవారని పద్మశ్రీ వెల్లడించారు. మేనకోడలు శిఖా చౌదరి ప్రమేయం ఎక్కువ కావడంతోనే ఆమెను ఛానల్ బాధ్యతల నుంచి తప్పించినట్లు పోలీసులకు పద్మశ్రీ చెప్పారు. అమెరికా నుంచి భారత్‌కు వచ్చాక ఇంత ఘోరంగా చంపుతారని ఊహించలేదని పద్మశ్రీ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది.

జయరాం కేసులో ఎవర్నీ తప్పించేది లేదు : డీజీపీ

సాక్షి, అమరావతి: కోస్టల్ బ్యాంక్ డైరెక్టర్, ఎన్నారై చిగురుపాటి జయరాం హత్య కేసులో ఎవరిని తప్పించే అవకాశంలేదని డీజీపీ ఆర్పీ ఠాకూర్ స్పష్టం చేశారు. జయరాం హత్య కేసులో కీలక వ్యక్తులను కృష్ణా జిల్లా పోలీసులు తప్పిస్తున్నారనే ఆరోపణలను పలువురు మీడియా ప్రతినిధులు సోమవారం డీజీపీ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ కేసులో నిందితులు అందర్నీ కచ్చితంగా అరెస్టు చేస్తామని వెల్లడించారు. జయరాం హత్య కేసులో విచారణ దాదాపు పూర్తి అయ్యిందని అన్నారు. కేసు విచారణకు ఆరు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్టు చెప్పారు. జయరాంను హైదరాబాద్ లో హత్య చేసి కృష్ణా జిల్లాకు తీసుకొచ్చినట్టు తేలిందన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను కృష్ణా జిల్లా పోలీసులు త్వరలోనే మీడియాకు వెల్లడిస్తారని డీజీపీ తెలిపారు.

2014లో ఎవరు ఎవరి దగ్గరకొచ్చి అడుక్కున్నారు?

- బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాకు చంద్రబాబు ప్రశ్న
- అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేశానని వివరణ
- తన సామాజికవర్గానికి చెందిన సీఐలకు పదోన్నతులు ఇవ్వడంపై స్పందించని సీఎం




ఢిల్లీలో వివిధ పార్టీల నేతలతో కలసి మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు

సాక్షి, న్యూఢిల్లీ: 2014 ఎన్నికల్లో పొత్తు కోసం బీజేపీ నేతలు ఎవరి దగ్గరకొచ్చి అడుక్కున్నారో గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. 2019 ఎన్నికల తర్వాత చంద్రబాబు బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకొచ్చినా తాము రానివ్వబోమని, డోర్లు మూసేశామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా విజయనగరం పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై బాబు పై విధంగా స్పందించారు. సోమవారం చంద్రబాబు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'ఆయన్ను అడుక్కునేవారు ఎవరూ లేరు. 2014లో ఎవరు ఎవరి దగ్గరకొచ్చి అడుక్కున్నారో ఆయన గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన మాట నిలబెట్టుకోని బీజేపీకి ప్రజలే డోర్లు మూసేస్తారు. 2014లో ఆయన ఎక్కడ ఉన్నాడు? ఆయన చరిత్ర ఏంటి? అలాంటి విషయాలు చెబితే చాలా ఉంటాయి. మీరు రాష్ట్రానికి ఏం చేశారు అనేది చెప్పకుండా బెదిరిస్తే భయపడం' అన్నారు. తన మంత్రివర్గంలో నలుగురు రెడ్లు ఉన్నారని, ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగిందని ప్రశ్నించారు. కానీ రాష్ట్రంలో తన సామాజికవర్గానికి చెందిన సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతులు ఇవ్వడం, ప్రత్యేకంగా ఒక లా అండ్ ఆర్డర్ కోఆర్డినేషన్ పోస్టును ఏర్పాటు చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ చేసిన ఫిర్యాదుపై మాత్రం చంద్రబాబు స్పందించకపోవడం గమనార్హం.

మమత దీక్షకు సంఘీభావం : ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ నివాసంలో చంద్రబాబు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా, టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్‌లు సమావేశమయ్యారు. కోల్‌కతాలో సీబీఐ దాడులకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలుపుతున్నట్టు సమావేశం అనంతరం నేతలు మీడియాకు తెలిపారు. 'వ్యవస్థలను బీజేపీ తనకు అనుకూలంగా వాడుకుంటోంది. మమత, ఫరూక్, శరద్ పవార్‌లు నా కంటే సీనియర్లు. ఇలాంటివారిని కూడా వేధిస్తే మేమంతా ఎక్కడికి వెళ్లాలి? కాంగ్రెస్ పార్టీ వీరందరినీ జైల్లో పెట్టి ఉంటే ఇప్పుడు వీరందరూ వచ్చేవాళ్లా?' అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం బ్యాలెట్ ఓటింగ్ పెట్టాలని ఈసీని కోరామన్నారు.

అవినీతి, అక్రమం, మోసం.. ఇదే చంద్రబాబు రూపం

▶ మొదటి పేజీ తరువాయి
చూపించారని అమిత్‌షా కుండ బద్దలుగొట్టారు. ప్రస్తుత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు సమక్షంలోనే ప్యాకేజీకి అంగీకరించారని బాబు బండారాన్ని బహిర్గతం చేశారు. ఇప్పుడు మాత్రం చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారని, భారతదేశంలో యూటర్న్‌కు మారుపేరుగా ఏపీ సీఎం నిలుస్తారని ఎద్దేవా చేశారు. శాసనసభలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన తర్వాత అభినందన తీర్మానం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న అమిత్‌షా

మహిళా కార్యకర్తను అవమానించిన తీరును మర్చిపోం..

కాంగ్రెస్‌పై వ్యతిరేకతలో పుట్టిన తెలుగుదేశం పార్టీని అదే కాంగ్రెస్ కాళ్లవద్ద చంద్రబాబు పెట్టి ఎన్టీఆర్ ఆత్మ క్షోభింపచేశారని అమిత్ షా పేర్కొన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి టీడీపీని లాక్కున్న చంద్రబాబుకు ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అని దుయ్యబట్టారు. తెలంగాణలో ఓటమిని చూసి ఇప్పుడు మహాకూటమంటూ రాష్ట్రాలు తిరుగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ మరలా అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు మళ్లీ ఎన్డీఏలో కలుస్తానంటూ వస్తారని, అప్పుడు ఆయనకు బీజేపీ తలుపులు మూసి ఉంటాయని స్పష్టం చేశారు. బీజేపీ మహిళా కార్యకర్తను చంద్రబాబు అవమానించిన తీరు తామెవరం మర్చిపోమని, ఇకపై అలాంటివి సహించేది లేదని షా హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను ప్రజలకు తెలియజేయడం కోసమే బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీలు కుటుంబ పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. తమకు అధికారం కట్టబెట్టాలని ప్రజలను కోరారు.

అప్పుల ఊబిలోకి రాష్ట్రం..

రాష్ట్రానికి కేంద్ర ఇచ్చిన నిధులు అవినీతిపరుల పాలయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనకు చరమ గీతం పాడడానికి ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. జాతీయ మహిళామోర్చ అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ బూత్ కమిటీలు బలోపేతం కావాలని, రాష్ట్రానికి బీజేపీ చేసిన అభివృద్ధిని సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. తెలుగు డ్రామా కంపెనీగా టీడీపీ మారిందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. ఇసుక దోపిడీ, పింఛన్లు, రేషన్ కార్డుల్లో అక్రమాలు, ప్రాజెక్టుల్లో అవినీతితో సంపాదించిన వేల కోట్ల రూపాయలతో వచ్చే ఎన్నికల్లో గెలవాలని టీడీపీ భావిస్తోందని విమర్శించారు. కాగా, అమిత్ షా రాకను వ్యతిరేకిస్తూ టీడీపీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహించాయి. కార్యక్రమం జరగకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించాయి. దీంతో పలువురు పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌లాల్, రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ దేవ్‌దర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు, వివిధ విభాగాల రాష్ట్ర ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కేంద్ర నిధుల దుర్వినియోగం..

ఏపీకి ఇప్పటివరకు రూ. 5.56 లక్షల కోట్ల నిధులు ఇచ్చామని అమిత్ షా స్పష్టం చేశారు. 14 జాతీయ సంస్థలను కేటాయించామని, అనేక రాయితీలను, పథకాలను అమలు చేశామన్నారు. కేంద్ర నిధులను చంద్రబాబు ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తున్నారని, అక్రమాలకు పాల్పడుతున్నారని, విదేశాలు తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. ఐదేళ్ల బీజేపీ పాలనలో ఏపీ అభివృద్ధికి పదింతల నిధులిచ్చామని, ఇది నిజం కాదని నిరూపించగలరా? అని చంద్రబాబుకు సవాలు విసిరారు. విభజన బిల్లులోని 14 అంశాల్లో ప్రధానమైన 9 అంశాలను ఇప్పటికే రాష్ట్రానికి ఇచ్చేశామన్నారు. ప్యాకేజీకి చంద్రబాబు మొగ్గు చూపిన తర్వాత.. నిధుల విడుదలకు తగిన ప్రణాళికలు ఇవ్వాలని ప్రధాని మోదీ తనను కలసిన ప్రతీసారి చెప్పారని, అయితే చంద్రబాబు ఆ పని చేయకుండా నాటకాలు ఆడారని మండిపడ్డారు.

షర్మిలపై దుష్ప్రచారాల వెనుక ఉంది టీడీపీనే

- పోలీసులు ఇప్పటికే ఇద్దర్ని అరెస్ట్ చేశారు, మరిన్ని అరెస్టులు తప్పవు
- తమకేం సంబంధం లేదన్న చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతారు?
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ధ్వజం

సాక్షి, అమరావతి: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక వారి కుటుంబసభ్యుల వ్యక్తిత్వాలను దిగజార్చేందుకు సీఎం చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ధ్వజమెత్తారు. సంబంధం లేని విషయాన్ని అంటగట్టి ఐదేళ్లుగా వైఎస్ షర్మిలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. షర్మిలపై దుష్ప్రచారాల వెనుక టీడీపీ డొంక కదులుతోందని అన్నారు. షర్మిలపై జరిగిన విష ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. మహిళలను కించపరిచే విష సంస్కృతికి టీడీపీ ఆజ్యం పోస్తోందని విమర్శించారు. షర్మిల ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే ఇద్దర్ని అరెస్ట్ చేశారని, ముమ్ముందు మరిన్ని అరెస్ట్‌లు తప్పవన్నారు. షర్మిలపై విష ప్రచారంలో టీడీపీ స్క్రీన్ ప్లే, డైరెక్షన్ బహిర్గతమైందని చెప్పారు. తమకేం సంబంధం లేదని మాట్లాడిన చంద్రబాబు, ఇప్పుడు జరుగుతున్న అరెస్టులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. టీడీపీకి చెందినవారే సోషల్ మీడియాలో అసభ్య కామెంట్లు పెడుతున్నారని పోలీసు విచారణలో తేలిందన్నారు.

మంత్రి సిద్ధా అనుచరుడే..

ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల కెరీర్‌కు దెబ్బ తగులుతుందనే ఆలోచన లేకుండా, ఆ కుటుంబాలు ఏమవుతాయో ఆలోచించకుండా విద్యార్థులను చంద్రబాబు సమిధలుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రకాశం జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు అనే విద్యార్థిని, నవీన్ అనే మరొకర్ని పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వెంకటేశ్వర్లు తండ్రి మంత్రి సిద్ధా రాఘవరావు ముఖ్య అనుచరుడని, రెండెకరాల ప్రభుత్వ భూమిని ఆ కుటుంబానికి ఇచ్చినట్లుగా తేలిందన్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక వారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వాలను టీడీపీ కించపరుస్తోందని ధ్వజమెత్తారు. షర్మిలపై దుష్ప్రచారం వెనుక టీడీపీ ఉందని తాము చెబితే తమ ఇంటావంటా ఇలాంటివి లేవని చంద్రబాబు, మహిళా మంత్రులు, ఇతర నేతలు మాట్లాడారని, అయితే ఇప్పుడు టీడీపీకి చెందినవారే అసభ్య కామెంట్లు పెట్టినట్లు నిరూపితమైందన్నారు. టీడీపీ మహిళా మంత్రులు ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. రాజకీయాలను రాజకీయంగా చూసుకోవాలని, ఇలాంటి విష సంస్కృతిని పెంచి పోషించవద్దని, అలాంటివారిని వెనకేసుకురావద్దని టీడీపీ నేతలకు సూచించారు. అసత్య ప్రచారాలపై వైఎస్ షర్మిల హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే అక్కడ ఎందుకిస్తారు? రాష్ట్రంలో ఎందుకివ్వరని సీఎం చంద్రబాబు మాట్లాడటాన్ని తప్పుపట్టారు. సీఎం ఇంతగా దిగజారిన తీరుని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. షర్మిలకు జరిగిన అన్యాయానికి టీడీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు చేసిన మోసానికి లెక్క కట్టి టీడీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తేల్చిచెప్పారు.



మంత్రి సిద్ధా రాఘవరావు కుమారుడితో నిందితుడు వెంకటేష్ (వెనుక నిల్చున్న వ్యక్తి)

షర్మిల కేసులో మరొకరికి రిమాండ్

హైదరాబాద్ : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోదరి షర్మిలపై యూట్యూబ్, సోషల్ మీడియాలో అనుచిత ప్రచారం, తప్పుడు వ్యాఖ్యలు చేసిన కేసులో తాజాగా మంచిర్యాలకు చెందిన నవీన్ అనే వ్యక్తికి నాంపల్లి కోర్టు రిమాండు విధించింది. నిందితుని సోమవారం మధ్యాహ్నం చంచల్‌గూడ జైలుకు అధికారులు తరలించారు.

రాప్తాడులో 'దేశం' దౌర్జన్యకాండ

- టీడీపీకి ఓటేస్తామని ప్రమాణం చేయాలని ఒత్తిడి
- ససేమిరా అన్న డ్వాక్రా మహిళలు
- ఆగ్రహంతో ఓ మహిళను కాలుతో తన్నిన టీడీపీ నేత
- ఆందోళనకు దిగిన మహిళలు
- అక్కడే బైఠాయించి గ్రామస్తుల నిరసన
- మంత్రి సునీత సోదరుడు మురళీ, తనయుడు శ్రీరామ్ అనుచరుల ఆధ్వర్యంలో దాడులు
- ఎనిమిది మందికి తీవ్రగాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం


టీడీపీ నేతల దాడిలో గాయపడిన బాధితులు

అనంతపురం సెంట్రల్/రాప్తాడు: అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో మంత్రి పరిటాల సునీత అనుచరుల ఆగడాలకు అంతులేకుండా పోతోంది. తోపుదుర్తిలో ఆదివారం జరిగిన ఘటన మరువకముందే రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామంలో తెలుగు తమ్ముళ్లు మరోసారి రెచ్చిపోయారు. గ్రామంలో సోమవారం జరిగిన 'పసుపు–కుంకుమ' కార్యక్రమంలో ఓ మహిళను మంత్రి సునీత అనుచరుడు కాలితో తన్నడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో తమపైనే తిరగబడతారా అని మంత్రి సునీత సోదరుడు ధర్మవరపు మురళీ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు గ్రామంపైకి దండెత్తారు. దొరికిన వాళ్లను దొరికినట్లుగా చితకబాదారు. ఈ ఘటనలో మొత్తం 8 మంది తీవ్రంగా గాయపడగా ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఇదే ఘటనలో కానిస్టేబుల్ జయచంద్రారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే..

గొందిరెడ్డిపల్లిలో సోమవారం పసుపు–కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి పరిటాల సునీత సోదరుడు, రాప్తాడు మండల టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. తొలుత కొంతమందికి చెక్కులు పంపిణీ చేసిన ఆయన.. అనంతరం పక్కనే ఉన్న పుల్లలరేవు గ్రామానికి వెళ్లారు. ఆ తర్వాత గొందిరెడ్డిపల్లిలో సభ నిర్వహించిన మంత్రి అనుచరుడు, మండల నాయకుడు మిడతల శీనయ్య.. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటేస్తామని పాలతో ప్రమాణం చేయాలని డ్వాక్రా మహిళలపై ఒత్తిడి తెచ్చారు. అయితే, ఇందుకు కొంతమంది మహిళలు కుదరదని చెబుతూ తాము ఓటు వేసేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకేనని సభలో స్పష్టంచేశారు. దీంతో ఒక్కసారిగా ఆవేశంతో ఊగిపోయిన శీనయ్య.. ఓ మహిళను కాలితో తన్నడంతో ఆమె కిందపడింది. దీంతో సభలోని మహిళలు, గ్రామ ప్రజలు ఎదురుతిరిగారు. పోలీసులు కూడా టీడీపీ నేతలకు వత్తాసు పలుకుతూ ప్రజలను, మహిళలను పక్కకు తోసేస్తుండడంతో వారు అక్కడే రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మురళీ, మంత్రి సునీత కుమారుడు పరిటాల శ్రీరామ్ అనుచరులు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు. ప్రశ్నించిన వారిలో దొరికిన వారిని దొరికినట్లుగా చితకబాదారు. పోలీసుల చేతుల్లో లాఠీలను తీసుకొని చావబాదారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి, నాగరత్న, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, మల్లికార్జునరెడ్డి, పార్వతమ్మ, నాగేంద్రమ్మ, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. హనుమంతరెడ్డి తలకు తీవ్ర గాయాలు కాగా, నాగరత్నమ్మ కాలు విరగడంతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భయాందోళనలో గొందిరెడ్డిపల్లి ప్రజలు

మంత్రి సునీత తనయుడు పరిటాల శ్రీరామ్, ఆమె సోదరుడు ధర్మవరపు మురళీ తమ అనుచరులతో దాడులు చేయించడంతో గొందిరెడ్డిపల్లి గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. 'మా ప్రభుత్వంలో మాకే ఎదురుతిరుగుతారా?' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో గ్రామంలోని వైఎస్సార్ కాంగ్రెస్ సానుభూతిపరులు, డ్వాక్రా మహిళలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మురళీ అర్ధరాత్రి వరకూ గ్రామంలోనే ఉండి భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితులు తెలిపారు.

'పెరుగుతున్న మనుషుల అక్రమ రవాణా'

సాక్షి, అమరావతి: మనుషుల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) ప్రమాదకర స్థాయికి పెరిగిందని, దీన్ని పూర్తిగా నిలువరించడానికి గట్టి ప్రయత్నం చేయాలని రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. మనుషుల అక్రమ రవాణా దర్యాప్తుపై శిక్షణకు సంబంధించిన కార్యక్రమాన్ని సోమవారం మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో పెరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. యూఎస్ కాన్సులేట్ కెథరిన్ బి హడ్డా మాట్లాడుతూ.. అమెరికాలో 46 శాఖల సమన్వయంతో ట్రాఫికింగ్‌ను నిరోధించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

యువతిపై నలుగురు యువకుల లైంగికదాడి

- స్నేహితుడిని కొట్టి యువతిని ఎత్తుకెళ్లిన నిందితులు
- శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘటన
- నిర్భయ కేసు నమోదు.. నిందితుల కోసం గాలింపు


సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ బాబుప్రసాద్

సూళ్లూరుపేట: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో యువతిపై గ్యాంగ్ రేప్ ఘటన కలకలం రేపింది. సూళ్లూరు, బొగ్గులకాలనీకి చెందిన నలుగురు యువకులు ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు యువతిపై లైంగికదాడికి పాల్పడ్డారు. గూడూరు డీఎస్పీ బాబుప్రసాద్ సోమవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. కాకినాడకు చెందిన 24 ఏళ్ల యువకుడు, విజయనగరానికి చెందిన 20 ఏళ్ల బాధితురాలు శ్రీసిటీ సెజ్‌లోని ఓ సెల్‌ఫోన్ కంపెనీలో పనిచేస్తున్నారు. స్నేహితులైన వీరు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం మీదున్న కుర్చీల్లో కూర్చుని ముచ్చటించుకుంటున్నారు. అదే సమయంలో సూళ్లూరు, బొగ్గుల కాలనీకి చెందిన నలుగురు యువకులు గంజాయి తాగిన మత్తులో ఆ యువకుడ్ని కొట్టి యువతిని బొగ్గుల కాలనీ వైపునకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ లోపు పోలీసుల గస్తీలో భాగంగా రైల్వేస్టేషన్ వైపు రావడంతో పోలీస్ సైరన్ విన్న బాధిత యువకుడు ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డిని ఆశ్రయించి జరిగిన ఘటనను వివరించారు. దీంతో సీఐ, ఎస్ఐ, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులొస్తున్నారని పసిగట్టిన నలుగురు యువకులు ఆ యువతిని బట్టల్లేకుండా కొంత దూరం నడిపించి అక్కంపేట రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ టన్నెల్ కిందకు తీసుకెళ్లి తెల్లవార్లూ ఆమెపై పైశాచికంగా అత్యాచారం చేశారు. సోమవారం ఉదయాన్నే ఆ యువతిని అక్కంపేట రైల్వేస్టేషన్‌లో సబర్బన్ రైలు ఎక్కించి పంపారు. ఆదివారం రాత్రి నుంచి యువతి కోసం గాలిస్తున్న పోలీసులు ఆమెను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా బోరున విలపిస్తూ తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. నిందితులపై నిర్భయ కేసు నమోదు చేసిన పోలీసులు వారి కోసం గాలిస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.

ఇచ్చిన హామీలు మరిచి దౌర్జన్యాలా..

- చంద్రబాబు అండ్‌కో దురహంకారంగా మాట్లాడుతున్నారు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు



విజయవాడ సిటీ: పేదవాడికి రాజ్యాంగబద్ధంగా అందించాల్సిన సంక్షేమ పథకాలు ఇచ్చే సమయంలో చంద్రబాబు దగ్గర్నుంచి ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు దురహంకార పూరితమైన వ్యాఖ్యలు చేస్తూ పేద ప్రజలను అవమానిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నాలుగున్నరేళ్లుగా అమలు చేయడం మరిచిపోయి అధికారదర్పంతో దౌర్జన్యాలకు పాల్పడడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని టీడీపీ నేతలకు హితవు పలికారు. డ్వాక్రా రుణాలను సంపూర్ణంగా మాఫీ చేస్తానన్న టీడీపీ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయిందని ప్రశ్నించారు. విజయవాడలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో సుధాకర్‌బాబు సోమవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు తన సొంత సొమ్మును ఇస్తున్నట్లు చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఇచ్చే రూ.10వేల విషయంలో స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. పెట్టుబడి నిధి కింద ఇస్తున్నారా, పసుపు–కుంకుమ కింద ఇస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవోలో పెట్టుబడి నిధి కింద చూపిస్తోందన్నారు. మహిళలకు పోస్ట్ డేటెడ్ చెక్ ఇచ్చి మోసం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే చంద్రబాబు ఇచ్చిన చెక్ చెల్లుతుందా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇస్తున్న సొమ్ము నారావారి పల్లె నుంచి తెచ్చినది కాదని, ప్రజలు కట్టే పన్నులన్నారు. చంద్రబాబు దుష్టపరిపాలన సాగిస్తున్నారని, టీడీపీ ప్రభుత్వం దోపిడీ పరిపాలన మరో అరవై రోజుల్లో అంతం కాబోతుందన్నారు. చింతమనేని ప్రభాకర్ వంటి వీధి రౌడీని చంద్రబాబు విప్‌గా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. పదేపదే ప్రభుత్వ అధికారులపై దాడి చేసి ప్రజాస్వామ్య విలువలకు పాతరేసిన చింతమనేని ఆదివారం జరిగిన కార్యక్రమంలో వృద్ధుడిని దుర్భాషలాడటం దారుణమన్నారు. శ్రీకాకుళంలో మంత్రి అచ్చెన్నాయుడు మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడిన తీరు దారుణమన్నారు. నిన్న మంత్రి పరిటాల సునీతపై చెప్పులు, చీపుర్లు ఎందుకు పడ్డాయో చంద్రబాబు గ్రహించాలన్నారు. పేదల పట్ల టీడీపీ మంత్రులు చులకన భావంతో మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు.

పింఛను కోసం వెళ్లి.. పక్షవాతానికి గురైన వృద్ధురాలు

పెడన: ప్రభుత్వ ప్రచారార్భాటం ఒక వృద్ధురాలికి శాశ్వత అంగవైకల్యం కల్పించింది. పెరిగిన పింఛన్ తీసుకుందామన్న ఆశతో పంచాయతీకి వెళితే అక్కడ 'పసుపు–కుంకుమ' అంటూ టీడీపీ నేతలు హడావుడి చేసి ఊక దంపుడు ప్రసంగాలకు ఆ వృద్ధురాలు సొమ్మసిల్లి పడిపోయింది. పరీక్షల అనంతరం పక్షవాతానికి గురైనట్లు వైద్యులు తేల్చారు. కాకర్లమూడి పంచాయతీ కాకర్లమూడి పాలెం గ్రామానికి చెందిన పిండి సావిత్రమ్మ(76) ప్రతినెలా పింఛను తీసుకునేది. సోమవారం పింఛను కోసం కాకర్లమూడి పంచాయతీ కార్యాలయం వద్ద 'పసుపు – కుంకుమ' సభలో ఇస్తామని చెప్పడంతో ఉదయం పది గంటలకు సుమారు కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లింది. అయితే కార్యక్రమం ప్రారంభం కాలేదని చెప్పడంతో అక్కడే ఓ చోట కూర్చుంది. సుమారు 11.30 ప్రాంతంలో కార్యక్రమం ప్రారంభమవుతుండగా..సావిత్రమ్మ సొమ్మసిల్లి పడిపోయింది. సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేయడంతో మచిలీపట్నంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఏ మేలు చేశారని మీకు ఓటేయాలి బాబూ?

- సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఆర్కే రోజా ధ్వజం
- నాలుగున్నరేళ్ల నుంచి నరకాసుర పాలన సాగిస్తున్నారు
- పసుపుకుంకుమ పేరుతో నాటకాలాడుతున్నారు
- డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ బకాయిలకే దిక్కులేదు
- పోస్టుడేటెడ్ చెక్కులను చూసి డ్వాక్రా మహిళలు నవ్వుకుంటున్నారు



సాక్షి, హైదరాబాద్: నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో మహిళలకు ఏం మేలు చేశారని సీఎం చంద్రబాబుకు ఓటేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్యే ఆర్‌కె రోజా ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పసుపుకుంకుమ పేరుతో ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇస్తున్న పోస్ట్‌డేటెడ్ చెక్కులను చూసి వారంతా నవ్వుకుంటున్నారని రోజా అన్నారు. పసుపుకుంకుమ పేరుతో చంద్రబాబు పగటి వేషగాడిలా నాటకాలాడుతున్నారన్నారు. పోస్ట్‌డేటెడ్ చెక్కులతో.. ఔట్‌డేటెడ్ సీఎం కొత్త నాటకాలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు వ్యక్తిగతంగా చెక్కులు ఇవ్వడం లేదని గ్రూపు పేరిట చెక్కులు ఇస్తున్నారన్నారు. రూ.పది వేలు ఆర్థిక సాయం కానే కాదన్నారు. అది అప్పు మాత్రమేనని చెప్పారు. చంద్రబాబు మహిళా ద్రోహి అని, నాలుగున్నరేళ్ల నుంచి నరకాసుర పాలన సాగిస్తున్నారన్నారు. త్వరలో ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి చెక్కుల జారీని నిలుపుదల చేస్తుందన్న సమాచారంతో చంద్రబాబు మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

పాత మోసాన్ని కప్పిపుచ్చి కొత్త మోసం

తాను చేసిన పాత మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు కొత్త మోసానికి తెరలేపారని మండిపడ్డారు. డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే మోసం చేశారన్నారు. ఎన్నికల నాటికి రూ.14,204 కోట్ల డ్వాక్రా రుణాలు ఉంటే అవి రూ.25 వేల కోట్లకు పెరిగాయన్నారు. రుణభారాన్ని పెంచి తడి గుడ్డతో మహిళల గొంతు కోశారని దుయ్యబట్టారు. రాప్తాడులో మంత్రి పరిటాల సునీతకు డ్వాక్రా మహిళలు చెప్పులు, చీపుర్లతో స్వాగతం పలికారని, రాష్ట్రంలోని మహిళలంతా చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇలాగే నిలదీయాలని పిలుపునిచ్చారు.

మీకు ఓట్లెందుకు వేయాలి బాబూ?

అసలు చంద్రబాబుకు ఓట్లెందుకు వేయాలని రోజా ప్రశ్నించారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేయనందుకు ఓట్లేయాలా? డ్వాక్రా రుణాలు మాఫీ చేయనందుకు ఓట్లేయాలా? డ్వాక్రా మహిళల రుణ భారం రూ.25 వేల కోట్లకు చేరినందుకు ఓట్లేయాలా? ఆత్మహత్యలు ప్రోత్సహించినందుకు ఓట్లేయాలా? దేనికి ఓటేయాలని నిలదీశారు. టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో బెల్టు షాపులను రద్దు చేస్తానని, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని, మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తానని ప్రకటించారని ఇందులో ఏ ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలపై టీడీపీ కార్యకర్తలు నిత్యం అత్యాచారాలు, అరాచకాలకు పాల్పడుతున్నారని, మద్యం ఏరులై పారుతోందని మండిపడ్డారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తుందని, మహిళలకు అండగా ఉంటుందని చెప్పారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

'అంగన్‌వాడీ' పోస్టులపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూచన

సాక్షి, అమరావతి: అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టుల కోసం దళారులకు డబ్బులిచ్చి ఎవ్వరూ మోసపోవద్దని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి హెచ్. అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'పోస్టుకు లక్ష!..అంగట్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉద్యోగాలు' శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారానే నియామకాలు చేస్తామన్నారు. సూపర్‌వైజర్ గ్రేడ్–2 పోస్టులను రెగ్యులర్ పద్ధతిన నియమించే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వం వద్ద లేదన్నారు. గ్రేడ్–2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన తర్వాత డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ ద్వారా రాత పరీక్ష నిర్వహించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మెరిట్ పద్ధతిన నియామకాలు చేపడతామన్నారు. రాష్ట్రంలో 109 గ్రేడ్–1 సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీకి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

హైదరాబాద్‌కు చేరిన 30 మంది విద్యార్థులు

శంషాబాద్: అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లి నకిలీ విశ్వవిద్యాలయం బారిన పడిన తెలుగు రాష్ట్రాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఆదివారం అర్ధరాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లి అక్కడ నిర్బంధానికి గురైన వారిని విడిపించడానికి అమెరికాలోని భారత విదేశాంగ కార్యాలయం, తెలుగు సంఘాలు చొరవ తీసుకోవడంతో ఇప్పటి వరకు 30 మంది బయటపడ్డారు. శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న వీరు తల్లిదండ్రులు, బంధువుల వెంట స్వగృహాలకు వెళ్లారు. అమెరికాలో చేదు అనుభవం చవిచూశామని విద్యార్థులు మీడియాతో వాపోయారు.

వంశపారంపర్య అర్చకత్వాన్ని అడ్డుకోవడం అన్యాయం: రంగరాజన్

సాక్షి, అమరావతి: 'మిరాశీ' వ్యవస్థను బూచిగా చూపి చంద్రబాబు ప్రభుత్వం వంశపారంపర్య అర్చకత్వానికి సంబంధించిన జీవో ఎంఎస్ నెంబరు 76ను నిలిపివేయడం అన్యాయమని టెంపుల్ ప్రొటెక్షన్ మూమెంట్ కన్వీనర్ సీఎస్ రంగరాజన్ ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని వేలాది ఆలయాల అర్చకుల కొరకు రూపొందించిన చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి పదేళ్లు గడిచినా అమలు పరచలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య అర్చకత్వ నిబంధనలపై ప్రభుత్వం 2017 ఫిబ్రవరి 17న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి, మరో 30 రోజులకు తుది నోటిఫికేషన్ జారీ చేస్తామని ప్రకటించినప్పుడు.. అర్చకులుగా తాము రాష్ట్రమంతటా ఆలయాల్లో విశేష అర్చనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిపై రెండేళ్లుగా ఊరించి, చివరకు అర్చకులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. భక్తుల దక్షిణలే గుళ్లకు ఏకైక ఆదాయ వనరుగా ఉందని, ప్రభుత్వం నుంచి ఆలయాలకు నేటికీ చిల్లిగవ్వ కూడా ముట్టడం లేదని తెలిపారు. అర్చకత్వ వారసత్వ నిబంధనలు, పదవీ విరమణ ప్రయోజనాలు అమలుకు నోచుకోవటంలేదని నిరాశ వ్యక్తం చేశారు.

గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేయరా?

రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు



సాక్షి, అమరావతి: గ్రామ న్యాయాలయాల ఏర్పాటునకు చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం లేఖలు రాసినా పట్టించుకోరా? అంటూ హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ విషయంలో తమకు వివరణలు అవసరం లేదని, కేవలం కార్యాచరణ మాత్రమే కావాలని తేల్చి చెప్పింది. గ్రామ న్యాయాలయాల ఏర్పాటునకు ఏం చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలో గ్రామ న్యాయాలయాల ఏర్పాటునకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ కృష్ణా జిల్లా, అవనిగడ్డకు చెందిన భిక్షం అనే వ్యక్తి 2017లో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. గ్రామ న్యాయాలయాల ఏర్పాటుపై ప్రభుత్వానికి హైకోర్టు అనేక లేఖలు రాసిందని గుర్తు చేసింది. దీనికి ప్రభుత్వ న్యాయవాది విద్యావతి స్పందిస్తూ.. 82 గ్రామ న్యాయాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఒక్కో న్యాయాలయానికి 5 మంది సిబ్బందిని నియమించనున్నామని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. తమకు కౌంటర్ ఏమీ అవసరం లేదని, కేవలం కార్యాచరణ మాత్రమే కావాలని ధర్మాసనం స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది.

సీపీఎస్ రద్దు కోరుతూ 7న చలో అసెంబ్లీ

సాక్షి, అమరావతి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో 7వ తేదీన 'చలో అసెంబ్లీ' నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఏపీ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఫ్యాప్టో), ఏపీసీపీఎస్‌యూఎస్‌లు పేర్కొన్నాయి. ప్రభుత్వం కాలయాపనకే కమిటీ వేసిందని ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్‌లు పి.బాబురెడ్డి, జి.హృదయ రాజు, ఏపీసీపీఎస్‌యూఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొడుగు ప్రతాప్, సీఎం.దాస్‌లు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే సీపీఎస్ రద్దు తీర్మానం చేయాలని, ఎన్ఎస్‌డీఎల్ రికవరీలను ఆపాలని, 653, 654, 655 జీవోలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఏడో తేదీన తలపెట్టిన చలో అసెంబ్లీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఓటర్ల నమోదులో అక్రమాలు: సీపీఎం

సాక్షి, అమరావతి: ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలని సీపీఎం రాష్ట్ర ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు సోమవారం ఎన్నికల కమిషనర్‌కు సుదీర్ఘలేఖ రాశారు. ఎన్నికల కమిషనర్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల పది వరకు నూతన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటే అందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని సీపీఎం నేతలు తమ లేఖలో ఆరోపించారు. నేరుగా దరఖాస్తులను స్వీకరించడానికి బదులు ఆన్‌లైన్లో చేసుకోమని సలహా ఇస్తున్నారని విమర్శించారు. 2017 ఎన్నికల్లో వేలాదిగా అర్హతలు లేనివారు ఓటర్లుగా నమోదయ్యారని, దీనిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు 40 వేల ఓట్లను తొలగించారని, ఈ ఎన్నికల్లోనూ దొంగ ఓట్లు నమోదు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో ఓటరు నమోదు దరఖాస్తుతో పాటు అర్హతల పత్రం (డిగ్రీ) కనబడేలా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సరైన కారణం లేకుండా తిరస్కరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వాటిని నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పది బీసీ కులాలకు కార్పొరేషన్లు

ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పది బీసీ కులాలకు నూతనంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.ఉదయలక్ష్మి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కో– ఆపరేటివ్ సొసైటీల చట్టం 1964 ప్రకారం కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్పొరేషన్ల వివరాలు..

- ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ (వన్నిరెడ్డి/వన్నికాపు/పల్లికాపు/పల్లిరెడ్డి) కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- కురుబ/కురుమ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- కొప్పుల/ పొలినాటి వెలమ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- తూరుపుకాపు/గాజుల కాపు కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- యాదవ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- గాండ్ల/ తెలికుల/దేవతిలకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- ఫిషర్‌మెన్ (అగ్నికులక్షత్రియ/పల్లి/ వాడబలిజ/బెస్త/జాలరి/ గంగావర్/గంగపుత్ర/గూండ్ల/నయ్యాల/పట్టపు) కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- వీవర్స్ (పద్మసాలి/దేవాంగుల/తొగట/సాలి/తొగట వీర క్షత్రియ/ పట్టుసాలి/తొగట సాలి/ సేనాపతుల/సాలివాన్) కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- గవర కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
- కళింగ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

3 నెలలుగా జీతాల్లేని అంగన్‌వాడీలు



- సెంటర్ అద్దెలు కార్యకర్తలు చెల్లిస్తున్న వైనం
- గత ఏడాది ఏప్రిల్ నుంచి దినుసుల బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- సీమంతాలు, అన్నప్రాసన ఖర్చులు కూడా ఇవ్వని సర్కార్

సాక్షి, అమరావతి

అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు నెలలుగా జీతాలివ్వటం లేదు. రాష్ట్రంలో 55,607 అంగన్‌వాడీ సెంటర్‌లు ఉన్నాయి. ఖాళీలు పోను 48,700 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఒక్కో కార్యకర్తకు నెలకు రూ.10,500 జీతం చెల్లించాల్సి ఉంది. మూడు నెలలకు రూ.160 కోట్ల వరకు కార్యకర్తలకు జీతాల బకాయి ఉంది. అదే విధంగా మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్‌లకు కూడా జీతాలు అందలేదు. మినీ కార్యకర్తకు నెలకు రూ.7,500, హెల్పర్‌కు రూ.6,500 ఇవ్వాల్సి ఉంది. ఇటీవల రూ.100 కోట్లు ఆర్థిక శాఖ నుంచి విడుదలయ్యాయి. ఇంకా రూ.50 కోట్లు జీతాల బిల్లులు విడుదల కావాల్సి ఉంది. ఎప్పటికి ఈ నిధులు విడుదలవుతాయో చెప్పలేమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయ అధికారులు చెబుతున్నారు. తాము జీతాల కోసం కృషి చేస్తున్నామని, ఆర్థిక శాఖ నుంచి నిధుల విడుదల ఆలస్యమైనందున తామేమీ చేయలేకపోతున్నామని అధికారులు అంటున్నారు. దీనిపై మంత్రి పరిటాల సునీత ముఖ్యమంత్రితో చర్చించినా ఫలితం లేదు. ప్రతి మూడు నెలలకొకసారి జీతాలు ఆలస్యమవుతూనే ఉన్నాయి. ప్రతినెలా జీతాలు అంగన్‌వాడీలకు ఇచ్చిన దాఖలాలు లేవు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కార్యకర్తల జీతాలు కూడా కేంద్రం ఇవ్వటం లేదు. కేంద్రం అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.1,500 ఇస్తుంది. మూడు నెలల క్రితం మరో రూ.1,500 పెంచుతున్నట్టు ప్రకటించారు. అయితే కేంద్ర బడ్జెట్‌లో రూ.3 వేలు జీతం కింద కేటాయింపులు చూపించారే తప్ప జీతాలు మాత్రం ఇవ్వటం లేదు.

సెంటర్ అద్దెలు చెల్లిస్తున్న కార్యకర్తలు

అద్దెకు నడుస్తున్న సెంటర్‌ల అద్దె ప్రభుత్వం సకాలంలో ఇవ్వకపోవడంతో వాటిని కార్యకర్తలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మునిసిపాలిటీల్లోని సెంటర్‌లకు ప్రభుత్వం నెలకు రూ.3 వేలు ఇస్తుంది. గ్రామాల్లో రూ.1,500 మాత్రమే ఇస్తారు. సుమారు 35 వేల సెంటర్‌లు మునిసిపాలిటీల్లో అద్దెలకు నడుస్తున్నాయి. సుమారు రూ.10 కోట్ల వరకు అద్దె బకాయిలు ప్రతి నెలా రాష్ట్రంలోని కార్యకర్తలు చెల్లించాల్సి వస్తోంది. ఐదు నెలల అద్దె బకాయిలు సుమారు రూ.50 కోట్లు కార్యకర్తలే చెల్లించినట్టు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తెలిపారు.

కోట్లలో బిల్లులు పెండింగ్

తాలింపు గింజలు, కూరగాయలు, గ్యాస్ కొనుగోలు, ఇతర సామగ్రి కార్యకర్తలు నేరుగా దుకాణంలో కొనుగోలు చేసి బిల్లులు పెడతారు. ఈ బిల్లులు గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇవ్వలేదని కార్యకర్తలు వాపోతున్నారు. అనంతపురం జిల్లాలో ఏడాదికాలంగా బిల్లులు ఇవ్వలేదు. చాలా జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంతవరకు దినుసుల బిల్లులు ఇవ్వలేదు. సుమారు రూ.50 కోట్ల వరకు బిల్లులు బకాయి ఉన్నట్టు అంగన్‌వాడీ కార్యకర్తలు, యూనియన్ నాయకులు చెబుతున్నారు.

సీమంతాల ఖర్చులూ ఇవ్వలేదు

పంచాయతీల్లో అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా గర్భిణులకు సీమంతాలు, పసిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. ఈ ఖర్చులు కూడా చాలాచోట్ల అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా పెట్టించారు. ఆ ఖర్చులు కూడా ఇవ్వలేదని కార్యకర్తలు వాపోతున్నారు. నిజానికి గ్రామ పంచాయతీల ద్వారా ఖర్చుపెట్టించాల్సి ఉంది. అయితే చాలాచోట్ల కార్యకర్తలకు పంచాయతీల వారు డబ్బులు ఇవ్వలేదు. ఒకచోట చేసి మరో సెంటర్‌లో చేయలేదంటే బాగుండదనే భావనతో ఎవరికి వారు కార్యకర్తలే ఖర్చులు పెట్టుకుని అందరినీ ఒక చోటుకు తీసుకొచ్చి ఈ కార్యక్రమాలు చేశారు. కార్యక్రమాలు చేయించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పట్టించుకోవడం లేదు.

జీతాలు ఇవ్వకుంటే ఎలా బతకాలి?

అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుంది. మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా బతకాలి. దినుసుల బిల్లులు కూడా ఏడాదికాలంగా ఇవ్వకుంటే ఎలా? జీతాల బకాయి ఎప్పుడు చెల్లిస్తారో క్లారిటీ లేదు. సొంత బిడ్డల్లాంటి పిల్లల కోసం అప్పులు చేసి కార్యకర్తలు సెంటర్‌లు నడుపుతున్నారు. భర్తలతో ఎలాంటి మాటలు పడాల్సి వస్తుందోననే భయంతో మానసిక వేదనకు గురవుతున్నారు.

– సుబ్బరావమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్

17న బీసీ గర్జనను జయప్రదం చేయాలి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు
- 'గర్జన' వాల్ పోస్టర్ల విడుదల



బీసీ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే రక్షణనిధి తదితరులు

విజయవాడ సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరగనున్న బీసీ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కృష్ణా జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో 'బీసీ గర్జన' వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. అనంతరం ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. బీసీలను అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకురావాలనేదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని వెల్లడించారు. విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీల స్థితిగతులను తెలుసుకునేందుకు వైఎస్ జగన్ బీసీ అధ్యయన కమిటీని నియమించారని, తద్వారా తాము రాష్ట్రంలోని 13 జిల్లాల్లో తిరిగి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి వారిని రాజకీయంగా ఉన్నత స్థానాల్లోకి తీసుకొచ్చేందుకు వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ గర్జనలో 'బీసీ డిక్లరేషన్' ప్రకటించనున్నట్లు వెల్లడించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. టీడీపీ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ.. వారిని మోసం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రక్షణనిధి, పార్టీ నేతలు జోగి రమేష్, మల్లాది విష్ణు, యలమంచిలి రవి, బీసీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కసగోని దుర్గారావు, నగర అధ్యక్షుడు బోను రాజేష్ , బీసీ సెల్ నేతలు ముద్రబోయిన దుర్గారావు, ఇమ్మడి శ్రీరామ్‌ప్రసాద్, గొలగాని శ్రీనివాస్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటంరాజు వెంకటేశ్వరశర్మ, రీజనల్ కోఆర్డినేటర్ అంగిరేకుల ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

సందర్శనకైతే ఓకే.. పనుల కోసమైతే నో

- సచివాలయ ప్రవేశానికి వింత నిబంధనలు
- దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు తప్పని పడిగాపులు
- చూసేందుకు వచ్చే వారిని ప్రభుత్వ ఖర్చులతో తీసుకొస్తున్న వైనం



సాక్షి, అమరావతి: వెలగపూడి సచివాలయాన్ని చూపించేందుకు బస్సులు పెట్టి మరీ సందర్శకులను తీసుకువస్తున్న ప్రభుత్వం పనుల కోసం వచ్చే వారిని మాత్రం అడ్డుకుంటోంది. ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల అధికారులు, వారి పేషీల్లో పనుల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే వారిని భద్రతా సిబ్బంది లోనికి అనుమతించడంలేదు. మంత్రుల పేషీలతో సంబంధాలున్న రాజకీయ నాయకులు, వారి అనుచరులకు తప్ప సాధారణ వ్యక్తులకు సచివాలయ ప్రవేశం ఉండడం లేదు. దీంతో వందలాది మంది సచివాలయం మెయిన్ గేటు వద్దే పడిగాపులు పడుతున్నారు. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవడానికి, స్టేటస్ తెలుసుకోవడానికి వచ్చే వారిని సైతం లోనికి పంపడంలేదు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు, వినతుల కోసం సచివాలయం గేటు బయటే ఒక సెల్‌ను ఏర్పాటు చేసినా దానివల్ల న్యాయం జరగడంలేదని బాధితులు వాపోతున్నారు. ఇచ్చిన దరఖాస్తులు పరిస్థితి ఏమిటో తెలియక బాధితులు సచివాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారిని భద్రతా సిబ్బంది చీదరింపులు, ఛీత్కారాలతో ఇబ్బందులు పెట్టి అక్కడి నుంచి గెంటి వేస్తున్నారు. తిరుపతి వెంకన్న దర్శనం కన్నా సచివాలయం ప్రవేశం గగనమైందని బాధితులు వాపోతున్నారు. సాధారణ వ్యక్తులను గెంటివేస్తున్న భద్రతా సిబ్బంది రికమండేషన్లతో వచ్చినవారిని, తమకు నచ్చిన వారిని మాత్రం సగౌరవంగా పంపుతున్నారు. వివిధ పనులు, అవసరాల కోసం వచ్చినవారిని ఒకవైపు గెంటివేస్తుండగా సందర్శకులను మాత్రం ప్రభుత్వ ఖర్చులతో భోజనాలు పెట్టి మరీ బస్సుల్లో తీసుకొచ్చి లోనికి తీసుకెళుతుండడం గమనార్హం. తమను ఎందుకు లోనికి పంపడంలేదని ప్రశ్నించిన వారిని భద్రతా సిబ్బంది, అక్కడ విధుల్లో ఉన్న ఎస్ఐ ఇష్టానుసారం మాట్లాడుతున్న దృశ్యాలు నిత్యకృత్యంగా మారాయి.

సీనియర్ ఐఏఎస్ దాస్‌పై సీబీఐ కేసు కొట్టివేత

సాక్షి, హైదరాబాద్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీల్లో పెట్టుబడుల వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్ దాస్‌పై సీబీఐ నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. ఇప్పటికే దాస్‌పై అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు... తాజాగా ఐపీసీ సెక్షన్ కింద నమోదైన కేసును కూడా కొట్టేసింది. ఆదిత్యనాథ్ దాస్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయనపై కేసును కొట్టేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బి. శివశంకరరావు సోమవారం తీర్పు వెలువరించారు. దాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసును హైకోర్టు ఇటీవల కొట్టేసిన సంగతి తెలిసిందే. ఇండియా సిమెంట్స్‌కు నీటి కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ దాస్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. సీబీఐ కేసులను కొట్టేయాలని కోరుతూ దాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ బి. శివశంకరరావు విచారణ జరిపారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి. నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ దాస్‌కు వ్యతిరేకంగా సీబీఐ ఏ ఒక్క ఆధారాన్ని కూడా చూపలేకపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పిటిషనర్ అమలు చేశారే తప్ప ఆ నిర్ణయాలను పిటిషనర్ తీసుకోలేదని వివరించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి... నీటి కేటాయింపులు, పెట్టుబడులు పెట్టిన తేదీల ఆధారంగా పిటిషనర్ తప్పు చేశారన్న నిర్ణయానికి రావడం ఎంతమాత్రం సరికాదంటూ దాస్‌పై ఐపీసీ కింద సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టేశారు.

నేలకొరిగిన ఎర్రజెండా ముద్దుబిడ్డ

- సీపీఎం సీనియర్ నేత వర్ధెల్లి బుచ్చిరాములు కన్నుమూత
- నేడు సూర్యాపేటలో అంత్యక్రియలు



బుచ్చిరాములు (ఫైల్)

సూర్యాపేట: సీపీఎం సీనియర్ నాయకుడు, ఆ పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధెల్లి బుచ్చిరాములు (83) సోమవారం రాత్రి కన్నుమూశారు. గతేడాది డిసెంబర్ 18న బుచ్చిరాములు భార్య వర్ధెల్లి లక్ష్మమ్మ మృతి చెందారు. ఆమె మృతి చెందిన 6 రోజులకే ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దీంతో బుచ్చిరాములుకు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో 10 రోజులపాటు చికిత్స అందించారు. అనంతరం అక్కడి నుంచి నల్లగొండలోని నవ్య ఆస్పత్రికి తరలించారు. నెల రోజులుగా ఆయన ఐసీయూలోనే ఉన్నారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. బుచ్చిరాములుకు కుమారుడు, సాక్షి దినపత్రిక సంపాదకులు వర్ధెల్లి మురళి, కుమార్తె పద్మలీల ఉన్నారు. మంగళవారం బుచ్చిరాములు అంత్యక్రియలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో..

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి స్ఫూర్తితో బుచ్చిరాములు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా చురుకైన పాత్ర పోషించారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యారు. 1975 నుంచి 1989 వరకు సూర్యాపేట తాలుకా కార్యదర్శిగా.. అనంతరం సూర్యాపేట, తుంగతుర్తి రెండు తాలూకాల కార్యదర్శిగా 1996 వరకు సుదీర్ఘకాలం పనిచేశారు. 1994లో తుంగతుర్తి అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసి కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులకు కేంద్రం అందజేస్తున్న పింఛన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు నిరాకరించిన యోధుడు బుచ్చిరాములు. పార్టీ కూడా పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలని కోరినప్పటికీ తనకు వద్దని సున్నితంగా తిరస్కరించారు.

వైఎస్ జగన్ సంతాపం

సీపీఎం సీనియర్ నేత వర్ధెల్లి బుచ్చిరాములు మృతిపట్ల వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు, ఆయన కుమారుడు, సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

7 నుంచి కానిస్టేబుల్ అభ్యర్థులకు పీఈటీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్స్, వార్డర్ పోస్టుల కోసం ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ)లో ఎంపికైన 1,09,106 మంది అభ్యర్థులకు ఈనెల 7 నుంచి 27వ తేదీ వరకు దేహదారుఢ్య (పీఈటీ/పీఎంటీ) పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏపీఎస్ఎల్ఆర్‌బీ) చైర్మన్ విశ్వజిత్ తెలిపారు. జిల్లాల వారీగా పీఈటీ నిర్వహణకు సంబంధించిన తేదీలను ఆయన సోమవారం మీడియాకు విడుదల చేశారు.

జిల్లా	అభ్యర్థులు	ప్రారంభ తేదీ	ముగింపు తేదీ
పశ్చిమగోదావరి	4,660	7–2–19	11–2–19
తూర్పుగోదావరి	8,541	7–2–19	16–2–19
అనంతపురం	8,617	7–2–19	16–2–19
కృష్ణా	9,575	7–2–19	17–2–19
గుంటూరు	10,996	7–2–19	18–2–19
కర్నూలు	12,547	7–2–19	19–2–19
విశాఖపట్నం	13,168	7–2–19	20–2–19
విజయనగరం	8,353	14–2–19	22–2–19
శ్రీకాకుళం	7,571	18–2–19	25–2–19
చిత్తూరు	7,016	18–2–19	25–2–19
నెల్లూరు	6,181	19–2–19	25–2–19
ప్రకాశం	5,979	20–2–19	25–2–19
వైఎస్సార్	5,902	22–2–19	27–2–19

మన పార్టీకి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు

- చంద్రబాబే మళ్లీ సీఎం కావాలి
- పసుపు–కుంకుమ కార్యక్రమంలో ఏపీ స్పీకర్ కోడెల వ్యాఖ్యలు
- రాజ్యాంగపదవిలో ఉన్న విషయం మరిచి రాజకీయ ఉపన్యాసం
- ప్రతిపక్ష నేత జగన్‌పై తీవ్ర విమర్శలు



టీడీపీ సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి: మన పార్టీకి(టీడీపీ), చంద్రబాబుకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని స్పీకర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఆయన మళ్లీ సీఎం కావాలన్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు–కుంకుమ, పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నానన్న విషయాన్ని మరిచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ రాజకీయ ఉపన్యాసం ఇచ్చారు. 'నేను 40 సంవత్సరాలు నిప్పులా బతికాను. పదవుల కోసం ఆరాటపడలేదు. తప్పు చేయాలని అనిపిస్తే రాజకీయాల నుంచి వెళ్లిపోతా. అలాంటి నాపై చిన్న పనికి కూడా లంచం తీసుకుంటున్నారంటూ జగన్ విమర్శిస్తున్నాడు. సత్తెనపల్లి వచ్చి అవినీతి ప్రభుత్వం అంటున్నాడు. ఒక దుర్మార్గుడు వచ్చి రాజకీయపార్టీ పెట్టి నీతి గురించి మాట్లాడుతున్నాడు. 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి జగన్. చంద్రబాబు లాంటి గొప్ప నాయకుడిని ఏలెత్తి చూపించే ధైర్యం వచ్చింది' అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్ సీపీ వాళ్లకు ధైర్యం ఉంటే తన ఎదురుగా మాట్లాడాలన్నారు. చంద్రబాబు వల్లే పోలవరం సాధ్యం అయ్యిందని, ఆయన లేకపోతే అమరావతి నిర్మాణం, ఇంటింటికీ మరుగుదొడ్లు వచ్చేవి కాదని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసమే రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించి అప్పులు మనకు, ఆస్తులు తెలంగాణకు ఇచ్చారని పేర్కొన్నారు.

స్పీకర్ కోడెల ఒక తుప్పు

- ఆయన కుటుంబ అవినీతి విశ్వవ్యాప్తం
- తోపుడుబండ్ల నుంచి కాంట్రాక్టర్ల వరకు అక్రమ వసూళ్లు
- స్పీకర్ పదవికి మచ్చ తీసుకొచ్చారు
- వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి అంబటి, ఎమ్మెల్యే గోపిరెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న అంబటి రాంబాబు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్: తనకు తాను నిప్పుగా చెప్పకుంటున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తుప్పు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరు జిల్లా నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో స్పీకర్ కోడెల కుటుంబం చేస్తున్న అవినీతి, అక్రమాలు విశ్వవ్యాప్తం అయ్యాయని దుయ్యబట్టారు. తన నేరచరిత్రతో స్పీకర్ పదవికి మచ్చ తీసుకువచ్చిన కోడెల.. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి అంబటి మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో ఏ స్పీకర్ పాటించని దుష్ట సంప్రదాయానికి కోడెల తెర తీసి రాజ్యాంగ పదవిని అప్రతిష్ట పాలుచేసాడని మండిపడ్డారు. ఆయన రాజకీయ జీవితం అంతా నేరచరిత్రతో కూడుకున్నదని విమర్శించారు. మరుగుదొడ్లు, శ్మశానాలు, రోడ్లు, ఇసుక, మట్టి, రైల్వే కాంట్రాక్టులు, ఆర్టీసీ కాంట్రాక్ట్‌ల్లో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న కోడెల, ఆయన కుటుంబం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. పేదలు తినే అన్నా క్యాంటీన్ భోజనాలను కూడా అమ్ముకునే స్థాయికి స్పీకర్ దిగజారారని మండిపడ్డారు. గుంటూరులో తన కుటుంబానికి చెందిన కేఎస్‌పీ మాల్ నిర్మాణంలో పనిచేసేందుకు నరసరావుపేట, సత్తెనపల్లి మున్సిపాలిటీ వర్కర్లను వాడుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. మాల్ నిర్మాణంలో ఉపయోగించిన సిమెంట్, ఇనుము, మెటీరియల్‌ను సత్తెనపల్లి కాంట్రాక్టర్లను బెదిరించి తీసుకువెళ్లిందేనని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కోడెలను రాజకీయాల నుంచి శాశ్వతంగా విముక్తుడిని చేసి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

స్పీకర్ అవినీతిపై చర్చకు సిద్ధం

తోపుడుబండ్ల నుంచి కాంట్రాక్టర్ల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఘనత కోడెల కుటుంబానికి దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి విమర్శించారు. ఇలాంటి వ్యక్తి స్పీకర్ పదవిలో ఉండటం పట్ల శాసనసభలోని ప్రతి ఒక్కరు సిగ్గుపడాలన్నారు. రోజుకోక అవినీతికి పాల్పడుతూ సిగ్గుమాలిన రాజకీయాలతో బతుకుతున్న కోడెలతో అవినీతిపై చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పోలీసులతో తమను హౌస్ అరెస్ట్ చేయించి చర్చకు రాకుండా చేయాలనుకుంటే కుదరదన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి చర్చకు అనుమతి తీసుకుని స్థలం, సమయం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంట్లో బాంబులు పేలి నలుగురు మృతి చెందిన కేసులో కోడెల దోషిగా ప్రాథమిక విచారణలో సీబీఐ స్పష్టంగా పేర్కొందని గుర్తు చేశారు. పశువుల మేతలో కూడా అవినీతికి పాల్పడిన ఘనత ఆయనదేనన్నారు.

అంకెల గారడీకి అంతా సిద్ధం

రూ.2,26,177.53 కోట్లతో నేడు రాష్ట్ర బడ్జెట్!

- రెవెన్యూ లోటు రూ.2,294 కోట్లు.. ద్రవ్య లోటు రూ.32,390 కోట్లు
- ఆర్థిక వనరులు లేకున్నా భారీగా కేటాయింపులు చూపించే ఎత్తుగడ
- గత ఐదు బడ్జెట్లలో యువత, డ్వాక్రా, రైతు, అన్ని కులాలకు దగా
- డ్వాక్రా మహిళలకు సున్నా, పావలా వడ్డీ బకాయిలు రూ.2,400 కోట్లు
- ప్రతిపక్ష నేత జగన్ ప్రకటనతో అన్ని కులాలకు కార్పొరేషన్ల పేరుతో ఉత్తుత్తి కేటాయింపులు
- ఆరోసారి బడ్జెట్‌లోనూ దగాకు చంద్రబాబు సర్కార్ సిద్ధం
- నేడు అసెంబ్లీలో ఆర్థికమంత్రి యనమల.. మండలిలో మంత్రి నారాయణ సమర్పణ

సాక్షి, అమరావతి: చంద్రబాబు నాయుడు... ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేశారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన బాసలను నీళ్లొదిలారు. ఊరూరా తిరిగి చేసిన వాగ్దానాలను గాలిలో కలిపేశారు. ఏటా బడ్జెట్లలో కేటాయింపుల కోసం ఎదురుచూసిన బడుగు జనాలకు ఐదు బడ్జెట్లలో ఉసూరుమనిపించారు. ఎన్నికలు రెండు నెలలుండగా ఇవాళ ప్రవేశపెడుతున్న తాత్కాలిక బడ్జెట్‌ను మాత్రం అంకెల గారడీతో అంగరంగవైభవంగా రంగం సిద్ధం చేశారు. కాగా తాజాగా భారీ కేటాయింపులతో మరోసారి వంచనకు సిద్ధమౌతున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు సర్కార్.. ప్రస్తుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కూడా వారిని మళ్లీ దగా చేయబోతోంది. ఎన్నికల తరుణం ముంచుకొస్తున్న వేళ ఏదో చేసేస్తానంటూ సీఎం చేస్తున్న విన్యాసాలను చూసి రాష్ట్ర ప్రజలు విస్తుపోతున్నారు.

కాగితాలపైనే భారీ కేటాయింపులు

ఇప్పటికే స్తోమతకు మించి అప్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజా బడ్జెట్‌లో కూడా అప్పులతో పాటు రాని ఆదాయ వనరులను చూపిస్తూ కాగితాలపైనే భారీ కేటాయింపులు చేయాలని నిర్ణయించింది. గత ఎన్నికల్లో ప్రధాన హామీలైన వ్యవసాయ, డ్వాక్రా రుణాల మాఫీతో పాటు నిరుద్యోగ భృతికి గండికొట్టిన సర్కార్.. ఇప్పుడు రెండు నెల్లలో ఎన్నికలు ఉన్నాయనగా మళ్లీ ఆయా వర్గాలను మోసం చేయడమే లక్ష్యంగా అంకెల గారడీలతో 2019–20 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు అంతా సిద్ధంచేసింది. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మంగళవారం ఉ.11.45 గంటలకు అసెంబ్లీలో బడ్జెట్‌ను సమర్పించనున్నారు. అదే సమయానికి మున్సిపల్ మంత్రి నారాయణ శాసన మండలిలో బడ్జెట్‌ను చదవనున్నారు. ఎన్నికల ఏడాది కావడంతో పూర్తి స్థాయి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను యనమల సభలో ప్రవేశపెడతారు. కాగా, రూ.2,26,177.53 కోట్ల కేటాయింపులతో ఈ బడ్జెట్‌ను రూపొందించారు. రూ.2,294కోట్లను రెవెన్యూ లోటు కింద.. రూ.32,390కోట్లను ద్రవ్య లోటు కింద ఇందులో పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్‌కు సభ నుంచి ఆమోదం పొందాలని యనమల నిర్ణయించారు. కాగా, 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక రైతుల రుణమాఫీని రూ.87,612 కోట్ల నుంచి రూ.24 వేల కోట్లకు కుదించిన చంద్రబాబు సర్కారు.. ఇప్పటికీ ఇంకా రూ.8,200 కోట్లను రైతులకు ఇవ్వలేదు. దీంతో రైతుల అప్పులు గత ఏడాది సెప్టెంబర్ నాటికి రూ.1.37 లక్షల కోట్లకు చేరాయి. ఇప్పుడు కొత్తగా పెట్టుబడి నిధి పేరుతో వారిని మోసం చేసే ఎత్తుగడ వేసింది.

డ్వాక్రా సంఘాలకు టోకరా

డ్వాక్రా సంఘాల రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సీఎం పదవి చేపట్టిన తరువాత మాఫీ చేయలేనంటూ చెప్పి పెట్టుబడి నిధి కింద ఒక్కో మహిళకు పది వేలు ఇస్తామంటూ నాలుగున్నరేళ్ల పాటు సాగదీశారు. ఇప్పుడు ఎన్నికల ముందు మరో పది వేలు ఇస్తామంటూ పోస్ట్ డేటెడ్ చెక్‌లను పంపిణీ చేస్తున్నారు. అయితే, సకాలంలో రుణాలు చెల్లించిన డ్వాక్రా సంఘాల వారికి సున్నా వడ్డీ వర్తింపజేయాల్సి ఉంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం 2016 అక్టోబరు నుంచి సున్నా వడ్డీ చెల్లింపులకు నిధులివ్వలేదు. దీంతో ఆ సంఘాల నుంచి బ్యాంకులు ఇప్పటివరకు వడ్డీ కింద రూ.2,400 కోట్లను వసూలు చేశాయి. ఒక్కో మహిళపై రూ.70వేలకు పైగా వడ్డీ భారం పడింది.

నిరుద్యోగులకూ దగా

జాబు రావాలంటే బాబు రావాలంటూ ప్రచారం చేయడమే కాకుండా జాబు వచ్చే వరకు ఒక్కో నిరుద్యోగికి నెలకు రూ.2వేలు ఇస్తానని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన తెలుగుదేశం పార్టీ.. అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతను మోసం చేసింది. ప్రతిపక్ష నేత జగన్ ఒత్తిడి తేవడంతో 2017–18 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ యువతకు భృతి పేరుతో బడ్జెట్‌లో రూ.500 కోట్లను కేటాయించినప్పటికీ పైసా ఖర్చు చేయలేదు. 2018–19లో నిరుద్యోగ భృతికి రూ.1000 కోట్లను కేటాయించినప్పటికీ నవంబరులో అరకొరగా అనేక ఆంక్షలతో నెలకు రూ.1000 నిరుద్యోగ భృతి ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో కోటి 70 లక్షల కుటుంబాల్లోని ఒక్కో నిరుద్యోగికి భృతి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 3.58 లక్షల మందికి రూ.116.88 కోట్లే ఇచ్చారు. తాజాగా.. ఎన్నికల వేళ నిరుద్యోగ భృతిని రూ.2వేలకు పెంచుతామంటూ బడ్జెట్‌లో కేటాయింపులతో మళ్లీ మోసం చేయడానికి బాబు సర్కారు సిద్ధమవుతోంది.

కులాల కార్పొరేషన్లతో ప్రచారానికి ఎత్తుగడ

మరోపక్క.. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ ప్రకటించడంతో చంద్రబాబు ఇప్పుడు వాటిని కాపీ కొట్టి తానూ కార్పొరేషన్లు ఏర్పాటుచేస్తామంటూ ప్రకటించారు. వీటికి కూడా కాగితాలకే పరిమితమయ్యేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేసి ప్రచారం చేసుకోవాలని చంద్రబాబు ఎత్తుగడ వేశారు. ప్రజల కనీస అవసరాలైన సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారంతో పాటు మంచినీటి సరఫరా, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు చెందిన అన్ని రకాల బిల్లులు, ఆరోగ్యశ్రీతో పాటు ఇతర బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిలుపుదల చేసింది. సుమారు రూ.15 వేల కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉంచారు. ఇప్పుడు ఎన్నికల ముందు ఊహాజనిత గణాంకాలతో భారీగా బడ్జెట్ కేటాయింపులు చేసేద్దామనే రీతిలో సర్కారు వ్యవహరిస్తోంది.

గ్రాంట్లపై ఊహాజనిత అంచనాలు

ఇకపోతే.. కేంద్రం నుంచి అత్యధికంగా గ్రాంటు రూపంలో నిధులు వస్తాయనే ఊహాజనిత అంచనాలతో భారీ బడ్జెట్‌ను రూపొందించారు. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఏకంగా రూ.60 వేల కోట్లు వస్తాయని లెక్కగట్టడం గమనార్హం. కేంద్ర పన్నుల వాటా రూపంలో రూ.36,360 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఇది కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న మేరకే పొందుపరిచినప్పటికీ గ్రాంట్ల రూపంలో మాత్రం కేవలం ఊహాజనితంగా లెక్కలు వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంత్రి యనమల ఏకంగా రెవెన్యూ మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అభాసుపాలయ్యారు. ఇప్పుడు రెవెన్యూ మిగులు బడ్జెట్ పెడతారా లేదా లోటు బడ్జెట్ పెడతారా అనేది చూడాల్సి ఉంది.



N Chandrababu Naidu @ncbn · Feb 1

If you observe carefully the budget is a post dated cheque drawn on a collapsing bank. Nothing substantial and concrete for the citizens. After sleeping for four and half years the union government suddenly announces these post dated measures.

'దివాళా తీస్తున్న బ్యాంకు పేరుతో ఇచ్చిన పోస్ట్‌డేటెడ్ చెక్కులా ఈ బడ్జెట్ ఉంది. నాలుగున్నరేళ్లు నిద్రపోయిన కేంద్రం.. అకస్మాత్తుగా అనేక ప్రతిపాదనలు చేసింది.' ఇదీ కేంద్ర బడ్జెట్‌పై చంద్రబాబు చేసిన ట్వీట్. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన బాబు.. తానూ అదే తీరులో చివరి బడ్జెట్‌పై కసరత్తు చేస్తున్నారు.

ప్రత్యేక హోదా కోసం 6 నుంచి ఆందోళనలు

సాక్షి, అమరావతి: ప్రత్యేక హోదా, విభజన హామీల అమలపై కేంద్రం నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ 6 నుంచి 10వ తేదీ వరకు ఆందోళనలు నిర్వహించాలని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన జేఏసీ నిర్ణయించింది. 6న జిల్లా కేంద్రాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, 8న గాంధీగిరి కింద వాహనాలు శుభ్రం చేయడం, 10న మోదీ గుంటూరు పర్యటనకు రానున్న సందర్భంగా ఖాళీ కుండలతో నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించింది. జేఏసీ చైర్మన్ చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

ఎన్నికలకు 973 అదనపు పోస్టులు మంజూరు

సాక్షి, అమరావతి: రాష్ట్ర శాసనసభ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పనిచేసేందుకు 973 అదనపు పోస్టులు మంజూరయ్యాయి. అవుట్‌సోర్సింగ్, డిప్యుటేషన్ ద్వారా పోస్టుల భర్తీకి అనుమతిస్తూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) గోపాల కృష్ణ ద్వివేది సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఈవో కార్యాలయానికి 82 పోస్టులు కేటాయించారు.

ఎస్జీటీ మినహా డీఎస్సీ తుది 'కీ'లు విడుదల

సాక్షి, అమరావతి: డీఎస్సీ– 2018 ఉపాధ్యాయ నియామకానికి సంబంధించి టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాల్, భాషా పండితులు, పీఈటీ, క్రాఫ్ట్, సంగీతం, ఆర్ట్ అండ్ డ్రాయింగ్‌కు సంబంధించిన తుది 'కీ'లు విడుదల చేశారు. 'కీ'లను www.cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎస్జీటీ (ప్రత్యేక పాఠశాలల) పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక 'కీ'ని కూడా వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలను 10లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎస్జీటీకి సంబంధించిన తుది కీని 13న విడుదల చేస్తామని తెలిపారు.

ఎస్టీ గురుకుల కార్యదర్శిగా బాలాజీనాయక్

సాక్షి, అమరావతి: గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శిగా బాలాజీనాయక్‌ను నియమిస్తూ సోమవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. బాలాజీనాయక్ ప్రస్తుతం గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఇప్పటి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా ఉన్న కల్నల్ వి.రాములు ఇన్‌చార్జి కార్యదర్శిగా ఉన్నారు.

చిరుత దాడి.. నలుగురికి గాయాలు

ఆత్రేయపురం: తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెంలో చిరుతపులి నలుగురిని గాయపరిచింది. తల్లిబాబు, యడ్ల చిట్టిబాబు, నరేష్, వనచర్ల దుర్గాప్రసాద్ గాయపడ్డారు. ఇద్దరు కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, తీవ్రంగా గాయపడ్డ మరో ఇద్దరిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సోమవారం గ్రామంలోకి వచ్చి నలుగురిని గాయపరిచాక చెట్టుపైకెక్కింది. దానిని పట్టుకునేందుకు అటవీ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

కేన్సర్ నియంత్రణ సామాజిక బాధ్యత

ప్రైవేటు ఆస్పత్రుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మురళీకృష్ణ



సాక్షి, అమరావతి: కేన్సర్ నియంత్రణకు వైద్యులతో పాటు కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాస్పత్రులు కృషి చేయాలని ఏపీ ప్రైవేటు ఆస్పత్రుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి.మురళీకృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు. కేన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోందని, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు, ఒత్తిళ్ల కారణంగా కేన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కేన్సర్ చికిత్సకు వైద్య సదుపాయాలు మరింత పెంపొందించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

సీఎంను బాధ్యుడిని చేయడం సరికాదు

కన్నా పిటిషన్‌పై హైకోర్టుకు ప్రభుత్వం నివేదన

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు సీఎంను వ్యక్తిగతంగా బాధ్యుడిని చేయడం సరికాదని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. రాష్ట్ర ఖజానాకు సీఎం పెద్ద ఎత్తున నష్టం కలిగించారని.. సన్నిహితులకు అత్యంత విలువైన కాంట్రాక్టులు కట్టబెట్టారని, వీటిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. కన్నా తరఫున సీనియర్ న్యాయవాది సూర్యకరణ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కండక్టర్ల కొనుగోళ్ల కాంట్రాక్టును బెంగళూరుకు చెందిన రేచమ్ ఆర్‌పీడీ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారని, ఇందులో రూ.131 కోట్ల మేర అక్రమాలు జరిగాయని విజిలెన్స్ తేల్చిందని వివరించారు. ఏపీ ఎస్‌పీడీసీఎల్ ఎండీగా హెచ్‌వై దొర ఉన్న సమయంలో ఈ అక్రమాలు జరిగాయని, దీని వెనుక దొర పాత్ర ఉందని విజిలెన్స్ చెప్పినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే అమరావతిలో హెచ్‌సీఎల్‌కు 48.98 ఎకరాలను కేటాయించారని, దీని విలువ రూ.700 కోట్ల వరకు ఉందన్నారు. ఈ కంపెనీకి ఇచ్చిన ప్రోత్సాహకాలతో కలుపుకుంటే మొత్తం వాటి విలువ రూ.2,233.90 కోట్లని.. కంపెనీ పెట్టుబడిగా పెట్టాలనుకున్న దాని కంటే ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలే ఎక్కువని తెలిపారు. ఇక ఈ–సెంట్రిక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ, మధురవాడలో అత్యంత ఖరీదైన 50 ఎకరాలను రూ.25 కోట్లకే కేటాయించేశారని వివరించారు. ఈ భూమి విలువ రూ.500 కోట్ల వరకు ఉంటుందన్నారు. విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు రూ.2 వేల కోట్లకు పైగా ఉన్న విలువైన ఆస్తులను.. కేవలం రూ.100 కోట్లు పెట్టుబడులు పెడుతున్న కొందరు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేశారని వివరించారు. 'అందరికీ ఇల్లు' పథకం కింద తెలంగాణ ప్రభుత్వం చదరపు అడుగుకు రూ.1,012 చెల్లిస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం రూ.2,433 చెల్లిస్తోందన్నారు. తద్వారా కాంట్రాక్టర్లకు రూ.38 వేల కోట్లను దోచిపెడుతోందని వివరించారు.

ఆరోపణలకు ఆధారాలేవి..?

ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. ఈ వ్యాజ్యాన్ని రాజకీయ కారణాలతోనే దాఖలు చేశారని చెప్పారు. సీఎంపై చేస్తున్న ఆరోపణలపై నిర్దిష్టంగా ఎటువంటి ఆధారాలను చూపలేదన్నారు. 2015 చేసిన భూ కేటాయింపులను పిటిషనర్ ఇప్పుడు ప్రశ్నిస్తున్నారని ఏజీ తెలిపారు. అక్రమాలు జరిగాయని చెబుతున్న పిటిషనర్, చట్టాన్ని అమలు చేసే సంస్థల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయలేదన్నారు. దీనిపై ధర్మాసనం ప్రశ్నించగా.. సూర్యకరణ్‌రెడ్డి బదులిస్తూ పిటిషనర్ ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్‌లకు వినతిపత్రాలు ఇచ్చారని, ప్రయోజనం లేకపోవడంతో ఈ న్యాయస్థానాన్ని ఆశ్రయించారని చెప్పారు. పాత్రికేయుడు ఏబీకే ప్రసాద్ ఇలాగే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దానిని కొట్టేశారని ఏజీ వివరించారు. దీంతో ఆ పిటిషన్ కాపీని తమ ముందుంచాలని, దానిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం ఏజీకి స్పష్టం చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

'భూ కేటాయింపు'లపై 11న తీర్పు

సాక్షి, అమరావతి: మనుగడలో లేని పలు డొల్ల కంపెనీలకు ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం పెద్ద సంఖ్యలో భూములు కట్టబెట్టిందని, దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మాజీ న్యాయాధికారి జె.శ్రవణ్‌కుమార్ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఈ నెల 11న తమ నిర్ణయాన్ని వెలువరిస్తామని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. సోమవారం జరిగిన విచారణ సందర్భంగా పిటిషనర్ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. ఒక్క ఇటుక కూడా వేయని కంపెనీలకు భూములు అప్పగిస్తూ ప్రభుత్వం సేల్‌డీడ్లు చేస్తోందని తెలిపారు. అలా పొందిన భూములను.. ఆయా కంపెనీలు బ్యాంకుల వద్ద తాకట్టుపెట్టి రుణం తీసుకుంటున్నాయని.. ఈ విషయాన్ని మంత్రి కూడా నిర్ధారించారని తెలిపారు. ఆ కంపెనీలు బిచాణా ఎత్తేస్తే రుణాల చెల్లింపు బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇవన్నీ ఆలోచించకుండా ప్రభుత్వం తమకు కావాల్సిన వారికి ఏపీఐఐసీ ద్వారా భూములు అప్పగిస్తోందన్నారు. భూములు పొందడానికి ముందు సంబంధిత కంపెనీ తమ వివరాలను బహిర్గతం చేయాల్సి ఉండగా.. అది కూడా చేయడం లేదన్నారు. అయితే ఈ వాదనలను ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ తోసిపుచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. ఈ నెల 11న తన నిర్ణయాన్ని వెలువరిస్తానని స్పష్టం చేసింది.

'అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోండి'

సాక్షి, అమరావతి : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న శక్తులపై చర్యలు తీసుకోవాలని ఏపీ మహిళా కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళగిరిలోని పోలీసుప్రధాన కార్యాలయంలో సోమవారం డీజీపీ ఆర్పీ ఠాకుర్‌కు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, పలువురు మహిళా నేతలు వినతిపత్రం ఇచ్చారు.

ఉమ్మడి సర్వీసు రూల్సుపై సుప్రీంకోర్టు స్టే

సాక్షి, అమరావతి: ఉమ్మడి సర్వీసు రూల్స్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోమవారం సుప్రీంకోర్టు స్టే విధించిందని, స్టే నేపథ్యంలో, ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయకముందే ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని వివిధ ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. వెంటనే ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్, జూనియర్ లెక్చరర్స్, మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, డైట్ లెక్చరర్ల ప్రమోషన్లను ఇవ్వాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నేతలు జమాల్‌రెడ్డి, గురవారెడ్డి డిమాండ్ చేశారు. పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత సామల సింహాచలం పేర్కొన్నారు. కోడ్ రాకముందే అడహక్ రూల్సుతో పదోన్నతులు కల్పించాలని పీఆర్టీయూ నేతలు గిరిప్రసాద్, శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఆపస్ నేతలు, శ్రావణ్ కుమార్, రవి ప్రసాద్ కోరారు. భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల స్థాయి పెంపు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఎస్ఎల్‌టీయే నేత అంకాల్ కొండయ్య డిమాండ్ చేశారు. లేకుంటే 9 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని, వచ్చే 10వ తరగతి మూల్యాంకనం బహిష్కరణ చేపడతామని హెచ్చరించారు.

అగ్రిగోల్డ్ ఆస్తులు కొట్టేసేందుకు బాబు, లోకేశ్ కుట్ర

వైఎస్సార్‌సీపీ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ధర్నాలో నేతలు



అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన విజయవాడలో నిర్వహించిన ధర్నాలో వైఎస్సార్‌సీపీ నేతలు

సాక్షి, అమరావతి : అగ్రిగోల్డ్ బాధితులకు ఈ ప్రభుత్వం ఆదుకోకపోతే రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమస్యను పరిష్కరిస్తారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. విజయవాడలో సోమవారం వైఎస్సార్‌సీపీ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో బాధితుల పక్షాన ధర్నా నిర్వహించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా అసెంబ్లీలోనూ, బయట పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో 19.52 లక్షల మంది బాధిత కుటుంబాలు ఉన్నాయన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు, ఎమ్మెల్యేలు, ఎంపీలు దోచుకోవడం కోసమే వివరాలను బహిర్గతం చేయడం లేదని విమర్శించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా అగ్రిగోల్డ్ ప్రస్తావన లేదన్నారు. 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి వాటిలో ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులతో చెలగాటం ఆడుతున్న చంద్రబాబు.. వారు తలుచుకుంటే అగ్నిలో కాలి బూడిదవ్వడం ఖాయమన్నారు. చిన్న విషయాన్ని కూడా పష్కరించలేని దద్దమ్మ రాష్ట్రాన్ని పాలించడానికి అనర్హుడంటూ ధ్వజమెత్తారు. సీఎం ఇళ్లకు, గెస్ట్ హౌస్‌లకు అనవసరంగా కోట్లు ఖర్చు చేస్తున్నాడే తప్ప.. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు మనసు రావడం లేదన్నారు. లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ అధికారం, ఓట్లు, సీట్లు తప్ప ప్రజల గురించి ఆలోచించే పరిస్థితుల్లో చంద్రబాబు లేడని ధ్వజమెత్తారు. బాధితుల సంఖ్యపై సీఎం ఒక రకంగా, కుటుంబరావు మరో విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతి రూపాయి ఇప్పించే వరకు వైఎస్సార్‌సీపీ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు కె. రక్షణనిధి , మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, నేతలు జోగి రమేష్, మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, యలమంచిలి రవి, నందిగం సురేష్, వసంత కృష్ణ ప్రసాద్, సింహాద్రి రమేష్, డి.నాగేశ్వరరావు, ఎం.జగన్‌మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కోర్టులో అదనపు పీపీ నియామకంపై పిల్

- మంత్రి పుల్లారావు, ఇతర నేతల సిఫార్సు మేరకే నియామకం
- ఈ విషయాన్ని అదనపు పీపీ పత్రికా ముఖంగా చెప్పారు
- అందువల్ల ఆమె నియామకాన్ని రద్దు చేయండి
- హైకోర్టులో పిల్
- అదనపు పీపీ శివలీలకు హైకోర్టు నోటీసులు.. కౌంటర్ దాఖలుకు ఆదేశం

సాక్షి, అమరావతి: న్యాయస్థానాల్లో నియామకాలు చట్టం నిర్దేశించిన విధి విధానాల ప్రకారం కాకుండా, అధికార పార్టీ నేతల ఆదేశాల మేరకు జరుగుతున్నాయని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఇతర అధికార పార్టీ నేతల సిఫార్సుతో గుంటూరు అదనపు ఐదో జిల్లా, సెషన్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన ఈ.శివలీల నియామకాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు ఆర్.శివాజీ, మరో ఇద్దరు వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం శివలీలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలంటూ విచారణను పది రోజులకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫు న్యాయవాది వాసిరెడ్డి ప్రభునాథ్ వాదనలు వినిపిస్తూ.. శివలీల నియామకం విషయంలో నిబంధనలు పాటించలేదన్నారు. తాను మంత్రి, పలువురు ఎమ్మెల్యేలు, నేతల సిఫార్సుతో అదనపు పీపీగా నియమితులయ్యానని, ఇందుకు వారికి కృతజ్ఞతలు చెబుతున్నానంటూ ఇచ్చిన ప్రకటన పత్రికల్లో ప్రచురితమైందని తెలిపారు. ధర్మాసనం స్పందిస్తూ.. శివలీల బాధ్యతలు తీసుకున్నారా? అని ప్రభుత్వ న్యాయవాదిని ఆరా తీసింది. తీసుకున్నారని చెప్పిన ప్రభుత్వ న్యాయవాది.. పిటిషనర్లకు జోక్యం చేసుకునే అర్హత ఉందో లేదో తేల్చాలన్నారు. ఈ విషయాన్ని తర్వాత తేలుస్తామన్న ధర్మాసనం.. శివలీలకు నోటీసు జారీ చేసింది.

రూ.100 కోట్లతో కొండపల్లి ఖిల్లా అభివృద్ధి

- కొండపల్లి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు వెల్లడి
- కార్యక్రమానికి డుమ్మా కొట్టిన పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ



సీఎం చంద్రబాబుకు జ్ఞాపికను బహూకరిస్తున్న పర్యాటక శాఖ కమిషనర్ వాణీమోహన్, మంత్రి దేవినేని ఉమా

సాక్షి, విజయవాడ: రాబోయే నాలుగైదేళ్లలో రూ.100 కోట్లు కేటాయించి కొండపల్లి ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే రూ.10.90 కోట్లతో ఖిల్లాలోని దర్బార్ హాల్, రాజ మహల్, ధాన్యాగారం తదితరాలను పురావస్తు శాఖ అభివృద్ధి చేసిందన్నారు. సోమవారం కొండపల్లి ఖిల్లాపై జరిగిన కొండపల్లి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పురావస్తు, అటవీ, పర్యాటక, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో కొండపల్లి ఫోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కొండపల్లి కోట పరిధిలో 22,500 ఎకరాల భూమి ఉందని, ఇక్కడ ఔషధ, సంప్రదాయ చెట్లను పెంచవచ్చని చెప్పారు. పర్యాటకులు ఒక రోజంతా గడిపే విధంగా ఖిల్లా పరిసరాలను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో కొండపల్లి గ్రామం నుంచి కోటపైకి ఉన్న కాలిబాటను అభివృద్ధి చేస్తామన్నారు. కొండపల్లి బొమ్మల తయారీకి ఉపయోగించే చెక్క తగ్గిపోతోందని, ఈ చెట్లను పెంచుతామని హామీ ఇచ్చారు. కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తామన్నారు. రాజధాని అమరావతికి సమీపంలో కృష్ణానదిలో ద్వీపాలు, పవిత్ర సంగమం, కొండపల్లి కోట, కూచిపూడి, మచిలీపట్నం బీచ్ ఉన్నాయన్నారు. ఉత్సవాల సందర్భంగా హెలికాప్టర్ రైడ్, పారా మోటార్ రైడ్, ట్రెక్కింగ్, పారా సైలింగ్, అమ్యూజ్‌మెంట్ పార్కు ఏర్పాటు చేశారు. ఆరు దేశాలు, 16 రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంగీత విభావరి, కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా, పురావస్తు శాఖ కమిషనర్ వాణీమోహన్, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు. కాగా, ఇటీవల కాలంలో సీఎం చంద్రబాబుతో ఉప్పూనిప్పులా వ్యవహరిస్తోన్న పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టడం గమనార్హం.

రెండు వారాల వరకు వీసీలను నియమించొద్దు

పద్మావతి, నన్నయ వర్సిటీల విషయంలో హైకోర్టు ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: ఆదికవి నన్నయ్య, పద్మావతి మహిళా యూనివర్సిటీలకు రెండు వారాల వరకు వైస్ చాన్సలర్ల(వీసీ)ను నియమించొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు సోమవారం ఆదేశించింది. శ్రీ వేంకటేశ్వర, ద్రవిడ, శ్రీకృష్ణ దేవరాయ వర్సిటీలకు యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా వీసీలను నియమించారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. దీనిపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, యూజీసీ చైర్మన్‌లతో పాటు సెర్చ్ కమిటీల్లోని పలువురు సభ్యులకు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) చాగరి ప్రవీణ్‌కుమార్, న్యాయమూర్తి జస్టిస్ మల్లవోలు సత్యనారాయణమూర్తితో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. రాష్ట్రంలోని పలు వర్సిటీలకు వీసీలను నియమించే విషయంలో ఏర్పాటు చేసిన సెర్చ్ కమిటీలు రద్దు చేసి.. యూజీసీ నిబంధనల మేరకు కొత్తగా సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ తిరుపతికి చెందిన ప్రొఫెసర్ పి.మునిరత్నంరెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.

యూజీసీ నిబంధనలు పట్టించుకోవట్లేదు...

పిటిషనర్ తరపు న్యాయవాది ఉగ్రనర్సింహ వాదనలు వినిపిస్తూ.. వీసీలను ఎంపిక చేసే సెర్చ్ కమిటీలో ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిని ప్రభుత్వ నామినీగా నియమించారని.. ఇది యూజీసీ నిబంధనలకు విరుద్ధమన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం ఉన్నత విద్యలో ప్రముఖ వ్యక్తిని సెర్చ్ కమిటీలో సభ్యునిగా నియమించాల్సి ఉందన్నారు. ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ఆ కేటగిరిలోకి రారన్నారు. ఇప్పటికే శ్రీ వేంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ, ద్రవిడ వర్సిటీలకు వీసీల నియామకాన్ని పూర్తి చేశారని, ఈ నియామకాలు చట్ట విరుద్ధమన్నారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డి.రమేష్ వాదనలు వినిపిస్తూ.. సెర్చ్ కమిటీల్లో ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ఉండకూడదని నిబంధనల్లో లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. పద్మావతి మహిళా, ఆదికవి నన్నయ వర్సిటీలకు 2 వారాల పాటు వీసీలను నియమించొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి వివరాలు తమ ముందుంచాలని ఆదేశిస్తూ విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది.

ప్రకాశం జిల్లాలో పరువు హత్య

- కన్న కూతురిని కడతేర్చిన తండ్రి
- పలుమార్లు ఇల్లు విడిచి వెళ్లిన కుమార్తె
- వద్దన్నా వినలేదని గొంతు నులిపి చంపిన వైనం



మృత దేహం (ఇన్‌సెట్‌లో) వైష్ణవి (ఫైల్)

తాళ్లూరు: చెప్పిన మాట పెడచెవిన పెట్టి, ప్రవర్తన మార్చుకోమని చెప్పినా వినకుండా కుటుంబ పరువు తీస్తోందన్న కోపంతో కుమార్తె గొంతు నులిమి చంపాడు ఓ తండ్రి. ప్రకాశం జిల్లాలో సోమవారం ఈ దారుణం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన కోట వెంకటరెడ్డి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. రెండో కుమార్తె వైష్ణవి (20) జిల్లా కేంద్రం ఒంగోలులోని ఓ ప్రవేట్ కళాశాలలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. రోజూ కళాశాలకు చెందిన బస్సులోనే వెళ్లేది. అదే కళాశాలలో చదివే లింగసముద్రం గ్రామానికి చెందిన యువకుడితో వైష్ణవి ప్రేమలో పడింది. గత గురువారం కళాశాల బస్సులో వస్తూ ఆస్పత్రికి వెళ్లాలని తోటివారికి చెప్పి మధ్యలో దిగిన వైష్ణవి ప్రియుడి సూచన మేరకు తిరుపతి చేరుకుంది. తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి తీసుకొచ్చారు. తల్లిదండ్రులు, బంధువులు కౌన్సిలింగ్ ఇచ్చినా ఫలితం లేకపోయింది. ఆ మర్నాడే స్నానం చేయడానికి అని చెప్పి స్నానాల గదికి వెళ్లిన వైష్ణవి అక్కడి నుంచి మాయమైంది. మార్కాపురంలో ఉందని తెలుసుకుని మళ్లీ తీసుకొచ్చారు. ఎన్నిసార్లు చెప్పినా వైష్ణవి పద్ధతి మార్చుకోక పోవటం, మంచి చెప్పిన బంధువులపై కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతుండటంతో ఆదివారం రాత్రి తండ్రి, కూతురి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జామున వైష్ణవికి ఆరోగ్యం బాగా లేదంటూ తల్లిదండ్రులు ఆర్ఎంపీ వైద్యుడ్ని ఇంటికి పిలిపించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ దాచేపల్లి రంగనాథ్, దర్శి సీఐ శ్రీనివాసరావు ఘటనాస్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలించారు. యువతి ముఖంపై గాయాలు, మెడపై కమిలినట్టు ఉండటం గమనించారు. గొంతు నులిమి హత్య చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. వీఆర్ఓ యలమందారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సాక్షి

మంగళవారం, ఫిబ్రవరి, 5

బెంగాల్ 'యుద్ధం'

రానున్న సార్వత్రిక ఎన్నికలు ఎంత హోరాహోరీగా ఉండబోతున్నాయో కొన్ని రోజులుగా దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చాటిచెబుతున్నాయి. దాదాపు అన్ని పార్టీలూ నువ్వా నేనా అన్నట్టు పోటీ పడుతున్నాయి. పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో అయితే రోడ్డున పడి కొట్టుకునే స్థితికి చేరాయి. ఆ రాష్ట్రంలో జరిగిన రెండు కుంభకోణాలపై దర్యాప్తు జరిపేందుకు, కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన తమ సిబ్బందిపై కోల్‌కతా పోలీసులు దాడిచేసి అదుపులోకి తీసుకున్నారని సీబీఐ ఆరోపిస్తుంటే...వారి దగ్గర తగిన అనుమతిపత్రాలు ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి తీసుకెళ్లి విడిచిపెట్టామని పోలీసులు చెబుతున్నారు. గతంలో ఆ కుంభకోణాలనుఉ దర్యాప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)కు రాజీవ్‌కుమార్ సారథ్యం వహించారు. ఆ సందర్భంగా కుంభకోణానికి సంబంధించిన కీలక పత్రాలను ఆయన గల్లంతు చేశారన్నది సీబీఐ అభియోగం. పశ్చిమ బెంగాల్ గవర్నర్ రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులపై కేంద్రానికి నివేదిక పంపారు. చివరకు ఇదంతా రాష్ట్రపతి పాలనకు దారితీయొచ్చని కొందరు ఊహిస్తున్నారు. మమత కూడా దీన్నే కోరుకుంటున్నట్టు కనబడుతోంది. రాష్ట్రంలో పుంజుకుంటున్నట్టు కనిపిస్తున్న బీజేపీని చావుదెబ్బ తీయాలన్నది ఆమె వ్యూహం. మమత దేనికీ భయపడే రకం కాదు. రాష్ట్రంలో లెఫ్ట్‌ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు ఆమె సీపీఎం కార్యకర్తలతో వీధుల్లో హోరాహోరీ తలపడి, తన పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. నిన్నటి నుంచి ఆమె నడిరోడ్డుపై సాగిస్తున్న ధర్నా, అక్కడే కూర్చుని కేబినెట్ సమావేశం జరపడం వగైరాలు చూస్తుంటే ఆ పోరాట చేవ ఇంకా తగ్గలేదని అర్థమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభేదాలు తలెత్తడం, ఒక్కోసారి అవి కట్టుదాటడం కొత్త గాదు. అలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడల్లా ఒక్క కలం పోటుతో రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేయడం కాంగ్రెస్ హయాంలో అడ్డూ ఆపూ లేకుండా సాగేది. ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీచేశాక ఆ దురలవాటు కాస్త తగ్గింది. కానీ పూర్తిగా పోలేదు. తమను వ్యతిరేకించే పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సమస్యాత్మక గవర్నర్లను నియమించడం, వారు ఏదో సాకుతో ముఖ్యమంత్రులను చికాకు పెట్టడం ఇంకా కొనసాగుతూనే ఉంది. గతంలో యూపీఏ హయాంలోనూ, ఇప్పుడు ఎన్‌డీఏ హయాంలోనూ కూడా ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని సమానంగా ముప్పుతిప్పలు పెట్టడం దీనికి ఉదాహరణ.

కుంభకోణాల దర్యాప్తులో కొన్ని కీలక పత్రాల గల్లంతుకు రాజీవ్‌కుమార్ కారణమయ్యారని అనుమానం వస్తే సీబీఐ చేయాల్సిందేమిటి? 40మందిని ఆయన కార్యాలయంపైకి దండయాత్రకు పంపటమా? కేంద్ర, రాష్ట్రాల మధ్య పొరపొచ్చాలున్నప్పుడు సీబీఐ లాంటి సంస్థ తన విధుల్ని అత్యంత జాగురూకతతో నిర్వహించాలి. ఈ విషయమై పార్లమెంటులో తృణమూల్ సభ్యులు ఆందోళన చేసినప్పుడు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇచ్చిన జవాబు సమర్థనీయంగా లేదు. ఆయన చెప్పినట్టు సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగే దర్యాప్తులో భాగంగా సీబీఐ వెళ్లినట్టయితే, ఆ సంస్థ అందుకు తగిన విధానాలు పాటించాల్సింది. బలప్రదర్శన చేసి సీబీఐ ఏం సాధించదల్చుకుందో అర్థం కాదు. రాజీవ్‌కుమార్ ప్రైవేటు వ్యక్తి కాదు. ఆయన అజ్ఞాతంలోకి పోయే అవకాశం లేదు. తగిన నోటీసులిచ్చి విచారించడానికి వస్తామని చెప్పడం, అందుకాయన స్పందించకపోయినా, నిరాకరించినా న్యాయస్థానం ద్వారా తగిన చర్యలు తీసుకోవడం సీబీఐ విధి. అవతలివారు అక్రమాలకు పాల్పడుతున్నారు గనుక తాము సైతం అదే దోవన వెళ్లాలనుకోవడం సరైంది కాదు. రెండు కుంభకోణాలపైనా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపి సీబీఐకి సహకరించాలని రాష్ట్రాన్ని ఆదేశించిన మాట వాస్తవమే. కానీ అలా చెప్పి నాలుగున్నరేళ్లు దాటుతోంది. ఇన్నేళ్లుగా సీబీఐ ఏం చేసినట్టు? ఎన్నికలు సమీపిస్తుండగా ఇప్పుడే ఎందుకంత ఉత్సాహం పుట్టుకొచ్చినట్టు? ఇంతకూ సుప్రీంకోర్టు ఈ కేసుల్ని పర్యవేక్షించడం లేదు. దీనికి సంబంధించిన అన్ని అంశాలనూ కోల్‌కతా హైకోర్టుకు నివేదించమని అప్పట్లోనే తెలిపింది. రాష్ట్ర పోలీస్ అధికారులకు సీబీఐ జారీచేసిన సమన్లను హైకోర్టు నిలిపేసింది. ఈ దశలో ఎలాంటి ముందస్తు సమాచారమూ లేకుండా, హైకోర్టు అనుమతి కూడా కోరకుండా సీబీఐ వెళ్లడంలోని ఔచిత్యమేమిటో అర్థంకాదు.

అయితే ఈ విషయంలో మమతను, ఆమెను సమర్థిస్తున్న విపక్షాల నైతికతను కూడా ప్రశ్నించాల్సి ఉంది. వ్యవస్థల్ని ధ్వంసం చేయడంలో, వాటిని భ్రష్టుపట్టించడంలో ఈ పార్టీల పాత్ర కూడా తక్కువేమీ కాదు. మమత మొదలుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ అందరూ అందరే. సామాజిక మాధ్యమాల్లో తన ఫొటో పెట్టి వ్యంగ్యంగా వ్యాఖ్య రాసినందుకు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఒకరిని మమత అరెస్టు చేయించిన తీరు ఎవరూ మర్చిపోరు. చంద్రబాబు ఈ విషయంలో మరింత ఘనుడు. ఆయన విపక్షంలో ఉన్నప్పుడే నాటి యూపీఏ ప్రభుత్వంతో, కిరణ్‌కుమార్ రెడ్డి సర్కారుతో కుమ్మక్కయి సకల వ్యవస్థల్ని భ్రష్టు పట్టించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు ఎలా ఉసిగొల్పారో అందరికీ గుర్తుంది. ముఖ్యమంత్రి అయ్యాక సైతం ఆయన అధికార యంత్రాంగాన్ని తన స్వప్రయోజనాల కోసం ఎడాపెడా వాడుకుంటున్నారు. అందుకే ఈ బాపతు నేతల పోరాటంపై అందరూ పెదవి విరుస్తున్నారు. అన్ని పార్టీలూ ఆ తానులోని ముక్కలే అని తెలిసినప్పుడు ప్రజల్లో నిరాశానిస్పృహలు కలగడం సహజం. చిత్తశుద్ధితో రాజ్యాంగానికి కట్టుబడినప్పుడే ప్రజా స్వామ్యం నిలబడుతుందని నేతలందరూ గ్రహించాలి. తాము ఇష్టానుసారం వ్యవహరిస్తామని, తమ జోలి కొస్తే మాత్రం యాగీ చేస్తామంటే ఎవరూ సమర్థించరు.


గ్రహం అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, తిథి శు.పాడ్యమి రా.3.35 వరకు, తదుపరి విదియ, నక్షత్రం ధనిష్ఠ పూర్తి, వర్జ్యం ఉ.9.40 నుంచి 11.25 వరకు, దుర్ముహూర్తం ఉ.8.52 నుంచి 9.36 వరకు, తదుపరి రా.10.58నుంచి 11.49 వరకు, అమృతఘడియలు... రా.8.20 నుంచి 10.04 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం: 5.54
రాహుకాలం : ప. 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు

ఫెడరల్ స్ఫూర్తి రక్షణకు దారి ఇదేనా?

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం లోటుపాట్లపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ విజయవాడలో జరిపిన పాక్షిక రాజకీయ సభ ''నాకు పరీక్షా, నా రాగిచెంబుకు పరీక్షా'' అన్నట్లుగా ముగిసింది. ''రాష్ట్రాల నిర్మాణంలో/రాష్ట్రాల విభజన సందర్భంలో ఆయా స్థానిక శాసనసభలలో మెజారిటీ తీర్మానం ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఉండాలని నిర్దేశించారు. ఆ షరతును కేంద్ర పాలనా వ్యవస్థ రాజకీయ స్వార్థంకోసం ఉల్లంఘించిన నాడే ఫెడరల్ స్ఫూర్తికి పాతర వేయడం జరిగింది. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలకు రక్షణ సాధ్యమవుతుందని ఉండవల్లి ఆశించడం ఎంతవరకు సాధ్యం?



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

''ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల మధ్య తలెత్తిన పెక్కు సమస్యల పరిష్కారం వాయిదా పడింది. ఈ నెల (ఫిబ్రవరి) 1న ఢిల్లీలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కీలక సమావేశం వాయిదా పడినందున ఈ పరిణామం తలెత్తింది'' కానీ ఎందుకు వాయిదా పడిందో మాత్రం వివరణ లేదు. *(ఫిబ్రవరి 2, 2019 వార్త)*

''ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని కేంద్రం సరిదిద్దాలి. రాజ్యాంగ విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందనే విషయాన్ని దేశం మొత్తానికి తెలిసేలా చేయాలి. తద్వారా రాష్ట్ర హక్కులు సాధించుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం రాజకీయ వైరుధ్యాలు పక్కనబెట్టి కలసికట్టుగా పనిచేయాలి''

– మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అధ్యక్షతన విజయవాడలో కొన్ని పార్టీలతో జరిగిన సమావేశం అభిప్రాయం. కానీ ఆ సమావేశం తీర్మానం చేయకుండా ముగిసింది. (జనవరి 29, 2019 వార్త)

గత అయిదేళ్లుగా, ఆంధ్రప్రదేశ్ విభజనానంతరం రాష్ట్ర ప్రయోజనాలకు జరుగుతున్న హానికర పరిణామాలను పరిశీలిస్తుంటే 'నాంచారమ్మ వంటి నక్షత్ర దర్శనం' ఒక్కసారే జరిగే అవకాశం లేదన్న తెలుగు సామెత గుర్తుకు రాకమానదు. 2014 నాటికి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, ఆ తర్వాత అది విడిచిన చెప్పుల్లోనే కాళ్లు పెట్టి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కానీ ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలులోకి రాకుండా 'గాలి కబుర్లు'గా ఇంకా గాలిలోనే ఉండిపోయాయి. విజయవాడ పాక్షిక రాజకీయ సభ చివరికి 'నాకు పరీక్షా, నా రాగిచెంబుకు పరీక్షా' అన్నట్లుగా ముగిసింది. నిజానికి ఆ పరీక్ష ఉండవల్లి తదితర ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులు 14మందినీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు బయటకు నెట్టేసి తలుపులు మూసి, మైకులు కట్టేయించి బీజేపీ సభ్యుల సహకారంతో కృత్రిమంగా రాష్ట్రాన్ని విభజించడంతోనే మొదలయింది. మీ తర్వాత రేపట్నుంచి అధికారంలోకి వచ్చేది మేమే కాబట్టి, విభజన సందర్భంగా కాంగ్రెస్ పాలకులు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతిపత్తి తాలూకు ఇచ్చిన హామీలను మేం నెరవేరుస్తాం అని రాజ్యసభ నిండు పేరోలగంలో బీజేపీ నాయకులు వెంకయ్యనాయుడు, అరుణ్ జైట్లీ, కాంగ్రెస్ పక్షం తాలూకు కపిల్ సిబాల్ ప్రభృతులతో ఆనందంగా చేతులూపుకుంటూ 'బైబై' చెబుతున్న వీడియో దృశ్యాలను తెలుగు ప్రజలంతా చూశారు. రాజకీయంలో ఇంత కానరాని కుట్ర పొంచి ఉంటుందా అనుకున్నారు. చివరికి ఏతావాతా ఇప్పటిదాకా ఫలించింది ఉభయ పక్ష కుట్ర రాజకీయమేనని మరిచి పోరాదు.

ఈలోగా అంతర్నాటకంలో భాగంగా జరిగిన పని– కాంగ్రెస్ తాను ఇరుక్కుపోయిన రాష్ట్ర విభజన నాటకాన్ని రక్తి కట్టించడం కోసం 'మూజువాణీ'గా చేసిన 'మేజువాణి' చట్టం రూపంలో లేని అయిదేళ్ల ప్రత్యేక ప్రతిపత్తి అనే నోటిమాట. దాంతో కాంగ్రెస్‌కు తామేమీ తీసిపోలేదన్నట్లుగా మీకెందుకు మేం అధికారంలోకి వస్తున్నాం. పదేళ్ల ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తామని బీజేపీ దండు హామీలు. ఈ తరహా రాజకీయ పోరులో తెలుగు ప్రజలు నానారకాలుగా నలిగిపోయారు. కానీ, ఈలోగా అయిదేళ్లు గడిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌కు స్థిరమైన రాజధాని గాని, ఇతర రాజ్యాంగ సంబంధమైన పాలనాంగాల నిర్మాణం కానీ పరిపూర్ణ స్థితికి చేరుకోలేదు. పైగా బీజేపీ కేంద్రప్రభుత్వంలో భాగస్వామిగా చేరిన తెలుగుదేశం అధిపతి, సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రతిపత్తి హోదా షరతును కాస్తా కృష్ణలో ముంచేసి 'హోదా వద్దు ప్యాకేజీయే మాకు ముద్దు' అని చాటి ప్రధాని మోదీముందు మోకరిల్లారు.



రెండో మాట

ఇలా చంద్రబాబు 'పాదాక్రాంత' రాజకీయాల ఫలితంగా రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలు, వారి ఉనికి, జీవనోపాధి భద్రతలకు, పేద సాదల బతుకుతెరువుకూ పెను ప్రమాదం ఏర్పడింది. ఇన్ని అపరిష్కృత సమస్యల మధ్య రెండు తెలుగు రాష్ట్రాలు ఒకవైపున ఉనికిని నిలబెట్టుకోడానికి నానా ఇబ్బందులు పడుతున్నాయి. మరోవైపున రెండింటిలో ఒక రాష్ట్రానికి అసలు సమగ్ర రూపు రేఖలే ఇంకా ఏర్పడని పరిస్థితి. రాష్ట్ర కృత్రిమ విభజనకు నాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడిందని, రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన విభజనకు కాంగ్రెస్‌ది మొదటి బాధ్యత అనీ, దాన్ని కొనసాగించిన రెండో బాధ్యత బీజేపీదనీ ఉండవల్లి చెప్పింది వాస్తవమే. ఆ విషయంలో పార్టీగా తన కాంగ్రెస్ 'వాజమ్మ' పాత్రను ఖండిస్తూ మొదట బయటపడిన ఎంపీ కూడా ఉండవల్లే, ఆ పిమ్మట రాష్ట్రానికి విభజనవల్ల జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని 18 వ్యాజ్యాలతో (రిట్ పిటిషన్లు) సుప్రీంకోర్టు తలుపులు తట్టిన వారిలో ఉండవల్లి కూడా ఒకరు. అయితే, నిన్న మొన్నటి విజయవాడ సమావేశందాకా ఈ మధ్యకాలంలో తన తొలి 'రిట్' చొరవకు కొనసాగింపుగా సుప్రీంను ఆయన కదిపిన ఉదాహరణ ఈ నాలుగున్నర ఏళ్లలోనూ లేదు.

ఆ విరామ సమయంలో రాష్ట్ర వ్యాపితంగా ఉధృత స్థాయిలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు, వృత్తి, విద్య, ఉపాధి శరవేగాన వ్యావసాయక, పారిశ్రామిక రంగాల పురోభివృద్ధికి బాటలు వేయగల 'ప్రత్యేక హోదా'కు రాజ్యాంగపరంగా పార్లమెంట్ సాక్షిగా చట్టపరంగా హామీని సాధించేందుకు రాష్ట్ర వ్యాపిత పాదయాత్రల ద్వారా ప్రజలలో నిరంతర చైతన్యం తీసుకువచ్చినవారు మాత్రం వైఎస్సార్ కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి. కానీ ఈ వాస్తవాన్ని మభ్యపెట్టి, అమావాస్యకో, పౌర్ణానికో మేల్కొని పొలికేకలు పెట్టే కొన్ని సంస్థలతో జగన్ కృషిని పోల్చడం సరైంది కాదు. ఒక్క ఉండవల్లి, వేళ్లమీద లెక్కించదగిన ఒకటి రెండు రాజకీయపక్షాలు తప్ప (అవీ అడపాదడపాగా) రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి సాధన కోసం తెలుగునాట నిరంతర పోరాటం అవిశ్రాంతంగా సాగిస్తున్న నాయకుడు వైఎస్ జగన్ మాత్రమే. ఈ సత్యాన్ని అంగీకరించడానికి నిజాయితీ కావాలి. అందుకే 'రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి హోదా'కు మద్దతు ఇస్తూ ముందు పత్రాలపై సంతకం పెట్టే వారికే రేపటి వైసీపీ పార్లమెంటు సభ్యుల అండదండలన్న విస్పష్ట ప్రకటనను వైఎస్సార్‌సీపీ తప్ప మరొక రాజకీయ పక్షం ప్రకటించిన దాఖలా లేదు.

'రాష్ట్ర విభజన రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందన్న' ఉండవల్లి రాజ్యాంగంలోని అధికరణ(3) చాటున జరిగిన తతంగంపై తొలి రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల సందర్భంగా నడిచిన శషబిషలను విజయవాడ సమావేశంలో వివరించి ఉండవలసింది. ఎందుకంటే, '3వ అధికరణ' అసలు ఆశయం లేదా నిర్దేశిత ఉద్దేశం– స్వాతంత్ర్యానంతరం స్వతంత్ర భారత యూనియన్‌లో విలీనం కావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నాటి రాచరిక సంస్థానాలకు 'ముగుదాడు' వేయడమే. కనుకనే దాన్ని (అధికరణ–3) రాజ్యాంగ నిర్ణయసభ 1949లో చేర్చింది. అంతేగాదు, 1955కు ముందున్న రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం ఏ బిల్లునైనా సవరణ బిల్లునైనా పార్లమెంట్ ఆయనకు పంపించినప్పుడు ఆ బిల్లువల్ల 'అధికరణ–3' కింద రాష్ట్రాలను, వాటి సరిహద్దుల్ని చీల్చి, విడగొట్టడంవల్ల నష్టపోయే రాష్ట్రాల సంబంధిత శాసనసభల 'నిశ్చితాభిప్రాయాన్ని' (ఎసర్టైన్) ఓటింగ్ ద్వారా రాష్ట్రపతి తెలుసుకోవాలన్న నిబంధన ఉంది.

కానీ ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 1955 డిసెంబర్ 24న గుంపు (బ్రూట్ మెజారిటీ) బలంతో రాజ్యాంగ సవరణ ద్వారా ఆ పదాన్ని తొలగించి దాని స్థానంలో శాసనసభకు రాష్ట్రపతి కేవలం 'రిఫర్' (ప్రస్తావన) చేస్తే చాలునని, ఓటింగ్ తీసుకోవలసిన అవసరం లేదనీ శాసించింది. ఇదే– తెలుగుజాతి ఉనికికే తరువాత ప్రమాదకరంగా తయారైంది. 1955 నాటి ఈ నిరంకుశ పరిణామాన్ని భారత సమాఖ్య (ఫెడరల్) స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర పాలకుల స్వార్థపూరిత రాజకీయాలకు పరాకాష్టే 2014 నాటి తెలుగుజాతి కృత్రిమ విభజన. ఈ విషయం తెలిసి కూడా నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్, నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు జతగట్టి విభజనను వ్యతిరేకి స్తున్నట్టు 'నాటకం' ఆడి, రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నట్టు శాసనసభ తీర్మానం చేసినట్లు ప్రకటించారు. నిజానికి ఆ అవకాశం శాసనసభకు 1955 తోనే అడుగంటిపోయిందని తెలిసి కూడా ప్రజలకు కళ్లతుడుపుగా ఆ తీర్మానం చేశారని మరచిపోరాదు. అంతేగాదు, 'దేశ అత్యున్నత న్యాయస్థానం నిశిత పరిశీలనకు, సమీక్షకు, అదుపుతప్పిన అధికారాల చెలాయింపునకు పార్లమెంట్ అతీతం కాదు' అని పొడ్వాల్ కేసులో (1993) సుప్రీం తీర్పు ఇచ్చింది.

అలాగే 'అధికరణ' గురించి 1948 నవంబర్ 17న ప్రత్యేక ప్రస్తావన వచ్చింది. అప్పుడు రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ ''రాష్ట్రాల నిర్మాణంలో/ రాష్ట్రాల విభజన సందర్భంలో ఆయా స్థానిక శాసనసభలలో మెజారిటీ తీర్మానం ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ఉండాలని నిర్దేశించారు, రాష్ట్ర శాసనసభ నిర్ణయానుసారం మాత్రమే రాష్ట్రపతి వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఆ షరతును ఎప్పుడైతే కేంద్ర పాలనా వ్యవస్థ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఉల్లం ఘించడానికి బరితెగించిందో– అప్పుడే ఫెడరల్ (సమాఖ్య) స్ఫూర్తికి పాతర వేయడం జరిగింది. అందువల్ల ఆ పరిస్థితుల్లో పార్లమెంట్ ద్వారానే ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర ప్రయోజనాలకు రక్షణ సాధ్యమవుతుందని కూడా ఉండవల్లి ఆశించడం ఎంతవరకు సాధ్యం? కనుక తెలిసి తెలిసీ 'నంగనాచులు, తుంగబుర్రలు'గా వ్యవహరించడం ఎంతవరకు సబబో కూడా ఆలోచించాలి.

abkprasad2006@yahoo.co.in

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

ఇక చాలు



"సర్ జీ, ఏం జరుగుతోంది? ఇప్పటికే ప్రతిష్ట కోల్పోయిన, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ సంస్థలతో మనం ఎందుకు ఆడుకుంటున్నాం? అది కూడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో. అందులోనూ ప్రజా నాయకురాలిగా విశేష ఆదరాభిమానాలున్న బెంగాల్ టైగర్ మమతతో. ఇక చాలు, ఇప్పటికే మనం విశ్వసనీయతను కోల్పోయాం. మనం ఏం చెప్పినా ప్రజలు నమ్మే టట్టు లేరు. మరీ తెగేదాకా తెచ్చుకోవద్దు"

– శత్రుఘ్న సిన్హా, సినీ నటుడు

చీకటి



"సీబీఐ చీఫ్ అలోక్ వర్మను అర్ధరాత్రి తొలగించడం, సీబీఐ కార్యాలయాన్ని సీజ్ చేయడం, ఇప్పుడు తాజాగా ఆదివారం రాత్రి కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ ఇంటిపైబడటం.. ఇవన్నీ చూస్తుంటే –మోదీ ప్రభుత్వంలో కొందరికి చీకట్లో పని చేయడం ఇష్టంలా కనబడుతోంది"

– సాగరికా ఘోష్, జర్నలిస్ట్

ధైర్యవంతుడు



"నితిన్ గడ్కారీగారికి, అభినందనలు. ఇల్లు చక్కదిద్దుకోలేనివాడు, దేశాన్ని చక్కదిద్దలేడని మీరు చేసిన వ్యాఖ్యలు బీజేపీలో మీరొక్కరే ధైర్యవంతులని చాటుతున్నాయి. రఫేల్ కుంభకోణం, అనిల్ అంబానీ, రైతుల అగచాట్లు, సంస్థల నిర్వీర్యం వంటి అంశాలపై కూడా స్పందించండి"

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధినేత

నాటకం



"శారదా చిట్‌ఫండ్ కుంభకోణంలో తృణమూల్ కాంగ్రెస్‌పై అవినీతి ఆరోపణలు ఎన్నో ఏళ్లుగా సాగుతున్నాయి. అయితే ఆ కుంభకోణం ప్రధాన నిందితుడు బీజేపీలో చేరడంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పుడు నోరు మెదపలేదు. ఇప్పుడు జరుగుతున్నదంతా కేవలం నాటకమే. అటు బీజేపీ, ఇటు తృణమూల్ కాంగ్రెస్ పోరాడుతున్నది ప్రజలకు మేలు చేసే విధానాల గురించి కాదు. ఒక అవినీతిపరుడిని రక్షించుకోవడానికీ, అవినీతిని దాచిపెట్టుకోవడానికీ మాత్రమే అవి ప్రయత్నిస్తున్నాయి"

– సీతారాం ఏచూరి
సీపీఎం ప్రధాన కార్యదర్శి

అది చాలు



"సునందా పుష్కర్ కేసులో ఢిల్లీ పోలీసులు అందజేసిన విజిలెన్స్ నివేదికను బయటపెట్టడానికి పాటియాలా కోర్టు నిరాకరించింది. కానీ, భవిష్యత్ అవసరాల దృష్ట్యా దాన్ని భద్రంగా ఉంచాలని ఢిల్లీ పోలీసులను కోర్టు అదేశించడం విశేషం"

– సుబ్రమణ్య స్వామి, బీజేపీ నేత

ప్రజా కళాకారుడు రాజారావు

డాక్టర్ గరికపాటి రాజారావు ఫిబ్రవరి 5, 1915న కృష్ణాజిల్లా పోరంకిలో జన్మించారు. దాదాపు అందరూ కొత్త నటీ నటులతో, కొత్త టెక్నీషియన్స్‌తో రాజా ప్రొడక్షన్స్ పతాకంపై 'పుట్టిల్లు' అనే సినిమా తీసారు. కానీ హీరోయే విలన్ కావడం వలన ఆ చిత్రం ఆర్థికంగా దెబ్బతింది. ఈ చిత్రంతోపాటు పొట్టి శ్రీరాములు డాక్యుమెంటరీని జత కలిపి విడుదల చేశారు. ఈ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన వారిలో జమున, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకుడు టి.చలపతిరావు, ప్రసిద్ధ బుర్ర కథకుడు నాజర్, పబ్లిసిటీ ఆర్టిస్టు కీతా ముఖ్యులు. 1943లో పృథ్వీరాజ్ కపూర్, కేవీ, అబ్బాస్, హరి రవీంద్రనాథ్ చటోపాధ్యాయ తదితరులతో ఏర్పడిన కమిటీతో కలిసి రాజారావు కూడా అఖిల భారత ప్రజానాట్య మండలిని స్థాపించారు. వివిధ కళా సంస్థల్ని, కళాకారుల్ని ఒకే వేదికపైకి తెచ్చి ప్రజానాట్య మండలి స్థాపించారు. దాదాపు పదేళ్లు బెజవాడలో ఉండి, డాక్టరుగా, యాక్టరుగా, నాటక సంఘాల ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా పనిచేశారు. మొగల్‌రాజపురంలోని కాట్రగడ్డ వారి ఆవరణలో ప్రారంభమైన ప్రజాశక్తి దినపత్రికలోని కార్మికులకు, కార్యకర్తలకు ఉచిత వైద్యం చేశారు. 1945 డిసెంబరు 30, 1946 జనవరి 1వ తేదీల్లో రాజమండ్రిలో జరిగిన ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల మహాసభల్లో ప్రజానాట్య మండలి తరపున బుర్ర కథలు, మొదలైన ప్రదర్శనలతో చక్కని కృషి చేశారు. 1946 జూన్‌లో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ల మహాసభలు రాజమండ్రిలో జరిగినపుడు కోగంటి గోపాల కృష్ణయ్య తదితరులతో రూపొందించిన ప్రెస్‌వర్కరు,




మున్సిపల్ వర్కరు నృత్య నాటికలను అద్భుతంగా ప్రదర్శించారు. 1945లో రాజమండ్రి వచ్చి లక్ష్మీవారపు పేట బుద్ధుడు హాస్పిటల్ పక్కన ఉన్న పెంకుటింట్లో ఉండేవారు. వీరేశలింగం ఆర్ట్ థియేటర్ కూడా స్థాపించారు. రాజా ప్రొడక్షన్స్ స్థాపించి 1953లో 'పుట్టినిల్లు' సినిమా తీశారు. రాజారావు 9 సెప్టెంబరు 1963న కన్నుమూశారు. రాజరావు నటుడిగా ఆరాధన, బొబ్బిలి యుద్ధం చిత్రాలలో కనిపిస్తారు. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ వారు ఆయన జ్ఞాపకార్థం దేవీచౌక్ నుంచి వెళ్ళే ఒక వీధికి ఆయన పేరు పెట్టారు. ఆ రోడ్డులోనే ఆయన శిష్యులు విగ్రహాన్ని కూడా నెలకొల్పారు.

(నేడు గరికపాటి రాజారావు 104వ జయంతి)

అడబాల మరిడియ్య,
దొడ్డిగుంట, తూ.గో.జిల్లా

'ప్రియాంక'ం రక్తి కట్టేనా?

సందర్భం



జాన్‌సన్ చోరగుడి

మన్మోహన్ సింగ్ 2004 వేసవిలో ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని ముఖ్యమంత్రులందరికీ ఉత్తరాలు రాశారు. దేశవ్యాప్తంగా పౌరపంపిణీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, కోట్లాది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, వారి సాంఘిక ఆర్థిక స్థితిగతుల్ని మార్చడం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆ ఉత్తరంలో సూచించారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, స్త్రీలు అందరికీ సమాన అవకాశాలు కల్పించడాకి ప్రభుత్వాలు పూనుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు చంద్రబాబు పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనికి ఆహారం పథకంలో భాగంగా సాగిన బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగాయి. దాంతో అది అప్రతిష్ట పాలైంది. ఈ నేపథ్యంలో, ప్రధాని మన్మోహన్ సూచన వెలుగులో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో రెండు రూపాయలు కిలో బియ్యం పథకం లాంచనంగా ప్రారంభింప చేసారు. ఆ వెంటనే ఇది రాష్ట్రమంతా అమలులోకి వచ్చి విజయవంతమైంది పేదల సంక్షేమం పట్ల వై.ఎస్. ప్రతిస్పందన అంత వేగంగా ఉండేది. అందుకే ఆ సందర్భంగా సోనియా గాంధీ– 'ఆంధ్రప్రదేశ్ నమూనా ఆదర్శనీయమని, దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరించాల'ని సూచించారు

అంతకుముందు తన పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్లి, 20 ఏళ్ల క్రితం ఇందిరాగాంధీని మళ్లీ జనం స్మృతిపథంలో నిలిపిన చరిత్ర వైఎస్ రాజశేఖరరెడ్డిది. 'ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం' అంటూ, పదేళ్ళ (1994–2004) వ్యవధిలో దక్షణాదిలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి జీవం పోసినవాడు వైస్సార్. దేశంలోకి కంప్యూటర్ల పాలన తెచ్చిన రాజీవ్ గాంధీని 'అమ్మ'కు జోడించి 'రాజీవ్ పల్లె బాట' అన్నాడు. ఏమిటిదంతా అంటే– మన్మోహన్ చెబుతూ ఉండే 'హ్యూమన్ ఫేస్'కు దేశవాళీ నమూనా ఇది! ఇదంతా ఒక పార్శ్వమైతే, ఆ కాలంలో పాలనా వ్యవస్థలో మళ్ళీ ఏర్పడిన స్థిమితం వల్ల మేలు కలిగింది. 'పవర్ కారిడార్స్'లో వచ్చిన 'రోల్ క్లారిటీ' వల్ల పనిలో వాసి పెరిగింది, ఉద్యోగుల్లో అలజడి తగ్గి బాధ్యత పెరిగింది. అయితే ఆయన గతించాక, ఇదంతా ఆ పార్టీకి పైకి చెప్పుకోవడానికి లేని మంచి అయింది! అప్పట్లో దక్షణ కోస్తా, రాయలసీమ జిల్లాల కోసం గుంటూరు–ఒంగోలు సముద్రతీరాన 13 వేల ఎకరాల్లో వై.ఎస్. తలపెట్టిన 'వాన్ పిక్' (వాడరేవు అండ్ నిజాంపట్నం ఇండస్ట్రియల్ కారిడార్) పనులు, 2011 నాటి అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో వివాదమై ఆగిపోయాయి. లేకపోతే, ఇప్పుడు రాజధానిగా ఏర్పడిన ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరమై ఉండేవి.

ఇప్పుడైనా ఎందుకీ గతం తలపోత అంటే, 'ప్రియాంకం' అంటూ తెలుగునాట మళ్ళీ మరో 'అమ్మ'ను ప్రతిష్టిస్తూ, మన ప్రసార మాధ్యమాలు కదిపిన తుట్టెను చూసి! అప్పట్లో, రాజశేఖరరెడ్డి 'డ్వాక్రా' మహిళల సభల్లో విధిగా ఈ మాట అనేవారు. 'నా అక్కల చెల్లెమ్మల కంట కన్నీరు ఉండకూడదని, వాళ్ళ ముఖాల్లో ఎప్పుడు చిరునవ్వులు చూడాలని సోనియా గాంధీ గారు కోరుకుంటున్నారు' అనేవారాయన. ఇలా 'ఇందిరమ్మ' చిత్రం మీద సోనియాను ఒక 'మెథడాలజీ'తో రాజశేఖర రెడ్డి 'సూపర్ ఇంపోజ్' చేసేవారు. అయితే అదేమీ వృథా కాలేదు, 2009లో కూడా వాటి ప్రతిఫలం ఆ పార్టీకి దక్కింది. కానీ, మళ్ళీ ఇప్పుడు ఇక్కడ ప్రియాంక గాంధీని అటువంటి పునఃప్రతిష్ట చేయగలిగింది ఎవరు?

గడచిన పదిహేనేళ్ళలో చాలా మార్పు వచ్చింది. వై.ఎస్. జనం మదిలో నిలిపిన 'ఇందిరమ్మ'కు ఓటు వేసిన తరం బాగా తగ్గిపోయింది. ఆమె కోడల్ని అంగీకరించి ఆ పార్టీకి పునరాగమన అవకాశాన్ని ఇచ్చిన ప్రజల నమ్మకాన్ని అది నిలుపుకోలేకపోయింది. మన తర్వాత వచ్చినవాళ్ళు కంగాళీ చేస్తే, దేశ ప్రజలు మళ్ళీ మనవైపు చూడరా? అనే ఒకే ఒక్క నమ్మకంతో కాంగ్రెస్ ఇప్పటికీ వుంది. కానీ ఇక్కడ మొదటినుంచి దానికి భరోసాగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు రెండుగా విడిపోయింది. రెండు చోట్లా క్రియాశీలంగా ఉన్న మూడు ప్రాంతీయ పార్టీల మధ్య, కాంగ్రెస్‌ది నాలుగవ స్థానం అయింది. ఇలా ఇప్పుడు జరగనున్న ఎన్నిక తెలుగువారికి 'ఉప ప్రాంతీయం' అయింది. కనుక మన రాష్ట్ర–కేంద్ర ప్రయోజనాల వైరుధ్యాల మధ్య యువతరం ఇచ్చే తీర్పు 'ఫెడరల్' స్ఫూర్తికి కీలకం కావచ్చు.

వ్యాసకర్త అభివృద్ధి–సామాజిక విశ్లేషకులు

గట్టికోట వట్టికోట

నిజాం రాచరిక పాలనను అంతమొందించేందుకు తన రచనలతో తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపిన ధీశాలీ, కమ్యూనిస్టు నేత, ప్రచురణ కర్త, పాత్రికేయుడు, గ్రంథాలయోద్యమ కారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అన్నింటికీ మించి తెలుగులో రాజకీయ నవలకు ఆద్యుడు, గట్టికోట మన వట్టికోట ఆళ్వార్ స్వామి.

వట్టికోట ఆళ్వార్ స్వామి నవంబర్ 1, 1915న పోరాటాల ఖిల్లా నల్గొండ జిల్లా నకిరేకల్ దగ్గర చెరువు మాదారంలోని ఒక పేద వైష్ణవ కుటుంబంలో సింహాద్రమ్మ,రామచంద్రాచార్యులకు జన్మించాడు. తన పదకొండేళ్లకే తండ్రి మరణంతో కష్టాల సుడిగుండంలో చిక్కుకుపోయాడు వట్టికోట. అప్పటి నుంచి ఒక ఉపాధ్యాయుడ్ని ఆశ్రయించి అతనికి వండి పెడుతూ అతని వద్దే విజ్ఞానాన్ని సముపార్జించి తన సాహిత్య ప్రస్థానం ప్రారంభించాడు. ఇండ్లల్లో వండిపెడుతూ విజయవాడలోని హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తూనే ఇంగ్లీష్, ఉర్దూ భాషలపై పట్టు సాధించాడు. ఇదే సమయంలో పెద్ద ఎత్తున సాగుతున్న భారత స్వాతంత్ర్య సంగ్రామానికి వట్టికోట ఆకర్షితుడై జైలుకెళ్లాడు. ఆ తర్వాత 1933లో హైదరాబాద్ రావడం గోల్కొండ పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా ఉద్యోగంలో చేరాడు. నిజామాబాద్‌లో జరిగిన ఆంధ్ర మహాసభకు తొలిసారిగా హాజరై 1944లో కమ్యూనిస్టు ఉద్యమంవైపు పయనం సాగిస్తూనే తెలంగాణ రైతాంగ పోరాటంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. 1938లో హైదరాబాద్‌లో దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి సుమారు 800 మందిని సభ్యులుగా చేర్పించారు. దీని ద్వారా దాదాపు 35 పుస్తకాలను ప్రచురించారు. ప్రజల భాషను తన సాహిత్యంలో రుచి చూపించి, తెలంగాణ నుడికారాలతో ఎన్నో రచనలకు వట్టికోట పెద్దపీట వేశారు. ఆయన రచనల్లో నిబద్ధత, వాస్తవికత దాగి ఉంటుంది. ఆ కోవకి చెందిన ప్రముఖ తెలంగాణ రాజకీయ తొలి నవల ప్రజల మనిషి. ఆనాటి తెలంగాణలో రాచరిక వ్యవస్థ కారణంగా జాగీర్దార్, జమిందార్లు కష్టజీవులను ఏవిధంగా అణగదొక్కారో ఆ నవలలో వట్టికోట అక్షరాలతో బొమ్మకట్టారు. మరో మేటి నవల గంగులో 1940 తర్వాత తెలంగాణలో పరిస్థితులు ప్రత్యక్షమవుతాయి. తను అనుభవించిన జైలు జీవితాన్ని ఆధారంగా చేసుకొని జైలు లోపల కథలు రాశారు. 1948లో నిజామాబాద్ జైలులో దాశరథికి పోరాట పాఠాలు నేర్పుతూ, దాశరథి పద్యాలను జైలు గోడలపై రాసి జైలు అధికారితో దెబ్బలు తిన్నాడు. చివరగా ఫిబ్రవరి 5, 1961లో 46 ఏళ్ల ప్రాయంలోనే తుది శ్వాసవిడిచి తెలంగాణ సమాజానికి తీవ్ర శోకాన్ని మిగిల్చిపోయారు. ఆయన సాహిత్య కృషిని స్మరించుకుంటూ ఘనమైన నివాళి అర్పిద్దాం.



(నేడు వట్టికోట అళ్వార్ స్వామి వర్ధంతి)

బుర్రి శేఖర్, ధర్మన్నగూడ, రంగారెడ్డి జిల్లా

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ మంగళవారం
5-2-2019



మామియారు వీట్టుక్కు అర్జున్ రెడ్డి

మామియారు వీట్టుక్కు అంటే.. తమిళంలో అత్తారింటికి అని అర్థం.
మరి ఈ ఫిబ్రవరిలో అత్తారింటికి అర్జున్ రెడ్డి వస్తాడా?
హిట్టు కొడతాడా?
ప్రస్తుతం తమిళంలో ఇదే పెరియ కేళ్వి... పెద్ద క్వశ్చన్
వారానికి నాలుగు సినిమాల చొప్పన
28 రోజుల్లో 18 సినిమాలు రిలీజవుతున్నాయి
ఇదో తమిళ సినిమా ఫెస్టివల్
ఏ సినిమా ఓడుమ్ ఏ సినిమా పోవుమ్ తెలియదు.
ఏ సినిమా ఆడుతుందో ఏ సినిమా పోతుందో తెలియదు.

‘రిలీజ్ డేట్లు పంచుకొని.. కలెక్షన్లు పెంచుకోండి’ అన్నారో ట్రేడ్ విశ్లేషకుడు. నిజమే. కానీ ఆ విశ్లేషకుడి మాటలు పూర్తిగా విస్మరించినట్టున్నాం ప్రస్తుతం. సినిమాలో కళ గురించి కాసేపు పక్కన పెట్టి వ్యాపార కోణం నుంచి చూస్తే, నిర్మాత పధ్నాలుగు రీళ్లకు ఖర్చు చేసేది నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనే. నాలుగు టికెట్లు ఎక్కువ తెగితే తప్ప జరిగే పని కాదిది. అలా జరగాలంటే నాలుగైదు సినిమాలు ఒకే సారి మార్కెట్లోకి వస్తే కష్టం. ఇప్పుడు ఇలాంటి పరిస్థితే తమిళ మార్కెట్‌లో కనిపిస్తోంది. ఫిబ్రవరి క్యాలెండర్ చూస్తేనేమో 28 రోజులే.. రిలీజ్‌లు మాత్రం 18 దాకా ఉన్నాయి. మరి థియేటర్స్‌పై ఈ సినిమాల మూకుమ్మడి కుమ్ముడుకి ఫిబ్రవరి కాస్త ఫిబ్రవర్రీ అవుతుందేమో? ఇది కొందరి ఆవేదన. పైగా సెలవులు ఉండవు కాబట్టి సినిమా రిలీజులకు ఫిబ్రవరిని ‘డ్రై సీజన్’గా పరిగణిస్తుంటారు. మరి.. ఫిబ్రవరి తమిళ పరిశ్రమకు ఏం మిగుల్చుతుంది? వేచి చూద్దాం.

సూపర్ స్టార్ రజనీకాంత్ ‘పేట్టా’, అజిత్ ‘విశ్వాసం’ సినిమాల బాక్సాఫీస్ క్లాష్‌తో ఈ ఏడాది కోలీవుడ్ బాక్సాఫీస్ కలెక్షన్ల బోణీ కొట్టింది. పొంగల్ (సంక్రాంతి)కు విడుదలైన ఈ రెండు సినిమాలు మంచి టాక్‌తో జనవరి చివరివారం దాకా మంచి కలెక్షన్లతోనే కొనసాగాయి. ఇద్దరు స్టార్ హీరోలు థియేటర్లు పంచుకున్నప్పటికీ ట్రేడ్‌ని ఆశ్చర్య పరుస్తూ సినిమాలను కొనుగోలు చేసిన అందరూ లాభాలను చూశారు. ఇలాంటి ప్రారంభం చూసి, ఈ ఏడాది మొత్తం ఇలానే ఉండబోతోందని అనుకుంటే అలా అయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

ఫిబ్రవరికి నాలుగు వీకెండ్లున్నాయి. 18 రిలీజులు. ఈ లెక్కన ప్రతీ శుక్రవారం నాలుగు సినిమాలు తగ్గకుండా థియేటర్లోకొస్తాయి. ఆ విధంగా రిలీజ్ అయ్యే సినిమాలకు కావాల్సినన్ని స్క్రీన్లు దొరికే విషయంలో కొంత ఇబ్బందే. అవి దాటుకొని థియేటర్స్ వరకూ వచ్చిందే అనుకుందాం... మంచి టాక్ తెచ్చుకోవాలి. అది మౌత్ టాక్‌గా మారి ఆడియన్స్‌లోకి వెళ్లేలోపు ఆ థియేటర్లో వేరే సినిమా పడే అవకాశం ఉంది. ఇలాంటి గందరగోళం ఏర్పడటానికే ఛాన్స్ ఎక్కువ.

ఫిబ్రవరి మొదటి రోజే శుక్రవారం కావడంతో పోటీ ఫస్ట్ రోజు నుంచే స్టార్ట్ అయింది. ఫిబ్రవరి 1న 5 సినిమాలు రిలీజ్ అయ్యాయి. అందులో.. తెలుగు సూపర్ హిట్ చిత్రం ‘అత్తారింటికి దారేది’ రీమేక్‌గా శింబు నటించిన ‘వందా రాజావాదా వరువేన్’, పదేళ్ల తర్వాత మమ్ముట్టి తమిళంలో చేసిన ‘పేరంబు’, జీవి ప్రకాశ్ కుమార్–రాజీవ్ మీనన్‌ల ‘సర్వం తాళమయం’లతో పాటు చిన్న బడ్జెట్ సినిమాలు ‘సగా’, పే ఎల్లామ్ పావమ్’ చిత్రాలు వచ్చాయి. మొదటి మూడు చిత్రాలు మంచి టాక్‌తో ప్రదర్శితం అవుతున్నా పాజిటివ్ టాక్‌ని వసూళ్లుగా ఎలా మార్చుకుంటారో చూడాలి. వచ్చే వారంలో కమెడియన్ సంతానం ‘దిల్లుకు దుడ్డు 2’ అనే హారర్ కామెడీ చిత్రం ఉంది. ఆ తర్వాత వారం వేలంటైన్స్ వీక్. నాగ చైతన్య– తమన్నాలతో సుకుమార్ రూపొందించిన ‘100% లవ్’ను ‘100% కాదల్’గా’ జీవీ ప్రకాశ్ హీరోగా రీమేక్ చేశారు. ఈ సినిమాకు సుకుమార్ కూడా ఓ నిర్మాత. విక్రమ్ తనయుడిని పరిచయం చేస్తూ తెలుగు సూపర్ హిట్ ‘అర్జున్ రెడ్డి’ చిత్రాన్ని ‘వర్మ’గా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. కార్తీ, రకుల్ ప్రీత్‌ల ‘దేవ్’ కూడా రిలీజ్ కానుంది. అలాగే ‘వింక్ సెన్సేషన్’ ప్రియా ప్రకాశ్ వారియర్ ‘ఒరు అధార్ లవ్’ తమిళ అనువాద చిత్రం అదే రోజు విడుదల కాబోతోంది. ఇలా వేలంటైన్స్ వీక్ కూడా థియేటర్స్ ఫుల్. ఇవి మాత్రమే కాకుండా ఫిబ్రవరిలో రిలీజ్ అని అనౌన్స్ చేసిన సినిమాలూ ఉన్నాయి. ‘దాదా 87, కళుగు 2, గొరిల్లా, అయ్యంగరన్, కలవాణి 2, అగ్ని వర్సెస్ దేవి, తిరుమానం, బూమరాంగ్, కన్నే కలై మానే, పోదు నలన్ కరుది’ సినిమాలు ఫిబ్రవరిలో రిలీజ్‌పై కన్నేశాయి. ఇవే కాకుండా వీలుంటే ఆఖరి నిమిషంలో రిలీజ్‌కు సిద్ధమయ్యే సినిమాలు కొన్ని, పోటీ వద్దనుకుని వెనక్కు వెళ్లే సినిమాలూ మరికొన్ని. ఇలా ఫిబ్రవరి మొత్తం థియేటర్స్‌కు ఫుల్ ఫీడింగ్ ఉంటుంది.

సినిమా చాలా బావుంటేనో, సినిమాలో స్టార్ హీరోనో లేకపోతే సాధారణ ప్రేక్షకుడిని థియేటర్స్ వరకూ లాక్కురావడం కష్టం. అలా తీసుకొచ్చే ప్రయత్నమే మౌత్ టాక్ చేస్తుంది. కానీ స్మాల్, మీడియమ్ బడ్జెట్ చిత్రాలకు టాక్ చేరేసరికే ఆ సినిమా థియేట్రికల్ రన్ ముగుస్తుంది. మరి ఇన్ని కష్టాల మధ్య కూడా రిస్క్ చేసి మరీ రిలీజ్ చేయడానికి కారణం? సినిమా నిర్మాణానికి తీసుకున్న వడ్డీ అయినా తగ్గించుకోవచ్చనా? లేక వచ్చే నెల నుంచి పరీక్షలు, ఆ తర్వాత ఐపీఎల్, ఆ తర్వాత ఎన్నికలు. అప్పటికంటే ఈ పోటీనే మేలని ఆలోచించి విడుదల చేస్తున్నారా? లేక వదిలించుకుంటున్నారా?

సాధారణంగా తమిళంలో సినిమా రిలీజ్‌లను ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ చూస్తూ ఉంటుంది. ఏ ఏ సినిమాలు రిలీజ్ కావాలో వాళ్లు నిర్ణయిస్తారు. ఒకే రోజు ఎక్కువ సినిమాలకు నిన్న మొన్నటి వరకూ అనుమతి లేదు. కానీ గతేడాది క్రిస్మస్ సీజన్‌లో ఈ రూల్‌ని ఎత్తేస్తున్నట్టు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రకటించడంతో డిసెంబర్ 21న 5 రిలీజ్‌లు వచ్చాయి. అదే ఈ నెలలోనూ రిపీట్ అవుతోంది. ఏది ఏమైనా అందరూ సేఫ్ అవ్వాలంటే కొంచెం గ్యాప్ అవసరం. కానీ ఒక్కసారి వాయిదా వేస్తే మళ్లీ మళ్లీ అదే జరుగుతుందనే సెంటిమెంట్ అయ్యుండొచ్చు.. ఈ మాత్రం థియేటర్లయినా దొరక్కపోవచ్చనే ఫీలింగ్ అయ్యుండొచ్చు.. తాము తీసిన సినిమా మీద బోలెడంత నమ్మకం అయినా అయ్యుండొచ్చు.. కారణం ఏదైనా కావొచ్చు.. ఫిబ్రవరిలో తమిళ స్క్రీన్లు ఉక్కిరిబిక్కిరి కావడం ఖాయం.

– గౌతమ్ మల్లాది



తెలుగు

తమిళంతో పోలిస్తే తెలుగులో అన్ని రిలీజ్‌ల తాకిడి కనిపించకపోవచ్చు. మొదటి వారం చిన్న బడ్జెట్ చిత్రాలు ‘అక్కడొకడుంటాడు, రహస్యం, బిచ్చగాడా మజాకా, సకల కళా వల్లభుడు’ సినిమాలు తెరమీదికొచ్చాయి. ఆ తర్వాతి వారంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర ఆధారంగా రూపొందిన ‘యాత్ర’ రానుంది. తమిళ అనువాద చిత్రం ‘విచారణ, సీమరాజా, నేనే ముఖ్యమంత్రి, అమావాస్య’ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. వేలంటైన్స్ వీక్‌లో స్ట్రయిట్ తెలుగు లవ్‌స్టోరీలు ఏవీ లేకపోయినా, అనువాద చిత్రాలు కార్తీ ‘దేవ్’, ప్రియా ప్రకాశ్ వారియర్ ‘లవర్స్ డే’ సినిమాలు ఉన్నాయి. ఆ తర్వాతి వారంలో యన్టీఆర్ బయోపిక్‌లో సెకండ్ పార్ట్ ‘యన్టీఆర్: మహానాయకుడు’ మరికొన్ని సినిమాలున్నాయి. ఫిబ్రవరి ద్వితీయార్ధం రెండు వారాలు ఖాళీగానే ఉన్నాయి. ఆ స్లాట్‌ని చిన్న బడ్జెట్ సినిమాలు హ్యాపీగా ఉపయోగించేసుకోవచ్చు. అయితే డ్రై సీజన్ అని వెనక్కి తగ్గినా తగ్గొచ్చు.

మలయాళం

మలయాళ పరిశ్రమలో కూడా మొదటి రోజు నాలుగు సినిమాలతో ప్రారంభమైంది. మమ్ముట్టి ‘పేరంబు, సర్వం తాళమయం, లోనప్పంటేచ మమోదిసా, అల్లు రమేంద్రన్’ సినిమాలతో ఫస్ట్ వీక్ ఆరంభమైంది. కానీ తర్వాత వారాల్లో రిలీజ్‌లు చాలా పల్చగా ఉన్నాయి. పృథ్వీరాజ్ ‘9’, కులుంబీ నైట్స్, ఒరు అధార్ లవ్, జూన్, కొడతి సమక్షం బలన్ వకీల్’ సినిమాలు మాత్రమే ఫిబ్రవరి రిలీజ్‌కు రెడీ అయ్యాయి.



కన్నడ

‘అనుక్తా, మటాష్, అట్టయ వర్సెస్ కయోలు, బజార్’ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ కూడా ఫిబ్రవరిని నాలుగు రిలీజులతోనే స్టార్ట్ చేసింది. ఆ తర్వాతి వారం పునీత్‌రాజ్ కుమార్ ‘నట సార్వభౌమ’ రిలీజ్ కానుంది. ఆ నెక్స్ట్ వీక్ ‘బెల్ బాటమ్’ వస్తుంది. ‘రంధావ’ చిత్రం కూడా రిలీజ్ అనౌన్స్ చేశారు. ఇలా సౌత్ ఇండస్ట్రీలన్నింటితో పోలిస్తే తమిళంలోనే ఫిబ్రవరిలో రిలీజ్‌లు ఎక్కువగా ఉన్నాయి.

నల్ల పువ్వు

షికాగో థెరిస్సా


● కాండిస్ పేనె

గడ్డ కట్టించే చలిలో అందరూ సొంత భద్రత చూసుకుంటారు. కాని ఆమె మాత్రం రోడ్డుపై నివసించే వారి కోసం ఏకంగా హోటల్ రూములే బుక్ చేసింది.

చికాగోలో మొన్నటి బుధవారం నుంచి జీవితం తెల్ల బోయింది. పనులు గడ్డకట్టాయి. ఉత్తర ధ్రువపు మంచు ఫలకాలపై చోటు చేసుకున్న వాతావరణ మార్పు అమెరికాలోని కొన్ని నగరాలను వొణికించడం మొదలెట్టింది. ముఖ్యంగా చికాగోని. వాతావరణ శాఖ వెంటనే హెచ్చరికలు మొదలెట్టింది. బయట పది నిమిషాలు నిలుచున్నా మంచుకాటు తప్పదని భయపెట్టింది. ఉష్ణోగ్రతలు ఏకంగా మైనస్ 27 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు మూతపడ్డాయి. కొంచెం ధైర్యం ఉన్న జనం బయట ఆటలకు ప్రయత్నించారు. బయట గుడ్డు పగలకొట్టి ఆమ్లెట్ వేయడం అసంభవం అని నిరూపించారు. గుడ్డు పగలగొట్టిన మరుక్షణం అది గడ్డకట్టుకుపోతే ఆమ్లెట్ ఎలా వేయడం? వేడి నీళ్లను తీసుకొచ్చి బయటకు చిమ్మితే ఆ నీళ్లు కిందపడేలోపు ఐసుగడ్డలుగా మారుతున్నాయి. ఎవరో వండిన నూడుల్స్ బయటకు తెచ్చి ఫోర్క్‌తో పైకి ఎత్తితే నూడుల్స్ బిగుసుకుపోయి వాటిని చుట్టుకున్న ఫోర్క్ గాలిలో నిలబడింది. జనం ఇలా ఎవరి గొడవల్లో వారు ఉన్నారు. కాని ఒక్క మహిళ మాత్రం తానొక మనిషినని ఇది సాటి మనుషులకు సాయం చేయాల్సిన సమయం అని గుర్తించింది.

ఆమె పేరు కాండిస్ పేనె. వయసు 36. షికాగోలో ఒక రియల్ ఎస్టేట్ ఆఫీసులో మామూలు ఉద్యోగి. ఆమె రోజూ ఆఫీసుకు వెళ్లే దారిలో రోడ్డు పక్క డెబ్బై ఎనభై మంది పేవ్‌మెంట్ మీద నివసించే వారిని గమనించేది. వారంతా అక్కడ చిన్న చిన్న గుడారాలు వేసుకొని జీవిస్తుంటారు. ఆ ఏరియాలో స్థానికులు ‘టెంట్ సిటీ’ అంటారు. ఇప్పుడు మారిన వాతావరణానికి పెద్ద పెద్ద భవంతులలో ఉన్నవారే వొణికే పరిస్థితి ఉంటే మంచు కమ్ముకుంటున్న ఈ రాత్రి వీరికి ఆసరా ఎవరు అనే ఆలోచన కాండిస్ పేనెకు వచ్చింది. బుధవారం రాత్రి వాళ్లు కనుక పేవ్‌మెంట్ల మీద ఉంటే గడ్డకట్టుకుని చనిపోతారని ఆమెకు అర్థమైంది. వాళ్లను తీసుకెళ్లి ఎక్కడైనా పెట్టేందుకు హోమ్ లేదు. తన ఇల్లు చాలదు. అందుకని తన దగ్గర ఉన్న డబ్బుతో వారికి హోటల్ రూములు బుక్ చేయాలని అనుకుంది. ఆ ప్రాంతంలో ఎన్ని హోటళ్లకు ఫోన్ చేసినా పేవ్‌మెంట్ మనుషులను తమ హోటల్లోకి రానివ్వమని చెప్పారు. కాని ఒక్క హోటల్ ‘అంబర్ ఇన్’ అందుకు అంగీకరించింది. వెంటనే ఒక్క రోజుకు 70 డాలర్ల లెక్కన కాండిస్ అందులో 20 గదులు బుక్ చేసింది. అంతే కాదు తన ట్విట్టర్ అకౌంట్‌లో ‘నేను ఇలా రూములు బుక్ చేశాను. టెంట్ సిటీలో ఉన్న దిక్కులేని వారిని కాస్త హోటల్ వరకూ తెచ్చి వదిలిపెట్టండి’ అని నగరవాసులను అభ్యర్థించింది. అంతే. దానిని చూసిన సహృదయులు వెంటనే స్పందించారు. వెంటనే సాయానికి ముందుకు వచ్చారు. డబ్బులు తమకు తామే అంబర్ ఇన్ హోటల్‌కు పంపడం మొదలెట్టారు. బుధవారం నుంచి ఆదివారం వరకు (మంచు తుఫాను అధికంగా ఉంటుందని తెలిసిన ఐదు రోజులు) యాభై రూములు బుక్ అయ్యాయి. అంతే కాదు టెంట్ సిటీలో ఉన్న 80 మందినే కాక మరో ముప్పై నలభై మంది దిక్కులేనివారిని తీసుకొచ్చి హోటల్‌లో పెట్టారు.


● పేవ్‌మెంట్ దిక్కులేనివారు


● హోటల్ రూమ్‌లో బాధితులు

‘మొదట వాళ్లు టెంట్లను వదిలి రావడానికి సిద్ధపడలేదు. మా వస్తువులు పోతాయి అన్నారు. పోయిన వస్తువులకు కూడా డబ్బు ఇస్తాను అని వారిని తీసుకొచ్చాను’ అంది కాండిస్.

మంచి మనసుతో ఒకరు ప్రయత్నిస్తే దానికి అందరూ తోడవుతారనేదానికి ఉదాహరణగా చాలా మంది ఇప్పుడీ నిరుపేదల ఆహారానికి ఏర్పాట్లు చేశారు. దుస్తులు అందచేశారు. కాండిస్‌ని ప్రశంసలతో ముంచెత్తారు.

‘నేను మామూలు మనిషిని. ఇదంతా నాకు కొత్త. కాని ఈ పని చేశాక ఇలా రోడ్డు మీద నివసించే వారి కోసం శాశ్వతంగా ఒక హోమ్ నిర్మించాలని తలంపు మాత్రం వచ్చింది’ అంది కాండిస్.

ప్రభుత్వాలే అన్నీ చేయవు. ప్రభుత్వాలకు అన్నీ తెలిసే వీలు ఉండదు.

కాని తెలిసిన మనుషులం వెంటనే సాయానికి దిగాలని కాండిస్‌ని చూస్తే అనిపిస్తుంది.

అన్నార్తుల కోసం దిగి వచ్చిన నల్ల థెరిసా అని కూడా అనిపిస్తుంది.

అభివందనం

శతవసంతాల కళాశాలకు మహారాజ వైభవం


● పి. సుశీల


● ఘంటసాల వెంకటేశ్వరరావు


● ఆదిభట్ల నారాయణదాసు


● మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల, విజయనగరం

విజయనగరం మహారాజా సంగీతసాహిత్య పోషణకు నిదర్శనాలు కోకొల్లలు. విజయనగరంలో ఆయన నిర్మించిన సంగీత కళాశాల నాటి కళావైభవాన్ని నేటికీ చాటుతోంది. ఒక చిన్న గాన సభగా మొదలైన ఈ కళాశాల నేటికి వందేళ్లు పూర్తి చేసుకుంది. ఈ వందేళ్లలో ఈ కళాశాల నుంచి ఎందరో కళాకారులు ఉద్భవించారు. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరవాత 1957లో ఈ కళాశాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధీనంలోకి వచ్చింది. విద్యార్థులంతా ఆంగ్ల విద్యవైపు మొగ్గు చూపుతుండటంతో ఒక దశాబ్ద కాలంగా ఇక్కడ చదివే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ప్రిన్సిపాల్, ఒక టీచర్, ఒక విద్యార్థి స్థాయికి పడిపోయింది. ఐదుసంవత్సరాల ఓరియెంటల్ బిఎ చదవడానికి ఎవ్వరూ ముందుకు రాకపోతుండడంతో. కాలేజీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది.

దాంతో కళాశాల ప్రిన్సిపాల్ ఉద్యమదీక్ష పూని కాలేజీ గత వైభవాన్ని పునరుద్ధరించడానికి నడుం బిగించారు. ‘‘సంస్కృతవిద్య కేవలం బ్రాహ్మణులకు మాత్రమే అనే ఒక భ్రమ ఉంది చాలామందిలో. ఆ భ్రమను తొలగించేలా... కులమతాలకు సంబంధం లేకుండా ఇక్కడ అందరికీ ప్రవేశం’’ అని కరపత్రాలు ప్రచురించి, కళాశాల చుట్టుపక్కల ఉన్న ఐదు జిల్లాలలో పంచారు. ఈ ఒక్కమాటతో అనూహ్య స్పందన వచ్చింది.

ఒకటి నుంచి నలభై రెండుకు...

కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఫీజులు కట్టడంతో విద్యార్థుల సంఖ్య ఒకటి నుంచి 42కు చేరింది.

ఘన చరిత్ర...

ఈ కళాశాలకు విజయరామ గజపతిరాజు శ్రీకారం చుట్టారు. తన ఆస్థానంలో ఉద్యోగిగా పనిచేస్తున్న చాగంటి జోగారావుగారి కుమారుడు గంగబాబు అంధుడు. ఆ బాలుడి కోసం 1919, ఫిబ్రవరి 5వ తేదీన విజయరామ గజపతిరాజు విజయనగర గాన పాఠశాలను ఏర్పాటుచేశారు. ఆ రోజుల్లో ఆ పాఠశాలకు హరికథా పితామహుడు అజ్జాడ అదిభట్ల నారాయణదాసు అధ్యక్షులయ్యారు. అనంతరం ప్రముఖ వాయులీన విద్వాంసులు పద్మశ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు అధ్యక్షులయ్యారు.


● ద్వారం వెంకటస్వామినాయుడు

టౌన్ హాల్...


విజయనగరం కోట వెనుక ప్రాంతంలోని నేటి ఈ కళాశాలను అప్పట్లో టౌన్‌హాల్ అని పిలిచేవారు. దక్షిణాదిన కర్ణాటక శాస్త్రీయ సంప్రదాయాలను పరిరక్షించే ఈ కళాశాలలో వీణ, గాత్రం, వయొలిన్, మృదంగం, సన్నాయి, డోలు వాద్యాలలో శిక్షణ ఇచ్చేవారు. విచిత్రమేమిటంటే ఈకళాశాలలో నాటినుంచి నేటివరకు హరికథకు స్థానం కల్పించలేదు.

ప్రముఖులు...

ఘంటసాల, గాయని పి. సుశీల, నూకల చినసత్య నారాయణ, శ్రీరంగం గోపాలరత్నం వంటి వారంతా ఈ కళాశాల విద్యార్థులే. సినీరంగంలో సంగీత దర్శకులుగా ప్రసిద్ధులైన సాలూరి రాజేశ్వరరావు ఇక్కడ నుంచి వచ్చిన మాణిక్యమే. సంగీత చూడామణి నేదునూరి కృష్ణమూర్తి, ద్వారం సత్యనారాయణ, ద్వారం దుర్గాప్రసాదరావు ఈ కళాశాల ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తం చేశారు.

వయొలిన్...

పాశ్చాత్య తంత్రీ వాద్యమైన ఫిడేలును కర్ణాటక సంగీతం వాయించడం ద్వారా ప్రపంచ ప్రఖ్యాతం చేశారు ద్వారం వెంకట స్వామినాయుడు. ఈ కళాశాల నూరేళ్లు పూర్తి చేసుకుంది. నూకల చినసత్యానారాయణ, శ్రీరంగం గోపాలరత్నం, ద్వారం భావనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, బురిడి అనురాధా పరశురాం... వంటి వారంతా ఈ కళాశాలకు అధ్యక్షులుగా పనిచేశారు. దూరం నుంచి వచ్చిన విద్యార్థులకు మేలు కలిగిస్తూ, ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా సంగీతోత్సవాలను అధ్యాపక, విద్యార్థి బృందాలు నిర్వహిస్తున్నాయి. సాంస్కృతిక శాఖ సహకరిస్తోంది.


● సంగీతరావు పట్రాయని

ఈ కళాశాలలోని సంగీత దర్బార్ ఎంతో విలక్షణమైనది. ఎందరో విద్వాంసులు ఈ కళాశాలలో సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. హిందుస్థానీ, కర్ణాటక సంగీతాలు, భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చారు. పదిసంవత్సరాలు నిండిన వారెవరైనా సంగీత, నృత్యాలలో ప్రవేశించడానికి అర్హులు. ప్రతి సంవత్సరం ఇక్కడ కళాపరిచయం ద్వారా శిక్షణ పొందినవారికి ఈ సంగీత, నృత్యకళాశాలలో ప్రవేశం కల్పిస్తున్నారు. పది సంవత్సరాలు నిండినవారు ఎవరైనా సంగీత, నృత్యాల్లో విద్యార్థులుగా చేరే అవకాశం ఉంది. ఒడిషా వాసులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వారికి ఇది అందుబాటులో ఉంది.

ఆదిభట్ల నారాయణదాసు, ద్వారం వెంకటస్వామినాయుడు, ద్వారం నరసింగరావు నాయుడు, ద్వారం భావనారాయణరావు, నేదునూరి కృష్ణమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం, ద్వారం దుర్గాప్రసాదరావు, పి.వి.యస్. శేషయ్యశాస్త్రి, బురిడి అనురాధ పరశురాం (ప్రస్తుతం) ఈ కళాశాలకు ప్రధాన ఆచార్యులుగా ఉన్నారు.

– జయంతి

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ ॥ మంగళవారం
5-2-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?



పల్లవి:
ఫస్టు లుక్కు సోమవారం
మాట కలిపె మంగళవారం
బుజ్జిగుంది బుధవారం
గొడవయ్యింది గురువారం ॥3॥
సారీ అంది శుక్రవారం
సెన్సార్ కట్టు శనీవారం
రెస్టు లేదు ఆదివారం
ప్రేమే ఉంది ఏ వారం ॥3॥
వారం కాని వారం పేరు యవ్వారం
నువ్వు బంగారం తప్పదు సోకుల సత్కారం
జాములేని వారం చెయ్యి జాగారం
గోడ గడియారం మోగెను గుండెల్లో అలారం
నీ రూపం చూస్తే సెగలు
నీ కోపం చూస్తే దిగులు
నువ్వు అర్థం కానీ పజిలు
నువ్వేలే నా విజిలు

నీ కళ్లలోని పొగలు
నా గుండెల్లోనే రగులు
నువ్వు అందని ద్రాక్ష పళ్లు
నువ్వేలే నా స్తగులు
॥ ఫస్ట్ లుక్ ॥
దాని మమ్మీలాగే దానిక్కూడా ఉందే
ఎంతో పొగరు
అది చూపిస్తుంటే సర్రంటుంది బీపీ
నాదే బ్రదరు
నీ వల్లే తాగే మందుకు నన్నే తిడుతుందే లివరు
ఇక నీకు నాకూ సెట్టవదంటూ చెప్పెను
ఊటీ వెదరూ ॥వారం కానీ వారం॥
॥ వారం కానీ వారం ॥

చిత్రం : ఛల్ మోహన్ రంగా
రచన : కేధార్‌నాథ్
గానం : నకాష్ అజీజ్
సంగీతం : తమన్

కట్‌చేయ్...దాచేయ్...

సంగీతంలో రాజాగారే నాకు స్ఫూర్తి

- ఏఆర్ రెహమాన్


ఇళయరాజాను సత్కరిస్తున్న భాగ్యరాజా, నాజర్, విశాల్...


రెహమాన్, ఇళయరాజా


శ్రుతీహాసన్, కమల్‌హాసన్


కమల్, రజనీ

సంగీత జ్ఞాని ఇళయరాజా 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఇళయరాజా 75' పేరుతో గత శని, ఆదివారాల్లో చెన్నైలో ఘనంగా వేడుకలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకను తమిళ నిర్మాతల మండలి నిర్వహించింది. ఈ వేడుకలోని హైలెట్స్...

● ఇళయరాజాగారితో ఉన్న అనుబంధం గురించి రెహమాన్ మాట్లాడుతూ – ''నేను రాజాగారి దగ్గర పని చేసిన రోజులు నాకింకా గుర్తున్నాయి. 'మూండ్రామ్ పిరై' (వసంత కోకిల) సినిమాకు రాజాసార్ టీమ్‌లో జాయిన్ అయ్యాను. రాజాగారు రికార్డింగ్ స్టూడియోలోకి ప్రవేశిస్తుంటే ,హెడ్ మాస్టర్ క్లాస్‌రూమ్‌లోకి వస్తున్న భావన కలిగేది. ఆయన దగ్గర నుంచి చాలా నేర్చుకున్నాను. సంగీతంలో రాజాగారే నాకు స్ఫూర్తి'' అన్నారు.

● ఈ కార్యక్రమానికి సీనియర్ నటి, మణిరత్నం భార్య సుహాసిని యాంకర్‌గా వ్యవహరించారు. 'రెహమాన్ మిమ్మల్ని గురువు అన్నారు. దాని గురించి ఏదైనా పంచుకుంటారా? అని ఇళయరాజాని ఆమె అడగ్గా– ''రెహమాన్ తన తండ్రి దగ్గర కంటే నా దగ్గరే ఎక్కువ ఉన్నాడు. కరెక్టే కదా (రెహమాన్ వైపు చూస్తూ). దానికి రెహమాన్ అవును అన్నారు. 'ఈ విషయాలన్నీ నువ్వు (రెహమాన్) చెప్పాలి' అని సరదాగా పేర్కొన్నారు. మరో యాంకర్‌గా వ్యవహరించిన నటి కస్తూరి.. రెహమాన్ కంపోజ్ చేసిన ఏదైనా పాటను పాడమని అడగ్గా ఇళయరాజా 'మౌనరాగం' చిత్రంలోని 'మంద్రం వంద తెంద్రులుక్కు.' అనే పాటను ఆలపించారు. అదే సమయంలో కీబోర్డ్ దగ్గర ట్యూన్ చేస్తున్న రెహమాన్.. సంగీతజ్ఞాని పాట వింటూ ఆగిపోయారు. 'ఏమైంది? ట్యూన్ సరిగ్గా గుర్తు లేదా? ' అంటూ రాజా చమత్కరించారు.

● రజనీకాంత్ మాట్లాడుతూ – ''ఇళయరాజా స్వయంభూలింగం. ధోతి ధరించకముందు వరకూ సార్ అని పిలిచేవాణ్ని. ఆ తర్వాత నుంచి స్వామి అంటున్నాను. రాజాగారు కూడా నన్ను అలానే పిలుస్తారు. నాకంటే కమల్‌కు మంచి సంగీతాన్ని అందించారు'' అని రజనీ అంటుండగా, ఇళయరాజా అందుకుంటూ 'కమల్‌హాసనేమో మీకు మంచి మ్యూజిక్ ఇచ్చాను అంటుంటారు. నాకు యాక్టర్ ఎవరన్నది కాదు. ఏ పాటకైనా నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను'' అన్నారు.

● కమల్ హాసన్ ఆయన కుమార్తె శ్రుతీహాసన్ స్టేజ్ మీద మూడు పాటలు పాడి, ఇళయరాజాతో ఉన్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. ''నేను రాజకీయాల్లోకి వెళ్లాలనుకున్నప్పుడు రాజాగారు సలహాలిచ్చారు'' అన్నారు కమల్.

● ''సంగీతానికి ఒకరే రాజు. ఆయనే ఇళయరాజా. లాంగ్‌డ్రైవ్‌లకు వెళ్తున్నప్పుడు బండిలో పెట్రోల్ ఉందా లేదా అని చూసుకోవడం కంటే ముందు ఇళయరాజా పాటలున్నాయా? లేదా ? అని చెక్ చేసుకుంటారు. ఇలాంటి లెజెండ్స్‌ను సన్మానించుకోవడం మా బాధ్యత. ఇండస్ట్రీలోని వాళ్లకోసం ఇండస్ట్రీ వాళ్లం ఈవెంట్స్ చేయడంలో తప్పు లేదనుకుంటున్నాను. ఈ వేడుక చరిత్రలో మిగిలిపోతుంది. అలాగే దీన్ని వ్యతిరేకించిన వాళ్లు కూడా చరిత్రలో ఉంటారు'' అని పేర్కొన్నారు నిర్మాతల మండలి అధ్యక్షుడు, హీరో విశాల్.

యాత్ర తొలి టికెట్ @ రూ.4.37లక్షలు


మమ్ముట్టి


దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిపై ప్రజల్లో ఎంత అభిమానం ఉందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఆయన చేపట్టిన పాదయాత్ర నేపథ్యంలో మమ్ముట్టి లీడ్ రోల్‌లో మహి వి. రాఘవ్ తెరకెక్కించిన చిత్రం 'యాత్ర'. శివ మేక సమర్పణలో 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడి నిర్మించిన ఈ సినిమా ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా అమెరికాలో 'యాత్ర' ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను వేలం వేయగా మునీశ్వర్ రెడ్డి 6,116 డాలర్లకు (దాదాపు 4.37 లక్షలు) సొంతం చేసుకుని వైఎస్‌పై తనకున్న అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి మాట్లాడుతూ– ''యాత్ర' సినిమాపై భారీ అంచనాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో ఈ చిత్రానికి మంచి క్రేజ్ నెలకొంది. 70 ఎమ్ఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్వాణ సంస్థలు అమెరికాలోని సీటెల్‌లో 'యాత్ర' ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను వేలం వేయగా వైఎస్‌గారి అభిమాని మునీశ్వర్ రెడ్డి భారీ మొత్తాన్ని చెల్లించి మొదటి టికెట్‌ను సొంతం చేసుకున్నారు. అయితే ఆయన ఇచ్చిన డబ్బులో టికెట్‌కి సరిపడా 12 డాలర్లు (దాదాపు 860) మాత్రమే తీసుకుని, మిగతా డబ్బుని వైఎస్సార్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇస్తాం. రాజన్న క్యాంటీన్స్, వాటర్ ప్లాంట్స్ కోసం ఈ డబ్బును వెచ్చించనున్నారు. ఈ వేలంలో పాల్గొన్నవారందరికీ కృతజ్ఞతలు. వైఎస్‌గారి పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయింది. ఆయన పోరాట పటిమ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది. అలాంటి రాజకీయ ప్రజ్ఞాశాలి పాదయాత్రలో జరిగిన వాస్తవిక, భావోద్వేగ సంఘటనలతో ఈ సినిమా నిర్మించాం'' అన్నారు.


విజయ్

అండర్ 30లో...

కెరీర్ స్టార్ట్ చేసిన అతి తక్కువ సమయంలోనే పెద్ద విజయాలు, ఊహించని పాపులారిటీని సంపాదించారు విజయ్ దేవరకొండ. యూత్‌లో ఫాలోయింగ్, సొంత దుస్తుల సంస్థ, వంద కోట్ల క్లబ్ ('గీత గోవిందం' సినిమా)తో 2018ని సక్సెస్‌ఫుల్‌గా ముగించారు విజయ్ దేవరకొండ. తాజాగా ఫోర్బ్స్ 30 అండర్ 30 జాబితాలో కూడా చోటు దక్కించుకున్నారు. భారతదేశ వ్యాప్తంగా 30 ఏళ్ల వయసులోపు వివిధ రంగాల్లో సూపర్ సక్సెస్‌ను, పాపులారిటీను ఎంజాయ్ చేస్తున్న వారి పేర్లను ఓ జాబితాగా ఫోర్బ్స్ మేగజీన్ విడుదల చేస్తుంది. తాజా ఎడిషన్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ కేటగిరీలో విజయ్ దేవరకొండ చోటు సంపాదించారు. ''తెలుగు సినిమాల్లో రైజింగ్ స్టార్ విజయ్. తను చాలా సింపుల్‌గా, గ్రౌండెడ్‌గా ఉంటారు. ఎటు వెళ్లాలో తనకు క్లియర్‌గా తెలుసు'' అంటూ ఆ మేగజీన్ పేర్కొంది.

పేరు మారింది


నిఖిల్

నిఖిల్, లావణ్యా త్రిపాఠి జంటగా టీఎన్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అర్జున్ సురవరం'. బి. మధు అర్జున్ సమర్పణలో ఔరా సినిమాస్ పీవీటి, మూవీ డైనమిక్స్ ఎల్‌ఎల్‌పీ పతాకాలపై కావ్య వేణుగోపాల్, రాజ్‌కుమార్ నిర్మించారు. ఈ చిత్రానికి ముందుగా 'ముద్ర' అనే టైటిల్ ఖరారు చేశారు. ఇప్పుడు ఆ టైటిల్‌ను 'అర్జున్ సురవరం'గా మార్చిన యూనిట్ టైటిల్ లోగో విడుదల చేశారు. ''ఈ సినిమాలో నిఖిల్ జర్నలిస్ట్ పాత్రలో నటించారు. యూరప్‌లో చివరి పాట చిత్రీకరణతో షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి 29న సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్రవర్గాలు పేర్కొన్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సూర్య, సంగీతం: శ్యామ్ సీఎస్.


సౌందర్య

మరో వారంలో పెళ్లికూతుర్ని

రజనీకాంత్ కుమార్తె సౌందర్యా రజనీకాంత్ మరో వివాహం చేసుకోబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్న సంగతి తెలిసిందే. ఆ విషయాన్ని సౌందర్యా రజనీకాంత్ స్వయంగా నిర్ధారించారు. ''ఇంకోవారంలో పెళ్లి కూతురిని కాబోతున్నాను'' అంటూ పెళ్లి గెటప్‌లో ఉన్న ఫోటోను ట్వీటర్‌లో పోస్ట్ చేశారు. ఆ ఫొటోకు తన కుమారుడి పేరు, కాబోయే భర్త పేరుతో తన పేరుని జతచేసి క్యాప్షన్‌గా పెట్టడం విశేషం. గతంలో పారిశ్రామికవేత్త అశ్విన్ కుమార్‌ను వివాహం చేసుకున్న సౌందర్య 2016లో విడాకులు తీసుకున్నారు. వాళ్లకు వేద్ అనే కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం విశాగన్‌ను ఫిబ్రవరి 11న వివాహం చేసుకోనున్నారు. విశాగన్ కూడా తన భార్య నుంచి విడాకులు తీసుకున్నారు. 9 నుంచి 11 వరకూ పెళ్లి సంబరాలు జరుగుతాయట.

బాలూకి మాతృ వియోగం


తల్లి శకుంతలతో బాలు


శకుంతల

ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తల్లి శకుంతల (89) సోమవారం ఉదయం 6 గంటల 45 నిమిషాలకు నెల్లూరులో కన్నుమూశారు. కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారామె. ఎస్పీబీ తండ్రి శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి ప్రసిద్ధి చెందిన హరికథకుడు. చిత్తూరు జిల్లా కార్వేటి నగరం సమీపంలోని కోనేటమ్మపేట గ్రామానికి చెందిన శకుంతలతో వివాహం అయింది. వారి ప్రథమ సంతానం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం. నెల్లూరు నగరంలోని తిప్పరాజువారి వీధిలో సాంబమూర్తి దంపతులు ఒక ఇంటిని కొనుక్కున్నారు. అక్కడే ఈ దంపతుల సంతానం బాలుతోపాటు గిరిజ, పార్వతి, జగదీష్, శైలజ, వసంతలక్ష్మి పెరిగి పెద్దవారయ్యారు. శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి భిక్షాటనాపూర్వక త్యాగరాజ స్మరణోత్సవాలను నిర్వహించేవారు. ఆ పరంపర ఇప్పటికీ నెల్లూరులో కొనసాగుతోంది.

ఇంటిపై మమకారం

సంతానం అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు సాధించినప్పటికీ తాను ఉన్న ఇంటి పైనే శకుంతలకు మమకారం ఎక్కువ. భర్త మరణించి దాదాపు 40 ఏళ్లు అయినా ఆమె ఆ ఇంటిని వదలలేదు. భర్త కష్టార్జితం కావడం, జీవితంలో అన్ని ఘట్టాలతో పెనవేసుకున్న గృహం కావడంతో ఆమెకు ఆ ఇల్లంటే ప్రాణం. తండ్రి మరణానంతరం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తన దగ్గర చెన్నైలో ఉండాలని కోరినా ఆమె ఒప్పుకోలేదు. తన జ్ఞాపకాలను, తన ఇంటిని దూరం చేయొద్దని బాలును ఒప్పించారామె. చేసేదేం లేక బాలు ఆమె కోసం ఒక కుటుంబాన్ని ఆమె వద్ద ఉంచి ఆమె ఆలనాపాలనా బాధ్యతలు చూసేలా చేశారు. ఓ సంగీత కచేరి నిమిత్తం లండన్ వెళ్లిన బాలు తల్లి మరణవార్త తెలియగానే ఇండియా బయలుదేరారు. శకుంతలమ్మ అంతిమ యాత్ర స్వస్థలమైన నెల్లూరులో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, తమ సంప్రదాయంలో భాగంగా నెల్లూరు బోడిగాడి తోటలో ఖననం చేయనున్నామని బంధుమిత్రులు తెలిపారు. **- సాక్షి, నెల్లూరు**


అనుష్క

అతిథిగా అనుష్క

2006లో చిరంజీవి 'స్టాలిన్' సినిమాలో స్పెషల్ సాంగ్ చేశారు అనుష్క. మళ్లీ పదమూడేళ్ల తర్వాత అలాంటి స్పెషల్ అపియరెన్స్ 'సైరా' సినిమాలో ఇవ్వబోతున్నారట. అయితే అప్పుడు పాటకు మాత్రమే పరిమితమైతే ఇప్పుడు సీన్స్‌లో కూడా కనిపిస్తారట. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చిరంజీవి టైటిల్ రోల్ చేస్తున్న చిత్రం 'సైరా : నరసింహారెడ్డి'. స్వాతంత్ర్య సమరయోధుడు నరసింహారెడ్డి జీవితం ఆధారంగా రూపొందుతోంది. రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నయనతార, తమన్నా హీరోయిన్లు. అమితాబ్ బచ్చన్, జగపతిబాబు, కిచ్చా సుదీప్, విజయ్‌సేతుపతి ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. లేటెస్ట్‌గా ఈ సినిమాలోకి అనుష్క కూడా జాయిన్ అవ్వనున్నారట. ఓ స్పెషల్ రోల్‌లో కొన్ని నిమిషాల పాటు ఈ సినిమాలో కనిపించనున్నారట అనుష్క. ప్రస్తుతం పాండిచ్చేరీ దగ్గర షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం దసరాకు రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం: అమిత్ త్రివేది, కెమెరా: రత్నవేలు.


శేఖర్ కమ్ముల, సునీల్ నారంగ్, పి. రామ్మోహన్

సోమవారం శేఖర్ కమ్ముల పుట్టిన రోజు. ఈ బర్త్‌డేను ప్రస్తుతం తాను తెరకెక్కిస్తున్న చిత్రం షూటింగ్ లొకేషన్‌లో చిత్రబృందంతో సెలబ్రేట్ చేసుకున్నారు. నూతన నటీనటులతో ఈ మ్యూజికల్ లవ్‌స్టోరీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను ఏషియన్ సంస్థ నిర్మిస్తోంది. లొకేషన్లో శేఖర్‌తో కేక్ కట్ చేయించి, చిత్రబృందం శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నిర్మాతలు సునీల్ నారంగ్, పి. రామ్మోహన్‌లతోపాటు ఏషియన్ గ్రూప్ పార్టనర్ సదానంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ భాస్కర్, చిత్రబృందం పాల్గొన్నారు.


దేవీప్రసాద్

ముఖ్యమంత్రి వస్తున్నారు

దేవీప్రసాద్, వాయు తనయ్, శశి, సుచిత్ర ప్రధాన పాత్రల్లో మోహన్ రావిపాటి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నేనే ముఖ్యమంత్రి'. వైష్ణవి ఫిలింస్, ఆలూరి క్రియేషన్స్ పతాకాలపై అట్లూరి నారాయణరావు, ఆలూరి సాంబశివరావు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 8న విడుదలవుతోంది. అట్లూరి నారాయణరావు మాట్లాడుతూ– ''సమకాలీన రాజకీయ అంశాలను మా చిత్రంలో చర్చించాం. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే అంశాలతో పాటు ఆలోచింపజేసే సన్నివేశాలు, సంభాషణలు ఉంటాయి. దేవీప్రసాద్, వాయుతనయ్, శశి, సుచిత్ర మంచి నటన ప్రదర్శించారు. సంగీతానికి కూడా మంచి ప్రాధాన్యత ఉంది'' అన్నారు. ''నేటి రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతూ ఈ చిత్రాన్ని నిర్మించాం. పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది'' అన్నారు ఆలూరి సాంబశివరావు. ఈ చిత్రానికి సంగీతం: ఫణి కల్యాణ్, కెమెరా: కమలాకర్.

అదే మా సక్సెస్


శివ

''అక్కడొకడుంటాడు' చిత్రం విడుదలైన మొదటి రెండు రోజులు కలెక్షన్లు సాధారణంగా ఉన్నా మౌత్ టాక్‌తో ఆది వారం నుంచి కలెక్షన్లు బాగా పెరిగాయి. 'భారతీయుడు, అపరిచితుడు' చిత్రాల కోవలో మా సినిమాలో అండర్ కరెంట్‌గా డ్రంకన్ డ్రైవ్ పైన సందేశం ఉంటుంది. ఇది పూర్తి కమర్షియల్ చిత్రం. నిర్మాత సి.కల్యాణ్ గారి వల్లే మాకు మంచి థియేటర్లు లభించాయి'' అని శివ కంఠంనేని అన్నారు. రామ్ కార్తీక్, శివహరీష్, అలేఖ్య, రసజ్ఞ దీపిక హీరోహీరోయిన్లుగా శివ కంఠంనేని లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'అక్కడొకడుంటాడు'. శ్రీపాద విశ్వక్ దర్శకత్వంలో కె.శివశంకరరావు, రావుల వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల విడుదలైంది. హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో శ్రీపాద విశ్వక్ మాట్లాడుతూ– ''కొత్తదనానికి పట్టం కడుతున్న నేటి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా తీసిన చిత్రమిది. చివరి వరకూ సస్పెన్స్ కొనసాగుతూ ప్రేక్షకులకు థ్రిల్ కలిగిస్తోంది. మేము అనుకున్నట్టు ప్రేక్షకులకు చేరువయ్యాం'' అన్నారు. ''సినిమా ఆరంభం నుంచి చివరి సన్నివేశం వరకు ఉత్కంఠగా సాగుతూ ప్రేక్షకులను కూర్చోబెడుతోంది. అదే మా సక్సెస్'' అని రావుల వెంకటేశ్వరరావు అన్నారు. శివహరీష్, అలేఖ్య, రసజ్ఞ దీపిక, డిస్ట్రిబ్యూటర్ దాసరి శ్రీనివాస్, చిత్ర నిర్వాహకులు ఘంటా శ్రీనివాస్ పాల్గొన్నారు.



మనీష్, హసీనా, బెల్లంకొండ సురేశ్, రాజా వన్నెంరెడ్డి, సి. కల్యాణ్, సత్యారెడ్డి, కిరణ్‌కుమార్

అన్యాయాన్ని ప్రశ్నిస్తా

నటుడు, నిర్మాత, దర్శకుడు పి.సత్యారెడ్డి తనయుడు మనీష్ బాబు హీరోగా పరిచయం అవుతోన్న చిత్రం 'ప్రశ్నిస్తా'. రాజా వన్నెంరెడ్డి దర్శకత్వంలో జనం ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై పి.సత్యారెడ్డి నిర్మించిన ఈ చిత్రం లోగోని హైదరాబాద్‌లో విడుదల చేశారు. నిర్మాత బెల్లంకొండ సురేశ్ మాట్లాడుతూ– ''నా ఆప్తమిత్రుడు సత్యారెడ్డి తనయుడు మనీష్ హీరోగా చేసిన ఈ సినిమా మంచి హిట్ కావాలి. మనీష్ హీరోగా సక్సెస్ అయి మంచి పేరు తెచ్చుకుంటాడని ఆశిస్తున్నా'' అన్నారు. ''నేను చెప్పిన మాటని ఆచరణలో పెడుతూ మనీష్‌ని హీరోని చేశారు సత్యారెడ్డి'' అన్నారు నిర్మాత సి.కల్యాణ్. ''సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలు, ప్రభుత్వ పాలసీలపై ఒక స్టూడెంట్ లీడర్ ఏ విధంగా పోరాడాడు? ఎలా ప్రశ్నించాడు? అనేది కథ'' అని పి.సత్యారెడ్డి అన్నారు. ''ఇండస్ట్రీలో గ్రాస్పింగ్ పవర్ ఉన్న హీరోల్లో కృష్ణగారి పేరు చెప్తారు. ఆయనలా ఈ చిత్రంలో మనీష్ పెద్ద పెద్ద డైలాగ్స్ చెప్పాడు'' అని రాజా వన్నెంరెడ్డి అన్నారు. నిర్మాతలు టి.ప్రసన్నకుమార్, దాసరి కిరణ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, మాటల రచయిత రాజేంద్ర కుమార్, సంగీత దర్శకుడు వెంగి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సాగుబడి
విజయవాడ
మంగళవారం 5-2-2019

తేనెటీగ పువ్వు నుంచి మకరందం తీసుకున్నట్లు
అనుభవాల నుంచి జ్ఞానం గ్రహించాలి!
– తమిళ సామెత

ధనిష్ఠ కార్తె: ఫిబ్రవరి 6 నుంచి 18 వరకు



ఇదిగో 'సిరి' లోకం!



ఆరోగ్యం కోసం ఆహారం..
ఆహారం కోసం వ్యవసాయం..
వ్యవసాయం కోసం అడవి!
ఇదీ అటవీ వ్యవసాయానికి మూలసూత్రం.



రైతు తమకున్న వ్యవసాయ భూమిలో విధిగా (కనీసం 20%) కొద్ది భాగాన్నయినా అటవీ జాతి చెట్ల పెంపకానికి కేటాయించాలని అటవీ వ్యవసాయ (కాడు కృషి) నిపుణులు, స్వతంత్ర శాస్త్రవేత్త డా. ఖాదర్ వలి సూచిస్తున్నారు. పొలం అంతా ఒకే పంట వేయడం అనర్థదాయకం.. సిరిధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనె గింజ పంటలను ఒకే పొలంలో పక్కపక్కనే కలిపి సాగు చేయాలి.. జీవవైవిధ్యంతోనే సాగుకు జవజీవాలు చేకూరతాయని, చీడపీడల బెడద కూడా తగ్గిపోతుందన్నది సారాంశం. అటవీ కృషిపై డా. ఖాదర్ వలితో ఇటీవలి సంభాషణ నుంచి కొన్ని విశేషాలు 'సాగుబడి' పాఠకుల కోసం..

ప్రకృతిలో ఏ జీవీ, ఏ వ్యవస్థా ఒంటరిగా మనజాలదు, పరస్పరాధారితంగానే విరాజిల్లుతుంటాయి. ప్రకృతితో, అడవితో వ్యవసాయానికి అంతటి విడదాయరాని అనుబంధం ఉందని అంటారు స్వతంత్ర శాస్త్రవేత్త, ఆహార – ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఖాదర్ వలి. ఇందుకోసం 'అటవీ వ్యవసాయ' (కాడు కృషి) పద్ధతికి ఆయన రూపకల్పన చేశారు. మైసూరుకు సమీపంలోని కిబిని డ్యాం దగ్గరలోని తన పదెకరాల వ్యవసాయ క్షేత్రంలో తాను అనుసరిస్తూ రైతులకూ శిక్షణ ఇస్తున్నారు (అటవీ వ్యవసాయంపై డా. ఖాదర్ వలి అభిప్రాయాలతో కూడిన కథనం 'సిరిధాన్యాలే నిజమైన ఆహార పంటలు' శీర్షికన 2017 సెప్టెంబర్ 19న, 'మిక్సీ–సిరిధాన్యాల మిల్లు' కథనం 2017 డిసెంబర్ 26న 'సాగుబడి'లో ప్రచురితమైన సంగతి తెలిసిందే). మూడున్నర ఎకరాల్లో అడవిని పెంచుతూ, పక్కనే మిగతా భూమిలో సిరిధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను పండిస్తున్నారు. ఆ వ్యవసాయ క్షేత్రం విశేషాలను పరిశీలిద్దాం.

వర్షపు నీటి సంరక్షణకు కందకాలు

వ్యవసాయంలో నీటి కొరతను అధిగమించడానికి పొలంలో కందకాలు తవ్వుకోవడం ద్వారా వర్షపు నీటిని ఎక్కడికక్కడ ఇంకింపజేసుకోవడం తెలివైన పని. డా. ఖాదర్ వలి క్షేత్రం కొండ ప్రాంతం కావడంతో (30%) ఏటవాలుగా ఉంటుంది. వాన నీటిని ఒడిసిపట్టుకోవడంతోపాటు భూసారం కొట్టుకుపోకుండా కాపాడుకోవడం కోసం ప్రతి వంద మీటర్లకు ఒక వరుసలో మీటరు లోతు, మీటరు వెడల్పున కందకాలు తవ్వారు. కందకాలలో 10 మీటర్లకు ఒక చోట కట్ట వేశారు. కందకంలో పండ్ల చెట్లు నాటారు. గట్ల మీద 400 మునగ చెట్లు వేశారు.

సేంద్రియ వ్యవసాయ క్షేత్రంలోకి పరిసర పొలాల నుంచి రసాయనిక అవశేషాలతో కూడిన వర్షపు నీరు రాకుండా చూసుకోవడం అవసరం. బయటి నుంచి వ్యవసాయ క్షేత్రంలోకి వచ్చే వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేయడానికి సరిహద్దు చుట్టూ అడుగు లోతు, అడుగు వెడల్పున కందకం తవ్వారు. సరిహద్దులో అక్కడక్కడా పెద్ద గుంతలు ఏర్పాటు చేశారు. రసాయనిక అవశేషాలకు విరుగుడుగా ఆ గుంతల్లో 'అటవీ చైతన్య ద్రావణం' పోసి, వాన నీటిని భూమిలోకి ఇంకింపజేస్తారు. అక్కడి సాధారణ వార్షిక వర్షపాతం 800 ఎం.ఎం.–1000 ఎం.ఎం. మధ్య ఉంటుంది. తొలి పంట వర్షాధారంగానే సాగు చేస్తారు. భూమిలోకి ఇంకింపజేసిన నీటిలో మూడింట రెండొంతుల వరకు.. స్ప్రింక్లర్లతో రెండో పంటకు వాడుతున్నారు.

సిరిధాన్యాల సాగు ఎలా?

కొర్రలు, సామలు, అరికెలు, అండుకొర్రలు, ఊదలను డా. ఖాదర్ వలి సిరిధాన్యాలుగా నామకరణం చేసిన సంగతి తెలిసిందే. వీటిని ముఖ్య ఆహారంగా తింటూ ఉంటే కొద్దికాలంలో జబ్బులను తగ్గించుకోవడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆయన చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సిరిధాన్యాల వినియోగం బాగా పెరిగినందున రైతులు సైతం వీటి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఇంతకీ సిరిధాన్యాల సాగుపై డా. ఖాదర్ వలి సూచనలేమిటో చూద్దాం.

మిశ్రమ సాగే మేలు

ప్రతి రైతు భూమిలో కనీసం 20% విస్తీర్ణంలో అడవిని పెంచాలి. మిగతా 80% భూమిలో పంటలు పండించుకోవాలి. సిరిధాన్యాలను ఏక పంట (మోనో క్రాప్)గా కాకుండా పప్పుధాన్యాలు (అపరాలు), నూనెగింజలతో కలిపి పండించడం ఉత్తమం. సాగుకు ఎంపిక చేసుకున్న పొలంలో 60% విస్తీర్ణంలో కొర్రలు లేదా సామలు లేదా అరికెలు లేదా అండుకొర్రలు లేదా ఊదలు, 30% విస్తీర్ణంలో కంది/ పెసర/ వేరుశనగ/ శనగ/ మినుము వంటి పప్పుధాన్యాలు, 10% విస్తీర్ణంలో నువ్వులు లేదా కుసుమలు లేదా వేరుశనగ వంటి నూనె నూనెగింజలు పక్కపక్కనే సాగు చేయాలి. పప్పుధాన్యం పంట పక్కన ఉన్న పంటలకు వాతావరణం నుంచి గ్రహించిన నత్రజనిని అందిస్తుంది. ఎకరం నుంచి ఏడు ఎకరాల వరకు విస్తీర్ణాన్ని ఒక గ్రిడ్‌గా భావించి మిశ్రమ పంటలను ఈ నిష్పత్తిలో సాగు చేసుకోవాలి. ప్రతి గ్రిడ్‌లో ఈ మూడు రకాల పంటలను పక్కపక్కనే ఉండాలన్న మాట. ఎంత విస్తారమైన పొలంలోనైనా అలాగే గ్రిడ్‌లుగా విభజించుకొని సాగు చేయాలి. అప్పుడు ప్రతి గ్రిడ్‌లోనూ అన్ని రకాల పంటలూ సాగవుతూ ఉంటాయి. గ్రిడ్‌లో గత పంట కాలంలో వేసిన చోట వచ్చే పంట కాలంలో ఇతర పంటలు వేసేలా పంటల మార్పిడి పాటించాలి. ఉదా.. 20 ఎకరాల పొలం ఉంటే 4 ఎకరాల్లో అడవిని పెంచాలి. 16 ఎకరాల్లో రెండు ఎకరాలకో గ్రిడ్‌గా విభజించి పంటలు పండించాలి. కొన్ని గ్రిడ్‌లలో సిరిధాన్యాలు ప్రధాన పంటైతే, మరికొన్ని గ్రిడ్లలో కూరగాయలు కూడా ప్రధాన పంటలుగా వేసుకోవచ్చు.

– పంతంగి రాంబాబు, సాగుబడి డెస్క్

ఒకే పంట సాగు చేయడం మూర్ఖత్వం!

పొలం అంతా ఒకే రకం పంటను పండించడం మూర్ఖత్వం. మోనోకల్చర్ నుంచి బయటకు రావాలి. మిశ్రమ పంటలు సాగు చేయాలి. అటవీ కృషి పద్ధతుల్లో 30 రకాల పంటలు పండించమని సూచిస్తున్నాం. కనీసం 5 రకాలైనా పొలంలో పెంచుకోవడం రైతులు అలవాటు చేసుకోవాలి. సిరిధాన్య పంటలకు కూడా కొన్ని చోట్ల కత్తెర పురుగు సోకడానికి కారణం ఒకే పంటను సాగు చేయడమే. పొలంలోని విస్తీర్ణంలో 60% ఏక దళ పంటలు, 30% పప్పుధాన్యాలు, 10% నూనెగింజల పంటలు సాగు చేయాలి. సిరిధాన్య పంటలు, నువ్వులు, గోంగూర, వేరుశనగ వంటి పంటలను కలిపి పండించాలి. కత్తెర పురుగు నివారణకు సీతాఫలం ఆకులు, గింజల ద్రావణం చక్కగా పనిచేస్తుంది. ఒకే పంట పండిస్తూ ఉంటే ఒక పురుగు పోయినా మరొకటి వస్తుంది. మిశ్రమ పంటలే శ్రేయస్కరం.

– డాక్టర్ ఖాదర్ వలి,
అటవీ కృషి నిపుణులు

వరి, సిరిధాన్యాల సాగుకు కావాల్సిన నీరెంత?

సిరిధాన్యాలుగా మనం పిలుచుకుంటున్న కొర్రలు, అరికలు, అండుకొర్రలు, సామలు, ఊదలను నాలుగు వర్షాలు పడితే చాలు.. అంతగా సారం లేని మెట్ట భూముల్లో కూడా పండించుకోవచ్చు. వరి ధాన్యం, చెరకు వంటి పంటలు పండించడానికి సాగు నీరు పెద్ద మొత్తంలో అవసరమవుతోంది. కిలో వరి బియ్యం పండించానికి 9,000 లీటర్ల నీరు, కిలో సిరిధాన్యాల (కొర్రలు, అరికలు, అండుకొర్రలు, సామలు, ఊదల)ను సాగు చేయడానికి 300 లీటర్ల నీరు చాలు. అంటే, కిలో వరి బియ్యంతో ఐదుగురికి ఒకసారి భోజనం పెట్టవచ్చు. 30 కిలోల సిరిధాన్యాలతో 240 మందికి ఒకసారి భోజనం పెట్టవచ్చు (పట్టిక చూడండి). నీటి వనరులు నానాటికీ క్షీణిస్తున్న ఈ తరుణంలో ప్రధాన ఆహార పంటలుగా సిరిధాన్యాలను సాగు చేసుకోవడమే అన్ని విధాలా ఉత్తమ మార్గమని మనందరం గ్రహించాలని డా. ఖాదర్ చెబుతున్నారు.

కిలో పంట సాగుకు కావాల్సిన నీరు / భోజనాలు		ఆ నీటితో సాగయ్యే సిరిధాన్యాలు/ భోజనాలు
రాగులు–	800 లీ. / 6	సిరిధాన్యాలు– 2.66 కిలోలు / 21
వరి బియ్యం –	9,000 లీ. / 5	సిరిధాన్యాలు– 30 కిలోలు / 240
గోధుమలు–	10,000 లీ. / 4	సిరిధాన్యాలు– 33 కిలోలు / 264
పంచదార–	28,000 లీ.	సిరిధాన్యాలు– 93 కిలోలు / 744
మాంసం–	50,000 లీ./ 6	సిరిధాన్యాలు– 167 కిలోలు / 1,336

(డా. ఖాదర్ వలి అంచనాల ప్రకారం)

సిరిధాన్యాలు అంటే..
కొర్రలు, అరికలు, అండుకొర్రలు, సామలు, ఊదలు.

అటవీ చైతన్య ద్రావణంతో జవజీవాలు


అటవీ చైతన్య ద్రావణం

నిస్సారమైన భూములను సైతం మూడు నెలల్లో సారవంతం చేయడానికి భూసార వర్ధిని అయిన 'అటవీ చైతన్య' ద్రావణం ఉపయోగపడుతుందని డా. ఖాదర్ అంటున్నారు. ఇది ఎరువు కాదు. భూమిలో సూక్ష్మజీవ రాశిని ఇబ్బడిముబ్బడిగా పెంపొందించే తోడు (మైక్రోబియల్ కల్చర్) మాత్రమే.

అటవీ చైతన్య ద్రావణం తయారు చేసే పద్ధతి: 20 లీటర్ల కుండలో 10 లీటర్ల నీరు పోసి, లీటరు అటవీ చైతన్యం కలిపి, పావు కిలో సిరిధాన్యాల పిండి, పావు కిలో పప్పుల పిండి, 50 గ్రాముల తాటి బెల్లం కలపాలి. దీన్ని రోజూ కలియదిప్పాలి. వారం రోజులకు వాడకానికి సిద్ధమవుతుంది. 21 రోజుల వరకు వాడుకోవచ్చు.

ఏమిటి ప్రయోజనం?

ఆమ్ల, క్షార గుణాలు సమసిపోయి భూమి సాధారణ స్థితికి చేరుకొని జవజీవాలను సంతరించుకోవడానికి అటవీ చైతన్య ద్రావణం దోహదం చేస్తుంది. లీటరు అటవీ చైతన్య ద్రావణానికి 20 లీటర్ల నీరు కలిపి నేలపై పిచికారీ చేయాలి. సాయంత్రం 5–6 గంటల మధ్య భూమిపై అటవీ చైతన్య ద్రావణాన్ని పిచికారీ చేస్తే మూడు–ఆరు నెలల్లో ఆ భూమి సాగుకు యోగ్యంగా జీవవంతం అవుతుందని డా. ఖాదర్ చెబుతారు. మొదటి నెలలో.. వారానికి 2 సార్లు, రెండో నెలలో.. వారానికోసారి, మూడో నెలలో.. 10 రోజులకోసారి, నాలుగో నెల నుంచి 15 రోజులకోసారి అటవీ చైతన్య ద్రావణం పిచికారీ చేస్తూ ఉంటే భూసారం పెరుగుతుంది. సాయంత్రం వేళల్లో పిచికారీ చేస్తాం కాబట్టి ఉదయం కల్లా నేల పీల్చుకొని నేల జవజీవాలను పొందుతుంది. ఆచ్ఛాదన వేయాల్సిన అవసరం లేదు. ఎండలు మండిపోయే మే నెలలో తప్ప ఏడాది పొడవునా దీన్ని పిచికారీ చేసుకోవచ్చని డా. ఖాదర్ తెలిపారు.

అటవీ ప్రసాదం

అటవి వ్యవసాయానికి మూలాధారమని డా. ఖాదర్ వలి చెబుతున్నారు. అందుకే పొలంలో 20% శాతంలో అటవీ జాతి చెట్లను పెంచాలని, ఆ చెట్లు రాల్చే ఆకులను పోగు చేసి, వేసవిలో పొలంలో చల్లి, ఆ ఆకులపై 'అటవీ చైతన్య' ద్రావణం పిచికారీ చేసి భూమిలో కలియదున్నాలి. భూమి లోతుల నుంచి పోషకాలను గ్రహించే చెట్లు రాల్చిన ఆకులే 'అటవీ ప్రసాదం' వంటివని, భూమికి పోషకాహారమని అంటారు.

అటవీ సహితం


ఔషధ మొక్కలు

చీడపీడల బెడద నుంచి పంటల రక్షణకు 'అటవీ సహితం' ద్రావణాన్ని డా. ఖాదర్ వలి వాడుతున్నారు. వివిధ రకాల ఔషధ మొక్కల ఆకులతో దీన్ని తయారు చేస్తారు. పాలు కారే మొక్కల ఆకులు 2 రకాలు (జిల్లేడు, మర్రి, పలవర బొప్పాయి వంటివి), 2 చేదు రకాలు (వేప, కానుగ వంటివి), ఆకర్షణీయంగా ఉండే చెట్ల పూలు, ఆకులు (మందార, తంగేడు వంటివి) ఇవన్నీ 6 కేజీలు తీసుకొని.. దంచాలి. దీన్ని కుండలో వేసి లీటరు దేశీ ఆవు మూత్రం, 10 లీటర్ల నీరు కలిపి.. వారం మురగబెట్టాలి. తర్వాత వడకట్టుకొని లీటరుకు 20 లీటర్ల నీరు కలిపి పంటలపై పిచికారీ చేయాలి.

టర్పిన్లతో చీడపీడలకు విరుగుడు


డా. ఖాదర్ పొలంలో మిశ్రమ పంటల సాగు

సిరిధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను కలిపి సాగు చేయడం ద్వారా చీడపీడల నుంచి తమను తాము రక్షించుకునే శక్తి పంటలకు కలుగుతుంది. ఏ మొక్కలైనా ఆకుల ద్వారా వైవిధ్య భరితమైన వాసనలను గాలిలోకి వదులుతూ ఉంటాయి. ఈ వాసనలను టర్పిన్స్ అంటారు. కొన్ని రకాల మొక్కలు విడుదల చేసే వాసనలు మనుషుల ఇంద్రియాలు గ్రహించగలుగుతాయి. కొన్నిటిని గ్రహించలేవు. మనుషులు గ్రహించలేని వాసనలను కూడా పిల్లులు, కుక్కలు, పందులు, పక్షులు గ్రహించగలుగుతాయి. ఈ వాసనలు పంటలపై చీడపీడలను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. అండుకొర్ర మొక్కల వాసనలను గ్రహించడం ద్వారా వేరుశనగ మొక్కలు అంతర్గతంగా చీడపీడలను తట్టుకునే శక్తిని సంతరించుకుంటాయి. అందువల్లనే, కనీసం 3 నుంచి 5 రకాల పంటలను కలిపి మిశ్రమ పంటలుగా సాగు చేస్తే ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుంది. ఒకే పంటను వేయడం సమస్యలను ఆహ్వానించడమేనని, పాశ్చాత్య ఆలోచనా ధోరణితో వస్తున్న సమస్య ఇదేనని డా. ఖాదర్ అన్నారు.

అండుకొర్రలు వర్సెస్ అడవి పందులు

అండుకొర్ర పంట మొక్కలు విడుదల చేసే వాసనలు (టర్పిన్లు) అడవి పందులకు సుతరామూ గిట్టదు. పొలానికి చుట్టూతా 4 వరుసలుగా అండుకొర్రలను సాగు చేస్తే ఆ పొలం వైపు అడవి పందులు రాకుండా దూరంగా ఉంటాయి.

10, 11 తేదీల్లో కడప జిల్లాలో డా. ఖాదర్ వలి సభలు

సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందే మార్గాలపై ప్రముఖ స్వతంత్ర శాస్త్రవేత్త, ఆరోగ్య, ఆహార, అటవీ వ్యవసాయ నిపుణులు డాక్టర్ ఖాదర్ వలి ఈ నెల 10, 11 తేదీల్లో డా. వైఎస్సార్ కడప జిల్లాలో నాలుగు సభల్లో ప్రసంగించనున్నారు.

పులివెందుల: 10 (ఆదివారం) ఉ. 10 గంటలకు పులివెందులలో సరస్వతి విద్యా మందిరం (పార్నపల్లి రోడ్డు)లో ఆధునిక రోగాలు – దేశీయ ఆహారంతో నియంత్రణ, నిర్మూలన అనే అంశంపై డా. ఖాదర్ వలి ప్రసంగిస్తారు. ప్రవేశం ఉచితం. అందరూ ఆహ్వానితులే. వివరాలకు.. 94411 05405, 94409 72504.

కడప: 10 (ఆదివారం) సా. 4.30 గం.కు కడపలోని కొత్త బస్టాండ్ ఎదురుగా గల కందుల ఎస్టేట్‌లో సీబీఐటీ కాలేజీ ఆధ్వర్యంలో జరిగే సభలో డా. ఖాదర్ వలి ప్రసంగిస్తారు. ప్రవేశం ఉచితం. అందరూ ఆహ్వానితులే. మహిళలకు ప్రత్యేక ఆహ్వానం. వివరాలకు.. 96408 08099, 96660 71719.

తాడిపత్రి: 11 (సోమవారం) ఉ. 9.30 గంటలకు తాడిపత్రిలోని శ్రీ కృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్ (శ్రీనివాసపురం, దివాకర్ పెట్రోల్ బంకు వెనుక)లో స్పర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగే సభలో డా. ఖాదర్ వలి ప్రసంగిస్తారు. వివరాలకు.. 98490 98387, 96766 35193.

ప్రొద్దుటూరు : 11 (సోమవారం) సా. 4.30 గంటలకు ప్రొద్దుటూరులోని అనిబిసెంట్ మునిసిపల్ హైస్కూల్ (ఎగ్జిబిషన్ గ్రౌండ్)లో సీబీఐటీ కాలేజీ ఆధ్వర్యంలో జరిగే సభలో డా. ఖాదర్ వలి ప్రసంగిస్తారు. ప్రవేశం ఉచితం. అందరూ ఆహ్వానితులే. వివరాలకు.. 96408 08099, 96660 71719.

పత్తి పంట ఉంటే, వెంటనే పీకెయ్యండి!

అవును. మీరు సరిగ్గానే చదివారు.. తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పత్తి వేసిన రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) ద్వారా డిసెంబర్ నెలాఖరుకు పత్తి పంటను తీసివేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పదే పదే విజ్ఞప్తి చేసింది. అయినా ఇప్పటికీ, నీటి వసతి కింద పత్తిని వేసిన రైతులు పంటను కొనసాగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల నవంబర్, డిసెంబర్ నెలల్లో ఆశించిన ఎర్ర గులాబీ రంగు పురుగు ఉధృతి పెరిగి రాబోయే ఖరీఫ్ పంటకాలంలో ఎక్కువ నష్టం కలిగించే ఆస్కారం ఉంది. కాబట్టి రైతాంగమంతా ఫిబ్రవరి మొదటి వారానికి తప్పనిసరిగా పత్తి పంటను తీసివేసి, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పీజేటీఎస్ఏయూ విస్తరణ సంచాలకులు కోరారు. ఫిబ్రవరి నుంచి మే వరకు తెలంగాణలోని ఏ ప్రాంతంలోనూ పత్తి పంట లేకుండా చూసుకోవడం ద్వారా అంటే.. క్రాప్ హాలిడే ప్రకటించడం ద్వారా గులాబీ రంగు పురుగు రాబోయే ఖరీఫ్ పంటకు రాకుండా నివారించుకోవచ్చని సూచించారు.

10న సిరిధాన్యాల సాగు, మిక్సీతో మరపట్టడంపై శిక్షణ

ఈనెల 10 (ఆదివారం)న ఉ. 10 గం.– సా. 4 గం. వరకు రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పుల్లడిగుంట దగ్గర కొర్నెపాడులో సిరిధాన్యాలు మిక్సీతో మరపట్టించడం, సిరిధాన్యాల సాగు, అటవీ చైతన్య ద్రావణం తయారీపై కడప జిల్లాకు చెందిన రైతు శాస్త్రవేత్త విజయకుమార్ శిక్షణ ఇవ్వనున్నారు. అటవీ చైతన్య ద్రావణాన్ని ఉచితంగా పంపిణీ చేస్తారు. వివరాలకు.. 97053 83666, 0863–2286255.

23న కరీంనగర్‌లో ఎన్.సి.ఓ.ఎఫ్. సేంద్రియ రైతు సమ్మేళనం

కేంద్ర వ్యవసాయ శాఖకు చెందిన జాతీయ సేంద్రియ వ్యవసాయం కేంద్రం (ఎన్.సి.ఓ.ఎఫ్.) ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్స్ (కలెక్టరేట్ ఎదురుగా)లో ఈ నెల 23 (శనివారం) ఉ. 9 గం. – సా. 5 గం. వరకు రైతు సమ్మేళనం జరగనుంది. వేస్ట్ డీ కంపోజర్ టెక్నాలజీతో సేంద్రియ వ్యవసాయం చేసే పద్ధతులు, పీజీఎస్ ఇండియా సర్టిఫికేషన్, సేంద్రియ మార్కెట్ అనుసంధానంపై సేంద్రియ రైతు సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఎన్.సి.ఓ.ఎఫ్. డైరెక్టర్ డా. కృష్ణచంద్ర, శాస్త్రవేత్త డా. వూట్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాలకు.. విశ్రాంత వ్యవసాయ సంయుక్త సంచాలకులు సముద్రాల జనార్దన్‌రావు– 93969 69217, 84640 09350.

మార్చి 1-3 తేదీల్లో హైదరాబాద్‌లో సేంద్రియ ఉత్పత్తుల మేళా

గోఆధారిత రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో మార్చి 1, 2, 3 తేదీల్లో హైదరాబాద్ హైటెక్ సిటీలోని శిల్పారామం నైట్ బజార్‌లో సేంద్రియ ఉత్పత్తుల మేళా (ప్రదర్శన, అమ్మకాలు, అవగాహన సదస్సులు) జరగనుంది. 1న ఉ. 10 గంటలకు మహా రైతు సమ్మేళనం జరుగుతుంది. సేంద్రియ వ్యవసాయంపై ఇష్టాగోష్టి ఉంటుంది. 2న మ. 3 గంటలకు సేంద్రియ వ్యవసాయంపై సదస్సు ఉంటుంది. 3న మ. 3 గంటలకు జరిగే సేంద్రియ వ్యవసాయం–ఆరోగ్య అవగాహన సదస్సులో స్వతంత్ర శాస్త్రవేత్త డా. ఖాదర్ వలి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న సేంద్రియ, ప్రకృతి వ్యవసాయదారులు తమ ఉత్పత్తులను ఉచితంగా అమ్ముకోవడానికి అనుమతి ఉంటుందని గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం తెలంగాణ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. వివరాలకు.. 76598 55588, 91001 02229, 92465 33243, 98666 47534.

● నివాళి

దస్తగిరి కుటుంబానికి దిక్కెవరు?


ఆత్మహత్య చేసుకున్న రైతు దస్తగిరి ఫొటోతో భార్య దానమ్మ, కూతుళ్లు


దస్తగిరి (ఫైల్)

పంటల సాగుకు చేసిన అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబం దుర్భరమైన జీవితం గడుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. కుటుంబ పెద్ద ఆత్మహత్య చేసుకోవడంతో మృతుడి భార్య, నలుగురు పిల్లలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల పరిధిలోని కంబదహాల్ గ్రామానికి చెందిన దస్తగిరి(40) అప్పుల బాధతో పొలంలో పురుగుల మందు తాగి 2016 సెప్టెంబర్ 12న మృతి చెందారు. ముగ్గురు కూతుళ్లను, ఒక కుమారిడిని పోషించుకునేందుకు అతని భార్య దానమ్మ తీవ్ర అవస్థలు పడుతున్నారు. దస్తగిరికి రెండెకరాల పొలముంది. దీనికి తోడు మరో ఐదెకరాలను ఎకరా రూ. 30 వేలకు కౌలుకు తీసుకుని 2014, 2015, 2016 సంవత్సరాలలో వ్యవసాయం చేశాడు. ఏడెకరాలలో పత్తి పంట సాగు చేశారు. పంటల సాగుకు ఏడాదికి రూ. లక్ష అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. వచ్చిన అరకొర దిగుబడులతో రైతు దస్తగిరి కొంతమేర అప్పులు తీర్చుతూ వచ్చాడు. అయితే పంటల సాగు, ఇంటి నిర్మాణంకు, ఇద్దరు కూతుళ్ల వివాహానికి ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ. 3 లక్షలు అప్పు చేశాడు. అదేవిధంగా సి.బెళగల్‌ని బంగారు అంగళ్ళ దగ్గర రెండవ కూతురు లుదియాకు చెందిన రెండు తులాల బంగారాన్ని తాకట్టు పెట్టి రూ. 46 వేలు అప్పు తీసుకున్నాడు. తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర, గ్రామస్తుల దగ్గర పంటలకు, కుటుంబ పోషణకు దస్తగిరి రూ. 6 లక్షల వరకు అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని మధనపడేవాడని భార్య దానమ్మ, కుమార్తెలు తెలిపారు. దానమ్మ కూలి పనులు చేసుకుంటూ నలుగురు పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తోంది. కుమారుడు దీవనరాజు కోడుమూరులోని ఎస్సీ వసతి గృహంలో వదిలారు). అయితే రైతు చనిపోయి రెండేళ్లు పూర్తయినా కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు. ప్రభుత్వం తమను కరుణించి పరిహారం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితురాలు దానమ్మ కోరుతోంది.

– బి.గోవిందు, సాక్షి రిపోర్టర్,
సి.బెళగల్, కర్నూలు జిల్లా


ఏనుగు చెవి అంజీర చెట్టు

ఏభయ్యేళ్లు దిగుబడినిచ్చే ఏనుగు చెవి అంజీర చెట్లు!

మనకు అంజీర తెలుసు. కానీ, ఏనుగు చెవి అంజీర తెలీదు. అయితే, ఈ చెట్లు ఏడాది పొడవునా పోషకాలతో కూడిన అంజీర పండ్ల దిగుబడిని ఏభయ్యేళ్ల పాటు అందిస్తాయని యానాం వాస్తవ్యులైన అంజీర నిపుణులు డాక్టర్ జె. వి. సుధాకర్ చెబుతున్నారు. పోషకాల పరంగా ఎన్నో సుగుణాలతోపాటు మార్కెట్ విలువ కలిగిన ఏనుగు చెవి అంజీర చెట్లను తెలుగు రాష్ట్రాల రైతులు ప్రత్యేక పండ్ల తోటగా లేదా అంతర పంటగా లేదా పొలాల గట్లపైన పెంచుకోవచ్చని.. ఏడాది పొడవునా అంజీర పండ్ల దిగుబడితో నిరంతరాదాయం పొందవచ్చని ఆయన 'సాగుబడి'కి తెలిపారు. చదవండి ఆయన మాటల్లోనే..


ఏనుగు చెవి అంజీర పండ్లు

ఏనుగు చెవి అంజీర (శాస్త్రీయ నామం.. ఫైకస్ ఆరిక్యులేటా) పనస, మల్బరీ చెట్ల మాదిరిగానే మోరేసి కుటుంబానికి చెందినది. దీని పుట్టిల్లు హిమాలయాలు. ఆకులు పెద్దగా విశాలమైన ఏనుగు చెవి అంత, హృదయాకారంలో ఆకర్షణీయంగా ఉంటాయి. అందువల్లనే దీనికి ఏనుగు చెవి అంజీర అని పేరు వచ్చింది. లేత ఆకులు ఎరుపురంగులో ఉండి ముదిరిన తరువాత లేత ఆకుపచ్చ రంగులోకి మారతాయి. దీన్ని ప్రస్తుతం మన దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా ఉద్యాన వనాల్లో 'స్పెసిమన్' అలంకరణ మొక్కగా వాడుతున్నారు. ఈ చెట్టు 20 అడుగుల ఎత్తు పెరుగుతుంది.

కొండ ప్రాంతాల్లో, మైదాన ప్రాంతాల్లోనూ ఏనుగు చెవి అంజీర చక్కగా పెరుగుతుంది. తేలిక నేలలు, తేమ గల నేలలు, సేంద్రియ కర్బనం ఎక్కువగా ఉండే నేలల్లో బాగా పెరుగుతుంది. విత్తనాల ద్వారా లేదా కాండచ్ఛేదనాల ద్వారా అంట్లుకట్టి నాటుకోవచ్చు. నాటిన 4–5 ఏళ్ల నుంచి కాపు మొదలవుతుంది. నాటిన 40–50 ఏళ్ల వరకు దిగుబడినిస్తాయి. పండ్లు నేరుగా కాండం మీద కింది నుంచి పై వరకు గుంపులుగా, గుత్తులు గుత్తులుగా కాస్తాయి. ఏడాది పొడవునా పండ్ల కాపు వస్తుంది. తాజా పండ్లను ఎప్పటికప్పుడు అమ్ముకుంటూ ఏడాది పొడవునా రైతులు ఆదాయం పొందవచ్చు.

పక్వానికి వచ్చిన పండు 30–100 గ్రాముల బరువుతో ఎరుపు రంగు నుంచి ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ప్రస్తుతం ఇవి ఎక్కువగా తమిళనాడులోని సేలం, కేరళలోని త్రిస్సూర్, తిరువనంతపురంలలో సాగవుతున్నాయి. మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయి. కిలో రూ. 200–300 వరకు పలుకుతోంది. పోషకాలు అధికంగా ఉండటం వల్ల తమిళనాడు, కేరళల్లో గర్భిణు ఈ పండ్లను ఎక్కువగా తింటున్నారు.

పిండిపదార్థం, చక్కెర, బి విటమిన్లు, కె విటమిన్, ఖనిజలవణాలైన కాల్షియం, మెగ్నీషియం, మాంగనీసు, జింక్ తదితర పోషకాలు ఈ పండులో ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సాధారణ అంజీర పండులో ఉండే పోషక గుణాలన్నీ ఏనుగు చెవి అంజీరలోనూ ఉన్నాయి. తాజా ఫలాలను పైన పొరను తొలగించి తినవచ్చు. పండ్ల రసం, జామ్ చేసుకోవచ్చు. పండ్లతోపాటు దీని ఆకులో కూడా ఔషధ గుణాలున్నాయి. గాయాలు, పుండ్లు మానడానికి, విరేచనాలను అరికట్టడానికి వాడుతున్నారు. మధుమేహ వ్యాధి నివారణకు ఈ ఆకులను మణిపూర్‌లో వాడుతున్నారు. మలేసియాలో బీపీ తగ్గించడానికి ఈ ఆకులు వాడుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ ఆకులను భోజనానికి విస్తరిగా వాడుతున్నారు. అదే విధంగా ఈ ఆకులు పశువుల మేతగా కూడా మంచి ఫలితాలనిస్తాయి.

ఈ మొక్కల నుంచి వచ్చే తెల్లని పాల వంటి లేటెక్స్ ద్రవానికి ఔషధ విలువలున్నాయి. ఈ మొక్కలను ఏటవాలుగా ఉన్న భూముల్లో వేసినట్టయితే భూమి కోతను సమర్థవంతంగా అరికట్టవచ్చు. ఇన్ని సుగుణాలు, మార్కెట్ విలువ గల ఈ మొక్కలను తెలుగు రాష్ట్రాల రైతులు ప్రత్యేక ఫల పంటగా, అంతర పంటగా లేదా పొలాల్లో, గట్ల మీద పెంచుకుంటే రైతులకు మంచి ఆదాయం వస్తుంది. కడియం తదితర ప్రాంతాల్లోని నర్సరీల్లో ఏనుగు చెవి అంజీర మొక్కలు అందుబాటులో ఉంటాయి.



డాక్టర్ జె.వి.సుధాకర్,
సహాయ ఆచార్యులు
యానాం కళాశాల
(92442 14784 నంబరులో సంప్రదించవచ్చు)

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com
మంగళవారం
5-2-2019

రైల్వే జాబ్స్ స్పెషల్

భారతీయ రైల్వే ఉద్యోగాల కూత మోగించనుంది. గత కొంతకాలంగా వరుస నోటిఫికేషన్లతో నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్న రైల్వేలు.. రానున్న రోజుల్లో భారీగా నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో 1.31 లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఇస్తామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజాగా ప్రకటించారు. భారీ రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. అసలు ఎలాంటి ఉద్యోగాలకు రైల్వేల నుంచి ప్రకటన రాబోతోంది.. ఇండియన్ రైల్వేలో ఉండే పోస్టులు.. ఆయా జాబ్స్‌కు అర్హతలు, ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకుందాం...



కొలువుల రైలు.. వస్తోందండీ..!

భారతీయ రైల్వే.. దేశ రవాణా వ్యవస్థకు పెద్దన్న. ఉపాధి పరంగా కూడా ఎక్కువ మంది ఉద్యోగులున్న సంస్థ. ప్రభుత్వ లెక్కల ప్రకారం - రైల్వేలో మంజూరైన పోస్టుల సంఖ్య 15,06,598. ఇందులో 12,23,622 మంది ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తుంటే.. 1,51,548 ఖాళీల భర్తీకి సంబంధించిన ఎంపిక ప్రక్రియ నడుస్తోంది. త్వరలోనే ఈ పోస్టులు భర్తీకానున్నాయి. అలాగే, ప్రస్తుతం 1,31,428 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు ఫిబ్రవరి లేదా మార్చిలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని చెబుతున్నారు.

గ్రూపు-సి, డి పోస్టులే!

రైల్వేలో ఉన్నత ఉద్యోగాలైన గ్రూపు-ఏ, పైస్థాయి పోస్టుల భర్తీని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) చేపడుతుంది. గ్రూపు-బి పోస్టులను పదోన్నతుల ద్వారానే ఎక్కువగా భర్తీచేసే అవకాశం ఉంటుంది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ)లు, ఆర్ఆర్‌సీలు చేపడుతున్న పోస్టులన్నీ గ్రూపు-సి, డి పోస్టులే. రాబోయే నోటిఫికేషన్ల ద్వారా గ్రూపు-సి, డి కేటగిరీలకు చెందిన టెక్నిషియన్స్; వర్క్‌షాప్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాలు, క్యారేజ్ అండ్ వేగన్, ట్రాక్‌మెన్, టికెట్ కలెక్టర్, ఏఎస్ఎం, కమర్షియల్ క్లర్క్, రిజర్వేషన్ క్లర్క్ మొదలైన పోస్టుల భర్తీ ఉంటుందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

2021 నాటికి మరో లక్ష ఉద్యోగాలు


ఇప్పటికే ఖాళీగా ఉన్న 1.31 లక్షల ఉద్యోగాలకు మరో లక్ష పోస్టులు కలుస్తాయని రైల్వే శాఖ చెబుతోంది. ఎలాగంటే... 2019-2020లో 53 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. అలానే 2020-2021లో మరో 46 వేల మంది కూడా రిటైర్ అవ్వనున్నారు. మొత్తంగా ఈ 99 వేల ఖాళీలను కూడా భర్తీ చేస్తామని రైల్వే మంత్రి చెబుతున్నారు. అంటే.. రాబోయే రోజుల్లో దాదాపు రెండు లక్షలకు పైగా రైల్వే ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వస్తాయని అంచనా.

భర్తీలో ఆలస్యం

రైల్వే బోర్డులు చేపట్టే నియామకాలు పూర్తికావడానికి ఏళ్ల కొద్దీ పడుతుందనే విమర్శలు ఉన్నాయి. ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నా.. తుది ఫలితాలు వెలువడే సరికి చాలా సమయం పడుతోంది. గతేడాది విడుదల చేసిన ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ నేటికి పూర్తి కాలేదు. ఆరు నెలల్లోనే ఎంపిక ప్రక్రియ పూర్తిచేయాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నా.. అమల్లో మాత్రం జాప్యం జరుగుతోంది. ఎంపిక ప్రక్రియలో ఆలస్యం జరుగుతుండటం వల్ల అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

భద్రతా ఉద్యోగాలే ఎక్కువ

- అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న రైల్వేలో భద్రత పెద్ద సవాలు. చిన్న భద్రతా లోపాల వల్ల భారీ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ఘటనలు అనేకం. అందుకే భద్రతా సిబ్బందిని నియమించుకునే దిశగా రైల్వేశాఖ ఆలోచిస్తోంది. ఈ క్రమంలో ఎక్కువగా సేఫ్టీ సంబంధిత ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు గుర్తించింది. వీటిలో గార్డులు, గ్యాంగ్‌మెన్, డ్రైవర్, ఇతర టెక్నికల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది.
- ఇప్పటికే అసిస్టెంట్ లోకోపైలట్, టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చిన రైల్వే.. మరోసారి ఈ రెండు రకాల పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్లు ఇవ్వనుంది.



గ్రూప్-డి పోస్టులు

రైల్వేలో... పదోతరగతి/ఐటీఐ/తత్సమాన ఉత్తీర్ణతతో కొన్ని ఉద్యోగ ప్రకటనలు వెలువడుతుంటాయి. వాటిలో ప్యూన్, హెల్పర్, సఫాయివాలా, గ్యాంగ్‌మెన్ మొదలైన పోస్టులు ఉంటాయి. రాతపరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌ల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. రాబోయే నోటిఫికేషన్లలో ఈ పోస్టుల ఖాళీలే ఎక్కువగా ఉండే అవకాశముంది. వీటితోపాటు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్)లోనూ ఖాళీలు ఉండొచ్చని అంచనా. ఈ పోస్టులకు పదోతరగతి ఉత్తీర్ణత అర్హతగా ఉంటుంది.

అర్హతలు

- అసిస్టెంట్ లోకోపైలట్ పోస్టులకు పదోతరగతితోపాటు ఐటీఐ, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా ఉన్నత స్థాయి కోర్సులు పూర్తిచేసిన వారు కూడా అర్హులు.
- టెక్నీషియన్ కేటగిరీలోనూ పలు ఉద్యోగ ఖాళీలను రైల్వే శాఖ భర్తీ చేస్తుంటుంది. వీటికి అర్హతలు వేర్వేరుగా ఉంటాయి. వీటికి ఆయా ఉద్యోగం ఆధారంగా పదోతరగతితోపాటు ఐటీఐ ఉండాలి. లేదా మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో 10+2 ఉత్తీర్ణత అవసరం. లేదా డిప్లొమా ఉండాలి. కొన్ని టెక్నీషియన్ పోస్టులకు పదో తరగతితో పాటు ఆయా విభాగాల్లో ఐటీఐ పూర్తిచేసుండాలి.

పరీక్ష

అసిస్టెంట్ లోకో పైలట్, టెక్నీషియన్ పోస్టులకు ఉమ్మడి రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో జరుగుతుంది. దేశంలోని ఆర్ఆర్‌బీలన్నీ ఒకే రోజు పరీక్ష నిర్వహిస్తాయి. అభ్యర్థులు తాము దరఖాస్తు చేసుకున్న బోర్డు పరిధిలో పరీక్ష రాయొచ్చు. పరీక్షలో 100 నుంచి 120 ప్రశ్నలు ఉంటాయి. నెగిటివ్ మార్కింగ్ కూడా ఉంది. ప్రశ్నపత్రంలో జనరల్ అవేర్‌నెస్, అర్థమెటిక్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ సైన్స్ అండ్ టెక్నికల్ ఎబిలిటీకి సంబంధించి ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష విధానంలో మార్పులు జరిగే అవకాశం ఉంటుంది.

ఎంపిక

అసిస్టెంట్ లోకో పైలట్‌కు మొత్తం మూడు దశల్లో ఎంపిక విధానం ఉంటుంది. మొదటి దశలో రాత పరీక్ష.. తర్వాత ఆప్టిట్యూడ్ టెస్ట్.. చివరగా మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు. టెక్నీషియన్ పోస్టులకు రాత పరీక్ష ద్వారా నియామకాలు జరుపుతారు.

రైల్వేలో ప్రస్తుతం 1.3 లక్షల ఖాళీల భర్తీకి అవకాశం

వచ్చే రెండేళ్లలో మరో 99 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ

ఫిబ్రవరి/మార్చిలో నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించిన రైల్వే శాఖ మంత్రి

ఇంజనీరింగ్ పోస్టులు

రైల్వే శాఖ ఇటీవల గ్రూపు సి కేటగిరి పోస్టులైన.. జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ప్రకటన విడుదల చేసింది. వీటికి దరఖాస్తు ఈనెల 7 వరకు చేసుకోవచ్చు. రాబోయే నోటిఫికేషనల్లోనూ ఇంజనీరింగ్ సంబంధిత ఉద్యోగాలు ఉండే అవకాశముంది. జూనియర్ ఇంజనీర్ పోస్టులకు సంబంధిత బ్రాంచీలో ఇంజనీరింగ్ డిప్లొమా అవసరం. పోస్టును బట్టి అర్హతలు వేర్వేరుగా ఉండే అవకాశముంది. ఈ పోస్టులకు ఆన్‌లైన్ టెస్టులో వచ్చిన మార్కుల ఆధారంగానే ఎంపిక ఉంటుంది. గ్రూపు-సి పోస్టులకు ఇంటర్వ్యూలు ఉండవు.

డిగ్రీ అభ్యర్థులకు

డిగ్రీ ఉత్తీర్ణతతో నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీ (ఎన్‌టీపీసీ) ఉద్యోగాలకు ప్రకటన వచ్చే అవకాశం ఉంది. కమర్షియల్ అప్రెంటీస్, ట్రాఫిక్ అప్రెంటీస్, ఎంక్వైరీ కమ్ రిజర్వేషన్ క్లర్క్, గూడ్స్‌గార్డ్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్/టైపిస్ట్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్, ట్రాఫిక్ అసిస్టెంట్, సీనియర్ టైం కీపర్... లాంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

వెబ్‌సైట్: http://rrbsecunderabad.nic.in

ఉద్యోగ సమాచారం

ఏపీ వైద్యారోగ్యశాఖలో 1900 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో 1900 ఏఎన్ఎం, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్ఏ) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
- **జిల్లాల వారీ ఖాళీలు:** శ్రీకాకుళం-52, విజయనగరం-29, విశాఖపట్నం-150, తూర్పుగోదావరి-227, పశ్చిమ గోదావరి-193, కృష్ణా-168, గుంటూరు-242, ప్రకాశం-99, నెల్లూరు-176, చిత్తూరు-182, వైఎస్సార్-97, అనంతపురం-140, కర్నూలు-145.
- **అర్హత:** పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఏపీ నర్సింగ్ అండ్ మిడ్‌వైవ్స్ కౌన్సిల్ నుంచి ఎంపీహెచ్ఏ కోర్సు చేసి ఉండాలి లేదా ఇంటర్ ఒకేషనల్ (ఎంపీడబ్ల్యూహెచ్) కోర్స్ పూర్తిచేసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడాది క్లినికల్ అనుభవం ఉండాలి.
- **వయసు:** ఫిబ్రవరి 1, 2019 నాటికి గరిష్టంగా 42 ఏళ్లు ఉండాలి. నిబంధనల ప్రకారం సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.300.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో. వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవాలి. దరఖాస్తుకు డీడీ జతచేసి సంబంధిత జిల్లా కార్యాలయంలో అందించాలి.
- **దరఖాస్తుకు చివరితేదీ:** ఫిబ్రవరి 20, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** http://cfw.ap.nic.in

యూనియన్ బ్యాంక్‌లో 100 పోస్టులు

యూనియన్ బ్యాంక్ సబార్డినేట్ స్టాఫ్ కేడర్‌లో 2018-19కి గాను 100 ఆర్మ్‌డ్‌గార్డు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు మాత్రమే అర్హులు.
- **అర్హత:** పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత స్థానిక భాష తెలిసుండాలి.
- **వయసు:** 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ ఆధారంగా.
- **ఆన్‌లైన్ పరీక్షతేదీ:** మార్చి 17, 2019.
- **పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, హైదరాబాద్, కరీంనగర్.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో. **దరఖాస్తు ఫీజు:** రూ.100.
- **దరఖాస్తుకు చివరితేదీ:** ఫిబ్రవరి 18, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.unionbankofindia.co.in

బార్క్‌లో 60 పోస్టులు

ముంబైలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 60 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. అప్పర్ డివిజన్ క్లర్క్-47. ✦ **అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణత. ఇంగ్లిష్ టైప్ రైటింగ్, కంప్యూటర్ డేటా ప్రాసెసింగ్ పరిజ్ఞానం ఉండాలి.
2. స్టెనోగ్రాఫర్ గ్రేడ్-3- 13. ✦ **అర్హత:** మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత. ఇంగ్లిష్ స్టెనోగ్రఫీ, టైపింగ్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 18-27 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో. **దరఖాస్తు ఫీజు:** రూ.100.
- **ఎంపిక:** రాత పరీక్ష, స్టెనోగ్రఫీ స్కిల్ టెస్ట్ ఆధారంగా.
- **దరఖాస్తుకు చివరితేదీ:** ఫిబ్రవరి 25, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://recruit.barc.gov.in

ఎన్‌డబ్ల్యూడీఏలో 73 పోస్టులు

భారత జల వనరుల మంత్రిత్వశాఖ ఆధీనంలోని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 73 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- **విభాగాల వారీ ఖాళీలు:** జూనియర్ ఇంజనీర్-25, జూనియర్ అకౌంటెంట్-7, స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 2-8, లోయర్ డివిజన్ క్లర్క్-33.
- **అర్హత:** పదో తరగతి, ఇంటర్, డిగ్రీ (కామర్స్), డిప్లొమా (సివిల్ ఇంజనీరింగ్), షార్ట్‌హ్యాండ్/టైపింగ్ సామర్థ్యాలు.
- **వయసు:** 18-27 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ టెస్ట్, స్కిల్ టెస్ట్ ద్వారా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో. **దరఖాస్తు ఫీజు:** ఓబీసీ, జనరల్ అభ్యర్థులకు రూ.650; మిగిలిన వారికి రూ.450.
- **దరఖాస్తుకు చివరితేదీ:** ఫిబ్రవరి 22, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.nwda.gov.in

ఉపాధికి ఊతం... పాదరక్షలు!

కెరీర్ గైడెన్స్

ఎఫ్‌డీడీఐ.. ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ).. దేశంలో పాదరక్షల డిజైన్, తయారీ నిపుణులను తీర్చిదిద్దే జాతీయస్థాయి సంస్థ. భారత పాద రక్షల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఫుట్‌వేర్ డిజైన్, లెదర్ డిజైన్, ఫ్యాషన్ డిజైన్ కోర్సులను పూర్తిచేసిన వారికి జాబ్ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. కంపెనీలు వీరికి ఆకర్షణీయ వేతనాలు అందిస్తున్నాయి. దేశంలో ఫుట్‌వేర్, లెదర్ డిజైన్ కోర్సులను అందించడంలో మంచి పేరున్న ఎఫ్‌డీడీఐ.. బ్యాచిలర్, మాస్టర్స్, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రత్యేక కథనం...



ఎఫ్‌డీడీఐ.. ప్రత్యేకత ఏంటి?

దేశ ఫుట్‌వేర్ పరిశ్రమకు అవసరమైన మానవ వనరుల కొరతను తీర్చేందుకు 1986లో ఎఫ్‌డీడీఐ ఏర్పాటైంది. ఈ విద్యా సంస్థకు దేశవ్యాప్తంగా హైదరాబాద్‌తోపాటు 12 క్యాంపస్‌లు ఉన్నాయి. ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌లు ఫుట్‌వేర్, అనుబంధ రంగాలకు అవసరమైన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు బ్యాచిలర్, మాస్టర్స్ స్థాయి కోర్సులను అందిస్తున్నాయి. వీటిల్లో దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో జరిగే పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

కోర్సులు.. అర్హతలు

- **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(బీడీఈఎస్)
  - బి.డీఈఎస్.(ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్)
  - బి.డీఈఎస్.(లెథర్ గూడ్స్ అండ్ యాక్సెసరీస్ డిజైన్) ✦ బి.డీఈఎస్.(ఫ్యాషన్ డిజైన్)
  - **కోర్సు వ్యవధి:** నాలుగేళ్లు
  - **అర్హత:** ఇంటర్/10+2;. జూన్ 25, 2019 నాటికి 25 ఏళ్లకు మించరాదు.
- **కోర్సు:** బీబీఏ(రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చండైజ్)
  - **కోర్సు వ్యవధి:** మూడేళ్లు ✦ **అర్హత:** ఇంటర్
- **కోర్సు:** మాస్టర్ ఆఫ్ డిజైన్ (ఎండీఈఎస్)...
  - ఎం.డీఈఎస్. (ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్)
  - ఎం.డీఈఎస్.(సీఏడీ)
  - **కోర్సు వ్యవధి:** రెండేళ్లు
  - **అర్హత:** ఫుట్‌వేర్/లెదర్/ఫ్యాషన్/ఫైన్‌ఆర్ట్స్/ఇంజనీరింగ్‌లలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులు మాస్టర్ ఆఫ్ డిజైన్ (ఎఫ్‌డీపీ, సీఏడీ) కోర్సుకు అర్హులు.
- **కోర్సు:** ఎంబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చండైజ్)
  - **కోర్సు వ్యవధి:** రెండేళ్లు
  - **అర్హతలు:** ఎంబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చండైజ్) కోర్సుకు డిగ్రీ(ఏదైనా) ఉత్తీర్ణులంతా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు గరిష్ట వయోపరిమితి లేదు.

బ్యాచిలర్, మాస్టర్స్ కోర్సులకు ఎఫ్‌డీడీఐ నోటిఫికేషన్

దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్20, 2019

పాదరక్షల పరిశ్రమలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ, నవీన పద్ధతుల గురించి అధ్యయనం చేస్తారు. దీంతోపాటు డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ తదితర అంశాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ లభిస్తుంది. ఈ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ఫుట్‌వేర్ కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రొడక్షన్, ప్లానింగ్, క్వాలిటీ, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్, డిజైనింగ్ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్లేస్‌మెంట్స్ పరంగా ఈ స్పెషలైజేషన్ అగ్రభాగంలో నిలుస్తోంది.

నేర్చుకునే నైపుణ్యాలు.. ఇవే

- **ఫుట్‌వేర్ డిజైన్, ప్రొడక్షన్:** కోర్సులో భాగంగా
- **లెదర్ గూడ్స్, యాక్సెసరీ డిజైన్:** ఫ్యాషన్ లెదర్ యాక్సెసరీ రంగ అవసరాలను తీర్చే ఉద్దేశంతో ఈ స్పెషలైజేషన్‌ను ప్రారంభించారు. దీన్ని పూర్తిచేసిన వారు లెదర్ వస్తువులు, వస్త్రాల డిజైన్‌తోపాటు ప్రొడక్షన్, టెక్నికల్ విభాగాల్లో కీలకంగా వ్యవహరిస్తారు. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు డిజైనర్లు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఉద్యోగాలు లభిస్తాయి. ఆసక్తి ఉన్న వారు లెదర్ యాక్సెసరీలు, గార్మెంట్స్ రంగంలో సొంతంగా వ్యాపారాన్ని ప్రారంభించొచ్చు.



- **ఫ్యాషన్ డిజైన్:** విద్యార్థులు ఈ కోర్సులో భాగంగా వివిధ అంతర్జాతీయ ఫ్యాషన్ స్టైల్స్‌పై అవగాహన పెంచుకుంటారు. డిజైన్ కాన్సెప్టులు, స్కిల్స్‌లో శిక్షణ పొందుతారు. క్రాఫ్ట్ డాక్యుమెంటేషన్‌లో భాగంగా విద్యార్థులు క్రాఫ్ట్స్‌మెన్‌తో కలిసి దేశంలోని వివిధ ప్రదేశాలు సందర్శిస్తారు. తద్వారా స్థానిక క్రాఫ్ట్‌లు, ఎంబ్రాయిడరీల గురించి తెలుసుకుంటారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రముఖ డిజైనర్ల వద్ద ఉద్యోగాలు లభిస్తాయి.
- **రిటైల్, ఫ్యాషన్ మర్చండైజ్(ఎంబీఏ):** ఈ ప్రోగ్రామ్ మల్టిడిసిప్లినరీ అప్రోచ్‌తో సాగుతుంది. అభ్యర్థులు కోర్సులో భాగంగా ఫైనాన్స్, మార్కెటింగ్, ఆపరేషన్లు, రీసెర్చ్, స్ట్రాటజీ, ట్రెండ్స్, ప్రొడక్ట్ నాలెడ్జ్, ఫంక్షనల్, రిటైల్ స్కిల్స్‌లో శిక్షణ పొందుతారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి ఫ్యాషన్ అండ్ రిటైల్ ఇండస్ట్రీల్లో మేనేజ్‌మెంట్ ట్రైనీ, రిటైల్ మర్చండైజర్, బయ్యర్, డిపార్ట్‌మెంట్, రిటైల్, ఫ్లోర్ మేనేజర్లుగా అవకాశాలు దక్కుతాయి. కొలువులు అందించడంలో రిలయన్స్, షాపర్స్ స్టాప్, బిగ్‌బజార్, బాటా, ఛానెల్, అర్మానీ, టామీ హిల్‌ఫిగర్, పుమా, జరా అండ్ బెనెటన్ వంటి కంపెనీలు ముందువరుసలో నిలుస్తున్నాయి.

క్యాంపస్‌లు

దేశవ్యాప్తంగా ఉన్న 12 ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌ల్లో మొత్తం 3075 రెగ్యులర్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. క్యాంపస్‌ల వారీ వివరాలు.. నోయిడా 375 సీట్లు, చెన్నై 360 సీట్లు, కోల్‌కతా 255 సీట్లు, ఫుర్సత్‌గంజ్ 300 సీట్లు, రోహ్‌తక్ 300 సీట్లు, జోధ్‌పూర్ 210 సీట్లు, చండీఘర్ 255 సీట్లు, ఛింద్వారా 150 సీట్లు, అంక్లేశ్వర్ 180 సీట్లు, గుణా 165 సీట్లు, పట్నా 195 సీట్లు.
- **హైదరాబాద్ క్యాంపస్: మొత్తం సీట్లు:** 330
  - **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఎఫ్‌డీపీ):** 90 సీట్లు
  - **బీబీఏ(ఆర్ఎఫ్ఎం):** 60 సీట్లు
  - **ఎంబీఏ(ఆర్ఎఫ్ఎం):** 30 సీట్లు
  - **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఎల్‌జీఏడీ):** 30 సీట్లు
  - **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఎఫ్‌డీ):** 120 సీట్లు

ముఖ్య తేదీలు

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** ఏప్రిల్ 20, 2019.
- **హాల్‌టిక్కెట్ల జారీ:** మే 1 నుంచి ప్రారంభం.
- **పరీక్ష తేదీ:** మే 19, 2019.
- **మెరిట్ లిస్టు ప్రకటన:** మే 30, 2019.
- **కౌన్సెలింగ్:** జూన్ 21-జూన్ 25, 2019.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం.
- **వెబ్‌సైట్:** www.fddinida.com

ఎంపిక విధానం

ఎంపిక ఆలిండియా సెలక్షన్ టెస్టు(ఏఐఎస్‌టీ)లో పొందిన ర్యాంకు ఆధారంగా అభ్యర్థులకు సీట్లు, క్యాంపస్‌లను కేటాయిస్తారు.

పరీక్ష తీరు

- **బ్యాచిలర్ డిగ్రీ:** బ్యాచిలర్ స్థాయి కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్ష 200 మార్కులకు జరుగుతుంది. ఇందులో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూట్ 50 మార్కులు, వెర్బల్ ఎబిలిటీ 50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 50 మార్కులు, బిజినెస్ ఆప్టిట్యూడ్ 50 మార్కులు కేటాయించారు.
- **మాస్టర్ డిగ్రీ:** ప్రశ్నపత్రంలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్, అనలిటికల్ ఎబిలిటీ, జనరల్‌నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ విభాగాల నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 ప్రశ్నలుంటాయి.

తెలుగు రాష్ట్రాల కోసం..



తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థుల కోసం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ రూ.109 కోట్ల వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఎఫ్‌డీడీఐ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఏడాది నుంచి ప్రవేశాలు నిర్వహించనున్నాం. ఈ అవకాశాన్ని రెండు రాష్ట్రాల్లోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చు. క్యాంపస్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో ల్యాబ్‌లు, నిష్ణాతులైన ఫ్యాకల్టీ అందుబాటులో ఉన్నారు. కాబట్టి విద్యార్థులు ఆయా అంశాల్లో పూర్తిస్థాయి శిక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఎఫ్‌డీడీఐ కోర్సులు పూర్తిచేసిన వారికి మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

– ప్రొ. అరుణ్‌కుమార్ గైక్వాడ్, క్యాంపస్ ఇంచార్జ్, ఎఫ్‌డీడీఐ, హైదరాబాద్.



భారత్‌తో టి20 సిరీస్‌కు గప్టిల్ దూరం

భారత్‌కు ఇప్పటికే వన్డే సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్‌కు టి20 సిరీస్‌కు ముందు కూడా మరో ఎదురు దెబ్బ తగిలింది. గాయంతో చివరి వన్డేకు దూరమైన ఓపెనర్ మార్టిన్ గప్టిల్ ఇంకా కోలుకోలేదు. దాంతో అతను టి20 సిరీస్‌నుంచి కూడా తప్పుకున్నాడు. అతని స్థానంలో ఆల్‌రౌండర్ జిమ్మీ నీషమ్‌ను ఎంపిక చేసినట్లు కివీస్ బోర్డు వెల్లడించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య ఈ నెల 6, 8, 10 తేదీల్లో మూడు టి20 మ్యాచ్‌లు జరుగుతాయి.



నయా నాయకుడు

అప్పట్లో అతడి గురించి...

- జట్టులోకి ఎంపికే అసమంజసం అన్నారు...
- ఆటగాడిగా సామర్థ్యాన్ని శంకించారు...
- కెప్టెన్‌గా ప్రకటించినపుడైతే అంతా నవ్వుకున్నారు...

మరిప్పుడు అతడు...

- నిలకడైన ఆటతో ఆకట్టుకుంటున్నాడు...
- నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు...
- కకావికలుగా ఉండే కరీబియన్లను ఒకతాటిపైకి తెచ్చాడు...

...మొత్తంగా విజయ సారథిగా మారాడు! అతడే జాసన్ ఒమర్ హోల్డర్! వెస్టిండీస్ టెస్టు జట్టు కెప్టెన్! ఇంగ్లండ్‌పై తాజాగా సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడీ బార్బడోస్ ఆటగాడు. ఒకప్పుడు తనను తీవ్రంగా విమర్శించిన వారికి దీటైన ఆటతో సమాధానమిచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో నయా నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు.

సాక్షి క్రీడా విభాగం

- విండీస్ విజయ సారథి జాసన్ హోల్డర్
- ఆల్‌రౌండర్‌గానూ జట్టులో కీలక పాత్ర
- రాటుదేలిన కరీబియన్ టెస్టు కెప్టెన్

కరీబియన్ క్రికెట్ జట్టంటేనే నాలుగు ముక్కలను ఒకచోటకు చేర్చిన పటం. ఆర్థిక సమస్యలు, ఆటగాళ్లలో అనైక్యత, ఒక దేశంగా బరిలో దిగుతున్నా మైదానంలో కనిపించని ఆ స్ఫూర్తి, ఎవరికి వారు ప్రపంచ వ్యాప్త లీగ్‌లతో బిజీ బిజీ! ఒకరిద్దరి మెరుపులు తప్ప రెండు దశాబ్దాలుగా ఆ జట్టు ప్రమాణాలు తిరోగమనంలోనే ఉన్నాయి. అలాంటిది ఇటీవల క్రమంగా మెరుగు పడుతోంది. తుది జట్టులో ఎవరుంటారో ఎవరుండరో అనే ఒకప్పటి అనిశ్చితి నుంచి బయట పడి కొంత కలసికట్టుగానూ కనిపిస్తోంది. ఈ మొత్తం ఘనతకు కారణంగా చెప్పుకోకున్నా అందులో కాస్త ఎక్కువ భాగం హోల్డర్‌కే దక్కుతుంది. 'కెప్టెన్‌గా తగినవాడేనా?' అంటూ అంతకుముందున్న డారెన్ సామీపై వచ్చినట్లే తనపైనా తలెత్తిన సందేహాలను పంటాపంచలు చేస్తున్నాడు. తన స్థిరమైన ప్రదర్శనతో 'అసలు కెప్టెన్ అంటూ ఒకడున్నాడు' అని చెప్పుకొనే పరిస్థితి కల్పించాడతడు. దిగ్గజ ఆటగాడు గ్యారీ సోబర్స్ తర్వాత 45 ఏళ్లలో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా నిలిచిన తొలి వెస్టిండీస్ క్రికెటర్ హోల్డర్ కావడమే దీనికి నిదర్శనం.

పరిస్థితులకు ఎదురొడ్డి...

బంతిపై నియంత్రణతో పాటు ఎత్తును సద్వినియోగం చేసుకుంటూ బౌలింగ్ చేసే హోల్డర్ 2010 అండర్–19 ప్రపంచ కప్‌లో వెస్టిండీస్ తరఫున అత్యధిక వికెట్లు (13) పడగొట్టి అందరి దృష్టిలో పడ్డాడు. లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేయగల సామర్థ్యంతో తర్వాతి ఏడాది బంగ్లాదేశ్ పర్యటనకు జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. 2014లో న్యూజిలాండ్‌పై అరంగేట్ర టెస్టులో అర్ధ సెంచరీతో పాటు రెండు వికెట్లు తీశాడు. 2015 ప్రపంచ కప్‌లో విండీస్ సారథి హోల్డరే. అయితే, జట్టులోని అప్పటి పరిస్థితుల కారణంగా తాను చేసేదేమీ లేకపోయింది. ఏడు మ్యాచ్‌ల్లో జట్టు మూడే గెలిచి ఇంటి ముఖం పట్టింది. ఆ సమయంలో సీనియర్లు తనను ఖాతరు చేయకున్నా వారిని హోల్డర్ వేలెత్తి చూపలేదు. కాలమే సమాధానం చెబుతుందన్నట్లు ముందుకెళ్లాడు. ఇది నిజమే అన్నట్లు... ప్రతిభావంతులైనప్పటికీ అప్పటి ఆటగాళ్లంతా నేడు ఫామ్ కోల్పోయో, ప్రవర్తన బాగోలేకనో, మరే ఇతర కారణంతోనో జట్టుకు దూరమయ్యారు.

పసిగట్టింది క్లయివ్ లాయిడ్...

ప్రతిభకు లోటు లేని విండీస్ క్రికెట్‌ను పట్టి పీడిస్తున్న సమస్యలు అనేకం. 'జట్టు కెప్టెన్‌గా ఎవరుండాలి' అనేది కూడా వీటిలో ఒకటి. నలుగురైదుగురు ఆటగాళ్లు సారథ్యం కోసం పోటీ పడిన సందర్భాలూ గతంలో ఉన్నాయి. అలాంటిది, వన్డేలు (2013), టెస్టు (2015)ల్లో అరంగేట్రం చేసిన మరుసటి ఏడాదిలోనే హోల్డర్ కెప్టెన్ అయిపోయాడు. అయితే, ఈ నియామకం వెనుక వెస్టిండీస్ దిగ్గజ సారథి క్లయివ్ లాయిడ్ ముందుచూపు ఉంది. నిండా పాతికేళ్లు కూడా లేని యువకుడికి పగ్గాలప్పగించడం ఏమిటంటూ అందరూ విస్తుపోయారు. ఇది సింహాల ముందుకు పిల్లాడిని తోసినట్లుందని ఎద్దేవా చేశారు. కానీ, 'వయసుకు మించిన పరిణతితో హోల్డర్‌లో ఏదో ప్రత్యేకత కనిపిస్తోంది' అని లాయిడ్ నమ్మాడు. బౌలింగ్‌లోనో, బ్యాటింగ్‌లోనో పనికొస్తాడని భావించాడు. పరిస్థితుల కారణంగా మొదట్లో తడబడినా తర్వాత హోల్డర్ ఆ నమ్మకాన్ని క్రమంగా నిలబెట్టుకున్నాడు. జట్టు సభ్యులపై విశ్వాసం ఉంచుతూ సారథిగా ఎదిగాడు. నాలుగు నెలల క్రితం భారత్‌లో పర్యటన సందర్భంగానూ టీంపై అతడి ముద్ర స్పష్టంగా కనిపించింది. గాయంతో హోల్డర్ తొలి టెస్టు (రాజ్‌కోట్)కు దూరంగా కాగా ఆ మ్యాచ్‌లో విండీస్ ఇన్నింగ్స్ తేడాతో పరాజయం పాలైంది. హైదరాబాద్‌లో జరిగిన రెండో టెస్టు బరిలో దిగిన అతడు అర్ధ సెంచరీతో పాటు ఐదు వికెట్లూ పడగొట్టి ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చాడు. దీంతో జట్టు కాస్తంతైనా నిలవగలిగింది. ప్రస్తుతం సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో హోల్డర్ సత్తా గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు. తొలి టెస్టులో అజేయ డబుల్ సెంచరీతో, రెండో టెస్టులో బౌలింగ్‌లో మెరిశాడు. ఇదే క్రమంలో టెస్టు చరిత్రలో 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ద్విశతకం బాదిన మూడో బ్యాట్స్‌మన్‌గా అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్నాడు.

పొడగరి... సిగ్గరి

ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో అత్యంత పొడగరి హోల్డర్ (దాదాపు 6 అడుగుల 6 అంగుళాలు). మృదు స్వభావానికి తోడు చిరునవ్వు కూడా అంత తొందరగా నవ్వనంతటి సిగ్గరి. ఆఖరికి కెప్టెన్‌గా ప్రకటించిన సందర్భంలోనూ అతడి హావభావాల్లో పెద్దగా మార్పులు కనిపించ లేదు. మానసికంగా చూస్తే మాత్రం హోల్డర్ చాలా గట్టివాడు. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా ఆ ప్రభావం ముఖంలో కనిపించనివ్వడు. మొండిగా పోరాడుతూ పోతుంటాడు. 2015 ఇంగ్లండ్ పర్యటనే ఇందుకు నిదర్శనం. 189 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన స్థితిలో 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన అతడు... 214 నిమిషాలు క్రీజులో నిలిచి కెరీర్ తొలి సెంచరీ బాది జట్టును గట్టెక్కించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో గాలి దిశకు అనుగుణంగా బంతులేయమని కెప్టెన్‌గా తను చేసిన సూచనలను బౌలర్లు పట్టించుకోలేదనే వార్తలు వచ్చాయి. మరొకరైతే, వీటిని విని వదిలేసేవారే. హోల్డర్ మాత్రం... 'జాగ్రత్తగా వినండి. మా పేసర్లు కఠిన పరిస్థితులకు ఎదురొడ్డారు. నేనెప్పుడు కోరినా బంతిని అందుకుని తమ శక్తిమేర ప్రయత్నించాడు. ఎవరూ వెనక్కుతగ్గలేదు' అంటూ గట్టిగా బదులిచ్చాడు.

నాయకుడనిపించుకున్నాడు..

ఇంగ్లండ్‌పై తాజా సిరీస్ విజయాన్ని శనివారం మృతి చెందిన యువ పేసర్ అల్జారీ జోసెఫ్ తల్లికి అంకితమిస్తూ హోల్డర్ కెప్టెన్‌గా తన స్థాయిని పెంచుకున్నాడు. ఈ సందర్భంగా జోసెఫ్ అంకితభావంతో పాటు విజయ భావనలో ఆలోచించి ముందుకెళ్తుందంటూ విండీస్ జట్టు ఆటపైనా ప్రశంసలు కురిశాయి.

ఇది అతడి జట్టే

ఓపెనింగ్‌లో బ్రాత్‌వైట్, మిడిలార్డర్‌లో చేజ్, హోప్, హెట్‌మైర్‌తో పాటు హోల్డర్ తోడుగా పేసర్లు గాబ్రియెల్, రోచ్‌లతో విండీస్ టెస్టు జట్టు (ముఖ్యంగా పేస్ పిచ్‌లపై) బలంగా ఉంది. వీరంతా హోల్డర్ నేతృత్వంలోనే ఎదిగారు. నిలకడగానూ ఆడుతున్నారు. దీనిని కొనసాగిస్తే ఆ దేశ క్రికెట్ పునరుజ్జీవం చెందడం ఖాయం.



రెండు ఇన్నింగ్స్‌లలోనూ డబుల్ సెంచరీలు

లంక క్రికెటర్ ఏంజెలో పెరీరా ఘనత

కొలంబో: ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో శ్రీలంక ఆటగాడు ఏంజెలో కనిష్క పెరీరా అరుదైన రికార్డును నమోదు చేశాడు. లంక దేశవాళీ టోర్నీలో భాగంగా జరిగిన నాలుగు రోజుల మ్యాచ్‌లో పెరీరా రెండు ఇన్నింగ్స్‌లలోనూ రెండు డబుల్ సెంచరీలు సాధించాడు. లంక క్రికెట్‌లో రెండు పటిష్ట జట్లు సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్, ఎన్‌సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇది చోటు చేసుకుంది. ఎన్‌సీసీ జట్టుకు కెప్టెన్ అయిన ఏంజెలో తొలి ఇన్నింగ్స్‌లో 203 బంతుల్లో 201 పరుగులు... రెండో ఇన్నింగ్స్‌లో 268 బంతుల్లో 231 పరుగులు చేశాడు. ఫస్ట్ క్లాస్ చరిత్రలో ఈ ఫీట్ రెండో సారి మాత్రమే నమోదు కావడం విశేషం. దాదాపు 81 ఏళ్ల క్రితం 1938లో కెంట్ బ్యాట్స్‌మన్ ఆర్థర్ ఫాగ్ ఇదే తరహాలో 244, 202 నాటౌట్ పరుగులు చేశాడు. శ్రీలంక తరపున 4 వన్డేలు, 2 టి20లు ఆడిన 28 ఏళ్ల ఏంజెలో 2016 ఆగస్టులో జట్టులో స్థానం కోల్పోయాడు.



రెండో రౌండ్‌లో నాగల్

చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీ

చెన్నై: సొంతగడ్డపై భారత టెన్నిస్ ఆటగాళ్లు శుభారంభం చేశారు. చెన్నై ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో సుమీత్ నాగల్, విజయ్ సుందర్ ప్రశాంత్, అర్జున్ ఖడే తమ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో గెలిచి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. విజయ్ సుందర్ 6–2, 2–6, 6–2తో కార్లోస్ బొలుడా (స్పెయిన్)పై, అర్జున్ ఖడే 6–4, 6–1తో ఇవాన్ నెడెల్కో (రష్యా)పై విజయం సాధించగా... సుమీత్ నాగల్ 6–3, 6–2తో డేవిడ్ పెరెజ్ (స్పెయిన్)ను ఓడించాడు. రెండో రౌండ్‌లో సాకేత్ మైనేనితో ప్రశాంత్ తలపడతాడు. ఇతర భారత ఆటగాళ్లు అభినవ్ సంజీవ్, దక్షిణేశ్వర్ సురేశ్, సిద్ధార్థ్ రావత్ తొలి రౌండ్‌లోనే ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు.

లంకను మళ్లీ కూల్చిన స్టార్క్

- రెండో టెస్టులో 366 పరుగుల తేడాతో ఆసీస్ జయభేరి
- సిరీస్ క్లీన్‌స్వీప్



కాన్‌బెర్రా: భారత్ చేతిలో సొంతగడ్డపై చేష్టలుడిగిన ఆస్ట్రేలియాకు వెంటనే ఆత్మవిశ్వాసం పెంచే విజయం దక్కింది. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను ఆతిథ్య జట్టు 2–0తో కైవసం చేసుకుంది. రెండో టెస్టులో ఆసీస్ స్పీడ్‌స్టర్ మిషెల్ స్టార్క్ (5/46) మళ్లీ శ్రీలంకను కూల్చేశాడు. మొత్తం 10 వికెట్లు (తొలి ఇన్నింగ్స్‌లో 5/54) తీయడంతో ఆస్ట్రేలియా 366 పరుగుల భారీతేడాతో నాలుగో రోజే జయభేరి మోగించింది. సోమవారం 17/0తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 51 ఓవర్లలో 149 పరుగులకే కుప్పకూలింది. క్రితం రోజు స్కోరుకు ఒక పరుగు జతకాగానే ఒక వికెట్ కూలింది. ఇలా మొదలైన పతనం... శ్రీలంక వంద పరుగులు చేసేలోగానే 6 వికెట్లు కోల్పోయేలా చేసింది. కుశాల్ మెండిస్ (42; 3 ఫోర్లు, 1 సిక్స్), ఓపెనర్ తిరిమన్నె (30; 2 ఫోర్లు) కాస్త మెరుగనిపించారు. ఏడుగురు బ్యాట్స్‌మెన్ 8 పరుగులను మించలేకపోయారు. స్టార్క్ ఏ ఒక్కర్నీ నిలదొక్కుకోకుండా దెబ్బమీద దెబ్బ తీశాడు. దిముత్ కరణరత్నే (8), కెప్టెన్ చండిమల్ (4), కుశాల్ పెరీరా (0), ఫెర్నాండో (0) అతని పేస్‌కు తలవంచారు. మరోవైపు కమిన్స్ (3/15) కూడా అతనికి సహకరించాడు. ఇద్దరు కలిసి లంకను కనీసం 150 పరుగులైనా చేయనివ్వలేదు. స్టార్క్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', కమిన్స్‌కు 'సిరీస్' అవార్డులు లభించాయి.

ఆ బాటలో... వరుసగా మూడోది!

శ్రీలంక పరాభవాల పరంపర ఆసీస్ గడ్డపైనా కొనసాగింది. పరాజయాల బాటలో వరుసగా ఇది మూడో సిరీస్ ఓటమి. తమ సొంతగడ్డపై 0–3తో ఇంగ్లండ్ చేతిలో ఓడిన లంక... ఆ తర్వాత న్యూజిలాండ్‌తో 2 టెస్టు సిరీస్‌ను 0–1తో... ఇప్పుడేమో కంగారూ చేతిలో 0–2తో ఓడింది.

రెండో ర్యాంక్‌కు భారత్

'టాప్'లోనే కోహ్లి, బుమ్రా

దుబాయ్: న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను 4–1తో గెలుచుకున్న భారత జట్టు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ర్యాంకింగ్స్‌లో ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుంది. సోమవారం ప్రకటించిన ఈ ర్యాంక్‌ల్లో భారత్ మూడో స్థానం నుంచి రెండో స్థానానికి (122 పాయింట్లు) ఎగబాకింది. ఇంగ్లండ్ (126) అగ్ర స్థానంలోనే కొనసాగుతోంది. చివరి రెండు వన్డేలు ఆడకపోయినా వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి (887 పాయింట్లు) అగ్రస్థానానికి ఢోకా లేకుండా పోయింది. రోహిత్ శర్మ (854) రెండో స్థానంలో ఉండగా, శిఖర్ ధావన్ 10వ స్థానానికి పడిపోయాడు. బౌలర్ల జాబితాలో బుమ్రా (808 పాయింట్లు) నంబర్‌వన్‌గా ఉన్నాడు. ట్రెంట్ బౌల్ట్ 10 నుంచి 3వ ర్యాంక్‌కు చేరుకోవడం విశేషం. భారత్ నుంచి కుల్దీప్ యాదవ్ (4), చహల్ (5) టాప్–10లో కొనసాగుతున్నారు.

బోర్డు ప్రెసిడెంట్ ఎలెవన్ విజయం

తిరువనంతపురం: ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన రెండు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో బోర్డు ప్రెసిడెంట్స్ ఎలెవన్ జట్టు 152 పరుగులతో ఘన విజయం సాధించింది. సోమవారం బోర్డు జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌ను 6 వికెట్లకు 246 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఇషాన్ కిషన్ (55), రికీ భుయ్ (51), అక్షత్ రెడ్డి (49) రాణించారు. అనంతరం 30 ఓవర్లలో 236 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన లయన్స్ 2 వికెట్లకు 83 పరుగులు మాత్రమే చేయగలిగింది.

బ్లాక్ హాక్స్ హైదరాబాద్ శుభారంభం



కొచ్చి: ప్రొ వాలీబాల్ లీగ్‌లో బ్లాక్‌హాక్స్ హైదరాబాద్ శుభారంభం చేసింది. సోమవారం జరిగిన తమ తొలి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 15–11, 13–15, 15–11, 14–15, 15–9తో అహ్మదాబాద్ డిఫెండర్స్‌పై విజయం సాధించింది. బ్లాక్ హాక్స్ కెప్టెన్ కార్సన్ క్లార్క్ (15 పాయింట్లు) జట్టు గెలుపులో కీలకభూమిక పోషించాడు. అతను 12 స్పైక్ పాయింట్లు సహా 2 సర్వీస్, 1 బ్లాక్ పాయింట్ సాధించాడు. ఇతనితో పాటు అశ్వల్ రాయ్ (14 పాయింట్లు) రాణించాడు. ప్రత్యర్థి అహ్మదాబాద్ జట్టులో విక్టర్ సిసోవ్ (12 పాయింట్లు), గగన్‌దీప్ సింగ్ (8 పాయింట్లు) ఆకట్టుకున్నప్పటికీ జట్టును పరాజయం నుంచి కాపాడలేకపోయారు. ఓవరాల్‌గా అహ్మదాబాద్ స్పైక్‌లో 33 పాయింట్లు సాధిస్తే... హైదరాబాద్ 39 చేసింది. సర్వీస్‌లో బ్లాక్‌హాక్స్ 8, డిఫెండర్స్ 4 పాయింట్లు చేయగా, ప్రత్యర్థి తప్పిదాలతో అహ్మదాబాద్‌కు 16 పాయింట్లు వస్తే, హైదరాబాద్‌కు 19 పాయింట్లు లభించాయి.

ఆర్చరీ సంఘానికి గుర్తింపు దక్కలేదు

న్యూఢిల్లీ: ఎన్నికల నిర్వహణ వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ)ను కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించలేదు. ప్రతీ ఏటా క్రీడా మంత్రిత్వ శాఖ జాతీయ క్రీడా సంఘాలకు గుర్తింపు ఇస్తుంది. తాజాగా ప్రకటించిన ఈ జాబితాలో ఆర్చరీ సంఘానికి చోటు దక్కలేదు. గతేడాది డిసెంబర్ 22న జరిగిన ఎన్నికల్లో తెలంగాణకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి బీవీపీ పాపారావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే ఈ ప్రక్రియలో నిబంధనలు సరిగ్గా పాటించలేదంటూ ప్రపంచ ఆర్చరీ సమాఖ్య ముందుగా వీటికి గుర్తింపు ఇవ్వలేదు. అనంతరం పరిణామాల్లో తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అయినా సరే భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఇప్పటి వరకు ఆర్చరీ సంఘాన్ని గుర్తించలేదు. ఇదే కోవలో క్రీడా శాఖ కూడా తమ నిర్ణయాన్ని వెలువరించింది. ఇలాంటి వివాదాల కారణంగానే గోల్ఫ్ యూనియన్, జిమ్నాస్టిక్స్, తైక్వాండో సంఘాలను కూడా తమ జాబితా నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పించింది.

రెండో రోజు విదర్భ జోరు

- తొలి ఇన్నింగ్స్‌లో 312 ఆలౌట్
- సౌరాష్ట్ర 158/5
- రంజీ ట్రోఫీ ఫైనల్



పుజారాను ఔట్ చేసిన ఆనందంలో విదర్భ ఆటగాళ్లు

నాగ్‌పూర్: రంజీ ట్రోఫీ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ విదర్భ పడి...లేచింది. రెండో రోజు ఇటు పరుగులతో అటు వికెట్లతో పట్టు బిగించింది. సౌరాష్ట్రను కష్టాల్లో పడేసింది. స్పిన్నర్లు ఆదిత్య సర్వతే (3/55), అక్షయ్ వఖారే (2/42) ప్రత్యర్థి టాపార్డర్‌ను తమ మాయలో పడేశారు. వఖారే ముందుగా బ్యాట్‌తో, తర్వాత బౌలింగ్‌తో విదర్భ జోరుకు ఊపిరిపోశాడు. సౌరాష్ట్ర కష్టాలు పెంచాడు. రెండో రోజు 200/7 ఓవర్‌నైట్ స్కోరుతో సోమవారం ఆట కొనసాగించిన విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 312 పరుగుల వద్ద ఆలౌటైంది. చేతిలో ఉన్న టెయిలెండర్లతోనే ఏకంగా 112 పరుగులు జతచేసింది విదర్భ. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మెన్ అక్షయ్ కర్నేవార్ (73 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), వఖారే (34; 3 ఫోర్లు) తొలి సెషనంతా మొండిగా పోరాడారు. ఇద్దరు ఎనిమిదో వికెట్‌కు 78 పరుగులు జోడించారు. వఖారే నిష్క్రమణ తర్వాత ఉమేశ్ యాదవ్ (13), గుర్బానీ (6)ల అండతో కర్నేవార్ జట్టు స్కోరును 300 దాటించాడు. ఉనాద్కట్ 3, చేతన్ సాకరియా, కమలేశ్ మక్వానా చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌కు శ్రీకారం చుట్టిన సౌరాష్ట్రను స్పిన్నర్లు ఆదిత్య సర్వతే, వఖారే ఉక్కిరిబిక్కిరి చేశారు. దీంతో ఆట నిలిచే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. ఓపెనర్ స్నెల్ పటేల్ (87 బ్యాటింగ్; 14 ఫోర్లు) ఒంటరి పోరాటం చేస్తున్నాడు. కీలక బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా (1) సహా, మరో ఓపెనర్ హార్విక్ దేశాయ్ (10), విశ్వరాజ్ జడేజా (18), అర్పిత్ (13), షెల్డన్ జాక్సన్ (9) ప్రత్యర్థి స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. దీంతో సౌరాష్ట్ర 131 పరుగులకే ఐదు వికెట్లను కోల్పోయింది. ఆట నిలిచే సమయానికి స్నెల్ పటేల్‌తో పాటు ప్రేరక్ మన్కడ్ (16 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. సౌరాష్ట్ర ఇంకా 154 పరుగుల వెనుకంజలో ఉంది.



అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న కొటక్ మహీంద్రా బ్యాంక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్

గోపీచంద్ అకాడమీలో మరో శిక్షణ కేంద్రం

- అత్యున్నత ప్రమాణాలతో నిర్మాణం
- కొటక్ మహీంద్రా బ్యాంక్ సహకారం

సాక్షి, హైదరాబాద్: భారత బ్యాడ్మింటన్‌కు కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో క్రీడాకారుల కోసం మరో శిక్షణ కేంద్రం ఏర్పాటు కానుంది. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీ ఆవరణలో అదనంగా ఆరు ఎయిర్ కండిషన్డ్ కోర్టుల నిర్మాణం జరగనుంది. ఈ మేరకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ముందుకొచ్చింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా రాబోయే మూడేళ్ల కాలంలో రూ. 30 కోట్ల నుంచి రూ. 35 కోట్లు వెచ్చించి ఈ శిక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొటక్ మహీంద్రా బ్యాంక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా తెలిపారు. ఈ కేంద్రంలో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్‌ను కూడా నెలకొల్పుతామని, కోచ్‌లకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. 'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ సౌకర్యాలు లభిస్తే భారత ఆటగాళ్లు ముున్ముందు మరిన్ని గొప్ప ఫలితాలు సాధిస్తారు. అంతర్జాతీయ మ్యాచ్‌లను ఎయిర్ కండిషన్డ్ కోర్టుల్లో నిర్వహిస్తారు. అకాడమీలో ఎయిర్ కండిషన్డ్ కోర్టులు ఉండాలని కోరుకున్నాం. త్వరలోనే వీటి నిర్మాణ పనులు మొదలవుతాయి. ఇందులో భారత అగ్ర శ్రేణి క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తారు' అని జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తెలిపారు.

భారత ప్రభుత్వము

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ

ప్రకటన

న్యూఢిల్లీ, 28, జనవరి, 2019

S.O. 524(E) - దిగువ షెడ్యూలులో తెలిపిన సంక్షిప్త వివరణగల భూమి, ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లాలో జాతీయ రహదారి సంఖ్య.42 కి.మీ.159/600 నుండి 168/400 వరకు (కదిరి బైపాస్) నిర్మాణం కొరకు (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు కావాలసి ఉన్నదని భావించిన తర్వాత జాతీయ రహదార్ల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై సదరు చట్టంగా పిలువబడుతుంది) యొక్క సెక్షన్ 3ఎ సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం సదరు పనికోసం సదరు భూమిని సేకరించాలని యోచిస్తున్నట్లు ప్రకటిస్తోంది.

సదరు భూమి విషయంలో ఆసక్తిగల ఏవ్యక్తి అయినా అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి ఇరువై ఒక్కరోజుల్లోగా సదరు చట్టంలోని సెక్షన్ 3C లో సబ్ సెక్షన్ (1) క్రింద సదరు పనికోసం సదరు భూమి వాడకానికి ఆక్షేపణలను లేవనేత్తవచ్చును.

అట్టి ప్రతిఆక్షేపణను వ్రాత పూర్వకంగా సమర్థప్రాధికారికి అంటే సంయుక్త కలెక్టర్, అనంతపురం వారికి తెలియచేయాలి. దాని కారణాలు పేర్కొనాలి. స్వయంగా లేదా లీగలు ప్రాక్టీషనర్ ద్వారా విచారించబడే అవకాశం సమర్థప్రాధికారి ఆక్షేపణదారుకు ఇస్తారు. అట్టి తదుపరి విచారణ, ఏమైనా ఉంటే తర్వాత, సమర్థప్రాధికారి అవసరమని భావించిన విధంగా ఉత్తర్వు ద్వారా ఆక్షేపణలను అనుమతించవచ్చును లేదా అనుమతించకపోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 3C సబ్ సెక్షన్ (2) కింద సమర్థప్రాధికారి చేసిన ఏ ఉత్తర్వు అయినా తుది ఉత్తర్వుగా ఉంటుంది. ఈ ప్రకటన కిందకు వచ్చే భూమి ప్లాన్లు, భూమి ఇతర వివరాలు లభిస్తాయి. వాటిని సమర్థప్రాధికారి కార్యాలయంలో అట్టి ఆసక్తి గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు-3(A)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో జాతీయ రహదారి సంఖ్య.42 యొక్క కి.మీ.159/600 నుండి 168/400 వరకు (కదిరి బైపాస్) (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ గల ప్రతిపాదిత దారిలో కట్టడంతో లేదా కట్టడం లేకుండా ఉన్న భూమి యొక్క సంక్షిప్త వివరణ.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం — అనంతపురము జిల్లా

క్రమ సంఖ్యా	సర్వే నెంబర్ /ప్లాట్ నెంబర్	భూమి రకం	భూమి యొక్క స్వభావం	సేకరించే విస్తీర్ణం (ఎకరాలు)	సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు)
తాలూకా : కదిరి					
గ్రామం: కదిరి (రూరల్)					
1	1 - 4	ప్రభుత్వ	జి.యు	0.4399863(ఎకరాలు)	0.1780600
2	1 - 7	ప్రభుత్వ భూమి	జి.యు	0.1499897(ఎకరాలు)	0.0607000
3	103 - 2	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0200000(ఎకరాలు)	0.0080939
4	106 - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.1199999(ఎకరాలు)	0.0485633
5	107 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.3499999(ఎకరాలు)	0.1416430
6	108 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.5899999(ఎకరాలు)	0.2387697
7	109 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.6399989(ఎకరాలు)	0.2590040
8	110 - 10 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0099999(ఎకరాలు)	0.0040469
9	110 - 12 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.2900000(ఎకరాలు)	0.1173614
10	110 - 13 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0200000(ఎకరాలు)	0.0080939
11	110 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0900000(ఎకరాలు)	0.0364225
12	110 - 5	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.3800000(ఎకరాలు)	0.1537839
13	110 - 6 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.4999999(ఎకరాలు)	0.2023472
14	110 - 8 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0200000(ఎకరాలు)	0.0080939
15	110 - 9 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0099999(ఎకరాలు)	0.0040469
16	111 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.4099999(ఎకరాలు)	0.1659247
17	111 - 3	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0599984(ఎకరాలు)	0.0242810
18	111 - 5 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.2200000(ఎకరాలు)	0.0890328
19	111 - 6 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0200000(ఎకరాలు)	0.0080939
20	112 - 1 A	ప్రభుత్వ	జి. పి	0.5600000(ఎకరాలు)	0.2266289
21	112 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.8799999(ఎకరాలు)	0.3561311
22	117 - 1	ప్రభుత్వ	జి. పి	0.6500000(ఎకరాలు)	0.2630514
23	118 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0800001(ఎకరాలు)	0.0323756
24	119 - 2	ప్రభుత్వ	జి. పి	2.4200000(ఎకరాలు)	0.9793606
25	121 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.6500001(ఎకరాలు)	0.6677459
26	122 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	2.3800000(ఎకరాలు)	0.9631728
27	123 - 2	ప్రభుత్వ	జి.యు	0.1700001(ఎకరాలు)	0.0687981
28	124 - 1 A	ప్రభుత్వ	జి.యు	0.2600001(ఎకరాలు)	0.1052206
29	125 - 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1199999(ఎకరాలు)	0.0485633
30	14 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2700000(ఎకరాలు)	0.1092675
31	159 - 3	ప్రభుత్వ	జి. పి	0.6700000(ఎకరాలు)	0.2711453
32	160 - 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2500000(ఎకరాలు)	0.1011736
33	161 - 1 A	ప్రభుత్వ	జి. పి	0.1899999(ఎకరాలు)	0.0768919
34	161 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3899999(ఎకరాలు)	0.1578308
35	163 - 1 B	ప్రభుత్వ	జి. పి	1.4699999(ఎకరాలు)	0.5949008
36	163 - 1 D	ప్రభుత్వ	జి. పి	0.1800000(ఎకరాలు)	0.0728450
37	163 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.3199999(ఎకరాలు)	0.1295022
38	163 - 5 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0200000(ఎకరాలు)	0.0080939
39	163 - 6 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0800001(ఎకరాలు)	0.0323756
40	1639 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.8599999(ఎకరాలు)	0.3480372
41	167 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.7900000(ఎకరాలు)	0.3197086
42	167 - 5 B	ప్రైవేటు (పట్టా)	జి. పి	0.0200000(ఎకరాలు)	0.0080939
43	1694 - 2	ప్రభుత్వ	జి. పి	0.2500000(ఎకరాలు)	0.1011736
44	1714 - 1	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	2.3800000(ఎకరాలు)	0.9631728
45	1715 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.9699999(ఎకరాలు)	0.3925536
46	1717 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	3.1200000(ఎకరాలు)	1.2626467
47	173 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	2.5800000(ఎకరాలు)	1.0441117
48	1730 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.5499952(ఎకరాలు)	0.2225800
49	1731 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	1.2399999(ఎకరాలు)	0.5018211
50	1736 - 3 A	ప్రభుత్వ	జి . పి	0.0200000(ఎకరాలు)	0.0080939
51	1738-1 A 1 A 1	ప్రభుత్వ	జి.యు	1.9199991(ఎకరాలు)	0.7770130
52	1738 - 1 A 1 B	ప్రభుత్వ	జి.యు	0.0600001(ఎకరాలు)	0.0242817
53	1738 - 1 A 2 A	ప్రభుత్వ	జి.యు	0.0099999(ఎకరాలు)	0.0040469
54	175 - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.5499952(ఎకరాలు)	0.2225800
55	175 - 3 A 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.5400000(ఎకరాలు)	0.2185350
56	175 - 3 B 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.7000000(ఎకరాలు)	0.2832861
57	176 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0800001(ఎకరాలు)	0.0323756
58	1781 - 2 B	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.6500000(ఎకరాలు)	0.2630514
59	1781 - 3 B	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	1.8499999(ఎకరాలు)	0.7486847
60	1781 - 4 A	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.2200000(ఎకరాలు)	0.0890328
61	1784 - 2 A	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.8899998(ఎకరాలు)	0.3601780
62	1784 - 3 B	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	2.1899979(ఎకరాలు)	0.8862800
63	1784 - 4 A	ప్రభుత్వ	జి. మెట్ట	0.9000000(ఎకరాలు)	0.3642250
64	180 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.4900000(ఎకరాలు)	0.1983003
65	181 A - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0099999(ఎకరాలు)	0.0040469
66	181 A - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0200000(ఎకరాలు)	0.0080939
67	181 A - 2 B	ప్రభుత్వ	జి. పి	0.2799999(ఎకరాలు)	0.1133144
68	181 A - 3 B	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.5699999(ఎకరాలు)	0.2306758
69	181 A - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0700000(ఎకరాలు)	0.0283286
70	181 B - 1 A 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1299993(ఎకరాలు)	0.0526100
71	181 B - 1 B 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0700000(ఎకరాలు)	0.0283286
72	181 B - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1100000(ఎకరాలు)	0.0445164
73	181 B - 3 A 1	ప్రైవేటు (డి పట్టా)	జి. మెట్ట	0.2099999(ఎకరాలు)	0.0849858
74	181 B - 3 B 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2200000(ఎకరాలు)	0.0890328
75	1867 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	3.1200000(ఎకరాలు)	1.2626467
76	1868 - 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	2.3600000(ఎకరాలు)	0.9550789
77	1869 - 1	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.6400001(ఎకరాలు)	0.2590045
78	187 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2900000(ఎకరాలు)	0.1173614
79	187 - 3 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6500000(ఎకరాలు)	0.2630514
80	187 - 5 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.1200000(ఎకరాలు)	0.4532578
81	188 - 1 A 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3600000(ఎకరాలు)	0.1456900
82	188 - 1 A 3	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0999999(ఎకరాలు)	0.0404694
83	188 - 2 A 2	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.8399999(ఎకరాలు)	0.3399433
84	188 - 2 A 5	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.8000001(ఎకరాలు)	0.3237556
85	188 - 2 A 6	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.1299993(ఎకరాలు)	0.0526100
86	189 - 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3400000(ఎకరాలు)	0.1375961
87	189 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0099999(ఎకరాలు)	0.0040469
88	1901	ప్రభుత్వ	జి.యు	3.5599998(ఎకరాలు)	1.4407122
89	1902	ప్రభుత్వ	జి.యు	2.5199999(ఎకరాలు)	1.0198300
90	1903	ప్రభుత్వ	జి.యు	0.0399998(ఎకరాలు)	0.0161877
91	1904	ప్రభుత్వ	జి.యు	1.6999998(ఎకరాలు)	0.6879805
92	1905	ప్రభుత్వ	జి.యు	1.0199999(ఎకరాలు)	0.4127883
93	20 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6500000(ఎకరాలు)	0.2630514
94	235 - 7 B	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.2500000(ఎకరాలు)	0.1011736
95	244 - 1 A	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.0099999(ఎకరాలు)	0.0040469
96	244 - 2 A	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.0700000(ఎకరాలు)	0.0283286
97	245 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.8900001(ఎకరాలు)	0.3601781
98	246 - 5 A 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.0400001(ఎకరాలు)	0.0161878
99	246 - 6 B	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.1199999(ఎకరాలు)	0.0485633
100	246 - 5 B 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.2000000(ఎకరాలు)	0.0809389
101	248 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0400001(ఎకరాలు)	0.0161878
102	249 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.4300000(ఎకరాలు)	0.1740186
103	250 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.2500000(ఎకరాలు)	0.1011736
104	250 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.0099999(ఎకరాలు)	0.0040469
105	251 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.4400001(ఎకరాలు)	0.1780656
106	252 - 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. తడి	0.2400001(ఎకరాలు)	0.0971267
107	253 - 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0400001(ఎకరాలు)	0.0161878
108	266 - 1 A	ప్రైవేటు (పట్టా)	ఐ. మెట్ట	0.2399983(ఎకరాలు)	0.0971260
109	267 - 1 B	ప్రభుత్వ	జి.యు	0.1899999(ఎకరాలు)	0.0768919
110	268 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0799999(ఎకరాలు)	0.0323755
111	272 - 2	ప్రభుత్వ	జి.యు	0.4199998(ఎకరాలు)	0.1699716
112	272 - 4	ప్రభుత్వ	జి.యు	0.2399998(ఎకరాలు)	0.0971266
113	274 - 1 B 1	ప్రభుత్వ(ఇనాం)	ఐ. మెట్ట	0.5099998(ఎకరాలు)	0.2063941
114	274 - 1 C 2	ప్రభుత్వ(ఇనాం)	ఐ. మెట్ట	0.6700000(ఎకరాలు)	0.2711453
115	274 - 1 C 5	ప్రభుత్వ(ఇనాం)	ఐ. మెట్ట	1.8899999(ఎకరాలు)	0.7648725
116	274 - 1 C 7	ప్రభుత్వ(ఇనాం)	ఐ. మెట్ట	2.6700000(ఎకరాలు)	1.0805342
117	274 - 2 B	ప్రభుత్వ	జి. పి	0.0999999(ఎకరాలు)	0.0404694
118	275 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2099999(ఎకరాలు)	0.0849858
119	467 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0600001(ఎకరాలు)	0.0242817
120	470 - 1	ప్రభుత్వ	జి.యు	0.1800000(ఎకరాలు)	0.0728450
121	5 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	2.6099999(ఎకరాలు)	1.0562525
122	5 - 2 A	ప్రభుత్వ(ఇనాం)	ఐ. మెట్ట	1.4500001(ఎకరాలు)	0.5868070
123	6 - 8 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3600000(ఎకరాలు)	0.1456900
124	6 - 9 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.0499996(ఎకరాలు)	0.4249290
125	65 - 1	ప్రభుత్వ	జి. పి	0.0299999(ఎకరాలు)	0.0121408
126	84 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.9599983(ఎకరాలు)	0.3885060
127	97 - 2	ప్రభుత్వ	జి.యు	0.4300000(ఎకరాలు)	0.1740186
కొలేపల్లి గ్రామం					
1	175 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.4899999(ఎకరాలు)	0.6029947
కుటాగుళ్ళ గ్రామం					
1	105 - 3 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.8100000(ఎకరాలు)	0.3278025
2	59 - 3 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6400001(ఎకరాలు)	0.2590045
3	841 - 1 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0699787(ఎకరాలు)	0.0283200
4	97 B - 1	ప్రభుత్వ	జి. పి	0.0399808(ఎకరాలు)	0.0161800
5	100 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.2599876(ఎకరాలు)	0.5099100
6	100 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1399821(ఎకరాలు)	0.0566500
7	102 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3100000(ఎకరాలు)	0.1254553
8	103 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2399835(ఎకరాలు)	0.0971200
9	104 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0099828(ఎకరాలు)	0.0040400
10	104 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.4299787(ఎకరాలు)	0.1740100
11	105 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.8500000(ఎకరాలు)	0.3439903
12	105 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.5799999(ఎకరాలు)	0.6394172
13	105 - 2 C	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.4099999(ఎకరాలు)	0.1659247
14	105 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.1099999(ఎకరాలు)	0.4492108
15	105 - 5 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.7699999(ఎకరాలు)	0.3116147
16	105 - 6 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3199999(ఎకరాలు)	0.1295022
17	105 - 7 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3199999(ఎకరాలు)	0.1295022
18	159 A - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3199945(ఎకరాలు)	0.1295000
19	175 - 2	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.3799904(ఎకరాలు)	0.1537800
20	235 - 1	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0399808(ఎకరాలు)	0.0161800
21	235 - 7 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.4599767(ఎకరాలు)	0.1861500
22	241 - 1 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0799863(ఎకరాలు)	0.0323700
23	241 - 2 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	1.1499787(ఎకరాలు)	0.4653900
24	242 - 11 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2199931(ఎకరాలు)	0.0890300
25	242 - 12 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.4499938(ఎకరాలు)	0.1821100
26	242 - 7 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0399808(ఎకరాలు)	0.0161800
27	242 - 8 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.4699842(ఎకరాలు)	0.1902000
28	242 - 9 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.7099924(ఎకరాలు)	0.2873300
29	244 - 6 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2299760(ఎకరాలు)	0.0930700
30	244 - 7 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.4699842(ఎకరాలు)	0.1902000
31	244 - 8 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2899966(ఎకరాలు)	0.1173600
32	245 - 1 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.8899801(ఎకరాలు)	0.3601700
33	245 - 2 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2099856(ఎకరాలు)	0.0849800
34	245 - 4 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.5199972(ఎకరాలు)	0.2104400
35	246 - 1 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2999794(ఎకరాలు)	0.1214000
36	246 - 2 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.7799959(ఎకరాలు)	0.3156600
37	246 - 3 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2299760(ఎకరాలు)	0.0930700
38	247 - 6 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2899966(ఎకరాలు)	0.1173600
39	296 - 1	ప్రభుత్వ	జి. పి	0.1899952(ఎకరాలు)	0.0768900
40	297 - 4	ప్రభుత్వ	జి. పి	0.9999890(ఎకరాలు)	0.4046900
41	298 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.9499760(ఎకరాలు)	0.3844500
42	299 - 1	ప్రైవేటు (పట్టా)	ఐ. మెట్ట	0.3699828(ఎకరాలు)	0.1497300
43	305 - 3 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3799904(ఎకరాలు)	0.1537800
44	305 - 6 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.3099759(ఎకరాలు)	0.5301400
45	305 - 7 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.4799918(ఎకరాలు)	0.1942500
46	305 - 8 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6999849(ఎకరాలు)	0.2832800
47	306 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.8499883(ఎకరాలు)	0.7486800
48	307 - 1 B	ప్రైవేటు (చుక్కల భూమి)	జి. మెట్ట	0.7999863(ఎకరాలు)	0.3237500

మిగతా 15 పేజీలో

నేడు ఆరు రాష్ట్రాల డీజీపీల సమావేశం

ఎన్నికల ప్రణాళికలపై చర్చలు

తిరుపతి క్రైం/సాక్షి, అమరావతి: తిరుపతిలోని మానస సరోవర్‌లో మంగళవారం ఆరు రాష్ట్రాలకు చెందిన డీజీపీలు ఎన్నికలపై సమీక్ష సమావేశంలో పాల్గొననున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల ప్రణాళికలు, భద్రత, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయడంపై చర్చించనున్నారు. కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) జాయింట్ డైరెక్టర్ (జేడీ) చంద్రశేఖర్ హాజరుకానున్నారు. డీజీపీలు నీలమణిరాజు (కర్ణాటక), రాజేంద్రన్(తమిళనాడు), శర్మ (ఒడిశా), అశ్వతి (ఛత్తీస్‌గఢ్), మహేందర్‌రెడ్డి (తెలంగాణ), ఆర్‌పీ ఠాకూర్(ఏపీ)తో పాటు తెలంగాణ హోం సెక్రటరీ రాజీవ్ త్రివేది, ఏపీ హోం సెక్రటరీ ఏఆర్ అనూరాధ, ఇంటెలిజెన్స్ ఏడీజీపీ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఏడీజీపీ నళిన్‌ప్రభాత్, ఏడీజీ లా అండ్ ఆర్డర్ ఏపీ రవిశంకర్ అయ్యన్నార్, సౌత్‌జోన్ సీఆర్‌పీఎఫ్ ఎస్‌కే మొహంతి, ఏపీఎస్ఐబీ ఐజీపీ శ్రీనివాసులు, అనంతపురం డీఐజీ కాంతిరాణాటాటా, లా అండ్ ఆర్డర్ డీఐజీ శ్రీనివాస్ పాల్గొంటారు. సమావేశం ఉదయం 10.45 గంటలకు ప్రారంభం కానుంది.

9న తిరుపతిలో బ్రాహ్మణ అధ్యయన కమిటీ సదస్సు

వైఎస్సార్‌సీపీ బ్రాహ్మణ విభాగం వెల్లడి

తిరుపతి మంగళం: బ్రాహ్మణ కులస్థుల జీవన స్థితిగతులపై వైఎస్సార్‌సీపీ బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన ఈనెల 9న తిరుపతిలో జిల్లా స్థాయి అధ్యయన కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ బ్రాహ్మణ విభాగం నాయకుడు కొత్తపల్లి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వేస్టేషన్ సమీపంలోని సింధూర పార్క్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమావేశం జరుగుతుందన్నారు. బ్రాహ్మణ సంఘాలు, విద్యార్థులు, మేధావులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రాల జారీ, కార్పొరేషన్ నిధులు వినియోగించుకోవడంలో తలెత్తుతున్న సమస్యలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరారు. బ్రాహ్మణ డిక్లరేషన్, సంక్షేమంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. బ్రాహ్మణ మహిళా విభాగం నాయకురాలు సుకన్య, పుష్పలత, లక్ష్మీ, చంద్ర, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

EDP శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

Adv. No.30/1417/D1/EDPM/TTD/TPT/2018 — తేది: 04-02-2019

దిగువ NIT నంబర్‌తో గల పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ ఓపెన్ టెండర్లు కోరబడుచున్నవి.

EDP మేనేజర్, TTD, తిరుపతి : 113 నుండి 115/EDPM/TTD/TPT/2018-19

టెండరు ప్రకటన కోసం **http://www.tirumala.org** ని దర్శించండి. ఇ-టెండర్‌లో పాల్గొనుటకు **https://tender.ape-procurement.gov.in**కు లాగిన్ అవ్వండి లేదా **https://www.apeprocurement.gov.in** కు లాగాన్ అవ్వండి.

Roc. No.PR4/13903/Adv.No.499/PRO/2019, Dt: 04-02-2019 — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రహదారులు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నిట్ నెం. 27/టి.ఓ/2018-19, — తేది: 31.01.2019

కృష్ణా జిల్లాలోని వివిధ మండలాలలోని రోడ్లకు ప్రత్యేక మరమ్మతు పనులు చేయుటకు ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 3 పనులకు అంచనా విలువ : **రూ. 390.00 లక్షలు.** టెండర్లు స్వీకరించు తేది: **5.02.2019 నుండి 19.02.2019 మ.3 గం.వరకు.** బిడ్ సబ్మిషన్స్ క్లోసింగ్ తేది: **19.02.2019 మ.3.30 గం.** టెక్నికల్ బిడ్ తెరుచు తేది: **19.02.2019 సా. 4 గం.** ప్రైస్ బిడ్ తెరుచు తేది: **21.02.2019 సా. 4.00 గం.లకు.** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ **www.apeprocurement.gov.in**లో చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజినీర్,(ర.భ) సర్కిల్, విజయవాడ

DIPR RO.No.4278/CL/Advt/1/1/2018-19, Dt. 04-02-19

ఆంధ్రప్రదేశ్ పవర్ జెనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్

APGENCO

e-ప్రొక్యూర్‌మెంట్ - ప్రకటన

Tender Notice No.E - 610000444/HPC&HP/APGENCO/2019: SE(HY-I): **"నాగార్జునసాగర్ కుడి కాలువ పవర్‌హౌజ్ వద్ద 3 నం.ల పవర్ జెనరేటింగ్ యూనిట్లు (3x30MW), యాగ్జిలరీస్ & ఫీడర్స్ మొ॥వి కలిగిన కంప్లీట్ పవర్‌హౌజ్ కోసం వోల్టేజ్ రెగ్యులేటర్ (DVR) బేస్డ్ స్టాటిక్ ఎక్సైటేషన్ ఎక్విప్‌మెంట్ (SEE)- 3 సెట్లు, మైక్రోప్రాసెసర్ బేస్డ్ డిజిటల్ గవర్నర్స్-3 నం.లు, సింక్రోనైజేషన్ ప్యానెల్ మరియు SCADA & GPS సిస్టం- 1 నం. డిజైన్, ఇంజినీరింగ్, తయారీ, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట; మరియు SEE, గవర్నర్ మరియు SCADA అనుసంధానం."** పనికోసం APGENCO ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా APGENCO టెండర్లు కోరుతోంది. పని సుమారు విలువ: **రూ.6.45 కోట్లు.** బిడ్ ప్రారంభ తేది: **30.01.2019, 17.00 గం.కు.** ఆన్‌లైన్ ద్వారా బిడ్‌ల దాఖలుకు చివరి తేది: **28.03.2019న 17.00గం.కు.** తదుపరి వివరాలకు **https://etender.apgenco.gov.in** లేదా APGENCO వెబ్‌సైట్ **www.apgenco.gov.in** ద్వారా లింకును ఉపయోగిస్తూ దర్శించండి.

మరిన్ని వివరాలకు మా వెబ్‌సైట్ www.apgenco.gov.in దర్శించగలరు

KAKINADA SMARTCITY CORPORATION LTD.

Smart City — KAKINADA SMART CITY

e-Procurement Short Tender Notification

No.KSCCL/SMART CITY/2018/22 — **Dt.04.02.2019**

Bids are invited for the following works from eligible Bidders

1. Canal Front Development in between NTR & Jagannaikpur Bridges
2. Sports infra at APT, RMC, PRC & Bondagunta
3. Sewerage network system at Yetimoga
4. Out fall Storm water drainage network
5. Development of infrastructure in Primary schools
6. Develpment of Automated modernized multi-level parking facilities
7. proposed Skill Development Center at Jagannaikpur
8 Electric Public Transportation System
9. Development of Slums Phase-IV
10. Development of Parks in Padma nagar and Cheedilapora

Bid documents will be available in AP e-procurement portal (www.apeprocurement.gov.in)

For communication, Contact us Through mails Md.ksccl17@gmail.com

Sd/- **CEO & MANAGING DIRECTOR**

KSCCL, Kakinada

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలనుమా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో

బిడ్ నోటీస్ నం. B/C 79/Catg./01 ఆఫ్ 2019; తేది: 04.02.2019

PUB/0101

దిగువ సూచించిన విధంగా విజయవాడ డివిజన్‌లోని 'D', 'E' మరియు 'F' కేటగిరీ స్టేషన్ల వద్ద **"జనరల్ మైనర్ యూనిట్స్ (GMUలు)మరియు స్పెషల్ మైనర్ యూనిట్స్ (SMUలు) వద్ద కేటరింగ్ సర్వీసుల ఏర్పాటు"** కోసం వ్యక్తులు/భాగస్వామ్య సంస్థలు/కంపెనీలు/నమోదిత సోల్-ప్రొప్రయిటర్ సంస్థ/కో-ఆపరేటివ్స్/స్వయం-సహాయక గ్రూప్‌ల నుంచి పోర్టల్ అంటే **www.ireps.gov.in**ద్వారా భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, **విజయవాడ వారు ఇ-టెండర్లు** కోరచున్నారు.

A. జనరల్ మైనర్ యూనిట్స్ (GMUలు)

1. కొడవలూర్, 2. ఉలవపాడు, 3. టంగుటూరు, 4. మోదుకూరు 5. దుగ్గిరాల, 6. పెద వడ్లపూడి 7. కొండపల్లి, 8. మధురానగర్ 9. గన్నవరం 10. పవర్‌పేట 11. పశివెదల 12. అనపర్తి 13. గొల్లప్రోలు 14. నర్సింగపల్లి 15. నిడమనూరు 16. తెన్నేరు 17. తరిగొప్పుల 18. ఇందుపల్లి 19. గుడ్లవల్లేరు 20. పెడన 21. కైకలూరు 22. పల్లెవాడ 23. ఆకివీడు 24. వీరవాసరం.

B. స్పెషల్ మైనర్ యూనిట్స్ (SMUలు)

1. వెంకటాచలం 2. పడుగుపాడు 3. కరవది 4. ఉప్పుగుందూరు 5. జాంద్రపేట 6. ఈపురుపాలెం 7. స్టువర్టుపురం 8. అప్పికట్ల 9.T సుందూరు 10. చిలువూరు 11. ముస్తాబాద 12. పూళ్ళ 13. చేబ్రోలు 14. నవాబ్‌పాలెం 15. చాగల్లు 16. నర్సీపట్నంరోడ్ 17. యలమంచిలి 18. కశింకోట 19. ఉప్పలూరు 20. వెంట్రప్రగడ 21. దోసపాడు 22. చిలకలపూడి 23. మండవల్లి 24. ఉండి 25. అరవల్లి 26. మంచిలి 27. అత్తిలి 28. కాల్దారి

ముఖ్యమైన ప్రకటనలు

1) పైన తెలిపిన స్టేషన్ల వద్ద ప్రతిపాదిత అన్ని యూనిట్లు (GMUలు మరియు SMUలు రెండు) "టీ స్టాల్స్" మాత్రమే

2) బిడ్డరు 1వ (ఒకటవ) సంవత్సరానికి లైసెన్స్ రుసుము కోట్ చేయాలి. కోట్ చేసిన మరియు అంగీకరించిన లైసెన్స్ రుసుము 4వ (నాలుగవ) సంవత్సరంలో 10% వరకు పెంచబడుతుంది మరియు అది 5వ (ఐదవ) సంవత్సరంలో మార్పుచేయబడదు.

3) ఈ టెండరు పూర్తి వివరాలు రైల్వేల ఇ-టెండరింగ్ పోర్టల్‌లో అనగా **www.ireps.gov.in**లో లభిస్తాయి.

4) టెండరు ముగింపు తేది మరియు సమయం: 05.03.2019న (ఐదు మార్చి, రెండు వేల పందొమ్మిది) 15.00 గంటలకు.

5) ప్రీ-బిడ్ సమావేశం 13.02.2019న (పదమూడు ఫిబ్రవరి రెండువేల పందొమ్మిది) 15.00 గం.లకు. కాగోరు బిడ్డర్లతో జరుపబడుతుంది.

6) తదుపరి వివరాల కోసం దిగువ సంతకందారును పనిరోజులలో కార్యాలయ పనివేళలలో (09.30 గంటల నుంచి 13.00 గంటలు మరియు 13.30 గంటల నుంచి 18.00 గంటల వరకు) ఫోన్: 0866-2573766 (ల్యాండ్ లైన్) మరియు 9701373958 (మొబైల్) పై సంప్రదించవలెను.

A0124 — సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

రెండో రోజుకు మమత ధర్నా


ధర్నా వేదికపై సీఎం మమతా బెనర్జీ. పక్కన కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్

- ఇది 'సేవ్ కంట్రీ, సేవ్ డెమోక్రసీ' లక్ష్యంగా చేస్తున్న నిరసన
- శుక్రవారం వరకు కొనసాగుతుంది
- తేల్చి చెప్పిన బెంగాల్ సీఎం మమతా బెనర్జీ
- ఆమెకు మద్దతుగా నిలిచిన బీజేడీ సహా అనేక విపక్షాలు
- సీబీఐ కేసుల నుంచి తప్పించుకునేందుకే మమత ధర్నా: జవడేకర్

కోల్‌కతా/న్యూఢిల్లీ

కేంద్ర ప్రభుత్వానికి, సీబీఐకి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీ ఆదివారం చేపట్టిన ధర్నా కొనసాగుతోంది. ఈ అంశంపై దేశవ్యాప్తంగా సోమవారం రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. ఇన్నాళ్లూ అటు ఎన్డీయే, ఇటు యూపీఏలకు సమ దూరంలో ఉన్న బీజేడీతోపాటు అనేక విపక్ష పార్టీలు ఈ అంశంలో మమతకు మద్దతు పలికాయి. పార్లమెంటు ఉభయ సభలు కూడా ఇదే అంశంపై దద్దరిల్లాయి. అటు శారదా, రోజ్‌వ్యాలీ చిట్‌ఫండ్ కుంభకోణాలకు సంబంధించిన ఆధారాల ధ్వంసం అంశంపై కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్‌ను విచారించే విషయమై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును మంగళవారం సుప్రీంకోర్టు విచారించనుంది. మరోవైపు రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించాలన్న సీబీఐ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ బెంగాల్ ప్రభుత్వం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, కేసును అత్యవసరంగా విచారించేందుకు కోర్టు నిరాకరించింది. కాగా, నియంతల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడేందుకే తాను ధర్నాకు దిగానని మమత పేర్కొన్నారు. బెంగాల్‌లో జరుగుతున్నవి కనీవినీ ఎరుగని దురదృష్టకర ఘటనలనీ, రాజ్యాంగం అక్కడ విఫలమైందనేలా ఇవి ఉన్నాయని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో అన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ఏ భాగంలోనైనా సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూసే అధికారం కేంద్రానికే ఉందని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిపై పశ్చిమ బెంగాల్ గవర్నర్ కేసరీనాథ్ త్రిపాఠిని రాజ్‌నాథ్ నివేదిక కోరారు. కోల్‌కతాలోని రాజ్‌భవన్ నివేదికను వెంటనే పంపించినప్పటికీ అందులో ఏం ఉందనే వివరాలు వెల్లడి కాలేదు. ఆదివారం నాటి ఘటనల్లో బెంగాల్‌లో పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులు ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి ప్రవర్తించారా అనే విషయంపై కేంద్ర హోం శాఖ విచారణ జరుపుతుందని హోం శాఖ అధికారులు చెప్పారు. రాజీవ్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లగా బెంగాల్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, కేంద్రం తనపై కక్షగట్టి సీబీఐని పంపిందంటూ మమత ధర్నాకు దిగారు.

ధర్నా రాజకీయపరమైనది కాదు

సీబీఐకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను రాజకీయేతర ధర్నా చేస్తున్నాననీ, అయితే రాజకీయ పక్షాల మద్దతును తాను స్వాగతిస్తున్నానని మమత చెప్పారు. టీఎంసీ కార్యకర్తలు కొన్నిచోట్ల రైళ్లను అడ్డుకున్నారని తెలిసి, ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా శాంతియుతంగా నిరసనలు తెలపాలని ఆమె కోరారు. 'ఇది రాజకీయ కార్యక్రమం కాదు. కానీ అన్ని రాజకీయ పార్టీలూ నిరసనలో పాల్గొనచ్చు. ఆయా పార్టీల మద్దతును నేను స్వాగతిస్తున్నా' అని చెప్పారు. బెంగాల్‌లో తిరుగుబాటును తెచ్చేందుకు మోదీ, అమిత్ కుట్రపన్నుతున్నారని ఆమె ఆరోపించారు. 'దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే లక్ష్యంతో చేపట్టిన దీక్ష ఇది. శుక్రవారం వరకు దీక్ష కొనసాగిస్తా' అని అన్నారు. టీఎంసీ కార్యకర్తలు, మద్దతుదారులు బెంగాల్‌లో పలుచోట్ల ప్రధాని మోదీ, అమిత్ షాల దిష్టిబొమ్మలను దగ్ధంచేశారు. ధర్నాకు కూర్చున్న చోటు నుంచే మమత సోమవారం అధికారిక విధులు నిర్వర్తించారు. అక్కడే ఒక కార్యక్రమంలో ప్రస్తుత వివాదానికి కేంద్ర బిందువుగా మారిన రాజీవ్ పాల్గొనడం గమనార్హం. సోమవారం బెంగాల్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు మంత్రివర్గ సమావేశాన్ని మమత తాను ధర్నాకు దిగిన చోటే నిర్వహించారు. రాజ్యాంగానికి, దేశానికి రక్షణ లభించేవరకు ధర్నాను కొనసాగిస్తానని తొలుత చెప్పిన మమత.. అనంతరం విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున వారికి ఇబ్బంది కలిగించకూడదనే ఉద్దేశంతో ఫిబ్రవరి 8 వరకే ఈ ధర్నా చేయాలని నిర్ణయించామన్నారు.


వేదికపైనే అధికారిక పనులు నిర్వహిస్తున్న మమత

మమతకు మద్దతుగా నేతలు

బీజేడీ సహా అనేక విపక్షాలు మమత ధర్నాకు సంఘీభావం ప్రకటించాయి. మాజీ ప్రధాని దేవెగౌడ బెంగళూరులో మాట్లాడుతూ కేంద్రం వైఖరి చూస్తుంటే తనకు అత్యాయిక స్థితి నాటి రోజులు గుర్తొచ్చాయన్నారు. ఆమెకు తమ పార్టీ మద్దతు తెలుపుతోందని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ తెలిపారు. ప్రతిపక్షాలను నాశనం చేసి నిరంకుశ పాలన సాగించేందుకు కేంద్రం సీబీఐని ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ తదితరులు మమతకు మద్దతు ప్రకటించారు.

సీబీఐ నుంచి తప్పించుకునేందుకే

సీబీఐ కేసుల నుంచి తనను తాను కాపాడుకునేందుకే మమత ధర్నాకు దిగారని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవడేకర్ అన్నారు. 'ఇది మోదీ ఎమర్జెన్సీ కాదు, బెంగాల్‌లో మమత ఎమర్జెన్సీ. దీనిపై మేం పోరాడతామని టీఎంసీని హెచ్చరిస్తున్నాం. నాటి ప్రధాని ఇందిర ఎమర్జెన్సీ విధించినప్పుడు మేం ఆమెపై పోరాడి ఓడించాం. టీఎంసీనీ ఓడిస్తాం. సీబీఐ నుంచి తనను కాపాడుకునేందుకే ఆమె ధర్నా చేపడుతున్నారు' అని జవడేకర్ అన్నారు. అమిత్ షా, స్మృతీ ఇరానీ, యోగి ఆదిత్యనాథ్‌ల హెలికాప్టర్లు బెంగాల్‌లో దిగేందుకు మమత అనుమతి ఇవ్వలేదనీ, ఇది ప్రజాస్వామ్యమేనా అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు మమత వర్సెస్ కేంద్రం అంశంపై బిహార్ సీఎం నితీశ్ కుమార్ స్పందిస్తూ లోక్‌సభ ఎన్నికల ప్రకటన వచ్చేలోపు ఏదైనా జరగొచ్చని అన్నారు. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు మార్గదర్శకాల వల్ల గతంలోలాగ ఎప్పుడు పడితే అప్పుడు రాష్ట్రపతి పాలన విధించడం కుదరదనీ, మమత సర్కారును కూల్చే అవకాశం మోదీ ప్రభుత్వానికి లేదన్నారు.

నిజమైతే తీవ్ర చర్యలు: సుప్రీం

శారదా చిట్ ఫండ్ కుంభకోణానికి సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ నాశనం చేశారంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం అత్యవసరంగా విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఆధారాలను ధ్వంసం చేయడంలో ఆయన పాత్ర ఇసుమంతైనా ఉందని తేలితే తీవ్ర చర్యలుంటాయని న్యాయమూర్తులు పేర్కొన్నారు. కోల్‌కతాలో సీబీఐకి వ్యతిరేకంగా బెంగాల్ పోలీస్ ఉన్నతాధికారులు కూడా ధర్నాలో పాల్గొంటున్న అసాధారణ పరిస్థితి నెలకొందని పిటిషన్‌లో సీబీఐ పేర్కొంది. రాజీవ్ కుమార్‌పై సీబీఐ చేసిన ఆరోపణలతో కూడిన దరఖాస్తును సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ సంజీవ్ ఖన్నాల ధర్మాసనం ముందుంచారు. మధ్యాహ్నమే కేసును విచారించాలని మెహతా కోరినప్పటికీ కోర్టు తిరస్కరించింది. 'ఆధారాలను నాశనం చేయడంలో పోలీస్ కమిషనర్ పాత్ర ఏ కొంచెం ఉందని తెలిసినా ఆయనపై తీవ్ర చర్యలుంటాయి' అని జడ్జీలు అన్నారు. కేసుకు సంబంధించిన అన్ని పత్రాలు, ఆధారాలను కోర్టుకు అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించారు. రాజీవ్‌ను సీబీఐ ప్రశ్నించకుండా అడ్డుకునేందుకు బెంగాల్ ప్రభుత్వం కలకత్తా హైకోర్టులో వేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరిపేందుకు హైకోర్టు నిరాకరించింది. మంగళవారమే ఈ కేసును విచారిస్తామంది. పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో జస్టిస్ శివకాంత ప్రసాద్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలీసు అధికారులపై నోటీసులకు సంబంధించిన చర్యలపై హైకోర్టు స్టే విధించినప్పటికీ రాజీవ్ ఇంట్లోకి ప్రవేశించేందుకు సీబీఐ అధికారులు ప్రయత్నించారని బెంగాల్ ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ కిశోర్ దత్తా కోర్టుకు తెలిపారు.

2017లోనే నోటీసులు పంపించాం: సీబీఐ

శారద స్కామ్‌ను విచారించిన బెంగాల్ పోలీసు విభాగనికి చెందిన సిట్ సభ్యులకు 2017 సెప్టెంబర్, 2018 డిసెంబర్ మధ్య దాదాపు 20 నోటీసులను జారీ చేశామని సీబీఐ వెల్లడించింది. వారిలో కోల్‌కతా ప్రస్తుత కమిషనర్ రాజీవ్ కుమార్ కూడా ఉన్నారని తెలిపింది. నోటీసులకు స్పందన లేనందువల్లనే విచారణ నిమిత్తం ఆయన నివాసానికి రావాల్సి వచ్చిందని పేర్కొంది. 2014లోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ ప్రారంభించామని, అయితే, తమ వద్ద ఉన్న సాక్ష్యాధారాలను ఇవ్వకుండా సిట్ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఒక సీబీఐ అధికారి తెలిపారు.

అత్యుత్సాహం వెనుక..

మమత వ్యవహరిస్తున్న తీరు తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని శారద స్కామ్ బాధితులు వాపోతున్నారు. విచారణ జరపకుండా సీబీఐని అడ్డుకోవడం తమను మోసం చేయడమేనన్నారు. ఇది వాస్తవాలను దాచే ప్రయత్నమని చిట్‌ఫండ్ సఫరర్స్ ఫోరం కన్వీనర్ అసిమ్ చటర్జీ పేర్కొన్నారు. కాగా, ఈ అంశంలో మమత వ్యవహరిస్తున్న తీరుపై విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ధర్నా కేంద్రం తీరుకు నిరసనగానే అని మమత చెబుతున్నా.. శారద స్కామ్‌కు సంబంధించి విచారణ ఎప్పుడో ప్రారంభమైందని, గతంలోనూ అనేక అరెస్టులు జరిగాయని పలువురు గుర్తు చేస్తున్నారు. అప్పుడు స్పందించకుండా.. ఇప్పుడే ఈ స్థాయిలో ఘర్షణకు దిగడమేంటని ప్రశ్నిస్తున్నారు. మమత చేస్తున్న హంగామా వెనుక వేరే ఉద్దేశాలున్నాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ స్కామ్‌ను విచారించిన సిట్‌కు నేతృత్వం వహించిన, ప్రస్తుత కోల్‌కతా పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ నివాసంలోని లాకర్లో కీలకమైన ఆధారాలున్నాయని, అందువల్లనే స్పందన ఈ స్థాయిలో ఉందని వెల్లడించాయి.

బంగ్లాదేశ్ 'రాఖీ'.. హెర్క్యులస్!



ఢాకా: హెర్క్యులస్.. ఈ పేరు ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో మారుమ్రోగుతోంది. ఆ మధ్య జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'రాఖీ' సినిమా గుర్తుందా?. ఆ సినిమాలో మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వారిని పెట్రోల్ పోసి తగలపెడతాడు హీరో. అలాంటివాడే ఈ హెర్క్యులస్. గత రెండు వారాల వ్యవధిలో.. ముగ్గురు 'గ్యాంగ్ రేప్' నిందితులు హత్యకు గురయ్యారు. వారిని హత్య చేసిన విధానం ఒకేలా ఉంది. మృతదేహాల మెడలో, వారు చేసిన నేర వివరాలున్న కాగితం ఉంది. ఫిబ్రవరి 1న పోలీసులు ఒక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మదరసాలో చదివే ఓ బాలికను గ్యాంగ్ రేప్ చేసినవారిలో ఒకడైన రాకిబ్ అనే వ్యక్తి మృతదేహమది. 'నా పేరు రాకిబ్. నేనో రేపిస్టును. మదరసాలో చదివే ఓ యువతిని రేప్ చేశా' అని మృతదేహం మెడలోని కాగితంలో రాసిఉంది. 'రేప్‌లకు ఫలితం ఇదే. రేపిస్టులూ జాగ్రత్త – హెర్క్యులస్' అనే మరో వాక్యం ఉంది. అదే గ్యాంగ్ రేప్‌లో పాల్గొన్న మరో నిందితుడు సాజల్ మృతదేహాన్ని జనవరి 24న పోలీసులు గుర్తించారు. అంతకుముందు, ఓ పరిశ్రమ కార్మికురాలిని గ్యాంగ్‌రేప్ చేసిన నిందితుడి మృతదేహం ఇదే స్థితిలో లభ్యమైంది. దీంతో పోలీసులు హెర్క్యులస్ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

పార్లమెంట్‌పైనా ప్రభావం

- ఉభయ సభల్లో టీఎంసీ సహా ప్రతిపక్షాల నిరసన
- పశ్చిమబెంగాల్‌లో అసాధారణ పరిస్థితులు: హోం మంత్రి

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో సీబీఐ, పోలీసు శాఖల మధ్య తలెత్తిన వివాదం ప్రభావం సోమవారం పార్లమెంట్ కార్యకలాపాలపై పడింది. మోదీ ప్రభుత్వం సీబీఐని దుర్వినియోగం చేస్తోందంటూ తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) చేపట్టిన ఆందోళనకు ప్రతిపక్షాలు మద్దతు తెలిపాయి. అయితే, ఆ రాష్ట్రంలోని అసాధారణ పరిస్థితులను చక్కదిద్దేందుకు అవసరమైన చర్య తీసుకునే కేంద్రానికి అధికారం ఉందని హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

ప్రతిపక్షం మూకుమ్మడి దాడి

రాజకీయ విరోధులకు వ్యతిరేకంగా కేంద్రం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటోందని లోక్‌సభలో టీఎంసీ సహా ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. దీనిపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేయగా..ఇప్పటికే ఈ అంశం కోర్టులో ఉందంటూ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆ డిమాండ్‌ను తిరస్కరించారు. అనంతరం టీఎంసీ నేత సౌగత రాయ్ మాట్లాడుతూ.. 'పశ్చిమబెంగాల్‌లో రాజకీయంగా పాగా వేసేందుకు కేంద్రం సీబీఐని వాడుకుంటోంది. ఇలాంటి ప్రయత్నాలను మేం తీవ్రంగా ప్రతిఘటిస్తాం' అని అన్నారు. 'ప్రతిపక్షాల అణచి వేతకు, నియంతృత్వ పాలన సాగించేందుకు సీబీఐను కేంద్రం అడ్డుపెట్టుకుంటోందని, ఈ చర్యలకు భయపడబోం' అని కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. మమతా ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా తప్పు చేస్తోందనీ, కుంభకోణాలపై సీబీఐ నాలుగేళ్లుగా ఎందుకు దర్యాప్తు చేయలేదని సీపీఎం నేత బదరుద్దోజా ఖాన్ ప్రశ్నించారు. అనంతరం హోం మంత్రి రాజ్‌నాథ్ మాట్లాడుతుండగా టీఎంసీ సభ్యులు చప్పట్లు, నినాదాలతో అంతరాయం కలిగించడంతో స్పీకర్ సభను వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ప్రతిపక్ష సభ్యులు సభా కార్యక్రమాలకు అడ్డుతగలడంతో చైర్మన్ వెంకయ్య సభను మంగళవారానికి వాయిదా వేశారు.


లోక్‌సభలో మాట్లాడుతున్న టీఎంసీ నేత సౌగత రాయ్

సమాఖ్య వ్యవస్థకు విఘాతం

పశ్చిమబెంగాల్‌లో నెలకొన్న అనూహ్య పరిణామాలు సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగించేవిగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఈ విషయమై హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. 'పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘటన దేశ చరిత్రలోనే అసాధారణమయింది. అక్కడ రాజ్యాంగబద్ధ పాలన సాగడం లేదు. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా తలెత్తిన అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్దే అధికారం కేంద్రానికి ఉందని రాజ్యాంగం చెబుతోంది' అని ఆయన అన్నారు. 'చట్ట ప్రకారం తమ విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన సీబీఐ అధికారులను అడ్డుకోవటం దురదృష్టకరం. ఇలాంటి చర్యలు అరాచకానికి దారితీస్తాయి' అని అన్నారు. రాజీవ్‌కుమార్ అధికారులకు సహకరించడం లేదన్నారు. తూర్పు భారతంలోని లక్షలాది మంది పేదలను మోసం చేసిన శారదా చిట్‌ఫండ్ స్కాంకు సంబంధించిన బాధితులు ఎక్కువ మంది పశ్చిమ బెంగాల్ ప్రజలే. దీనిపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ఈ కుంభకోణంలో మనీల్యాండరింగ్, నల్లధనం, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ పెద్దల హస్తంపైనా సీబీఐ దర్యాప్తు చేస్తోంది' అని రాజ్‌నాథ్ తెలిపారు.

తృణమూల్‌ను కట్టడి చేయండి

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మా పార్టీని ఎదగనివ్వకుండా ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ అడ్డుకుంటోందని బీజేపీ ఆరోపించింది. బీజేపీ ప్రచారాన్ని, రాజకీయ కార్యక్రమాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని బీజేపీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం సోమవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. మాల్దాలో ఒక బహిరంగ సభకు రావాల్సిన అమిత్‌షా హెలికాప్టర్ దిగేందుకు అధికారులు అనుమతించకపోవడంతో బీజేపీ డిస్ట్రిక్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పారు. 'ఇతర పార్టీల ప్రచారాన్ని అడ్డుకునేలా తృణమూల్ మద్దతుదారులు దాడులు చేస్తున్నారు' అని బృందంలో ఒకరైన రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ ఈసీకి వివరించారు.

ఈవీఎం ఫలితాలను వీవీప్యాట్‌లతో పోల్చాలి


సోమవారం రాత్రి ఢిల్లీలో ఈసీని కలిసి వస్తున్న ప్రతిపక్ష పార్టీల నేతలు

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాల ప్రకటనకు ముందుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రా(ఈవీఎం)ల ద్వారా వెల్లడైన ఫలితాలను ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్స్(వీవీప్యాట్‌లు)లతో సరిపోల్చాలని ప్రతిపక్షాలు కోరాయి. ఈవీఎంల ట్యాంపరింగ్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాలు సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ)ని కలిసి వినతిపత్రం ఇచ్చాయి. వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల ఫలితాలను వీవీ ప్యాట్‌లతో పోల్చి చూడాలనీ, సగం ఈవీఎంల ఫలితాలనైనా వీవీ ప్యాట్‌లతో సరిపోల్చి చూశాకే ఫలితాలను వెల్లడించాలని నేతలు కోరారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థికి, రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థికి 5 శాతం కంటే తక్కువగా ఓట్ల తేడా ఉన్న సందర్భాల్లో కూడా ఆ నియోజకవర్గంలోని అన్ని ఈవీఎంలను వీవీప్యాట్‌లతో పూర్తిగా సరిచూసిన తర్వాతే ఫలితం ప్రకటించాలన్నారు. ఇటీవల ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్, తెలంగాణలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు తేడా ఉందని తేలినట్లు వివరించారు. ఈసీని కలిసిన నేతల్లో కాంగ్రెస్‌కు చెందిన గులాంనబీ ఆజాద్, మల్లికార్జున ఖర్గే, అహ్మద్ పటేల్, ఆనంద్ శర్మ, చంద్రబాబు నాయుడు(టీడీపీ), మజీద్ మెమన్(ఎన్సీపీ), డెరెక్ ఒ బ్రియాన్(టీఎంసీ), ఫరూఖ్ అబ్దుల్లా(ఎన్సీ) తదితరులున్నారు.

సాధ్యమైతే చేస్తాం:ఈసీ


ప్రతిపక్షాలు పేర్కొన్న అంశాలకు సంబంధించి కోర్టు తీర్పులను, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోరా, కమిషనర్ అశోక్ లావాసా తెలిపారు. గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థికి, రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థికి 5 శాతం ఓట్ల తేడా ఉన్నప్పుడు ఈవీఎంలతోపాటు వీవీప్యాట్‌లను పరిశీలించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు.

బీజేపీలో ధైర్యమున్న నేత ఒక్కరే!

గడ్కరీపై రాహుల్ ప్రశంస

న్యూఢిల్లీ: బీజేపీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక్కరే గుండె ధైర్యమున్న నేత అని కాంగ్రెస్ అధినేత రాహుల్ ప్రశంసించారు. 'ఇంటిని చక్కదిద్దుకోలేని వారు.. దేశాన్ని సరిదిద్దలేరు' అని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. మంత్రి వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం ట్విట్టర్‌లో స్పందించారు. 'గడ్కరీ గారు.. మీకు అభినందనలు. బీజేపీలో మీరొక్కరే గట్స్ ఉన్న నేత. దయచేసి రఫేల్ కుంభకోణం, అనిల్ అంబానీ, రైతుల బాధలు, పలు సంస్థల విధ్వంసంపైనా మాట్లాడండి.' అంటూ ట్వీట్ చేస్తూ ఈ వ్యాఖ్యలను గడ్కరీ కామెంట్స్‌కు ట్యాగ్ చేశారు. తర్వాత 'గడ్కరీ జీ.. క్షమించండి అత్యంత ముఖ్యమైన అంశం మరిచిపోయా.. జాబ్స్.. జాబ్స్.. జాబ్స్ అంటూ మరో ట్వీట్ చేశారు.

'సీబీఐ చీఫ్' ఎంపిక తీరునే విభేదించా



న్యూఢిల్లీ: సీబీఐ డైరెక్టర్ ఎంపిక తీరుపై మాత్రమే తాను విభేదించినట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. అంతేతప్ప, డైరెక్టర్‌గా నియమితుడైన అధికారి నిబద్ధతపైన మాత్రం కాదని స్పష్టం చేశారు. సీబీఐ డైరెక్టర్ ఎంపికపై అసంతృప్తి తెలుపుతూ ప్రధానికి లేఖ రాయడాన్ని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ తప్పుపట్టడంపై ఖర్గే స్పందించారు. సీబీఐ డైరెక్టర్ ఎంపికపై ప్రధాని మోదీ అధ్యతన సమావేశమైన అత్యున్నత ఎంపిక కమిటీ చర్చించిన అంశాలను బహిర్గతం చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. సీబీఐ డైరెక్టర్ నియామకం విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ప్రధానమంత్రి కార్యాలయం గౌరవాన్ని తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దుబాయ్‌లో పర్యటించిన తొలి పోప్


అల్ అజర్ గ్రాండ్ ఇమామ్‌తో పోప్

అబుదాబీ: చరిత్రాత్మక పర్యటన కోసం దుబాయ్‌లో అడుగుపెట్టిన క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్‌కు ఘన స్వాగతం లభించింది. ఆదివారం రాత్రి దుబాయ్ చేరుకున్న పోప్‌కు మిలటరీ పరేడ్‌తో అధికారులు ఆహ్వానం పలికారు. దీంతో దుబాయ్‌లో పర్యటించిన తొలి పోప్‌గా పోప్ ఫ్రాన్సిస్‌కు చరిత్రకెక్కారు. పోప్ బసచేసిన అబుదాబీ అధ్యక్ష భవనం వద్ద అధికారులు గౌరవ సూచకంగా గాలులోకి కాల్పులు జరిపారు. దుబాయ్‌లో జరగనున్న ఇంటర్‌ఫెయిత్ కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలన్న అబుదాబీ యువరాజు షేక్ మహ్మద్ బిన్ జయేద్ ఆహ్వానం మేరకు పోప్ యూఏఈలో పర్యటిస్తున్నారు. 'సోదరుడిగా.. యూఏఈతో కలసి పనిచేసేందుకు, శాంతి మార్గంలో పయనించేందుకు ఇక్కడకు వచ్చాను' అని ఈ సందర్భంగా పోప్ అన్నారు. దీనిలో భాగంగా పోప్‌తో సోమవారం జరిగిన భేటీపై యూఏఈ ప్రిన్స్ స్పందిస్తూ.. 'పోప్‌ను కలవడం చాలా సంతోషాన్ని కలిగించింది. సమావేశంలో భాగంగా పరస్పర సహకార మెరుగుదల, సహనశీలత, ప్రజలు, సమాజం కోసం శాంతి, స్థిరత్వం, అభివృద్ధి సాధించడానికి చేయాల్సిన ముఖ్యమైన విషయాలపై చర్చించాం'అని ప్రిన్స్ ట్వీట్ చేశారు. 1219లో ఈజిప్ట్ మాలెక్ అల్ కమేల్, సెయింట్ ఫ్రాన్సిస్ అస్సిసి మధ్య సమావేశాన్ని పోప్ గుర్తు చేసుకున్నారు.

ఆరో రోజుకు హజారే దీక్ష

రాలెగావ్ సిద్ధి (మహారాష్ట్ర): లోక్‌పాల్, లోకాయుక్తాల నియామకాలు చేపట్టాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త అన్నా హజారే చేపట్టిన దీక్ష సోమవారం ఆరో రోజుకు చేరింది. దీక్ష కారణంగా అన్నాహజారే 4.25 కేజీల బరువు తగ్గారని, బీపీ పెరిగిందని డాక్టర్ ధనంజయ్ పోటే తెలిపారు. ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అన్నా హజారే ప్రాణాలను కాపాడాలని శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎమ్మెన్నెస్) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఎమ్మెన్నెస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే,, సామాజిక కార్యకర్త రాజేంద్ర సింగ్ సోమవారం హజారేను కలిశారు. 'హజారే 2013లో చేసిన దీక్ష కారణంగానే బీజేపీ 2014లో అధికారంలోకి వచ్చింది. హజారే వల్లే కేజ్రీవాల్ ఎవరో దేశానికి తెలిసింది. అలాంటి వ్యక్తి కనీసం ధర్నాకు మద్దతు తెలియజేయలేదు' అని ఠాక్రే అన్నారు.

'పీఎం కిసాన్'కు ఆధార్ తప్పనిసరి

తొలి విడతకు మినహాయింపు



న్యూఢిల్లీ: చిన్న, సన్నకారు రైతులకు తోడ్పాటు అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం కింద ఆర్థిక సాయం అందాలంటే ఆధార్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రైతులు తమ గుర్తింపు కార్డు కింద ఆధార్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మార్చి నెలలో ఇచ్చే తొలి విడతలో మాత్రం ఇది ఐచ్ఛికమేనని (ఆప్షనల్) పేర్కొంది. తొలి విడత నగదు పొందేందుకు ఆధార్‌కు బదులుగా డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుంది. రెండో విడత నుంచి నగదు పొందాలంటే ఆధార్ నంబర్ ఉండాల్సిందే. దీనికి సంబంధించి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సోమవారం లేఖ రాసింది. పీఎం కిసాన్‌కు అర్హుల జాబితాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఫిబ్రవరి 1 నాటికి భూరికార్డుల్లో పేర్లు నమోదైన యజమానులే ఈ పథకానికి అర్హులని స్పష్టం చేసింది. రైతుకు ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో భూములు ఉన్నట్లు గుర్తిస్తే.. ఆ భూములన్నింటిని కలిపి పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే పీఎం కిసాన్ పథకం అమలుకు సంబంధించి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడానికి జిల్లా స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ పథకం అమలుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో నోడల్ యూనిట్లను, కేంద్ర స్థాయిలో పర్యవేక్షణ విభాగాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది.

సీబీఐ చీఫ్‌గా శుక్లా బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కొత్త డైరెక్టర్‌గా నియమితులైన రిషి కుమార్ శుక్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సీబీఐ 28వ డైరెక్టర్‌గా రిషి శనివారం నియమితులైన విషయం తెలిసిందే. 1983 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన 58 ఏళ్ల రిషి కుమార్ మధ్యప్రదేశ్ డీజీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. సాధారణంగా కొత్తగా నియమితులైన వారెవరైనా కనీసం వారం రోజుల తర్వాత బాధ్యతలు స్వీకరిస్తారు. ఆదివారం కోల్‌కతాలో బెంగాల్ పోలీసులకు, సీబీఐ అధికారులకు మధ్య జరిగిన ఘర్షణ కాస్తా.. కేంద్రం, బెంగాల్ ప్రభుత్వానికి మధ్య రాజకీయ యుద్ధం కారణంగానే రెండ్రోజులకే బాధ్యతలు స్వీకరించినట్లు తెలుస్తోంది. సీబీఐ ఉన్నతాధికారులు అలోక్ వర్మ, రాకేశ్ ఆస్తానాలు పరస్పరం అవినీతి ఆరోపణల నేపథ్యంలో వీరిద్దరినీ కేంద్రం సెలవుపై పంపి, నాగేశ్వర్‌రావును తాత్కాలిక చీఫ్‌గా నియమించింది. తాజాగా ప్రధాని నేతృత్వంలోని కమిటీ సీబీఐ డైరెక్టర్‌గా శుక్లాను నియమించింది.

త్వరలో భారత్‌కు విజయ్ మాల్యా!

- అప్పగించాలని నిర్ణయం తీసుకున్న బ్రిటన్ హోం మంత్రి సాజిద్
- హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు విజయ్ మాల్యాకు అవకాశం

లండన్: బ్యాంకుల వద్ద వేల కోట్ల అప్పులు తీసుకుని వాటిని ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన మద్యం వ్యాపారి విజయ్ మాల్యా త్వరలోనే భారత్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మాల్యా బ్రిటన్‌లో ఉంటుండగా, ఆయనను భారత్‌కు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ బ్రిటన్ హోం మంత్రి సాజిద్ జావీద్ ఆదివారమే సంబంధిత పత్రాలపై సంతకం చేశారని అధికారులు చెప్పారు. ఈ నిర్ణయంపై హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ఫిబ్రవరి 4 నుంచి 14 రోజుల పాటు మాల్యాకు సమయం ఉంటుంది. ఒక వేళ హైకోర్టు మాల్యా అప్పీల్‌ను తిరస్కరిస్తే ఆయన వెంటనే భారత్‌కు తిరిగి రావాల్సి ఉంటుంది. విచారణకు స్వీకరిస్తే హైకోర్టు తీర్పును బట్టి తదుపరి పరిస్థితులుంటాయి. మాల్యా భారత్‌లో ఓ కోర్టు కేసును ఎదుర్కోవాల్సి ఉందనీ, ఆయనను భారత్‌కు తిరిగి పంపించాలని తీర్పునిస్తూ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టు గతేడాది డిసెంబర్ 10న తీర్పు చెప్పింది. ఆ తీర్పు హోం శాఖకు చేరింది. ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీల్ చేస్తామని మాల్యా తరఫు న్యాయవాది చెప్పారు. కాగా, పాకిస్తాన్ సంతతికి చెందిన మంత్రుల్లో అత్యంత సీనియర్ అయిన జావీద్.. మాల్యాను భారత్‌కు అప్పగించేందుకు నిర్ణయం తీసుకుంటూ ఆదివారం సంతకం చేశారు. దీంతో మాల్యాను భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నం కొంత వరకు సత్ఫలితాన్ని ఇచ్చినట్లే. కేసులోని అంశాలు, పరిస్థితులను బట్టి చూస్తే హైకోర్టు తీర్పు సైతం మాల్యాకు వ్యతిరేకంగానే ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. దీంతో మాల్యా భారత్‌కు రావడం దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తోంది. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్‌కు నష్టాలు రావడం వల్లే తాను అప్పులు తీర్చలేక పోయానని మాల్యా గతంలో లండన్ కోర్టులో వాదించగా, అప్పు రూపంలో లభించిన డబ్బును మాల్యా అసలైన అవసరానికి వాడకుండా, పక్కదారి పట్టించాడనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని కోర్టు గతంలో గుర్తించింది. విజయ్ మాల్యాను భారత్‌కు అప్పగించాలన్న బ్రిటన్ నిర్ణయంపై భారతసర్కారు హర్షం వ్యక్తం చేసింది.



మాట నిలుపుకుంటాం

మాల్యాను భారత్‌కు అప్పగించాలన్న బ్రిటన్ నిర్ణయాన్ని బీజేపీ స్వాగతించింది. మాల్యాను రప్పించడం ద్వారా కొల్లగొట్టిన ప్రజాధనాన్ని రాబట్టి, దోషులను చట్టం ముందు నిలబెడతామంటూ ప్రజలకిచ్చిన హామీని నెరవేర్చనున్నామని తెలిపింది. 'బ్యాంకులను మోసగించి పరారైన విజయ్ మాల్యా వంటి ఆర్థిక నేరగాళ్లను తిరిగి రప్పించేందుకు భారత ప్రభుత్వ అధికారులు చేసిన నిర్విరామ కృషి ఫలితమిది. ఈ పరిణామం మోదీ ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం' అని బీజేపీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. కుంభకోణాలు, మోసాలకు చట్టబద్ధమైన ముగింపు తెచ్చేలా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలకు అవకాశం కల్పించిందని అన్నారు. మోదీ ప్రభుత్వం మాల్యాను భారత్‌కు తీసుకువచ్చే దిశగా మరో అడుగు ముందుకు వేసిందని మంత్రి జైట్లీ అన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
113 ▲	19 ▲
36,583	10,912

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం.లకు)

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	7,327	▲	64
డోజోన్స్	25,078	▲	22
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,034	▲	14
డాక్స్	11,176	▼	4
షాంఘై (శుక్రవారం ముగింపు)	2,618	▲	34
నికాయ్	20,884	▲	95

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	థామస్‌కుక్	71.00	72.85
£	బ్రిటన్ పౌండ్	థామస్‌కుక్	92.85	95.35
€	యూరో	థామస్‌కుక్	81.25	83.6
¥	జపాన్ ఎన్ (100)	థామస్‌కుక్	63.00	68.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	51.1	53.4
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	51.4	54.95
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	17.75	20.95
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	--	--
¥	చైనా యువాన్	థామస్‌కుక్	9.55	11.3

అనిల్ పని అయిపోయిందా..?

అన్నదమ్ములిద్దరూ దాదాపు ఒకే దగ్గర జర్నీ ప్రారంభించారు. కానీ ఒకరు ఆకాశామే హద్దుగా ఎదుగుతుంటే.. మరొకరు అధఃపాతాళం లోతుల్లోకి జారిపోతున్నారు. దేశంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో నువ్వా, నేనా అన్నట్లుగా ఒకప్పుడు అన్న ముకేశ్ అంబానీతో పోటీపడిన అనిల్ అంబానీ ప్రస్తుతం ఆ లిస్టులో ఎక్కడో కిందికి పడిపోయారు. అన్న ముకేశ్ అంబానీ 47 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా రాజ్యమేలుతుండగా.. 2 బిలియన్ డాలర్లకు పడిపోయిన సంపదతో తమ్ముడు అనిల్ అంబానీ కనీసం దేశీ కుబేరుల లిస్టులోనూ చోటు కోసం తంటాలు పడే పరిస్థితికి తగ్గిపోయారు. దశాబ్ద కాలంలో అన్న ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.లక్ష కోట్ల నుంచి రూ. 8 లక్షల కోట్లకు ఎగిసినప్పటికీ... అడ్డదిడ్డంగా ఎడాపెడా కంపెనీలు ఏర్పాటు చేస్తూ, సంబంధంలేని రంగాల్లోకి దూరేస్తూ.. అప్పులు పెంచుకుంటూ పోయిన అనిల్ అంబానీ సారథ్యంలోని అడాగ్ గ్రూప్ విలువ వేల కోట్ల స్థాయికి పడిపోయింది. పదేళ్ల క్రితం రూ. 1.7 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో అగ్రశ్రేణి సంస్థగా వెలుగొందిన ఫ్లాగ్ షిప్ కంపెనీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) ప్రస్తుతం దాదాపు రూ. 50,000 కోట్ల పైచిలుకు రుణాల భారంతో కుదేలై.. దివాలా తీసింది. గ్రూప్‌లోని మిగతా కంపెనీలు నానా తంటాలు పడుతున్నాయి. ఆర్‌కామ్ దివాలా ప్రకటనతో సోమవారం అడాగ్ గ్రూప్ సంస్థల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. గ్రూప్‌లో కీలకమైన అయిదు సంస్థల మార్కెట్ విలువ ఒక్క రోజే ఏకంగా రూ.5,831 కోట్ల మేర పడిపోయింది.


ఈ నేపథ్యంలో సంక్షోభంలో చిక్కుకున్న అనిల్, అడాగ్ గ్రూప్ కంపెనీలు, కారణాలపై 'సాక్షి' బిజినెస్ విభాగం అందిస్తున్న ప్రత్యేక కథనమిది...

అడాగ్ గ్రూప్ షేర్ల కకావికలం ● లక్షల కోట్ల వేల్యుయేషన్స్ ఆవిరి

కీలకమైన ఆర్‌కామ్ దివాలా ● భారీ రుణభారంలో మిగతా గ్రూప్ సంస్థలు

సినిమా, డిఫెన్స్, ఫైనాన్స్... అన్నిటిదీ అదేదారి ● షేర్‌హోల్డర్లకు భారీ నష్టాలు

అన్న ముకేశ్‌తో పోలిస్తే 5 శాతం కూడా లేదు!



రూ. 1,00,000 కోట్లు.. 2018 మార్చి ఆఖరు నాటికి అడాగ్ రుణభారం ఇది. ఏటా వడ్డీల కిందే రూ. 10,000 కోట్లు.

రూ. 4,00,000 కోట్లు.. గరిష్ట స్థాయిలో అడాగ్ గ్రూప్‌లోని 5 ప్రధాన సంస్థల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్. ప్రస్తుతం రూ. 50 వేల కోట్ల కన్నా తక్కువకి పడిపోయింది.

సరి సమానంగా విభజన...

వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ మరణానంతరం సోదరులిద్దరి మధ్య ఆధిపత్య పోరు పెరిగిపోవటంతో 2005లో దాదాపు రూ.90,000 కోట్ల రిలయన్స్ సామ్రాజ్యం రెండుగా చీలిపోయింది. ఇందులో ముడిచమురు కంపెనీ అన్న ముకేశ్‌కు రాగా.. టెలికం, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రా, పవర్ వంటి కీలక సంస్థలు అనిల్ చేతికి దక్కాయి. అవిభాజ్య గ్రూప్‌లో అనిల్ అంబానీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా (సీఎఫ్‌ఓ) వ్యవహరించేవారు. వ్యాపార భారాన్ని భుజాలపై మోయడం కన్నా.. డీల్స్ కుదర్చడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. కాకపోతే విభజన తరవాత భారీ సామ్రాజ్యాన్ని నిర్వహించాల్సిన బాధ్యత మీద పడటంతో.. ఆయన సామర్థ్యాలకు పరీక్ష మొదలైంది. సవాళ్లు ఒక్కొక్కటిగా ఎదురవటం మొదలెట్టాయి. వ్యాపార విస్తరణ కాంక్షతో సంబంధం లేని రంగాల్లోకి కూడా చొచ్చుకుపోయారు అనిల్. చివరకు అప్పుల భారం పేరుకుపోయిన ఆర్‌కామ్ రూపంలో సంక్షోభం బయటపడింది. వచ్చే ఆదాయాలు వడ్డీలు కట్టడానికి కూడా సరిపోని పరిస్థితుల్లోకి గ్రూప్ దిగజారిపోయింది. ముంబైలో తొలి మెట్రో లైన్ నిర్మించిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ... గతేడాది ఆగస్టులో బాండ్లను చెల్లించలేక చేతులెత్తేసింది. 2008లో రికార్డ్ ఐపీవోకి వచ్చిన రిలయన్స్ పవర్ షేరు.. అప్పట్నుంచీ పడుతూనే ఉంది. కాస్త లాభసాటిగా ఉండే ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం రిలయన్స్ క్యాపిటల్‌కి కూడా కష్టాలు తప్పలేదు. మొత్తానికి సంక్షోభంలోకి పడిపోయిన కొన్ని గ్రూప్ కంపెనీలను చూస్తే..

ఆర్‌కామ్: కాల్ డిస్కనెక్ట్..

2010లో 17% మార్కెట్ వాటాతో దేశీ టెలికంలో ఆర్‌కామ్ రెండో స్థానంలో ఉండేది. 2016లో అన్న ముకేశ్ ఎంట్రీ తర్వాత ఇది పదవ స్థానానికి పడిపోయి.. టాప్ కంపెనీల లిస్టు నుంచి తప్పుకుంది. ఒకప్పుడు రూ.1.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అగ్రస్థానంలో వెలుగొందిన ఆర్‌కామ్ ఇప్పుడు రూ.45 వేల కోట్ల పైచిలుకు రుణ భారంలో ఉంది. చివరికి ప్రధానమైన మొబైల్ వ్యాపారాన్ని అన్న కంపెనీకే అమ్మేసినా.. స్పెక్ట్రం బాకీల వివాదంతో డీల్ ముందుకు సాగడం లేదు. బాకీలు ఎగ్గొట్టినందుకు కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ ఎరిక్సన్ వంటి కంపెనీలు కోర్టులను ఆశ్రయించాయి. 1.8 బిలియన్ డాలర్ల విదేశీ రుణాన్ని వసూలు చేసుకునేందుకు చైనా డెవలప్‌మెంట్ బ్యాంక్ కూడా దివాలా పిటిషన్ వేసింది.

సినిమా... అట్టర్ ఫ్లాప్

ఒకప్పటి సినీతార టీనా మునీమ్‌ను వివాహం చేసుకున్న అనిల్ అంబానీ .. తన అడాగ్ గ్రూప్ ద్వారా గ్లామర్ ప్రపంచ వ్యాపారంలోకి కూడా అడుగుపెట్టారు. ఫిలిమ్ ప్రాసెసింగ్, ప్రొడక్షన్, పంపిణీ రంగాల్లోని యాడ్ ల్యాబ్స్ సంస్థ కొనుగోలుతో ఆరంభంలో భారీగానే విస్తరించారు. 2008 నాటికి దాదాపు 700 స్క్రీన్స్‌తో దేశంలోనే అతి పెద్ద మల్టీప్లెక్స్ ఆపరేటర్‌గా అనిల్ ఎదిగారు. కానీ 2014 నాటికి ఈ మీడియా వైభవం తగ్గిపోయింది. రుణాల భారం తగ్గించుకోవడానికి వందల కొద్దీ స్క్రీన్స్‌ను తెగనమ్ముకోవాల్సి వచ్చింది. సంబంధం లేని గ్లామర్ బిజినెస్‌లోకి దూకి అనిల్ దానిపై దృష్టి పెట్టడం వల్ల ప్రధాన గ్రూప్ కంపెనీల పనితీరు దెబ్బతిన్నదనే విమర్శలూ ఉన్నాయి.

అసెట్స్ అమ్మకాలకు ఆటంకాలు..

మరోపక్క, అప్పుల భారాలను తగ్గించుకోవడానికి అనిల్ అంబానీ పెద్ద ఎత్తున అసెట్స్‌ను విక్రయిస్తున్నారు. ఇప్పటికే సిమెంట్, టెలికం టవర్స్ మొదలైన వాటిని అమ్మేశారు. కానీ.. ఒక్కో వ్యాపార విభాగంలో ఒక్కో సమస్య కారణంగా అసెట్స్ విక్రయం పూర్తి స్థాయిలో ముందుకు జరగడం లేదు.

- సాక్షి, బిజినెస్ విభాగం

ఆవిరైన అనిల్ అంబానీ షేర్లు

అనిల్ అంబానీ గ్రూప్ షేర్ల పతనం ఆగకుండా కొనసాగుతూనే ఉంది. దివాలా పిటిషన్ కారణంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ 35 శాతం పతనమైంది. ఇతర గ్రూప్ షేర్లు 3–35 శాతం మేర క్షీణించాయి. వీటి మార్కెట్ క్యాప్ 2017 ఆరంభంతో పోల్చితే 40–80 శాతం రేంజ్‌లో హరించుకుపోయాయి. ఒక్క సోమవారం రోజే ఈ గ్రూప్ షేర్లన్నీ తాజా ఏడాది కనిష్ట స్థాయిలను తాకాయి.

కంపెనీ పేరు	సోమవారం ముగింపు(క్షీణత%)	ప్రస్తు.మార్కెట్ క్యాప్ రూ. కోట్లలో	గరిష్ట మార్కెట్‌క్యాప్ రూ. కోట్లలో	ఏడాది ధరలు కనిష్ట	ఏడాది ధరలు గరిష్ట
రిలయన్స్ కమ్యూనికేషన్స్	7.55 (–35)	2,087	1,69,320	6	31
రిలయన్స్ ఇన్‌ఫ్రా	227(–15)	5,976	61,116	222	488
రిలయన్స్ క్యాపిటల్	152 (–20)	3,834	70,241	149	521
రిలయన్స్ పవర్	17 (–35)	4,797	1,01,790	16	49
రిలయన్స్ నావల్	10 (–15)	743	6,733	10	44
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్	30 (–13)	1,462	--	30	82
నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్.	131 (–3)	8,036	15,289●	129	287

●2017 ఆరంభం నాటి మార్కెట్ క్యాప్

రక్షణ... బ్యాక్ ఫైర్!



ఉన్న సమస్యలు సరిపోవన్నట్లు.. అనిల్ అంబానీ 2016లో పిపావవ్ మెరైన్ అండ్ ఆఫ్ షోర్ (రిలయన్స్ నేవల్‌గా పేరు మారింది) యాజమాన్య వాటాలను కొనుక్కున్నారు. ఇది భారతీయ నేవీ కోసం యుద్ధనౌకల నిర్మాణం, మరమ్మతుల సర్వీసులు అందిస్తుంది. సమస్యల్లో ఉన్న ఇన్‌ఫ్రా నుంచి పుష్కలమైన అవకాశాలున్న డిఫెన్స్ వైపుగా వెడితే అడాగ్‌ను కాపాడుకోవచ్చని అనిల్ భావించారు. కానీ, ఈ ప్రయోగమూ దెబ్బతింది. అయినా.. అసలు భారీ నష్టాలు, అప్పులతో కుదేలైన ఈ సంస్థను ఎందుకు కొన్నారనేది ఎవరికీ అర్థం కాలేదు. రాఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించి ఫ్రాన్స్ కంపెనీ డస్సాల్ట్‌తో ఈ కంపెనీ జట్టు కట్టడంపై ప్రస్తుతం వివాదం నడుస్తోంది. అనిల్ అంబానీకి మేలు చేసేందుకు ప్రభుత్వమే ఈ రెండింటి మధ్య డీల్ కుదిర్చిందంటూ విపక్షాలు విమర్శల దాడి చేస్తున్నాయి.

45 బిలియన్ డాలర్ల వ్యత్యాసం..

ఫోర్బ్స్ మ్యాగజైన్ గణాంకాల ప్రకారం 2007లో అనిల్ సంపద 45 బిలియన్ డాలర్లు. అన్న ముకేశ్ సంపద 49 బిలియన్ డాలర్లు. ఫాస్ట్ ఫార్వర్డ్ చేసి 2018కి వస్తే ఫోర్బ్స్ ఇండియా కుబేరుల లిస్టులో ముకేశ్ 47.3 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉండగా.. 2.44 బిలియన్ డాలర్ల సంపదతో అనిల్ 66వ స్థానానికి పడిపోయారు.

అసలెక్కడ తేడా కొట్టింది..?



కేవలం దశాబ్దం కాలంలో అనిల్ సామ్రాజ్యం కుప్పకూలడానికి దారి తీసిన కారణాలేంటి. డీల్ మేకర్‌గా, వ్యాపార నిర్వహణలో ఇన్వెస్టర్ల నమ్మకం చూరగొన్న అనిల్ అంబానీ గ్రాఫ్ ఎందుకిలా పడిపోయింది? 2008లో రికార్డు స్థాయిలో రిలయన్స్ పవర్ రూ.11,500 కోట్ల నిధుల కోసం ఐపీఓకు వచ్చినపుడు... అది రికార్డు స్థాయిలో 70 రెట్లు ఓవర్ సబ్‌స్క్రయిబ్ అయింది. మరలాంటప్పుడు.. ఎక్కడ తేడా కొట్టింది? నిర్వహణ లోపమా? సమర్థమంతమైన టీమ్ లేకపోవడం వల్లా? లేదా ఒకదానితో మరొక దానికి సంబంధం లేకుండా కుప్పతెప్పలుగా కంపెనీలు పెట్టేయడం వల్లా? లేదా ఎకాయెకిన ఆకాశానికి నిచ్చెనలేసేయాలన్న అత్యుత్సాహంతో దొరికిన చోటల్లా అడ్డగోలుగా అప్పులు చేసేసి.. రుణభారం పెంచేసుకోవడం వల్లా? వ్యాపార పరిస్థితులు పూర్తిగా దెబ్బతినడం వల్లా?

తరచి చూస్తే సామ్రాజ్యాన్ని కుప్పకూల్చిన ప్రధాన కారణాల గురించి వెతుక్కుంటూ పోతే అంతు ఉండదన్నది పరిశీలకుల అభిప్రాయం. అయితే, అన్నింటికీ వ్యాపార పరిస్థితులు బాగా లేకపోవడం, దురదృష్టం అనుకోవడానికి ఉండదని.. ఆయన ప్రారంభించిన అనేక కంపెనీలే ఒకదాన్ని మరొకటి దెబ్బతీశాయని.. వాటాదారుల ప్రయోజనాలను ఘోరంగా దెబ్బతీశాయని విమర్శలు వస్తున్నాయి. కాస్తంత ఇబ్బందికరమైనదే అయినా.. సోషల్ మీడియా యాప్స్‌లో అన్నదమ్ములపై ఒక సెటైర్ కూడా ప్రచారంలోకి వచ్చింది. అన్న ముకేశ్ అంటే 'ము–క్యాష్' (డబ్బుల మూట) అని, తమ్ముడు అనిల్ అంటే 'అ–నిల్' (సున్నా) అంటూ వ్యంగ్యోక్తులు కూడా నడిచాయి.

ఏప్రిల్ నుంచి డిజిన్వెస్ట్‌మెంట్!

- ప్రక్రియను ప్రారంభించిన కేంద్రం
- 24 కంపెనీల్లో వాటాల అమ్మకం
- జాబితాలో ఎయిరిండియా, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, బీఈఎంఎల్



న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ కంపెనీల్లో వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణను కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచే చేపట్టనుంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను కూడా ప్రారంభించినట్టు ఓ సీనియర్ అధికారి మీడియాకు తెలిపారు. ఎయిర్ ఇండియా, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, భారత్ ఎర్త్ మూవర్స్ (బీఈఎంఎల్) సహా రెండు డజన్ల కంపెనీల్లో వాటాలను విక్రయించేందుకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం కూడా తెలిపింది. ఇందులో తొమ్మిది కంపెనీల్లో వాటా విక్రయానికి ముందే వీటికి సంబంధించిన భూములు, ఇతర ఆస్తులను అమ్మకానికి పెడుతున్నారు. వీటిల్లో స్కూటర్స్ ఇండియా, ఎయిర్ ఇండియా, భారత్ పంప్స్ అండ్ కంప్రెషర్స్, ప్రాజెక్ట్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియా, హిందుస్తాన్ ప్రీఫ్యాబ్, హిందుస్తాన్ న్యూస్‌ప్రింట్, బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ, హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ ఉన్నాయి. ఆస్తుల అమ్మకాలకు సంబంధించిన కార్యాచరణను పెట్టుబడులు, ప్రజా ఆస్తుల విభాగం (దీపమ్) ఇప్పటికే రూపొందించింది. ''ఆస్తుల నగదీకరణ కార్యాచరణ అన్నది... ఆస్తులను నిర్వచించడం, భిన్న మార్గాల్లో ఏ ప్రక్రియను అనుసరించేది తెలియజేస్తుంది'' అని దీపమ్ సెక్రటరీ అతనూ చక్రవర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పీఎస్‌యూల్లో వాటాల విక్రయం, పెట్టుబడుల ఉపసంహరణల ద్వారా రూ.80,000 కోట్ల సమీకరణ లక్ష్యం పెట్టుకోగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.90,000 కోట్లుగా ఇటీవలి బడ్జెట్లో ఆర్థిక మంత్రి పేర్కొన్న విషయం గమనార్హం. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆస్తుల అమ్మకం కూడా ఓ భాగం.

రెనో కొత్త క్విడ్ @ రూ.2.67 లక్షలు



న్యూఢిల్లీ: ఫ్రెంచ్ ఆటో దిగ్గజం రెనో.. తన ఎంట్రీ లెవల్ కారు 'క్విడ్'ను మరిన్ని భద్రతా ఫీచర్లతో సోమవారం భారత మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ నూతన వేరియంట్ ధరల శ్రేణి రూ.2.67 లక్షల నుంచి రూ.4.63 లక్షలుగా ప్రకటించింది. కొత్త క్విడ్.. 0.8 లీటర్, 1 లీటరు పెట్రోల్ ఇంజిన్లలో మాన్యువల్, ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో అందుబాటులోకి వచ్చింది. పాదచారుల భద్రత, యాంటిలాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్.. డ్రైవర్, కో–డ్రైవర్ సీట్ బెల్ట్ రిమైండర్, ఎయిర్‌బ్యాగ్స్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు ఈకారులో ఉన్నట్లు రెనో ప్రటించింది.

మూడింతలైన ఐడీబీఐ బ్యాంక్ నష్టాలు

ఈ క్యూ3లో రూ.4,185 కోట్ల నష్టాలు



న్యూఢిల్లీ: ఐడీబీఐ బ్యాంక్ నష్టాలు ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో మూడు రెట్లు పెరిగాయి. గత క్యూ3లో రూ.1,524 కోట్లుగా ఉన్న నికర నష్టాలు ఈ క్యూ3లో రూ.4,185 కోట్లకు పెరిగాయని ఐడీబీఐ బ్యాంక్ తెలిపింది. కేటాయింపులు అధికంగా ఉండడం, నికర వడ్డీ ఆదాయం తక్కువగా ఉండటం, నిర్వహణ ఆదాయం కూడా తక్కువగా ఉండటంతో ఈ స్థాయిలో నికర నష్టాలు వచ్చాయని వెల్లడించింది. ఆదాయం రూ.7,125 కోట్ల నుంచి రూ.6,191 కోట్లకు తగ్గిందని పేర్కొంది. నికర వడ్డీ ఆదాయం 19% క్షీణించి రూ.1,357 కోట్లకు తగ్గింది

మిశ్రమంగా రుణ నాణ్యత

బ్యాంక్ రుణ నాణ్యత మిశ్రమంగా నమోదైంది. గత క్యూ3లో 24.72 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ3లో 29.67 శాతానికి పెరిగాయి. నికర మొండి బకాయిలు మాత్రం 16.02 శాతం నుంచి 14.01 శాతానికి తగ్గాయి. మొండి బకాయిలకు కేటాయింపులు పెంచామని, గత క్యూ3లో రూ.3,650 కోట్లుగా ఉన్న ఈ కేటాయింపులు ఈ క్యూ3లో రూ.5,075 కోట్లకు పెరిగాయని పేర్కొంది. తాజా మొండి బకాయిలు మాత్రం ఏడు క్వార్టర్ల కనిష్ట స్థాయికి, రూ.2,211 కోట్లకు తగ్గాయని తెలిపింది. గత క్యూ3లో రూ.537 కోట్లుగా ఉన్న రికవరీలు ఈ క్యూ3లో రూ.3,440 కోట్లకు పెరిగాయి. కాగా, బీఎస్ఈలో ఐడీబీఐ బ్యాంక్ షేర్ 4 శాతం నష్టపోయి రూ.50.65 వద్ద ముగిసింది.

పేరు మార్పు ప్రతిపాదన

ఐడీబీఐ బ్యాంక్ పేరును మార్చాలని ఐడీబీఐ డైరెక్టర్ల బోర్డ్ ప్రతిపాదించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ) ఈ బ్యాంక్‌ను టేకోవర్ చేసినందున (51% వాటా కొనుగోలు) బ్యాంక్ పేరును ఎల్ఐసీ ఐడీబీఐ బ్యాంక్‌గా గానీ, లేదా ఎల్ఐసీ బ్యాంక్‌గా గానీ మార్చాలని బోర్డ్ ప్రతిపాదించింది.

రూపాయి నేల చూపులు

- డాలర్‌తో 55 పైసలు నష్టం
- ఫారెక్స్ మార్కెట్లో 71.80కి చేరిక



ముంబై: ఇటీవలి కాలంలో కాస్తంత కోలుకున్న రూపాయి మళ్లీ సోమవారం నేలచూపులు చూసింది. ఫారెక్స్ మార్కెట్లో సోమవారం ఒక్కరోజే డాలర్‌తో రూపాయి 55 పైసలు కోల్పోయింది. కీలకమైన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ సమీక్షకు ముందు 71.80కి చేరింది. ఇంట్రాడేలో 71.82 వరకు వెళ్లడం గమనార్హం. రూపాయి వరుసగా రెండు రోజుల్లో 72 పైసల మేర నష్టపోయింది.


'స్టార్టప్' ఏంజెల్ ట్యాక్స్‌పై ఐదు రోజుల్లో పరిష్కారం



న్యూఢిల్లీ: స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులపై విధిస్తున్న ఏంజెల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలన్న పరిశ్రమ డిమాండ్‌ను పరిశీలించేందుకు ఓ వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. నాలుగైదు రోజుల్లోపు ఈ గ్రూపు పరిష్కారం చూపాల్సి ఉంటుందని డీపీఐఐటీ సెక్రటరీ రమేష్ అభిషేక్ తెలిపారు. ఈ విషయంలో ఎన్నో సూచనలు ఉన్నాయని, వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసి నాలుగైదు రోజుల్లోపు తగిన పరిష్కారం చూపిస్తామని చెప్పారు.

భాగస్వామి కోసం చూస్తున్నాం

- డీహెచ్‌ఎఫ్‌ఎల్ ప్రకటన
- ఐదు రోజుల పతనం అనంతరం కోలుకున్న షేరు




ముంబై: కోబ్రాపోస్ట్ కథనంలో కుదేలైన డీహెచ్‌ఎఫ్‌ఎల్... వ్యూహాత్మక భాగస్వామి కోసం చూస్తోంది. పటిష్టమైన వ్యూహాత్మక భాగస్వామి కోసం చూస్తున్నామని డీహెచ్‌ఎఫ్‌ఎల్ సీఎమ్‌డీ కపిల్ వాధ్వాన్ పేర్కొన్నారు. తాజాగా మరిన్ని పెట్టుబడులు పెట్టి, తమ వ్యాపారాలపై ముసురుకున్న ఆందోళనలను పోగొట్టే బలమైన భాగస్వామిని అన్వేషిస్తున్నామని విశ్లేషకులతో జరిపిన కాన్ఫరెన్స్ కాల్‌లో ఆయన వివరించారు. ఐఎల్‌అండ్‌ఎఫ్ఎస్ లిక్విడిటీ సమస్యతో గత ఏడాది సెప్టెంబర్ నుంచి సమస్యలు మొదలయ్యాయని తెలిపారు. అప్పటి నుంచే వ్యూహాత్మక భాగస్వామి కోసం అన్వేషణ ఆరంభించామని వివరించారు. మరో మూడు నెలల్లోనే అన్వేషణ పూర్తి కాగలదని పేర్కొన్నారు. తమకు నిధుల సమస్య లేదని మరో ఆరు నెలల వరకూ రుణాలను, మెచ్యూరయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లను చెల్లించగలిగే స్థాయిలో నిధులున్నాయని భరోసానిచ్చారు.

తమ కుటుంబానికి చెందిన కంపెనీలు పాలక బీజేపీకి రూ.19.5 కోట్ల విరాళాలు ఇచ్చాయని అంగీకరించారు. అయితే కోబ్రాపోస్ట్ చేసిన ఆరోపణలన్నీ అసత్యాలని ఆయన కొట్టివేశారు. కాగా డీహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెందిన వివిధ రకాలైన రుణాలకు రేటింగ్‌లను రేటింగ్ ఏజెన్సీలు డౌన్‌గ్రేడ్ చేశాయి.

యాజమాన్యం స్పష్టతతో ఈ షేర్ లాభపడింది. గత 5 రోజులుగా నష్టపోతూ వస్తున్న ఈ కంపెనీ సోమవారం కూడా నష్టాల్లోనే ఆరంభమైంది. వ్యూహాత్మక భాగస్వామి కోసం చూస్తున్నామన్న ప్రకటనతో లాభాల్లోకి వచ్చింది. చివరకు బీఎస్ఈలో 4 శాతం లాభంతో రూ.116 వద్ద ముగిసింది.

ట్రూజెట్‌కు రెండు కొత్త విమానాలు

- ఏప్రిల్ నాటికి సంస్థలోకి
- డిసెంబరుకల్లా మరో మూడు
- ఉడాన్–3లో రెండు రూట్లు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: విమానయాన సంస్థ ట్రూజెట్ ఏప్రిల్ కల్లా ఏటీఆర్ 72-500 విమానాలను మరో రెండింటిని సమకూర్చుకుంటోంది. ఇప్పటికే సంస్థ ఖాతాలో అయిదు విమానాలున్నాయి. వీటిలో ఏటీఆర్ 72–500 రకం మూడు, ఏటీఆర్ 72–600 రకం రెండు ఉన్నాయి. డిసెంబరు చివరికి మరో మూడు విమానాలు వస్తాయని, దీంతో సంస్థ వద్ద మొత్తం 10 విమానాలు కొలువుదీరతాయని ట్రూజెట్‌ను ప్రమోట్ చేస్తున్న టర్బో మేఘా ఎయిర్‌వేస్ సీఈవో కల్నల్ ఎల్.ఎస్.ఎన్.మూర్తి 'సాక్షి' బిజినెస్ బ్యూరో ప్రతినిధికి వెల్లడించారు. ప్రస్తుతం ట్రూజెట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్తాన్‌లో 17 నగరాలకు విమాన సర్వీసులను అందిస్తోంది.

ఉడాన్–3లో భాగంగా..

టర్బో మేఘా ఎయిర్‌వేస్ ఉడాన్–3లో భాగంగా బెల్గాం, కొల్హాపూర్ నగరాలను దక్కించుకుంది. కొల్హాపూర్–ముంబై–కొల్హాపూర్ రూట్లోను, బెల్గామ్ నుంచి హైదరాబాద్, తిరుపతి, కడప, మైసూరుకు విమానాలు నడపనుంది. ఉడాన్–1లో కంపెనీ 18 రూట్లను దక్కించుకుంది. అలా పొందిన రూట్లన్నిట్లోనూ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది ట్రూజెట్ ఒక్కటే. ఉడాన్–2లో గుజరాత్‌లోని పోరుబందర్, కాండ్లా, కేశోడ్ పట్టణాలు, మహారాష్ట్రలోని నాసిక్, జల్గావ్, రాజస్తాన్‌లోని జైసల్మేర్ కేంద్రాలను సంస్థ చేజిక్కించుకుంది.

ఫిబ్రవరి 13 నుంచి..

అహ్మదాబాద్ నుంచి పోర్‌బందరుకు, అలాగే జైసల్మేర్‌కు సర్వీసులు 2018 డిసెంబరు 19 నుంచి మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి నాసిక్‌కు, ఇండోర్‌కు ఫిబ్రవరి 13 నుంచి సేవలు ప్రారంభమవుతాయని మూర్తి వెల్లడించారు. దశలవారీగా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రో సిటీలను ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలతో అనుసంధానించనున్నట్టు చెప్పారాయన. 2015లో సర్వీసులు మొదలుపెట్టిన ట్రూజెట్‌లో 500లకుపైగా ఉద్యోగులు ఉన్నారు.

చివర్లో కొనుగోళ్లతో లాభాలు

- మూడో రోజూ పెరిగిన మార్కెట్
- గట్టెక్కించిన బ్లూచిప్ షేర్లు
- 113 పాయింట్ల లాభంతో 36,583కు సెన్సెక్స్
- 19 పాయింట్లు పెరిగి 10,912కు నిఫ్టీ



చివరి గంటలో బ్లూ చిప్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో స్టాక్ మార్కెట్ సోమవారం లాభాలతో గట్టెక్కింది. ఇంట్రాడేలో 244 పాయింట్ల వరకూ నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 113 పాయింట్ల లాభంతో 36,583 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 19 పాయింట్లు పెరిగి 10,912 పాయింట్ల వద్ద ముగిసింది. స్టాక్‌సూచీలు వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభపడ్డాయి.

398 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్

సెన్సెక్స్ స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ఆరంభించింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ బలం పుంజుకోవడంతో రూపాయి ఇంట్రాడేలో 43 పైసలు పతనం కావడం, ముడి చమురు ధరలు భగ్గుమనడం ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో ఇంట్రాడేలో 244 పాయింట్లు పతనమైంది. చివరి గంటలో రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఓఎన్‌జీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి బ్లూచిప్ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. దీంతో లాభాల్లోకి వచ్చిన సెన్సెక్స్ ఒక దశలో 154 పాయింట్లు పెరిగింది. మొత్తం మీద రోజంతా 398 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. నిఫ్టీ ఒక దశలో 80 పాయింట్లు నష్టపోగా, మరో దశలో 34 పాయింట్లు పెరిగింది.

- రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 3.5 శాతం లాభపడి రూ.1,291 వద్ద ముగిసింది. ఆర్‌బీఐ పాలసీ నేపథ్యంలో మార్కెట్లో అప్రమత్తత నెలకొన్నా, ఆర్‌ఐఎల్ ఈ స్థాయిలో పెరగడం వల్ల సెన్సెక్స్ లాభపడింది.
- దివాలా కోసం దరఖాస్తు చేయడంతో రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ 35 శాతం పతనమై రూ.7.55 వద్ద ముగిసింది. ఈ షేర్‌తో పాటు అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు ...రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్, తదితర ఏడు షేర్లు 3–35% రేంజ్‌లో పతనమయ్యాయి.
- వ్యూహాత్మక భాగస్వామి కోసం అన్వేషిస్తున్నామని డీహెచ్‌ఎఫ్‌ఎల్ వెల్లడించడంతో ఐదు రోజుల నష్టాల అనంతరం ఈ షేర్ లాభపడింది. ఇంట్రాడేలో 97కు పడిపోయిన ఈ షేర్ ఆ తర్వాత కోలుకుని 4.1 శాతం పెరిగి రూ.116 వద్ద ముగిసింది.
- ఆర్థిక ఫలితాలు బాగా ఉండటంతో టైటాన్ షేర్ 3.4 శాతం లాభపడి రూ.1,026 వద్ద, దివీస్ ల్యాబ్స్ 5 శాతం లాభంతో రూ.1,610 వద్ద ముగిశాయి. ఇంట్రాడేలో ఈ షేర్లు జీవిత కాల గరిష్ట స్థాయిలను తాకాయి.

ఏపీజీవీబీ చైర్మన్‌గా ప్రవీణ్ కుమార్


ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) కొత్త చైర్మన్‌గా కె.ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. ఆయన అయిదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రవీణ్ కుమార్ ఇటీవలి వరకు ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ అగ్రి బ్యాంకింగ్ డీజీఎంగా పనిచేశారు. ఐటీ ఆధారంగా చేసుకుని అందరికీ ఆర్థిక సేవలు చేరువ చేసే కార్యకలాపాల్లో ఆయనకు అపార అనుభవం ఉంది. ఎస్‌బీఐ ముంబై కార్పొరేట్ సెంటర్‌లోనూ విధులు నిర్వర్తించారు.

పారిశ్రామికవేత్తలకు ఈవై అవార్డులు

హైదరాబాద్: వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశ్రామికవేత్తలకు ఎర్నస్ట్ యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డులను అందించారు. లారస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావాకు ఉత్తమ ఈవై అవార్డు దక్కింది. ఆయనతో పాటూ ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీఈఓ సంజయ్ అగర్వాల్, ఓయో ఫౌండర్ అండ్ సీఈఓ రితేష్ అగర్వాల్, డెల్హివరీ సీఈఓ సాహిల్ బారువా, ఐఐఎఫ్‌ఎల్ ఫౌండర్ అండ్ సీఈఓ కిరణ్ భగత్, టైటాన్ ఎండీ భాస్కర్ భట్, ఫ్యూచర్ గ్రూప్ ఫౌండర్ అండ్ సీఈఓ కిశోర్ బియానీ, షావోమీ ఇండియా ఎండీ మనుకుమార్ జైన్, ఐచర్ మోటార్స్ సీఈఓ సిద్ధార్థ లాల్, జాగ్వార్ గ్రూప్ ప్రమోటర్ అండ్ డైరెక్టర్ రాజేశ్ మెహ్రా, మిండా ఇండస్ట్రీస్ సీఎండీ నిర్మల్ కె మిండా, బైజూస్ ఫౌండర్ బైజు రవీంద్రన్, ది ఫోనిక్స్ మిల్స్ సీఎండీ అతుల్ రుయాలకు ఈవై–2018 అవార్డులు వరించాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,748
ఎన్ఎస్ఈ	29,790
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	6,08,670
ఎఫ్ఐఐ	- 112
డీఐఐ	- 65

కోల్ ఇండియా బైబ్యాక్ ధర రూ.235

రూ. 10 ముఖ విలువ గల ఒక్కో షేర్‌ను రూ.234 ధరకు మొత్తం 4.46 కోట్ల ఈక్విటీ షేర్లను కోల్ ఇండియా బైబ్యాక్ చేయనున్నది. ఈ బైబ్యాక్ కోసం ఈ కంపెనీ రూ.1,050 కోట్లు కేటాయించింది. . ఈ షేర్ల బైబ్యాక్‌కు రికార్డ్ డేట్ ఈ నెల 15.

ఐపీఓకు ఎమ్ఎస్‌టీసీ!

ఓఎఫ్ఎస్ ద్వారా 25% వాటా షేర్ల విక్రయం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ ఎమ్ఎస్‌టీసీ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌కు (ఐపీఓ) రాబోతోంది. ఈ మేరకు ఐపీఓ పత్రాలను మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీకి ఈ మధ్యే సమర్పించింది. ఐపీఓలో భాగంగా ఈ కంపెనీ 25 శాతం వాటాకు సమానమైన 1.76 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనుంది. ప్రస్తుతం సంస్థలో 89.85 శాతంగా ఉన్న ప్రభుత్వ వాటా ఐపీఓ అనంతరం 64.85 శాతానికి తగ్గుతుంది. ఈ ఐపీఓకు లీడ్ మేనేజర్‌గా ఈక్విరస్ క్యాపిటల్ వ్యవహరిస్తోంది. ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధీనంలోని ఎంఎస్‌టీసీ... బల్క్ రా మెటీరియల్ ట్రేడింగ్‌ను నిర్వహించడంతో పాటు ఈ–ఆక్షన్/సేల్ తదితర ఈ –కామర్స్ సంబంధిత సేవలనందిస్తోంది. గత ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.72 కోట్ల నికర లాభం సాధించింది.

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
TITAN	1,024.50	3.32
ONGC	146.45	3.28
RELIANCE	1,289.50	3.16
EICHERMOT	20,160.00	2.53
BAJAJ-AUTO	2,647.00	1.7
KOTAKBANK	1,274.00	1.46
TCS	2,049.20	0.95
TECHM	751.95	0.72
HDFC	1,975.00	0.7
MARUTI	7,005.65	0.62

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
IBULHSGFIN	650.05	-4.21
HINDALCO	204.1	-3.45
YESBANK	179.4	-3.34
HINDPETRO	226.35	-3.27
POWERGRID	184.1	-3.21
CIPLA	509.45	-2.28
NTPC	137	-2.25
ZEEL	346.75	-2.16
M&M	674.4	-2.03
DRREDDY	2,735.25	-2.01

బోర్డ్ మీటింగ్స్

హెచ్‌పీసీఎల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇన్‌ఫ్రా, భెల్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గెయిల్, ఎమ్ఆర్‌పీఎల్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, సీఈఎస్‌సీ, ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్, డిష్ టీవీ, ఐనాక్స్ లీజర్, శోభ, సువెన్ లైఫ్ సైన్సెస్, సింఫనీ, టాటా కెమికల్స్, టాటా గ్లోబల్ బేవరేజేస్, అపోలో టైర్స్, బాంబే డైయింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

మార్కెట్లోకి బజాజ్ మిక్సర్లు



హైదరాబాద్: కన్స్యూమర్ డ్యూరబుల్స్ తయారీ కంపెనీ బజాజ్ ఎలక్ట్రికల్స్ కొత్తశ్రేణి మిక్సర్ గ్రైండర్లను విపణిలోకి విడుదల చేసింది. బజాజ్ స్ట్రోమిక్స్ ఎంజీ, ట్విస్టర్ డీఐఎక్స్ ఎంజీ, మేవ్‌రిక్ ఎంజీ, ట్విస్టర్ ఫ్రూటీ ఎంజీ, హెక్సాగ్రిడ్ ఎంజీ, డబ్ల్యూఎక్స్1 వెట్ గ్రైండర్లను ఏపీ, తెలంగాణ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఒకేసారి 6 ఉత్పత్తులను విడుదల చేయడం తొలిసారని.. మిక్సర్ గ్రైండర్ల మార్కెట్లో దక్షిణాది రాష్ట్రాల వాటా 40 శాతం వరకుంటుందని కంట్రీ హెడ్ అతుల్ శర్మ తెలిపారు.

షేర్లను అమ్ముకున్న జీ ప్రమోటర్లు

న్యూఢిల్లీ: భారీ రుణభారంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న జీ గ్రూపు ప్రమోటర్లు ఆరు లిస్టెడ్ కంపెనీల్లో తమ వాటాల నుంచి కొంత మేర ఓపెన్ మార్కెట్లో విక్రయించిన విషయం వెలుగు చూసింది. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 మధ్య ఈ లావాదేవీలు జరిగాయి. తద్వారా రూ.1050 కోట్లను ప్రమోటర్లు సమకూర్చుకున్నారు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్, డిష్‌టీవీ, జీ మీడియా కార్పొరేషన్, సిటీ నెట్‌వర్క్స్, జీ లెర్న్ కంపెనీల్లో వాటాలను అమ్మేసినట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలుస్తోంది. ఎస్సెల్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల రంగంలో చేసిన వ్యాపారాలు బెడిసి కొట్టాయని, భారీ రుణ భారాన్ని తీర్చడంలో సమస్యలను ఎదుర్కొంటున్నట్టు జీ ప్రమోటర్ సుభాష్‌చంద్ర గత నెల 26న ప్రకటించడం గమనార్హం.

అక్టోబర్-డిసెంబర్ క్వార్టర్ ఫలితాలు (రూ. కోట్లలో)

	నికర లాభం			మొత్తం ఆదాయం		
కంపెనీ	2018-19	2017-18	వృ/క్షీ(%)	2018-19	2017-18	వృ/క్షీ(%)
ఫ్యూచర్ రిటైల్	201	183	10	5,306	4,696	13
టెక్స్‌మాకో రైల్	19	4	375	409	227	80
లక్ష్మీ విలాస్ బ్యాంక్	(373)	(39)	-	762	817	-7
రిలయన్స్ నావెల్	(371)	(166)	-	52	55	-5
ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా	219	207	6	1,835	1,342	37
నొవార్టిస్ ఇండియా	13	19	-31	136	156	-12
బల్‌రామ్‌పూర్ చిని	120	61	96	963	1,007	-4
ఇన్‌సెక్టిసైడ్స్	17	10	75	217	176	23
జీఎస్‌కే ఫార్మా	113	90	26	825	704	17
సాటిన్ క్రెడిట్‌కేర్	71	47	51	402	260	54
ఆదిత్య బిర్లా ఫ్యాషన్	70	35	100	2,282	1,855	23
వర్ల్‌పూల్ ఇండియా	61	53	14	1,238	979	26
శ్రేయా ఇన్‌ఫ్రా ఫైనాన్స్	342	267	28	1,611	1,538	5

అనవసర పాలసీలు అమ్మితే కఠిన చర్యలు: భారతీ ఆక్సా

హైదరాబాద్: తప్పుడు కాల్స్‌తో వినియోగదారులను తప్పుదోవ పట్టించి అనవసర ఉత్పత్తులు అంటగట్టే చర్యలకు వ్యతిరేకంగా జీవిత బీమా సంస్థ భారతీ ఆక్సా లైఫ్ పలు చర్యలు తీసుకుంటోంది. దేశీయ బీమా రంగానికి ఈ తరహా కాల్స్ పెద్ద సమస్యగా మారాయని భారతీ ఆక్సాలైఫ్ ఎండీ, సీఈవో వికాస్ సేత్ తెలిపారు. బాధ్యతగల బీమా కంపెనీగా ఈ తరహా అనైతిక చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, తమ విక్రయ బృందాలు కస్టమర్లకు అన్ని వివరాలు తెలియజేసి సరైన పాలసీ తీసుకునే విషయంలో అవగాహన కల్పిస్తారని చెప్పారు.

6జీబీ, 128 జీబీల్లో నోకియా 8.1



హైదరాబాద్: ఇప్పుడు నోకియా 8.1 స్మార్ట్ ఫోన్లు 6 బీజీ, 128 జీబీ ర్యామ్‌లల్లో కూడా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయి. దేశంలోని అన్ని ప్రముఖ మొబైల్ రిటైల్ స్టోర్లతో పాటూ అమెజాన్‌లో ఉంటాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ధర రూ.29,999

12 పేజీ తరువాయి

49	307 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0999767(ఎకరాలు)	0.0404600
50	307 - 3	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0299979(ఎకరాలు)	0.0121400
51	309 - 2 B	ప్రైవేటు(చుక్కల భూమి)	జి. మెట్ట	2.0899965(ఎకరాలు)	0.8458100
52	311 - 1 B	ప్రైవేటు(చుక్కల భూమి)	జి. మెట్ట	0.3300001(ఎకరాలు)	0.1335492
53	311 - 2 B	ప్రైవేటు(చుక్కల భూమి)	జి. మెట్ట	2.5199999(ఎకరాలు)	1.0198300
54	311 - 3 B	ప్రైవేటు(చుక్కల భూమి)	జి. మెట్ట	1.2099993(ఎకరాలు)	0.4896800
55	312 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2799890(ఎకరాలు)	0.1133100
56	312 - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.4799807(ఎకరాలు)	0.5989400
57	312 - 3 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2699815(ఎకరాలు)	0.1092600
58	35 - 2	ప్రైవేటు (పట్టా)	జి. తడి	0.4399863(ఎకరాలు)	0.1780600
59	36 - 3	ప్రభుత్వ	జి. పి	1.1699938(ఎకరాలు)	0.4734900
60	45 - 1 B 1	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.3899999(ఎకరాలు)	0.1578308
61	45 - 1 B 3	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.4400000(ఎకరాలు)	0.5827600
62	45 - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.7300000(ఎకరాలు)	0.7001214
63	46 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.9500000(ఎకరాలు)	0.7891542
64	60 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	2.1800000(ఎకరాలు)	0.8822339
65	69 - 3 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0499999(ఎకరాలు)	0.0202347
66	69 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.5600001(ఎకరాలు)	0.6313234
67	70 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.6699999(ఎకరాలు)	0.6758397
68	72 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	2.5600000(ఎకరాలు)	1.0360178
69	73 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2799999(ఎకరాలు)	0.1133144
70	73 - 4 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.5699999(ఎకరాలు)	0.2306758
71	75 - 1 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2199931(ఎకరాలు)	0.0890300
72	75 - 2 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.8099828(ఎకరాలు)	0.7324900
73	75 - 3 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.4599999(ఎకరాలు)	0.1861594
74	76 - 12	ప్రభుత్వ	జి.యు	0.2000000(ఎకరాలు)	0.0809389
75	76 - 14	ప్రభుత్వ	జి.యు	0.2299999(ఎకరాలు)	0.0930797
76	76 - 16	ప్రభుత్వ	జి.యు	0.1399999(ఎకరాలు)	0.0566572
77	76 - 2	ప్రభుత్వ	జి. పి	0.3500001(ఎకరాలు)	0.1416431
78	76 - 6	ప్రైవేటు (పట్టా)	జి.యు	1.3200000(ఎకరాలు)	0.5341967
79	76 - 9	ప్రభుత్వ	జి.యు	0.6300000(ఎకరాలు)	0.2549575
80	771 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.3699965(ఎకరాలు)	0.5544300
81	778 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	1.7400001(ఎకరాలు)	0.7041684
82	779 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.0099828(ఎకరాలు)	0.0040400
83	780 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.2400001(ఎకరాలు)	0.0971267
84	840 - 2 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2299760(ఎకరాలు)	0.0930700
85	840 - 8 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0699787(ఎకరాలు)	0.0283200
86	841 - 2 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2999794(ఎకరాలు)	0.1214000
87	841 - 3 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0799863(ఎకరాలు)	0.0323700
88	841 - 4 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.7399904(ఎకరాలు)	0.2994700
89	841 - 5 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.2599986(ఎకరాలు)	0.1052200
90	841 - 6 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0099828(ఎకరాలు)	0.0040400
91	841 - 7 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.0299979(ఎకరాలు)	0.0121400
92	841 - 8 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.5099897(ఎకరాలు)	0.2063900
93	841 - 9 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.3999808(ఎకరాలు)	0.1618700
94	842 - 1 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	1.2599876(ఎకరాలు)	0.5099100
95	842 - 4 B	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	1.1699938(ఎకరాలు)	0.4734900
96	842 - 5 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.1099842(ఎకరాలు)	0.0445100
97	85 - 2	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6799945(ఎకరాలు)	0.2751900
98	85 - 3	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1299993(ఎకరాలు)	0.0526100
99	96 B - 3	ప్రభుత్వ	జి. పి	0.0399808(ఎకరాలు)	0.0161800
100	96 B - 4	ప్రభుత్వ	జి. పి	0.0499883(ఎకరాలు)	0.0202300
101	97 A - 2	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.4999821(ఎకరాలు)	0.2023400
102	98 - 11 A	ప్రభుత్వ(అసైన్డ్)	జి. మెట్ట	0.5699856(ఎకరాలు)	0.2306700
103	98 - 12	ప్రభుత్వ	జి.యు	0.2399835(ఎకరాలు)	0.0971200
104	98 - 13	ప్రభుత్వ	జి.యు	0.3399849(ఎకరాలు)	0.1375900
105	98 - 14 A	ప్రభుత్వ(డి పట్టా)	జి. మెట్ట	0.3099870(ఎకరాలు)	0.1254500
106	98 - 21	ప్రభుత్వ	జి.యు	0.2299760(ఎకరాలు)	0.0930700
107	98 - 22	ప్రభుత్వ	జి.యు	0.2199931(ఎకరాలు)	0.0890300
108	98 - 23	ప్రభుత్వ	జి.యు	0.2799890(ఎకరాలు)	0.1133100
109	98 - 27	ప్రభుత్వ	జి.యు	0.0499883(ఎకరాలు)	0.0202300
110	98 - 28	ప్రభుత్వ	జి.యు	0.2199931(ఎకరాలు)	0.0890300
111	99 - 1 B	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.6599794(ఎకరాలు)	0.2670900
112	99 - 2 A	ప్రైవేటు (పట్టా)	జి. మెట్ట	0.1999780(ఎకరాలు)	0.0809300
			మొత్తం	150.7689(ఎకరాలు)	61.0153

హెక్టార్లు
సం/- (రాజేష్ గుప్తా)
డిప్యూటీ సెక్రటరీ

(ఫైల్ నెం. RW/NH-12014/26/2017-AP/Zone-III/3A)

ఆర్సెలర్ మిట్టల్ ప్రణాళికపై తేల్చండి

- ఈ నెల 11 వరకు గడువు
- అందరి వాదనలూ వినాల్సిన పనిలేదు
- ఎస్సార్ స్టీల్‌పై ఎన్‌సీఎల్ఏటీ ఆదేశం



న్యూఢిల్లీ: ఎస్సార్ స్టీల్ విషయంలో ఆర్సెలర్ మిట్టల్ సమర్పించిన పరిష్కార ప్రణాళికపై ఈ నెల 11 లోపు తుది నిర్ణయం వెలువరించాలని జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అహ్మదాబాద్ బెంచ్‌ను అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) సోమవారం ఆదేశించింది. 11వతేదీ నాటికి ఎటువంటి ఆదేశాలు వెలువరించకపోతే, రికార్డులు తెప్పించుకుని తామే ఐబీసీ చట్టంలోని సెక్షన్ 31కింద ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని జస్టిస్ ఎస్‌జే ముఖోపాధ్యాయ సారథ్యంలోని ఇద్దరు సభ్యుల బెంచ్ స్పష్టంచేసింది. తదుపరి విచారణను 12వ తేదీకి వాయిదా వేసింది. రుణ దాతలందరి వాదనలనూ పూర్తిగా వినే అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. ఆపరేషనల్ క్రెడిటర్ల (సరఫరాదారులు, కాంట్రాక్టర్లు, కస్టమర్లు) వాదనలను మాత్రమే విని వీలైనంత తొందరగా ఆదేశాలివ్వాలని, మరో వంక ఎస్సార్ స్టీల్ ప్రమోటర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వారు పరిమిత వాదనలు వినిపించుకునే అవకాశం ఇవ్వాలని, మొత్తం మీద ఈ ప్రక్రియ ఐదు రోజుల్లో ముగించాలని ఆదేశించింది. ఎస్సార్ స్టీల్ కంపెనీ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సుమారు రూ.51 వేల కోట్ల మేర బకాయిలుండగా, ఐబీసీ చట్టంలోని దివాలా ప్రక్రియ కింద కంపెనీని సొంతం చేసుకునేందుకు ఆర్సెలర్ మిట్టల్ కంపెనీ రూ.42,000 కోట్లతో బిడ్ వేసింది. ఆర్సెలర్ పరిష్కార ప్రణాళికకు రుణదాతల కమిటీ ఆమోదం కూడా తెలిపింది. అయితే, తాము రూ.54,389 కోట్ల మేర చెల్లిస్తామని ఎస్సార్ స్టీల్ ప్రమోటర్లు అడ్డుపుల్ల వేయడంతో ఈ ప్రక్రియలో జాప్యం నెలకొంది.

ఎన్‌సీఎల్‌టీలో ప్రశాంత్ రుయా పిటిషన్

ఇప్పటికే ఆలస్యమైన ఎస్సార్ స్టీల్ దివాలా పరిష్కార ప్రక్రియను మరింత జాప్యం చేసే దిశగా ఎస్సార్ గ్రూపు డైరెక్టర్ ప్రశాంత్ రుయా ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించారు. ఆర్సెలర్ మిట్టల్ బిడ్‌ను పక్కన పెట్టాలంటూ అప్లికేషన్ వేశారు. ఎస్సార్ స్టీల్ మాజీ డైరెక్టర్ దిలీప్ ఊమెన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ కుమార్ భట్నాగర్, ప్రశాంత్ రుయా కలసి ఈ పిటిషన్ వేశారు. రుచి సోయా కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఉదహరిస్తూ... ఎస్సార్ స్టీల్ విషయంలో ఎస్సార్ గ్రూపు ప్రమోటర్లు వేసిన పిటిషన్‌ను ఎన్‌సీఎల్‌టీ అహ్మదాబాద్ బెంచ్ గత నెల 29న కొట్టివేసింది. ఈ నేపథ్యంలో వీరు మళ్లీ ఎన్‌సీఎల్‌టీ తలుపుతట్టడం గమనార్హం.

ఆర్‌కామ్ 'దివాలా పిటిషన్'పై ఎరిక్సన్ అభ్యంతరం

రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాలా పిటిషన్‌పై ఎరిక్సన్ తన అభ్యంతరాన్ని ఫిబ్రవరి 8 నాటికి తెలియజేసేందుకు ఎన్‌సీఎల్ఏటీ అనుమతించింది. ఎన్‌సీఎల్ఏటీ లేదా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చేంత వరకు ఆర్‌కామ్ ఆస్తులను విక్రయించేందుకు, మూడో పక్షానికి లేదా మరొకరికి హక్కులు కట్టబెట్టడానికి అనుమతి లేదని స్పష్టం చేసింది. విచారణను ఈ నెల 12కి వాయిదా వేసింది.

టీడీశాట్‌లో ఆర్‌కామ్‌కు స్వల్ప ఊరట

టెలికం వివాదాల పరిష్కార మండలి (టీడీశాట్)లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు ఊరట లభించింది. ఆర్‌కామ్‌కు కేటాయించిన అదనపు స్పెక్ట్రమ్‌కుగాను రూ.2,000 కోట్లను వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేసింది. ఆర్‌కామ్‌కు రూ.2,000 కోట్లను తిరిగిచ్చేయాలని టెలికం శాఖను ఆదేశించింది.

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9, 10గ్రా)	34,110
బంగారం (99.5, 10గ్రా)	32,490
వెండి (కిలో)	43,700
చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	33,400
బంగారం (22 క్యారెట్లు)	31,810
వెండి (కిలో)	43,700
హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	33,400
బంగారం (22 క్యారెట్లు)	31,810
వెండి (కిలో)	43,700
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	33,700
బంగారం (22 క్యారెట్లు)	31,220
వెండి (కిలో)	41,400
విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	34,170
బంగారం (22 క్యారెట్లు)	31,780
వెండి (కిలో)	41,500
విజయవాడ	
బంగారం(24 క్యారెట్లు)	31,450
బంగారం (22 క్యారెట్లు)	34,400
వెండి (కిలో)	41,400
ఏపీ బులియన్ అసోసియేషన్	
బంగారం (24 క్యారెట్లు)	34,390
బంగారం (22 క్యారెట్లు)	31,810
వెండి (కిలో)	41,500

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	54.31 (రాత్రి 11.30కు)	$55.26 (శుక్రవారం ముగింపు)
బ్రెంట్	62.48 (రాత్రి 11.30కు)	$62.75 (శుక్రవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 05-02-2019

విశాఖ	405–00
చిత్తూరు	438–00
వరంగల్	402–00
చెన్నై	445–00
ముంబై	453–00
విజయవాడ	399–00
నమక్కల్	430–00
గోదావరి	399–00
04-02-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	400–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.60
బెంగుళూరు	430–00
కోల్‌కత్త	430–00
ఢిల్లీ	421–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	335.65	338.45
ASIAN PAINT	1446.35	1457.2
AXIS BANK L	720.5	717.25
BAJAJ AUTO	2642.5	2602.75
BAJAJ FINSE	6009.2	6096.95
BAJAJ FINAN	2594.45	2628.4
BHARTI AIRT	306.55	311.85
BHARAT PETR	338.55	341
CIPLA LTD	509.6	521.35
COAL INDIA	222.1	223.2
EICHER MOTO	20128.3	19663.4
GAIL (INDIA	329.75	333.5
GRASIM INDU	706.75	718.95
HCL TECHNOL	1044.8	1043.85
HDFC LTD	1978.5	1961.25
HDFC BANK L	2104.9	2090.45
HERO MOTOCO	2780.15	2807.25
HINDALCO I	204.2	211.4
HPCL	226.5	234
HUL	1802.6	1799.3
INDIABULLS	650.75	678.65
ICICI BANK	354.55	354.65
INDUSIND BA	1504.65	1515.15
BHARTI INFR	295.05	296.2
INFOSYS LIM	755.9	757.05
INDIAN OIL	135.9	137.2
ITC LTD	277.1	280.85
JSW STEEL L	273.5	274.95
KOTAK MAHIN	1272.2	1255.7
LARSEN & T	1307.4	1324.6
MAHINDRA &M	674.45	688.4
MARUTI SUZU	6988.2	6962.3
NTPC LTD	137.25	140.15
OIL AND NAT	146.25	141.8
POWER GRID	184.6	190.2
RELIANCE IN	1290.9	1249.95
STATE BANK	283.95	284.4
SUN PHARMAC	414.8	423.25
TATA MOTORS	180.25	181.65
TATA STEEL	476.05	474.7
TCS	2050.25	2029.95
TECH MAHIND	749.15	746.6
TITAN COMPA	1025.75	991.55
ULTRATECH C	3447.5	3483.65
UPL LIMITED	770.9	779.85
VEDANTA LIM	161.35	162.15
WIPRO LTD	371.25	371.55
YES BANK LI	179.8	185.6
ZEE ENTERTA	347.75	354.4

నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ

ABB INDIA L	1273.3	1272.2
ADITYA BIRL	82.5	80.5
ACC LIMITED	1406.1	1415.55
AMBUJA CEME	212.5	212.5
ASHOK LEYLA	82.3	83.55
BANDHAN BAN	403.8	404.85
BANK OF BAR	110.3	111.1
BHARAT ELEC	82.8	84.6
BHEL	64.95	64.35
BIOCON LIMI	652.45	666.25
BOSCH LIMIT	19048.1	19316.15
BRITANNIA I	3266	3251
CADILA HEAL	318.9	323.6
COLGATE PAL	1289.45	1293.45
CONTAINER C	518.6	658.7
DABUR INDIA	447.45	451.85
DLF LIMITED	163.6	165.7
AVENUE SUPE	1473.9	1442.95
GENERAL INS	252.8	249.45
GODREJ CONS	699.75	710.65
HAVELLS IND	735.55	737.15
HDFC LIFE I	376.2	375.45
HINDUSTAN Z	254.7	254.7
ICICI LOMBA	883.6	880.1
ICICI PRU L	284.75	285.8
VODAFONE ID	30.05	30.9
INTERGLOBE	1160.85	1174.1
L&T FINANCE	127.55	130.3
LIC HOUSING	455.9	460.15
LUPIN LIMIT	855.9	883.1
MARICO LIMI	367.75	376.45
UNITED SPIR	556.45	544.4
MOTHERSON S	138.3	139.3
MRF LTD	59906.55	61275.7
NHPC LTD	25.2	25.4
THE NEW IND	180.2	175.6
NMDC LTD.	95.35	95.35
ORACLE FIN	3796.2	3794.8
OIL INDIA L	171.1	171.55
PIRAMAL ENT	2107.9	2155.3
PETRONET LN	210	221.1
P&G HYGIENE	9877.1	9898.6
PIDILITE IN	1121.2	1122.8
STEEL AUTHO	45.75	46.25
SBI LIFE IN	589.75	590.95
SHREE CEMEN	15906.9	15782
SIEMENS LTD	1023.3	1031.1
SHRIRAM TRA	1024.75	1047.1
SUN TV NETW	524.1	532.15

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	4.73	4.97
Alphageo	459.95	449.65
Alu Flouride	88.6	93.25
Amar Raja Bat	769.65	767.3
And Bank	24.85	25.5
And Cemen	4.51	4.74
And Paper	453.45	474.25
And Petro	56.4	57.7
Aries Agro Ltd	90.7	92.15
Aurobindo Ph	766.3	798.55
Avantel Soft	228	221
Avanti Feeds	331.9	346.55
AvonOrg	6.89	6.62
BN Rathi Sec	24.5	24
Balaji Amin	398.15	403.85
Bambino Agro	182	188.9
Baron Info	0.19	0.19
Bartronics	6.27	6.51
Bhagira Chem	395.65	420.5
Bhagya Nag	34.4	33.1
Bhaskar Agro	29.5	30.1
Brilliant Sec	0.79	0.83
CIL Securi	14.99	14.99
Cont Coffee	267.3	270.4
CoroFert	456.05	455.05
Cosboard Ind	12.25	12.27
Country Club	6.9	6.95
Cybermate	1.79	1.8
DR Reddy	2742.2	2786.9
Danlaw Tec	89	85.8
Divi's Lab	1610.85	1531.75
Divya Granit	91	92.05
Dolphin Medi	0.63	0.62
Dredgin Corp	392.35	406.6
Empee Sugars	1.26	1.32
Everest Org	163	172.85
Fortune Info	41	41
Four Soft	37.5	38.25
GMR Infra	15	15.05
GVK Power	6.03	6.55
Galada Tele	2.55	2.6
Gati Corpn	70.25	72.7
Gayatri Proj	169	170.8
Gayatri Sugrs	2.32	2.44
Gennex Lab	3.03	3.19
GodavDru	22.95	22.3
Goldstn Tele	204	219.05
Goldstone Tech	14.25	13.91
Granules (I)	85.2	89.1
HBL Nife Pow	25.7	26.6
HYDIndus	1918	1905.4
Heritage Food	491.95	491.75
HindFlurocarb	13.95	14.65
ICSA Ltd	1.79	1.79
IDL Industrs	236.6	241.45
IKF Soft	0.27	0.28
IQMS Soft	8.42	8.86
IVRCL Infras	0.9	0.9
Incap	36.15	38
IndoNationl	663	681.2
Infotech En	609.1	608.55
Innaredy Com	1.79	1.79
Invinex Lab	49.9	52.5
JSTL	35.5	35.5
KCP LTD	86.45	85.8
KNR Constructio	206.15	206.85
Kabsons Indu	4.92	5.17
KakatiCem	171	172.05
Kallam Spg	17.1	16.8
Kernex Micro	23.45	24
Krebs Bio	93.25	101.75
LGS Global	2.99	3.08
LancoIndus	167	176.2
Lokesh Mach	40.4	41.6
Lotus Choc	24.7	24.7
MIC Elec	0.87	0.91
Madhucon Proje	6.12	5.71
Maytas Infra	10.72	11.28
Medinova Dia	16.25	17.1
Mold-tek	42.1	43
Moldtek Plastic	231.9	223.05
Moschip Semi	20.6	20.65
NCCBlue Wat	7.6	7.46
NCLInd	116	119.05
NETTLINX	41.95	42.8
NMDC Ltd	95.3	95.35
NagarAgrich	27.25	27.25
NagarConst	79	79.25
Natco Pharma	680.1	693.2
Nava Bh Ventur	107	108.2
Neha Inter	4.1	4.28
Neocure Ther	2.36	2.3
Neuland Lab	529	538.25
Nihar Info Glo	11.26	11.85
Nile	305	309.15
Northgate Tech	0.55	0.57
Oil Country	13.05	13.59
Ortin Lab	14.5	14.7
Padmalaya Tele	2	2
Panyam Cemen	9.98	10.26
PennInd	35.25	35.65
PennProf	3.61	3.61
Phytochem I	39.55	41.1
Pitti Lamin	55.5	57.1
Pokarna	174.95	172.75
Prajay Engs	8.4	8.17
PremiExpl	222.75	232.5
Prism Cement	65	67.4
Raasi Refrac	18.05	18.02
Ragsan Petro	67.2	64
Rain Industries	108.6	114.3
Raj Packagin	25.55	27.5
Ram Informat	42.65	42
Reg.Ceramic	3.53	3.71
Restile Cer	3.91	4.29
Sagar Cem	595	599.5
Sai Wires(I)	0.91	0.95
Samkrg Pist	171.1	178.5
Sampre Nutri	40.25	42.35
SangInd	54.55	56.5
Satvah. Ispat	9.05	9.68
Saven Techno	23.45	24.55
Sibar Auto	29	27.7
SrRayAlk	33.3	34.1
Starchik Sp	30.15	28.75
Sujana Towers	1.47	1.4
Sujana Univers	0.28	0.29
Surana Strip	1.68	1.62
Surana Tele	4.4	4.44
Suryachakra Pow	0.3	0.3
Suryalata Sp	127.5	127.5
SuvarCem	65.3	65.35
Suven Pharma	199.9	194.6
TCI Finance	13.95	15.14
Taj Gvk Hotel	174.5	177.65
Tanla Solutions	35.75	37.6
Trans Biotek	5.14	5.24
Transport Co	288.8	280.9
Trendy Knit	0.19	0.2
Usher Agro	2.62	2.5
V&K Soft	4	4.1
VBC Ferro	39.7	38.3
VST Indus	3200	3234.45
Vamshi Rubb	28	29
Viceroy Hotels	2.84	2.98
VijayTextil	39.1	35.6
Vimta Labs	250.55	253.55
Virat Crane	27.2	28
Virinchi Con	73.55	72.9
VisakaInd	364.8	371.35
Vista Pharma	25	25.1
Vivimed Labs	23.2	23.9
Vjil Consult	33.8	32.3
ZenoTech Lab	23.6	24.45

ఆర్టీసీలో సమ్మె బాధ్యత ప్రభుత్వానిదే..

ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మెకు అఖిలపక్షం మద్దతు


సదస్సులో మాట్లాడుతున్న మధు

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్): ఆర్టీసీ చేపట్టబోయే నిరవధిక సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు స్పష్టం చేశారు. నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఏపీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 'ప్రజా రవాణా పరిరక్షణ–ప్రభుత్వ బాధ్యత, మెరుగైన వేతన సవరణ' అంశాలపై ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.రావు అధ్యక్షతన రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్ల కాలంలో ఆర్టీసీ అభివృద్ధికి కేటాయించిన నిధులు శూన్యమన్నారు. టీడీపీ మరలా అధికారంలోకి వస్తే ప్రభుతాన్ని సైతం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చేతగాని చర్యలకు పాల్పడేందుకు బాబు వెనుకాడడని దుయ్యబట్టారు. పి.మధు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పెన్షన్లుపెంపు, పసుపు కుంకుమ పేరుతో రాష్ట్ర ప్రజలను మరోసారి దగా చేసేందుకు పన్నాగాలు పన్నుతుందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు విశ్వనాథ రవి మాట్లాడుతూ చంద్రబాబు విధానాల వలనే ఆర్టీసీ నష్టాల ఊబిలో కూరుకుపోయిందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఖాయమని చెప్పారు. 6వ తేదీ నుంచి కార్మికులు చేపట్టే సమ్మెకు వైఎస్సార్ సీపీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పలిశెట్టి దామోదరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చలసాని రామారావు, ఎన్జీవో సంఘం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, అమరావతి జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్ విమాన సర్వీసుకు ఆర్ఎఫ్‌పీ ఆహ్వానం

సాక్షి, అమరావతి: వీజీఎఫ్(వయబిలిటీ గ్యాప్ ఫండ్) కింద విజయవాడ నుంచి దుబాయ్‌కు నేరుగా విమాన సర్వీసులు నడపడానికి ఆసక్తి గల సంస్థల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ను ఏపీ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆహ్వానించింది. వారానికి రెండు సార్లు చొప్పున ఆరు నెలలపాటు వీజీఎఫ్ స్కీంలో సర్వీసులు నడపాలనే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే సింగపూర్‌కు వీజీఎఫ్ కింద విమాన సర్వీసులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థకు ఆరు నెలలకు ప్రభుత్వం రూ.18.36 కోట్లు చెల్లించనుంది. భర్తీకాని సీట్లకు వీజీఎఫ్ కింద ప్రభుత్వం నగదు చెల్లిస్తుండటంతో స్పైస్ జెట్ వంటి సంస్థలు ఆసక్తి చూపుతున్నట్లు ఈ వ్యవహారాల్ని పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దుబాయ్‌కు విమాన సర్వీసుల కోసం నిర్వహించిన పబ్లిక్ ఓటింగ్‌లో జనవరి 23 వరకూ 2,43,599 మంది పాల్గొన్నారని, అందుకే ఆర్ఎఫ్‌పీ పిలిచినట్లు తెలిపారు. ఆర్ఎఫ్‌పీ దాఖలుకు ఫిబ్రవరి11ను చివరి తేదీగా నిర్ణయించారు. అందులో నిర్ణయించిన టికెట్ ధర ఆధారంగా ఆరు నెలలకు వీజీఎఫ్ కింద ఎంత చెల్లించాలో ఏపీఏడీసీఎల్ నిర్ణయిస్తుంది.

వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు



రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ల నడుపుతున్నట్లు రైల్వే అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి–నాగర్‌సోల్ (07417) ప్రత్యేక రైలు మార్చి 1, 8, 15, 22, 29, ఏప్రిల్ 5, 12, 19, 26, మే 3, 10, 17, 24, 31 తేదీల్లో ఉదయం 7.30 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 11.55 గంటలకు నాగర్‌సోల్ చేరుతుంది. నాగర్‌సోల్–తిరుపతి (07418) ప్రత్యేక రైలు మార్చి 2, 9, 16, 23, 30, ఏప్రిల్ 6, 13, 20, 27, మే 4, 11, 18, 25, జూన్ 1 తేదీల్లో రాత్రి 10 గంటలకు నాగర్‌సోల్‌లో బయలుదేరి మరుసటిరోజు తెల్లవారుజామున 4 గంటలకు తిరుపతి చేరుతుంది. నాందేడ్–తిరుపతి (07607) ప్రత్యేక రైలు మార్చి 5, 12, 19, 26, ఏప్రిల్ 2, 9, 16, 23, 30, మే 7, 14, 21, 28 తేదీల్లో సాయంత్రం 6.45కు నాందేడ్‌లో బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుపతి–నాందేడ్ (07608) ప్రత్యేక రైలు మార్చి 6, 13, 20, 27, ఏప్రిల్ 3, 10, 17, 24, మే 1, 8, 15, 22, 29 తేదీల్లో మధ్యాహ్నం 3.45కు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.30కు నాందేడ్ చేరుతుంది. తిరుపతి–కాకినాడ టౌన్ (07942) ప్రత్యేక రైలు మార్చి 3, 10, 17, 24, 31, ఏప్రిల్ 7, 14, 21, 28, మే 5, 12, 19, 26 తేదీల్లో రాత్రి 7 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5.30 గంటలకు కాకినాడ టౌన్ చేరుతుంది. (07941) కాకినాడ టౌన్–రేణిగుంట ప్రత్యేక రైలు మార్చి 4, 11, 18, 25 ఏప్రిల్ 1, 8, 15, 22, 29, మే 6, 13, 20, 27 తేదీల్లో రాత్రి 7 గంటలకు కాకినాడ టౌన్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6 గంటలకు రేణిగుంట చేరుతుంది. కాచిగూడ–కాకినాడ పోర్ట్ (07425) రైలు మార్చి 1, 8, 15, 22, 29 ఏప్రిల్ 5, 12, 19, 26, మే 3, 10, 17, 24, 31 తేదీల్లో రాత్రి 6.45 గంటలకు కాచిగూడలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6 గంటలకు కాకినాడ పోర్ట్ చేరుతుంది. కాకినాడ పోర్ట్–కాచిగూడ (07426) ప్రత్యేక రైలు మార్చి 2, 9, 16, 23, 30, ఏప్రిల్ 6, 13, 20, 27, మే 4, 11, 18, 25, జూన్ 1 వ తేదీల్లో సాయంత్రం 5.50 గంటలకు కాకినాడ పోర్ట్‌లో బయలుదేరి మరుసటిరోజు తెల్లవారుజామున 5.10కు కాచిగూడ చేరుతుంది. అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వేఅధికారులు కోరారు.

నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీలో సమ్మె



- వేతన సవరణ అంశాన్ని పట్టించుకోని యాజమాన్యం
- ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా పలు సమస్యలు
- యాజమాన్యంతో కార్మిక సంఘాల చర్చలు విఫలం

బస్‌స్టేషన్ (విజయవాడ సెంట్రల్): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సమ్మెకు సిద్ధమయ్యింది. నేటి అర్ధరాత్రి నుంచే బస్సులు నిలిపివేస్తూ సమ్మె సైరన్ మోగించనుంది. కార్మికులకు జీతభత్యాల అంశంలో ఇప్పటికే వేతన సవరణ జరగాల్సి ఉండగా, ఆ దిశగా కార్యాచరణ జరగలేదు. గతేడాది ఏప్రిల్ నుంచి సవరణ జరగాలి కానీ అప్పుడు యూనియన్ గుర్తింపు పోటీలు జరుగుతున్న నేపథ్యంలో జాప్యం జరిగింది. గుర్తింపు యూనియన్ మారడంతో వేతన సవరణ అంశం సర్దుమణిగింది. ఇప్పుడు గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఎంప్లాయీస్ యూనియన్ పేస్కేల్, ఆర్టీసీ పరిరక్షణపై యాజమాన్యంతో చర్చలు జరిపింది. అవి విఫలమవ్వడంతో సమ్మె అనివార్యమయ్యింది.

సమ్మెకు పలు యూనియన్ల మద్దతు

కార్మిక సంఘాలు 'ఆర్టీసీ సంస్థ పరిరక్షణ– కార్మికుల వేతనసవరణ' పై ప్రభుత్వం న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ అడుగేసింది. ఆర్టీసీలోని పలుకార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడ్డాయి. జేఏసీలో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), వైఎస్సార్ రాష్ట్రీయ ట్రేడ్ మజ్దూర్ యూనియన్ (వైఎస్సార్ ఆర్‌టీసీ ఎంయూ), వర్కర్స్ యూనియన్ (డబ్ల్యుయూ), బహుజన వర్కర్స్ యూనియన్ (బీడబ్ల్యుయూ), కార్మిక సంఘం (కెఎస్), యునైటెడ్ వర్కర్స్ యూనియన్ (యుడబ్ల్యూఏయు), ఆఫీసర్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఒఎస్‌డబ్ల్యుఏ) యూనియన్లు ఏకతాటిపై వచ్చాయి. వీటితోపాటు నేషనల్ మజ్దూర్ యూనియన్ ముందుకు వచ్చి ప్రభుత్వ, యాజమాన్య వైఖరికి నిరసనగా.. 8వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని నోటీస్ ఇచ్చింది. దీంతో 6వ తేదీ వరకు పాక్షిక నిరసన జరుగనుండగా..8వతేదీ నుంచి కార్మికులంతా సమ్మెకు సిద్ధమవ్వడంతో ఆర్టీసీ రవాణా రంగం స్తంభించిపోనుంది.

యూనియన్ల డిమాండ్లు

కార్మికులకు 50 శాతం వేతన సవరణ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీ పరిరక్షణ, అపరిష్కృత సమస్యల్ని పరిష్కరించాలనే తదితర డిమాండ్లతో కార్మిక సంఘాల నేతలు గతంలోనే ఆర్టీసీ యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. ఆర్టీసీ నష్టాల్లో ఉందని ప్రభుత్వం, సంస్థ చెబుతున్న మాటల్ని కార్మికులు తోసిపుచ్చుతున్నారు. ప్రభుత్వం వైఫల్యంతో ఆర్టీసీ నష్టాలబారిన పడుతుందని, అందుకు కార్మికుల్ని బలి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

65 డిమాండ్లతో నోటీసు



పేస్కేల్ తదితర 65 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చాం. సాధారణంగా 2017 మార్చి 31 నుంచి వేతన సవరణ చేయాల్సి ఉండగా, ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలు తర్వాత చేస్తామని హామీ ఇచ్చారు. పేస్కూల్ ఇవ్వడంలో ఆలస్యం జరిగితే.. ఐఆర్ (ఇంటీరియల్ రిలీఫ్ ఫండ్) ఇచ్చే విధానాన్ని అనుసరించి గతేడాది జూలైలో 19 శాతం ఐఆర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

–ఎం.దుర్గాప్రసాద్, నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

వేతన సవరణ ప్రధాన సమస్య



వేతన సవరణ చేయడం కార్మికుల ప్రధాన సమస్య, 50 శాతం ఫిట్‌మెంట్‌తో వేతనాలు సవరించాల్సి ఉండగా, యాజమాన్యం అలసత్వం వహిస్తోంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా అనుబంధ సంస్థగా ఉండటంతోనే సంస్థ మనుగడ, కార్మికుల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చాలి.

–వైవీ రావు, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

నేటి నుంచి విద్యుత్ ఉద్యోగుల సమ్మె

ఏపీ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ వెల్లడి

సాక్షి, అమరావతి బ్యూరో: విద్యుత్‌శాఖలో దీర్ఘకాలికంగా ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, విద్యుత్ ఉద్యోగులపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని ఏపీ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ డిమాండ్ చేసింది. తమ సమస్యల పరిష్కారానికి జనవరి 25న నోటీస్ ఇచ్చినా ఇంతవరకు ప్రభుత్వం స్పందించలేదని జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. విజయవాడ గుణదలలోని ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) కార్యాలయంలో సోమవారం జేఏసీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వివిధ కేటగిరీల్లో రాష్ట్రంలో సుమారు 10 వేల ఖాళీ పోస్టులు ఉన్నాయన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నేరుగా జీతాలు అందజేయడంతో పాటు ఈపీఎఫ్, జీపీఎఫ్ అమలు చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఉద్యోగులందరకీ ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకు 5వ తేదీ భోజన విరామ సమయంలో నిరసన, 6వ తేదీ టూల్స్, పెన్ డౌన్, 7న అన్ని జిల్లా కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు, 8న ఒక రోజు పూర్తిగా సమ్మె చేస్తామని వివరించారు. సమావేశంలో జేఏసీ చైర్మన్ పి.చంద్రశేఖర్, కన్వీనర్ ఎం.వేదవ్యాసరావు, కో చైర్మన్లు శేషారెడ్డి, శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు.

భక్తుల ముసుగులో కిరీటాలు చోరీ

- గర్భాలయంలో అర్చకులు లేని సమయంలోమాయం
- అనుమానితుడి సీసీ ఫుటేజి విడుదల చేసిన ఎస్పీ
- ఆరు బృందాలతో దొంగ కోసం గాలింపు
- గోవిందరాజస్వామి కిరీటాలు మాయంలో పురోగతి


పోలీసులు విడుదల చేసిన అనుమానితుడి ఫొటో

సాక్షి, తిరుపతి: భక్తుల ముసుగులో వచ్చిన బయటి వ్యక్తులే కిరీటాలను దొంగిలించుకెళ్లినట్టు గుర్తించారు. అర్చకులు గర్భాలయంలో లేని సమయంలో చోరీ జరిగినట్టు తేల్చారు. ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఆలయంలోకి దొంగలు పడ్డారని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ ప్రాథమిక విచారణలో తేల్చారు. కేసును మరింత లోతుగా విచారించేందుకు తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. టీటీడీ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో గోవిందరాజస్వామి ఆలయం ఒకటి. ఈ ఆలయంలో శనివారం మూడు కిరీటాలు మాయమైన విషయం తెలిసిందే. చోరీ వెనుక అర్చకులు, సిబ్బంది ప్రమేయం ఉందనే కోణంలో విచారణ చేపట్టారు. అయితే ప్రాథమిక విచారణలో వారి ప్రమేయం లేకపోవచ్చనే అంచనాకు వచ్చినట్టు తెలిసింది. అయినా కూడా ఆ రోజు ఆలయంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరి కాల్‌డేటాను పరిశీలిస్తున్నట్టు సమాచారం. సీసీ పుటేజీలను పరిశీలించిన పోలీసులు కొంతమంది అనుమానితులను గుర్తించారు. అందులో భాగంగా ఒక ఆటో డ్రైవర్, సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మరింత లోతుగా విచారించిన పోలీసులు, టీటీడీ విజిలెన్స్ బయటి వ్యక్తులే భక్తుల ముసుగులో ఆలయంలోకి చొరబడి కిరీటాలు ఎత్తుకెళ్లినట్టు నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు సీసీ పుటేజిలను పరిశీలించి అనుమానితుడిని గుర్తించారు. అందులో భాగంగా సోమవారం రాత్రి తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అనుమానితుడి ఫోటోను విడుదల చేశారు. చోరీకి పాల్పడ్డ వారి కోసం ఆరు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్టు ఎస్పీ వెల్లడించారు. ఫోటోలోని వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు. అయితే ఆటో డ్రైవర్‌తో పాటు తిరుపతిలో స్థిరపడిన తమిళనాడుకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్టు తెలిసింది.

కాల్‌డేటా ఆధారంగా విచారణ ముమ్మరం

చోరీ జరిగిన రోజున ఆలయ పరిసర ప్రాంతాల్లోని సెల్ టవర్ ఆధారంగా కాల్‌డేటాను పరిశీలిస్తున్నారు. దొంగతనానికి పాల్పడ్డ వారి ఆచూకీ కోసం పోలీసు బృందాలు వివిధ రాష్ట్రాలకు బయలుదేరి వెళ్లారు. కాల్‌డేటాను సేకరించిన పోలీసులు వాటి ఆధారంగా గాలింపు చేపట్టారు. ఈ మేరకు పోలీసు బృందాలు ఏపీతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు వెళ్లారు. దొంగలను కాల్‌డేటా పట్టిస్తుందనే పోలీసులు భావిస్తున్నారు. గర్భాలయం ముందు ఉన్న సీసీ కెమెరా గత కొన్ని రోజులుగా పనిచేయకపోవటానికి గల కారణాలపైనా కూపీ లాగుతున్నారు. ఇదిలా ఉంటే అర్చకుల్లో రెండు వర్గాలు ఉండటంతో విచారణకు సహకరించటం లేదనే ప్రచారం జరుగుతోంది. విచారణకు సహకరించాలని జేఈఓ అర్చక బృందాలను కోరినట్టు తెలిసింది.

అర్చకులు లేని సమయంలోనే

గోవిందరాజస్వామి గర్భాలయం, సమీపంలో విధులు నిర్వహించాల్సిన అర్చకులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు పోలీసుల విచారణలో తేలింది. కిరీటాలు చోరీకి గురైన సమయంలో అర్చకులు గర్భాలయంలో లేరని తెలిసింది. ఇదే అదనుగా చూసి ఉత్సవమూర్తులకు అలంకరించి ఉన్న మూడు కిరీటాలను అపహరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది, అర్చకులపై వేటు పడే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. గోవిందరాజస్వామి గర్భాలయంలో విధులు నిర్వహించే అర్చకులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంపై తొలుత పోలీసులు వారినే అనుమానించారు. అయితే విచారణలో వీరికి ఎలాంటి సంబంధం లేదని తేల్చారు. అయినా గర్భాలయంలో విధులు నిర్వహించేవారి నిర్లక్ష్యమే చోరీకి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఈ మేరకు వారిపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.

స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

అట్లూరు: పాఠశాల బస్సు కిందపడి నాగలక్ష్మి(5) అనే చిన్నారి మృతి చెందిన సంఘటన వైఎస్సార్ జిల్లా అట్లూరు మండలంలో జరిగింది. అట్లూరు మండలం నారాయణరాజుపేటకు చెందిన వ్యవసాయ కూలీ దంపతులు నాగేశ్వర్‌రెడ్డి, వాసుదేవికి ఇద్దరు కుమార్తెలు. పిల్లలను బద్వేలులోని మహేశ్వర్‌రెడ్డి హైస్కూల్‌లో చేర్పించారు. చిన్న కుమార్తె నాగలక్ష్మి యూకేజీ చదువుతుంది. సోమవారం స్కూలు బస్సులో తీసుకెళ్లి సాయంత్రం గ్రామ శివారున మలుపులో డ్రైవరు రఘునందన్‌రెడ్డి నాగలక్ష్మితో పాటు మరికొంతమంది పిల్లలను దింపాడు. డ్రైవరు సెల్‌ఫోన్ మాట్లాడుతూ పిల్లలు రోడ్డు దాటక ముందే మలుపు తిరగడంతో చిన్నారి తప్పించుకోలేక బస్సు టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవరు పరారయ్యాడు.

పోర్టుల నిర్మాణానికి ఏపీ నుంచి ప్రతిపాదన రాలేదు

విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం

సాక్షి, న్యూఢిల్లీ : ఏపీలోని వాడరేవును మరో భారీ పోర్టుగా అభివృద్ధిచేసేందుకు వీలుగా ప్రతిపాదన పంపాలని 2015 అక్టోబర్ 13న రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర నౌకాయానశాఖ లేఖ రాసినా స్పందన రాలేదని కేంద్ర నౌకాయాన సహాయ మంత్రి మన్సుఖ్ ఎల్.మాండవీయ తెలిపారు. రాజ్యసభలో సోమవారం ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానమిచ్చారు. భారీ పోర్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని ప్రతిపాదించాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్నారు. ఇక దుగరాజపట్నం పోర్టుకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికను ఇంకా సమర్పించలేదని.. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. అనంతపురం–అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులకు పర్యావరణ, అటవీ తదితర ఇతర అనుమతులు పొందాక ఎక్స్‌ప్రెస్‌వే పనులు ప్రారంభమవుతాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ సహాయ మంత్రి మన్సుఖ్ మాండవీయ రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా సమాధానం తెలిపారు.

దేశంలో ఏ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్ లేదు : కేంద్రం

దేశంలో ఏ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లేదని పర్యావరణశాఖ సహాయ మంత్రి డాక్టర్ మహేశ్‌శర్మ రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నప్పుడే బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ లభిస్తుందని, అందులో నీటి నాణ్యత, పర్యావరణ నిర్వహణ, రక్షణ, భద్రతా చర్యలు, పర్యావరణంపై చైతన్యం వంటివి ప్రధాన ప్రాతిపదికలుగా ఉంటాయన్నారు. 2014 మేలో ఏపీలో 4,293 కి.మీ. పొడవు మేరకు జాతీయ రహదారులుండగా.. ప్రస్తుతం 6,590 కి.మీ. పొడవు మేర ఉన్నట్టు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల సహాయ మంత్రి మన్సుఖ్ ఎల్.మాండవీయ చెప్పారు. బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అడిగిన ప్రశ్నకు మంత్రి రాజ్యసభలో రాతపూర్వక సమాధానం ఇచ్చారు.

ఫ్లోరైడ్ ప్రాంత దాహార్తి తీర్చేందుకు రూ.47 కోట్లు ఇచ్చాం : కేంద్రం

ఏపీలోని ఫ్లోరైడ్ ప్రాంతాల్లో సురక్షిత మంచినీటి సరఫరాకు వీలుగా కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్స్ (సీడబ్ల్యూపీపీ) పథకం కింద రూ.21.26 కోట్లు, నేషనల్ వాటర్ క్వాలిటీ సబ్ మిషన్ పథకం కింద రూ.25.74 కోట్లు ఇచ్చినట్టు కేంద్ర తాగునీటిశాఖ మంత్రి ఉమాభారతి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు.

సివిల్స్ అభ్యర్థుల గగ్గోలు

- 'ఎన్టీఆర్ విద్యోన్నతి'పై సర్కార్ నిర్లక్ష్యం
- సివిల్స్ కోచింగ్ ప్రారంభమై ఇప్పటికే మూడు నెలలు
- శిక్షణా సంస్థలకు అందని ట్యూషన్ ఫీజు
- అభ్యర్థులకు అందని స్టైఫండ్
- విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీల్లో అభ్యర్థుల ఇబ్బందులు
- 3,850 మంది అభ్యర్థులను గాలికొదిలేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం.. 'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' చందంగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ పథకం కింద ఎంపికై సివిల్ సర్వీసెస్ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శిక్షణ ప్రారంభమై మూడు నెలలు గడిచినా ఇంతవరకు వారికి ప్రభుత్వం నుంచి ట్యూషన్ ఫీజు, స్టైఫండ్ అందకపోవడమే దీనికి కారణం. 'తాంబూలాలు ఇచ్చేశాం.. తన్నుకుచావండి' అనే రీతిలో సివిల్స్ శిక్షణకు వివిధ సామాజికవర్గాల నుంచి మొత్తం 3,850 మందిని ఎంపిక చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. హాస్టల్ వసతికి, భోజన ఖర్చులకు, మెటీరియల్‌కు డబ్బుల్లేక అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో శిక్షణ తీసుకుంటున్నవారి పరిస్థితి దారుణంగా ఉంది.

అభ్యర్థుల ఆందోళన

ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లో సివిల్స్ శిక్షణ కోసం బీసీలు 1,000, కాపులు 750, ఈబీసీలు 750, ఎస్సీలు 750, ఎస్టీలు 300, మైనార్టీల నుంచి 300 మంది కలిపి మొత్తం 3,850 మందిని ప్రభుత్వం ఎంపిక చేసింది. గతేడాది నవంబర్ మొదటి వారంలో శిక్షణ ప్రారంభమైంది. అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు శిక్షణా సంస్థలకు ట్యూషన్ ఫీజు, అభ్యర్థులకు స్టైఫండ్ చెల్లించలేదు. ఢిల్లీలో సుమారు 400 మంది శిక్షణ పొందుతున్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్నవారికి గతేడాది కూడా ట్యూషన్ ఫీజు సకాలంలో చెల్లించలేదు. దీంతో అభ్యర్థులు ఏపీ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. ఇప్పుడు అదే పరిస్థితి తలెత్తేలా ఉందని వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో దాదాపు 2 వేల మంది కోచింగ్ తీసుకుంటున్నారు. అద్దె కోసం నెల వరకు హాస్టళ్ల నిర్వాహకులు ఆగుతున్నారని, రెండో నెల నుంచి అద్దె చెల్లిస్తేనే ఉండాలని, లేదంటే ఖాళీ చేయాలని ఇబ్బంది పెడుతున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. శిక్షణా కేంద్రాలే వసతి కూడా ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉండదని, ప్రభుత్వం ఆలస్యంగా రుసుములు చెల్లించినా వారు ఒప్పుకుంటారని, బయట హాస్టళ్లలో తమకు అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. ఇక విజయవాడలో 300 మంది, చెన్నై, బెంగళూరుల్లో మరికొందరు కోచింగ్ తీసుకుంటున్నారు. ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలలో శిక్షణ పొందే ప్రతి అభ్యర్థి హాస్టల్‌కు అడ్వాన్స్‌గా ఆరు నెలల అద్దెను ఇవ్వాల్సి వస్తోంది.

అభ్యర్థుల సంక్షేమం ఎక్కడ?

సివిల్స్ శిక్షణకు అభ్యర్థుల ఎంపిక పూర్తయిన తర్వాత వారు శిక్షణ కేంద్రాల్లో చేరారో.. లేదో తెలుసుకోవడానికి ఆయా ప్రభుత్వ సంక్షేమ శాఖల అధికారులు వెళ్లి పరిశీలించాల్సి ఉన్నా ఇప్పటివరకు అది జరగలేదు. స్టైఫండ్, కోచింగ్ ఫీజు కోసం సంక్షేమ శాఖల ఆఫీస్‌లకు ఫోన్ చేస్తే సమాధానం చెప్పడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. ట్యూషన్ ఫీజు కింద శిక్షణా కేంద్రాలకు ప్రభుత్వం రూ.38.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీన్ని కోచింగ్ సెంటర్‌లకు నేరుగా ఇవ్వాలా? లేదా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేసి వారి ద్వారా కోచింగ్ సెంటర్‌లకు ఇప్పించాలా? అనే దానిపై ప్రభుత్వం అయోమయంలో ఉంది.అభ్యర్థులకు స్టైఫండ్ కింద ప్రభుత్వం రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రతి నెలా అభ్యర్థుల ఖాతాలో రూ.10 వేల నుంచి రూ.12 వేలు స్టైఫండ్‌ను జమ చేయాల్సి ఉన్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.